సమాలోచన
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
13-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 13, పేజీలు : 10+6 వెల : 6.50

29 వేలు దాటిన భూకంప మృతులు 5లో
16న ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

# ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

## ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు కార్యాచరణ
## బ్యాంకింగ్ ఉద్యోగాలకోసం తిరుపతిలో శిక్షణ సంస్థ
## సివిల్ సర్వీసు అభ్యర్థులకు విశాఖలో శిక్షణ



**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ వర్గాల వారి సంక్షేమానికి సంబంధించి ఎప్పటికప్పుడు తాజా నివేదికలను సిఎం జగన్ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అమలు అంశంలో అధికారుల్లో అలసత్వానికి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రయోజనానికి ఉద్దేశించిన కార్యక్రమాలు కార్యచరణలో లబ్దిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్ఒపి పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లను మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.

ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పనిసరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలుకలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ.10లక్షల వరకు నష్టపరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టంఅమలుకు సంబంధించి కమిటీలో ఉన్నసభ్యులు తమ సలహాలు, సూచనలపై తీసుకోవాల్సినచర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు. తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు. దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,605 కోట్లు వ్యయం చేసినట్లు సిఎం తెలిపారు. ప్రకాశం, కృష్ణాజిల్లాల్లో లిడ్‌క్యాప్, పాదరక్షల తయారీయూనిట్లులో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం ≫2

# కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్



## ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ చత్తీస్‌గఢ్‌కు బదలీ

**విజయవాడ. ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ గవర్నర్‌గా సుప్రీం కోర్టు పూర్వపు న్యాయమూర్తి జస్టిస్ అబ్దుల్ నజీర్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఛత్తీస్‌గఢ్‌కు బదలీ అయ్యారు.నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్ సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసారు.విశ్వవ్యాప్తంగా సంచలనం సృష్టించిన త్రిపుల్ తలాక్ చెల్లదని తీర్పు ధర్మాసనంలో జస్టిస్ నజీర్ ఒకరిగా ఉన్నారు. అయోధ్య అంశంలోను కీలక తీర్పును ఇచ్చిన ఇచ్చిన అయిదుగురు న్యాయమూర్తులతో కూడి ధర్మాసనంలో జస్టిస్ నజీర్ సభ్యులుగా ఉన్నారు. కర్నాటకకు చెందిన జస్టిస్ నజీర్ ఆ రాష్ట్రంలో బెలువాయిలో 1958 జనవరి 5 జన్మించారు. మంగళూరులో న్యాయవిద్య అభ్యసించారు. 1983లో కర్ణాటక హైకోర్టులో అడ్వకేట్‌గా ప్రాక్టీస్‌ను ప్రారంభించారు.2003లో కర్ణాటక రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తి నియమితులయ్యారు. 2017 ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి అభించింది, కేంద్ర ప్రభుత్వం 12 రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించింది. ఈ జాబితాను అనుసరించి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్‌ను చత్తీస్‌గడ్‌కు బదలీ చేసారు. ఆయన ≫2

12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు 3లో



## నాలుగు హైకోర్టులకు చీఫ్ జస్టిస్‌ల నియామకం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని నాలుగు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తులను నియమించినట్లు ఆదివారం కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. గుజరాత్ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ సోనియా గిరిధర్ గోకంజ్‌ను ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఆమె గుజరాత్ హైకోర్టులో నేటివరకూ ఉన్నారు. అక్కడ ఉన్న అరవింద్ కుమార్‌ను సుప్రీం కోర్టుకు పదోన్నతిపై పంపించడంతో ఆయన స్థానంలో గోకంజ్‌ను నియమించారు. రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతాను గువాహతి హైకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. ఒడిశా హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ≫2

# జనతంత్ర లేదు.. ధనతంత్రమే!

## రాష్ట్ర పరిస్థితులపై అసంతృప్తి వ్యక్తం చేసిన కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్
## ఎపికి కేంద్ర బడ్జెట్‌లో రూ. 42 వేల కోట్లు ఇచ్చాం
## రూ. 68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం



ఆదివారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంతి దేవాన్స్ చౌహాన్

**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ధనతంత్ర పాలన కొనసాగుతుందని ఎక్కడ కూడా జనతంత్ర అనేది కనిపించడం లేదని కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవాన్స్ చౌహాన్ అన్నారు. కాబట్టి ఏపి ప్రజలు బిజెపికి మద్దతిస్తే జనతంత్రమైన పాలన అందించి చూపుతామన్నారు. కేంద్రబడ్జెట్‌పై రాయలసీమ మేధావులతో ఏర్పాటు చేసిన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ అధ్యక్షతన కర్నూలులో జరిగిన ఈ సదస్సునుద్దేశించి మంత్రి మాట్లాడారు. జనరంజకమైన బడ్జెట్‌ను ప్రధాని మోడీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ప్రతిపక్షాల వాదనలు అర్థరహితమని తెలిపారు. అలాగే ఏపి అభివృద్ధికి కేంద్రంఅందిస్తున్న సహకారంపై మాట్లాడారు. ఏపికి కేంద్రబడ్జెట్‌లో రూ.42 వేల కోట్లు కేటాయించామని గతంలో ఎప్పుడు ఈ స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదన్నారు.

ఏపిలో స్పెషల్‌స్టేటస్ పేరు లేకపోయినా రూ.48 వేల కోట్ల అభివృద్ది పనులు కొనసాగుతున్నాయన్నారు. అలాగే రూ.68 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం కొనసాగుతోందని, ఎయిమ్స్ కోసం రూ.6వేల కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. కర్నూలులో డిఆర్‌డిఓకి రూ.3వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఏ అభివృద్ధి విషయమైనా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించిన తరవాతనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టత ఇచ్చారు. నేడు ప్రపంచంలో చాలాదేశాలు దివాళా దిశగా నడుస్తున్నాయని ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, శ్రీలంక వంటి దేశాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయన్నారు. అయితే భారత్ మాత్రం ఆర్థిక మాంద్యంను ఎదుర్కొని నిలదొక్కుకుంటుందన్నారు. అదేవిధంగా బిజెపి నేత,మాజీ రాజ్యసభ సభ్యుడు టిజీ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రం లక్షలాది ఇళ్లు కట్టించిందని ప్రభుత్వం వాటిని లబ్దిదారులకి ఇస్తే బిజెపి ప్రభుత్వం మరికొన్ని ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. వాటర్,రోడ్లు,రైల్వేలకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని జీతాలకు వాడుకుంటోందన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి దాదాపు రూ.70వేల కోట్ల నిధులు కేటాయించిందని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేసుకోకుండ స్పెషల్ స్టేటస్ ఇష్యూను తెరపైకి తీసుకొస్తుందని విమర్శించారు. స్పెషల్ స్టేటస్‌కు బదులుగా ఇన్‌డైరెక్ట్‌గా కేంద్రం పలు అభివృద్ధి పనులకు భారీగా నిధులు ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వం వాడుకోవడం లేదని దీనివల్ల ఆ ఫండ్స్ వెనక్కి వెళుతున్నాయన్నారు. కొందరి నాయకుల వల్ల కర్నూలు శివారులోని రైల్వే రీ హ్యాబిటేషన్ పనులకు ఆటంకం కలిగిందని దీనివల్ల కాంట్రాక్టర్లు పనులు చేయలేకపోతున్నారని టీజీ తెలిపారు.

## 9 జిల్లాలకు డిఇఒల నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు విద్యాశాఖాధికారులు (డిఇఒ)లను నియమించారు. ఆ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీచేసారు. రాష్ట్రంలో విద్యాశాఖ పరిధిలోనే వెయిటింగ్‌లో ఉన్న ముగ్గురుతో పాటు మరో అయిదుగురికి ఆయా జిల్లాలకు డిఇఒలను నియమించారు. ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారి విజయ భాస్కర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. అయితే ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా రాష్ట్ర పాఠశాలవిద్యకు రిపోర్టుచేయాలని ఆదేశించారు. ఐటిడిఎ పాడేరు డిఇఒ డాక్టర్ పి,రమేష్‌ను నెల్లూరులోని డైటహ్ ప్రిన్సిపల్‌గా బదలీ చేసారు. ఆర్ గంగా భవానిని నెల్లూరుజిల్లా డిఇఒగా, కె. శ్యామూల్‌ను ఐటీడీఏ పాడేరుకు బదలీ చేయడంతో పాటుగా అల్లూరి సీతారామరాజు జిల్లా డిఇవోగా బాధ్యతలు అప్పగించారు,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఇఒగా ఇన్‌చార్జ్ బాధ్యతలపై కమల కుమారిని ఎస్ఎస్ఏ నుంచి నియమించారు. ఏలూరు జిల్లాకు ఎన్వీ రవిసాగర్, అనంతపురం జిల్లాకి ఎం.సాయిరామ్,కాకినాడకు కెఎన్‌వీఏఎస్ అన్నపూర్ణను అనకాపల్లికి ఎం.వెంకట లక్ష్మమ్మలను ఆయా విద్యా విభాగాలనుంచి ఇన్‌చార్జీలుగా నియమించారు.

# సొంతింటి కల నెరవేరేనా?

## టిటిడి ఉద్యోగులకు స్థలం చూపారు..ప్లాటింగ్ మరిచారు!




**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు మూడుదశాబ్ధాల కాలంనుంచి ఎదురుచూస్తున్న సొంతింటి కల ఈ ఏడాది అయినా సాకారమవుతుందా!?అనే విస్మయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి కోసం ఉద్యోగులు సుమారు 4వేలమందికి పైగా దాదాపు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్నారు. తమ వాటాగా నగదు రూపంలో డబ్బులు చెల్లించినా ఇప్పటికీ స్థలాలకు ప్లాటింగ్ చేయడం జరగలేదని పలువురు ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. ఇంటిస్థలాల విషయం ఇప్పుడు ముందుయ్యివెనుక గొయ్యి చందంగా తయారైందని అంటున్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతున్న టిటిడి అధికారులు, పాలకమండలి ఇంటిస్థలాలపై ప్రత్యేక దృష్టి సారించాలనికోరుతున్నారు. ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల,తిరుపతి పరిసరాల్లోని పలు ఆలయాల్లో, అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగుల నివాసాల కోసం ప్రభుత్వం నిబంధనల మేరకు స్థలాలు చూపినా, మూడునెలలుగా ప్లాటింగ్ చేసి కేటాయించడం మరిచారనే టిటిడిలో గుప్పుమంటోంది.

టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాల కోసం తిరుపతి జిల్లా పరిధిలోని వడమాలపేట మండలం అరణ్యంపాదిరేడు గ్రామ శివార్లలోని సుమారు 300 ఎకరాలు భూమిని గత ఏడాదే టిటిడికి ప్రభుత్వం కేటాయించింది.దీనికి సంబంధించి సుమారు 62కోట్ల రూపాయలు నిధులను చెక్కురూపంలో టిటిడి పాలకమండలి ,టిటిడి పూర్వ ఇఒ (ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చొరవతో ఉద్యోగసంఘాల నాయకులు తిరుపతి జిల్లాకలెక్టర్‌కు అంద జేశారు. అంతేగాక ఈ స్థలం పక్కనే మరో 140 ఎకరాల అదనపు స్థలం కూడా టిటిడికి కేటాయించేందుకు ప్రభుత్వం సుముఖత చూపింది. ఈ స్థలాలను కేటాయించడంలో ఎదురైన చిన్న ఇబ్బందులను పరిష్కరించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనలతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.అయితే ఇప్పటివరకు ఉద్యోగుల ఇళ్లస్థలాలకు కేటాయించిన భూమిని అప్పగించక పోవడంతో, అవసరమైన పనులు కూడా ముందుకుసాగలేదు.

ప్రభుత్వం నుంచి స్థలం పూర్తిగా టిటిడికి స్వాధీనం పరిచినా తరువాత అభివృద్ధి నత్తనడకన ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం టిటిడికి కేటాయించిన 300 ఎకరాల భూమిలో ఒక్కో ఉద్యోగికి 40 అంకణాలు కేటాయించినా 4,500 మంది వరకు ఉద్యోగులకు ప్లాటింగ్ గుర్తించే వీలుకలుగుతుంది. అయితే దాదాపు ఏడాది కావస్తున్నా తమ ఇళ్లస్థలాల కేటాయింపు విషయంపై ఆలస్యమవుతుండటంతో టిటిడి ఉద్యోగులు అంతర్మథనం చెందుతు ≫2

# ఆయన రూటే సెపరేటు!

## సివిల్ పంచాయితీల్లో ప్రమేయం?
## గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో షికార్లు
## వివాదంలో అనకాపల్లి డిఎస్పీ
## చర్యలకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు



**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** పోలీస్ శాఖలో ఆయన గారి రూటే సపరేటు.. తరచూ సివిల్ పంచాయితీల్లో మునుగుతూ తేలుతూ కనిపిస్తారు. ఆయన గారి పరిధిలో ఏ పోలీస్ స్టేషన్ కైనా సివిల్ కేసు వచ్చిందంటే సూపర్ వైజింగ్ పేరిట ప్రత్యక్షమై కాసులు కురిపించేలా కేసును మార్చడంలో ఆయన గారు దిట్టలా ఆరోపణలైతే ఎక్కువగానే ఉన్నాయి. తరచూ జరిపే సివిల్ పంచాయితీలన్నీ పక్కన పెడితే పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను సైతం అయ్య గారు సొంతంగా వాడుకోవడం చర్చనీయాంసంగా మారింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు పోలీస్ అయ్యగారు ఎవరో కాదు అనకాపల్లి డిఎస్పీ సునీల్. తాజాగా గంజాయి కేసులో పట్టుబడిన కారులో డిఎస్పీ షికార్లు చేసినట్టు ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి.

**ఆరోపణల్లో వాస్తవమెంత?**

అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై వచ్చిన ఆరోపణలపై వాస్తవం ఎంత ఉందో తెలియదు కానీ గంజాయి కేసులో పట్టుబడిన కారులో ≫2

# మాతృభాషను కచ్చితంగా నేర్చుకోవాలి..

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** మాతృభాషను ప్రతి ఒక్కరు కచ్చితంగా నేర్చుకోవాలని భారత పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. మాతృభాషను ఎవరు విస్మరించకూడదని, అలాచేస్తే విపరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. పిల్లలకు తెలుగును తల్లిదండ్రులు తప్పని సరిగా నేర్పించామన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణం ఇతర భాషల్లో అధ్యయనం మంచిదనేని,అయితే తల్లిభాషను వదిలిపెట్టడం మంచిది కాదన్నారు.విజయవాడలో మహాత్మాగాంధీ రోడ్డును ఎంజీరోడ్డుగా పిలవడం మన దౌర్భాగ్యమన్నారు. ఎంజీ రోడ్డును మహాత్మా గాంధీ రోడ్డుగానే పిలవాలని కోరుతున్నానన్నారు. ధర్మరక్షణ కోసం, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం కోసం పూర్వీకులు ఆలయాలు నిర్మించారన్నారు. సూర్యుడి వెలుతురును వినియోగించుకున్నాళ్లు, మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. రాత్రి త్వరగా పడుకుని సూర్యోదయం వేళల్లో లేవాలని సూచించారు.

సెల్‌ఫోన్ అతిగా వినియోగిస్తే హెల్‌ఫోన్ అవుతుందన్నారు. సెల్‌ఫోన్‌ను పరిమితంగా మాత్రమే వాడాలన్నారు.విజయవాడ యనమలకుదురులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాన్ని వెంకయ్య నాయుడు సందర్శించి,స్వామివారికి పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సనాతన సంప్రదాయక వ్యవస్థ మంచిజీవితానికి మార్గదర్శనం అన్నారు.నేటి సాయంత్రం ఆయన విజయవాడ పుస్తక మహోత్సవంలో గొల్లపూడి మారుతీరావు



సాహిత్యవేదికపై సుప్రసిద్ధ కవి ముదివర్తి కొండమాచార్యుల శతజయంతి సభ, మల్లంపల్లి సోమశేఖరశర్మ వ్యాససంకలనాల ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు.

ఎమ్మెస్కో అధినేత విజయకుమార్ సభా నిర్వహణలో సాగిన ఈ సభకు ఐఎస్ అధికారి బుడితి రాజశేఖర్,కవి,సాహిత్యవేత్త వాడ్రేవు చిన వీరభద్రుడు, సుప్రసిద్ధ చరిత్రకారులు వకుళాభారణ రామకృష్ణ, ఎమ్మెస్కో సంపాదకులు డి.చంద్రశేఖర రెడ్డి ఆహ్వానితులుగా ఉన్నారు. విజయవాడలో 33వ పుస్తక ప్రదర్శనకు మంచి ఆదరణ లభిస్తోంది.

అయితే మహోత్సవానికి ఎంపిక చేసిన గ్రౌండ్ అధ్వాన్నంగా ఉండటంతో పుస్తక ప్రియులు ఇబ్బంది పడుతున్నారు.

ప్రపంచ దేశాల్లో 67.75 కోట్ల మందికి వైరస్
67.82 లక్షల మంది మృతి 5లో

13-02Pg2exHMNWJQE:Layout 1 2/13/23 12:22 AM Page 1






ఆదివారం ఢిల్లీ-ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవేను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రి గడ్కరీ ప్రభృతులు

# తెలంగాణ సభ నిరవధిక వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** తెలంగాణ శాసనసభ సమావేశాలు ముగిశాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు ప్రసంగం అనంతరం సభను స్పీకర్ పోచారం శ్రీనివా స్‌రెడ్డి నిరవధికంగా వాయిదా వేశారు. మొత్తం 56.25 గంటల పాటు బడ్జెట్ సమావేశాలు కొనసాగాయి. ఈనెల 3న తెలంగాణ బడ్జెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగంతో మొదలయ్యాయి. 2నెల 6న ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవే శపెట్టారు. ఆ తర్వాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై సభ చర్చించింది. అలా గే పలు బిల్లు, తీర్మానాలపై చర్చ సాగింది. సమావేశాలు చివరి రోజైన ఆదివారం ఆర్థిక మంత్రి హరీశ్‌రావు ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశపెట్టారు.

అలాగే ప్రశ్నోత్తరాల్లో భాగంగా బస్తీ దవాఖానాలు, గురుకులాలు, హరిత వనాలు, పునరుత్పాదక ఇంధన వనరులు, సమీకృత వ్యవసాయ మార్కెట్లు, పంట రుణాల మాఫీ, అక్షరాస్యత తదితర అంశా లపై సమా ధానాలు ఇచ్చారు. చివరగా ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సిఎం కెసిఆర్ సమా ధానం ఇచ్చారు. అనంతరం శాసనసభను నిరవధకంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ పోచారం ప్రకటించారు.

# సొంతింటి కల నెరవేరేనా?

≫న్నారు. టిటిడిలో తిరుమల, తిరుపతితోబాటు స్థానికంగా పలు ఆలయాల్లో, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మూడు దశాబ్దాలుగా ఇళ్ళస్థలాల కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తు న్నారు. గతంలో పదేళ్ల క్రిందట ఉద్యోగులకు ఇళ్ల స్థలాల కోసం ఎస్వీపూర్‌హోమ్, ఎస్వీ డైరీ ఫామ్, బ్రాహ్మణపట్టు, ఎస్‌జిఎస్ కళాశాలవద్ద, వినాయక నగర్ క్వార్టర్స్ ప్రాంతాల్లో అపార్టుమెంట్‌ల నిర్మాణానికి 3,500మంది ఉద్యోగులకు అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందించారు. కానీ ఈ స్థలాలపై కొందరు సుప్రీంకోర్టువరకు వెళ్లడంతో ఎక్కడివేసిన గొంగళి అక్కడే ఉంది. ఇంత జరిగినా ఈ స్థలాలు కేటాయింపుపై కూడా టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మొత్తంమీద స్థలాలు చదును చేసి ప్లాటింగ్ కేటాయిస్తే తప్ప ఈఏడాదిలోఅయినా సొంతింటి కల సాకారమవుతుందో లేదోననే నిరాశతో ఉద్యోగులు మథనపడుతున్నారు.

# ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక

≫ కల్పించినట్లు సిఎం స్పష్టం చేసారు. ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరపతి, సివిల్ సర్వీస్‌లకు వెళ్లే వారి కోసం విశాఖలో, గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం విజయవాడలోను శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత, ఆదివాసీ లబ్దిదారునికి తెలియచేయాలన్న సిఎం ఆదేశాలుకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎస్సీ. ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తిం చాలని అన్నిహక్కులను ఇందుకు అనుగుణంగా సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అధికార యంత్రాంగానికి ఇచ్చారు.

ఈ అంశానికి సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు నిర్దేశించారు. వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు. దళిత, ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు. ఎస్టీ, ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారు లపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుం దన్నారు. అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై. వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా, ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాధి తులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాల న్నారు. హోంమంత్రి, పట్టణాభివృద్ధి, ఉపముఖ్య మంత్రులు, ఇతర మంత్రి పదవులను ఎస్సీ. ఎస్టీ వర్గాలకు చెందిన వారన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే, వారికి కంపర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పి స్తున్నామన్నారు. ఎస్సీ. ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి(స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సి వుందన్నారు. ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయా లన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగు తుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేద న్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహారించిందన్నారు. తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు.

వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహారించిన సహించమన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ, నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటు న్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తిం చడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామ న్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవా నికి భంగం కలిగించేరీతిలో వ్యవహరించా యన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగు తున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించా యన్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుపై క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సి వుండగా 2013 తరువాత కాలంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి, వారి హక్కులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి (స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరగని విషయాన్ని ప్రస్తావిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. గత ప్రభుత్వం చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టకపోగా, అత్యంత దుర్మార్గంగా వ్యవహరించింద న్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు. ఎస్టీ, ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తి స్థాయి జీవన భద్రత కోసం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుంది. వారికి సామాజిక భద్రత, విద్య, ఉపాధుల కల్పనలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. ఇదే సందర్భంలో దళితుల సంక్షేమానికి రూ. 40వేల కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మన ప్రభుత్వం ఆ శోచనీయ పరిస్థితులు లేకుండా తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మనం ప్రతి ఏటా తప్పని సరిగా హైపవర్, విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఆ విధంగా మనం ప్రతి ఏటా పరిస్థితులను సమీక్షించు కుందా మన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల సంక్షేమ విషయంతో పాటుగా వారికి ఉపాధి కల్పన అవకాశాలను మెరుగుపర్చే దిశలో ప్రభుత్వం కార్యచరణను అమలు చేస్తుంది.

## నియామకం

≫ జస్వంత్‌సింగ్‌ను త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతిపై నియమించారు. అలాగే గువాహతి హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న ఎన్ కోటీశ్వర్ సింగ్‌ను జమ్ముకాశ్మీర్, లడక్ ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసామని కేంద్ర న్యాయశాఖ మంత్రి వివరించారు.




ఆదివారం బెంగళూరులో ఏరో ఇండియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# కొత్త గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్

≫ దాదాపు మూడున్నర ఏళ్లపాటు ఏపీ గవర్నర్‌గా వ్యవహారించి, ప్రజల మన్ననలను అందుకున్నారు. కేంద్రం వీరితో పాటుగా మహారాష్ట్రకు రమేష్‌బైస్, హిమాచల్‌ప్రదేశ్‌కు శివ ప్రతాప్ శుక్లా, అరుణాచల్‌ప్రదేశ్‌కు లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్, సిక్కింకు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, జార్ఖండ్‌కు సీపీ రాధాకృష్ణన్, అసోంకు గులాబ్‌చంద్ కటారియా, మణిపూర్‌కు అనుసూయ, నాగాలాండ్‌కు గణేశన్, మేఘాలయకు ఫాగు చౌహాన్, బీహార్‌కు రాజేంద్ర విశ్వనాథ్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బీబీ మిశ్రా నియమితులయ్యారు. ఎపి నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సిఎం జగన్ అభినందించారు. ఆయన నియామకాన్ని స్వాగతించారు. రాష్ట్రంలో సర్వసమగ్రతాభివృద్ధికి జస్టిస్ నజీర్ సహకారంతో ముందుడుగులు వేస్తామన్నారు.

**బిశ్వభూషణ్‌కు సిఎం జగన్ అభినందనలు**

బిశ్వభూషణ్ హరిచందన్ చత్తీస్‌గడ్ గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ఆయనను సిఎం జగన్ అభినందించారు. తమ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలులో సత్ఫలితాలను సాధించడంలో బిశ్వభూషణ్ హరిచందన్ అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఆయన చేయూతతోనే ప్రతి కార్యక్రమాన్ని ఫలవంతంగా నిర్వహించామన్నారు. ఏ కార్యక్రమం అమలు విషయంలోనైనా ఆయన క్షుణంగా అవగాహన చేసుకుని చక్కటి మార్గదర్శనం చేసారన్నారు. గవర్నర్‌గా బిశ్వభూషణ్ హరిచందన్ అనితర సాధ్యమైన రీతిలో బాధ్యతలను నిర్వహించారన్నారు. ఆయన బదలీ అనుహ్యామైందన్నారు. ఆయన సహకారం ఎన్నటికి మరువలేమని స్పష్టం చేసారు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే గవర్నర్‌గా ఆయన గుర్తింపు పొందారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సఖ్యంగా ఉంటూ, పలు సంక్షేమ కార్యక్రమాల అమలును స్వయంగా పర్యవేక్షించారు. రెడ్ క్రాస్ తదితర స్వచ్ఛంధ సంఘాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణాంశాల్లో కీలకంగా వ్యవహరించారు. స్వతహా రచయిత అయిన బిశ్వభూషణ్ హరిచందన్ సాహిత్యకారులను ప్రోత్సహించారు. సాహిత్యంలో అకాడమీ పురస్కారాన్ని అందుకున్న ఆయన ఒడిశాలో రచించిన స్వాతంత్ర సంగ్రామ నేపథ్య రూపకాన్ని ఆంధ్రాలోను ప్రదర్శించారు. ముఖ్యమంత్రి జగన్, గవర్నర్ బిశ్వభూషణ్‌ల నడుమ తండ్రి కొడుకులా అన్నట్లుగా సంబంధ బంధావ్యాలు కొనసాగాయి.

# ఆయన రూటే సెపరేటు!

≫ షికారు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై మాత్రం ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అసలు గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో అనకాపల్లి డిఎస్పీ సునీల్ కుటుంబంతో షికార్లు చేయడం మరో కేసులోని వాహనం నెంబర్‌ను షికారు చేసిన కారుకు ఉపయోగించారని వెల్లువెత్తుతున్న ఆరోపణల్లో వాస్తం ఎంత ఉందని ఉన్నతాధికారులు ఇప్పటికే విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దీనిపై అనకాపల్లి ఎస్పీ గౌతమి శాలిని ప్రభాతవార్త వివరణ అడిగేందుకు ఫోన్లో ప్రయత్నించగా స్పందించలేదు.

**తీగ లాగండి... డొంక కదులుతుంది...**

గంజాయి కేసులో దొరికిన షిఫ్ట్ డిజైర్ ఎపి 31 బిఎన్ 1116 నెంబర్ గల కారులో డిఎస్పీ సునీల్ షికార్లు చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదే విధంగా కొన్ని రోజుల క్రితం విశాఖ బీచ్ రోడ్లో ఓ బైకును ఢీకొని పరారైనట్లు తెలుస్తుంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై అన్నీ ఇన్నీ ఆరోపణలు కావు. తీగ లాగితే డొంక కదులుతుందని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అయ్యగారి వ్యవహారం బయట పడుతుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఓ వైపు సివిల్ సెటిల్‌మెంట్స్ మరోవైపు సిఐలకు, ఎస్సైలకు పెట్టి ఇండెంట్స్, అక్రమ కేసులు బనాయిస్తానంటూ బెదిరింపులు తదితర ఆరోపణలపై డీజీపీ విచారణ జరిపితే అన్నీ బయటకు వస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:12/02/23

```
DAY - SINGAM SERIES  Dr No:173
1st Prize Rs.100000/- 339261
2nd Prize Rs.7000/- 23340
3rd Prize Rs.3500/-
02134 02338 31225 34650 45021
53649 53951 56479 85152 95990
4th Prize Rs.200/-
0936 1014 3505 6163 7149 7434 8145
8641 9235 9628
5th Prize Rs.100/-
0417 0724 0738 3599 4129 5055 6358
6481 7391 9571
6th Prize Rs.50/-
0123 2221 3671 5387 7009 8089 9094
0162 2423 3997 5455 7027 8093 9120
0278 2439 4040 5559 7063 8127 9274
0561 2479 4041 5814 7102 8264 9280
0843 2512 4068 5896 7179 8271 9407
0902 2536 4077 6001 7201 8272 9484
0933 2547 4280 6085 7227 8273 9634
1036 2613 4441 6196 7585 8384 9689
1233 2717 4567 6433 7586 8415 9759
1303 2865 4705 6440 7788 8505 9975
1484 2896 4796 6458 7812 8614
1653 3012 5039 6469 7825 8682
2027 3327 5120 6580 7958 8791
2064 3610 5230 6815 8009 8932
2148 3612 5363 6871 8073 9062
```

```
DAY - KUIL SERIES  Dr No:173
1st Prize Rs.100000/- 485293
2nd Prize Rs.7000/- 24679
3rd Prize Rs.3500/-
15098 16830 36795 43706 46318
52253 55432 58318 61583 76571
4th Prize Rs.200/-
0174 0574 3046 3132 3297 3433 4491
4820 6268 9315
5th Prize Rs.100/-
0377 1850 2647 3886 4477 6851 7201
8259 8820 9532
6th Prize Rs.50/-
0125 1922 4073 5299 6977 8272 9407
0253 2101 4201 5300 7203 8360 9600
0483 2172 4213 5448 7274 8384 9707
0489 2312 4350 5458 7276 8406 9710
0641 2533 4373 5491 7307 8448 9743
0923 2606 4450 5815 7484 8561 9849
1053 2620 4595 5860 7485 8602 9864
1081 2925 4606 5904 7756 8697 9881
1199 3044 4663 5996 7816 8749 9913
1312 3307 4731 6000 7895 8801 9927
1376 3336 4755 6086 7937 8890
1415 3352 4909 6122 8061 8905
1422 3512 5076 6330 8076 8974
1472 3799 5089 6479 8212 9344
1905 3976 5281 6698 8251 9362
```

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:12/02/23

```
DAY - ROSA SERIES  Dr No:173
1st Prize Rs.100000/- 235385
2nd Prize Rs.7000/- 91058
3rd Prize Rs.3500/-
03828 09512 10633 35379 56089
56868 57062 61414 68641 89501
4th Prize Rs.200/-
1256 5188 5468 5633 6116 6469 7550
7680 7854 9253
5th Prize Rs.100/-
0724 1209 1827 1978 2364 4492 5956
7728 8843 9330
6th Prize Rs.50/-
0150 2105 4149 5699 7476 8190 9254
0174 2241 4239 5862 7494 8211 9299
0389 2309 4326 6130 7518 8287 9462
0480 2658 4483 6226 7578 8399 9491
0507 2793 4532 6378 7635 8511 9611
0722 2972 4551 6398 7637 8645 9630
0832 3355 4699 6416 7659 8714 9775
1085 3493 4705 6480 7666 8796 9880
1253 3523 4707 6687 7670 8882 9887
1449 3558 4754 6902 7804 8911 9971
1497 3599 4816 7018 7993 8965
1555 3818 4925 7086 7999 9060
1658 3864 5053 7127 8015 9087
1958 3923 5597 7200 8176 9134
2101 3995 5643 7292 8184 9166
```

```
DAY - DEAR SERIES  Dr No:173
1st Prize Rs.100000/- 553727
2nd Prize Rs.7000/- 19835
3rd Prize Rs.3500/-
02835 37020 38639 39128 42667
45864 75329 85781 90939 93814
4th Prize Rs.200/-
0011 0768 1821 1870 4044 4167 5814
6408 6910 9797
5th Prize Rs.100/-
0084 0114 2420 4711 6503 7375 7716
8998 9333 9405
6th Prize Rs.50/-
0014 1264 2842 4204 6374 7384 8808
0088 1480 2890 4206 6462 7606 9146
0147 1496 2919 4286 6475 7769 9195
0211 1627 2927 4354 6511 7996 9296
0304 1867 3032 4756 6526 8009 9376
0570 1882 3058 4892 6580 8081 9428
0640 1973 3309 4914 6603 8190 9505
0682 1978 3404 4992 6627 8231 9547
0716 2013 3465 5053 6782 8298 9649
0845 2014 3703 5154 6861 8331 9690
0966 2046 3811 5269 6923 8400
1053 2203 3840 5390 6988 8438
1054 2516 3969 5690 7063 8499
1080 2660 4116 5765 7074 8670
1151 2706 4139 6153 7358 8733
```

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:12/02/23

```
DAY - THANGAM SERIES  Dr No:173
1st Prize Rs.100000/- 581239
2nd Prize Rs.7000/- 36622
3rd Prize Rs.3500/-
28889 37667 41387 45771 48054
49133 54829 57623 64339 88191
4th Prize Rs.200/-
1333 2703 3092 3758 4419 6380 6405
6664 7560 7679
5th Prize Rs.100/-
1817 2756 3207 4643 4657 4926 5385
7192 7438 9691
6th Prize Rs.50/-
0072 1449 2997 4689 5898 7735 9022
0124 1528 3006 4814 5927 7897 9105
0205 1661 3008 4894 6113 7917 9118
0308 1696 3071 4931 6207 7941 9219
0369 1750 3077 5194 6353 7980 9761
0371 1755 3189 5220 6356 8046 9875
0683 1801 3261 5274 6462 8085 9890
0745 1883 3362 5311 6510 8229 9922
0844 2001 3381 5354 6760 8237 9969
1001 2018 3748 5371 6874 8249 9987
1251 2375 3988 5505 6896 8265
1314 2517 4072 5509 7040 8308
1337 2547 4111 5659 7134 8465
1413 2743 4520 5666 7271 8699
1424 2811 4615 5813 7506 8816
```

```
DAY - VAIRAM SERIES  Dr No:32
1st Prize Rs.50000/- 824176
2nd Prize Rs.7000/- 66294
3rd Prize Rs.3500/-
00099 14267 17721 31893 33086
33198 37707 45860 82438 99107
4th Prize Rs.200/-
2887 3718 4388 5198 5320 7679 8759
8856 9058 9833
5th Prize Rs.100/-
0732 2128 2373 3747 3797 3859 4151
5048 9482 9532
6th Prize Rs.50/-
0193 2184 3659 5519 6507 7736 9150
0231 2202 3828 5532 6531 8054 9199
0273 2288 3853 5568 6534 8172 9242
0407 2351 3877 5658 6600 8267 9279
0412 2402 4140 5834 6648 8376 9347
0694 2460 4236 5856 6659 8391 9647
0820 2466 4306 5924 6927 8618 9688
0874 2501 4498 5940 6960 8668 9859
1259 2573 4588 6058 7087 8673 9933
1284 2690 4591 6096 7137 8744 9938
1434 2753 4675 6106 7187 8785
1504 2831 4755 6281 7327 8794
1679 3131 4952 6474 7329 8796
1847 3381 5232 6482 7553 8857
2050 3383 5361 6491 7554 8997
```

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:12/02/23

```
DAY - NALLANERAM SERIES  Dr No:173
1st Prize Rs.50000/- 935166
2nd Prize Rs.7000/- 50370
3rd Prize Rs.3500/-
03269 27116 34140 50800 58395
58449 79348 83546 91258 97676
4th Prize Rs.200/-
1250 1324 1524 2058 3666 3970 5167
6450 6542 9060
5th Prize Rs.100/-
0591 1210 2287 2377 2470 4290 7344
7818 8533 8556
6th Prize Rs.50/-
0218 1423 3096 4253 5969 7034 8398
0247 1549 3185 4354 6089 7105 8415
0251 1598 3223 4578 6189 7183 8622
0369 1703 3239 4674 6275 7243 8665
0407 1741 3264 4736 6505 7397 8684
0428 1761 3272 4851 6548 7701 8921
0506 1914 3378 4915 6624 7745 8954
0535 2341 3431 5065 6627 7913 9192
0555 2616 3562 5217 6644 7947 9567
0625 2637 3574 5338 6646 8004 9696
0723 2669 3688 5395 6663 8039
0926 2727 3799 5526 6698 8080
1112 2778 3923 5614 6710 8128
1164 2934 4044 5682 6914 8175
1414 3016 4232 5693 6983 8213
```

```
DAY - MANI SERIES  Dr No:32
1st Prize Rs.50000/- 155765
2nd Prize Rs.7000/- 55276
3rd Prize Rs.3500/-
07519 09790 11192 20605 24664
27581 32037 56523 85725 92703
4th Prize Rs.200/-
0967 1292 3806 4395 4426 5299 6359
7047 7530 8575
5th Prize Rs.100/-
1959 3028 3205 3603 4614 5717 7037
7551 8085 9479
6th Prize Rs.50/-
0100 1480 2584 4010 5202 7042 8730
0202 1539 2596 4021 5534 7178 8770
0294 1556 2598 4097 5537 7185 8833
0339 1598 2668 4214 5565 7192 8879
0646 1649 2753 4343 5752 7304 8947
0708 1707 2781 4457 5944 7484 9206
0713 1897 3147 4502 5955 7505 9461
0740 2083 3164 4593 6141 7544 9721
0774 2228 3350 4694 6180 7558 9743
0791 2320 3374 4737 6341 7597 9757
0821 2400 3455 4776 6617 8001
1143 2432 3915 4853 6639 8251
1262 2492 3921 5064 6668 8320
1363 2536 3923 5139 6871 8704
1368 2542 3925 5165 7021 8712
```

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:12/02/23

```
DAY - KUMARAN SERIES  Dr No:173
1st Prize Rs.50000/- 225527
2nd Prize Rs.7000/- 45783
3rd Prize Rs.3500/-
02456 05687 11076 44675 50300
62175 77983 86055 92872 97598
4th Prize Rs.200/-
0391 0498 1216 2213 2455 3600 3865
5757 7106 7726
5th Prize Rs.100/-
3351 3379 5808 5907 6161 6411 7111
8009 8542 9942
6th Prize Rs.50/-
0108 1523 3263 4462 6400 7297 8835
0268 1546 3313 4508 6417 7307 8877
0338 1806 3491 4596 6498 7349 9012
0531 1865 3525 4646 6543 7482 9015
0570 2116 3552 4748 6556 7624 9023
0623 2243 3682 4773 6695 7708 9471
0967 2280 3768 4857 6778 7792 9510
1006 2283 3777 4859 6856 7810 9583
1021 2465 3858 5031 6863 7996 9813
1156 2714 3875 5036 6867 8045 9906
1161 2784 3928 5290 6998 8126
1200 2789 4094 5306 7015 8223
1274 2849 4180 5513 7179 8260
1471 2954 4200 5661 7217 8301
1508 2965 4245 5679 7258 8332
```

```
DAY - VISHNU SERIES  Dr No:173
1st Prize Rs.50000/- 838156
2nd Prize Rs.7000/- 72900
3rd Prize Rs.3500/-
09043 11386 12954 13841 32428
41727 50276 57270 59530 73922
4th Prize Rs.200/-
0612 2565 2735 2875 3879 7033 7093
7264 8059 9314
5th Prize Rs.100/-
0520 0692 2167 3976 5460 5504 7363
7920 8432 8769
6th Prize Rs.50/-
0267 0967 3027 4638 5595 7954 8979
0359 0971 3066 4751 5668 7986 9040
0369 1014 3099 4821 5884 7996 9652
0459 1153 3168 4930 5956 8044 9674
0476 1457 3440 4941 5966 8080 9736
0484 1491 3776 4965 6257 8105 9794
0506 1696 3949 5050 6371 8591 9838
0568 1722 4081 5174 6879 8691 9856
0581 2593 4124 5180 6927 8733 9860
0599 2620 4211 5227 7150 8740 9890
0654 2672 4216 5237 7396 8754
0662 2686 4217 5256 7715 8761
0716 2805 4218 5397 7745 8766
0770 2928 4313 5509 7820 8826
0873 2946 4489 5549 7891 8965
```

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:12/02/23

```
SWARNALAXMI SERIES  Dr No:173
1st Prize Rs.50000/- 546776
2nd Prize Rs.7000/- 79138
3rd Prize Rs.3500/-
13747 24411 35341 46103 57536
68236 79973 81747 81987 92828
4th Prize Rs.200/-
0202 0247 2980 3036 3509 3681 5371
6723 7583 9687
5th Prize Rs.100/-
0400 2176 2415 3587 5032 5948 7245
8849 9271 9675
6th Prize Rs.50/-
0075 1479 2995 4145 5904 7568 9176
0089 1780 3017 4176 6100 7754 9276
0191 1861 3172 4195 6122 7761 9349
0397 1881 3178 4371 6454 7803 9350
0450 1882 3285 4395 6602 7821 9409
0457 1986 3295 4438 6972 8122 9471
0610 2034 3348 4499 7035 8227 9772
0620 2138 3368 4578 7038 8257 9881
0768 2152 3455 4975 7086 8283 9899
0791 2290 3502 5037 7097 8388 9948
0936 2320 3555 5176 7165 8606
0979 2367 3744 5210 7218 8716
1226 2661 4035 5287 7466 8816
1239 2674 4065 5679 7485 9014
1243 2911 4072 5759 7535 9044
```

```
DAY - LION SERIES  Dr No:32
1st Prize Rs.50000/- 434940
2nd Prize Rs.7000/- 67923
3rd Prize Rs.3500/-
12536 12944 23824 34216 34837
45395 56676 78125 89136 91331
4th Prize Rs.200/-
1567 1626 2157 2527 2925 3529 4566
9301 9403 9798
5th Prize Rs.100/-
0130 0726 0840 2653 2953 4957 6241
7113 8463 9889
6th Prize Rs.50/-
0016 1496 3274 4408 5337 7639 8910
0023 1624 3407 4455 5569 7656 8985
0056 1723 3433 4465 5660 7665 9020
0194 1848 3567 4601 5700 7734 9152
0266 1876 3640 4661 5706 7769 9178
0374 1921 3719 4740 5962 7783 9240
0543 1945 3732 4753 6310 7877 9488
0583 2214 3798 4831 6323 7882 9501
0599 2329 3889 4874 6728 8051 9612
0638 2378 4008 4931 6770 8084 9922
0819 2627 4042 4959 7195 8204
0883 2722 4138 5030 7259 8255
1062 2799 4187 5189 7342 8367
1312 2909 4217 5273 7502 8571
1488 3248 4286 5291 7522 8652
```

# బిజెపి పతనం ఖాయం

## మోడీ గెలిచారు.. ప్రజలు ఓడారు

## వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే: తెలంగాణ అసెంబ్లీలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి12:** కేంద్ర ప్రభుత్వ జులుం.. అహంకారం ఎన్నోరోజులు ఉండదని, ప్రజాస్వామ్య దేశంలో ఎవరూ శాశ్వతం కాదని, 2024 తర్వాత బిజెపి కుప్పకూలడం ఖాయ మని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. మన్మోహన్‌సింగ్ హయాంతో పోలిస్తే అన్ని రంగాల్లోనూ మోడీ ప్రభు త్వం వెనుకబడి ఉందని, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గణాంకాలే చెబుతున్నాయని అన్నారు. తాను చెప్పే మాటలు అవాస్తవ మైతే రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఆదివారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ అనంతరం సభను ఉద్దేశించి కెసిఆర్ మాట్లాడారు. సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఎన్నికలు జరిగినప్పుడు పార్టీలు, నాయకులు గెలుస్తున్నారని కానీ, ప్రజలు ఓడిపోతు న్నారని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మించి ఏదో చేస్తారని ఆశించి 2014లో బిజెపి, మోడీలకు ఓటు వేస్తే, వాళ్లు గెలిచారని, అయితే భారత దేశ ప్రజలు ఓడిపోయారని అన్నారు. ఇప్పుడు దేశ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లు అయిందని అన్నారు. దేశంలో ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొందని, ఈ పరిస్థితి కారణం ఏంటనేదాని గురించి ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆక్రోశాలపై ప్రజా జీవితంలో ఉన్న వారు చర్చ జర పాలని కోరారు. అలాంటి వాటికే పవిత్ర దేవాలయం ఈ శాసనసభ అని అసలు విషయం పక్కన పెట్టి, ఇంకేదో మాట్లాడుతున్నారని తెలిపారు. 75 సంవత్సరాల స్వతంత్ర్య దేశంలో ఈ రోజుకీ పక్షపాత ధోరణలు కపడుతున్నాయని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రా నికి తీవ్రఅన్యాయం జరిగిందన్నారు. దేశంలో 157 మెడికల్ కాలేజ్‌లు ఇస్తే, ఒకటి కూడా రాదని, ఇది ప్రజాస్వామ్యమా? కో-ఆపరేటివ్ ఫెడరలిజం అంటే ఇదేనా? 157 నర్సింగ్ కాలేజ్‌లు మంజూరు చేస్తే ఒకటి కూడారాదా? కేవలం తెలంగాణకు మాత్రమే కాదు, ఏ రాష్ట్రానికి అన్యాయం జరిగినా జరిగినట్లే అని తెలిపారు. తెలంగాణకు రావాల్సి న రూ. 495 కోట్లు వాళ్ల ఖాతాలోవేశారని, ఏడేళ్లుగా అడుగుతున్నా వాటిని ఇవ్వరేం అని ప్రశ్నించారు. కేంద్రం మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయని, ఇంతా చేస్తే దేశ రాజధాని ఢిల్లీలో తాగటానికి నీరు లేదన్నారు. రత్న గర్భంలాంటి ఈ దేశంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని, బిజెపి అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 20లక్షల మంది భారతీయ పౌరసత్వం వదిలేసుకున్నారని, సిటిజన్‌షిప్ వదులుకునే దౌర్భాగ్యం ఏంతో అర్థం కావడం లేదన్నారు. బిజెపి గెలిచిందని, భారత దేశ ప్రజలు ఓడిపోయారని వ్యాఖ్యానించారు. మన్మోహన్‌సింగ్ మంచి వ్యక్తి అని, పని ఎక్కువ చేస్తారు, ప్రచారం తక్కువ చేసుకుంటారని, మోడీ కన్నా కూడా ఆయన ఎక్కువ పనిచేశారని, అయితే ఆయన అవేవీ చెప్పుకోలేదన్నారు.

గోద్రా అల్లర్లపై బీబీసీపై డాక్యుమెంటరీ తీస్తే దాన్ని బ్యాన్ చేశారు. సుప్రీంకోర్టులో అశ్వనీ ఉపాధ్యాయ అనే వకీలు బీబీసీని బ్యాన్ చేయాలని కేసువేశారని, అంత అహంకారమా? అంత ఉన్మాదమా? సుప్రీం కోర్టులో కేసు వేస్తే దేశానికి అలంకారమా? మన గురించి ప్రపంచం ఏమనుకుంటుంది. ఇంత అసహన వైఖరి అవసరమా? ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పద్ధతి ఇదేనా? మనుషులన్నాక తప్పులు జరుగుతాయని, ఒప్పుకోవాలని, కొన్నిసార్లు నోరు జారి మాట్లాడుతారు సారీచెబితే తప్పేముంది? అని పేర్కొన్నారు. మాట్లా డితే జైలులో వేస్తామని బెదిరిస్తారు. జులుం, అహంకారం ఎన్నిరోజులు ఉంటుందని, 2024 తర్వాత కుప్ప కూలడం ఖాయం, బంగ్లాదేశ్ వార్ గెలిచినప్పుడు పార్లమెంట్‌లో వాజ్‌పేయిగారు స్వయంగా దుర్గామాత ఆఫ్ హిందుస్తాన్' అని ఇందిరాగాంధీని పొగిడారని తెలిపారు.

ఆ తర్వాత అలహాబాద్ జడ్జిమెంట్ వల్ల మహానాయకురాలైన ఇందిరాగాంధీ లాంటి వారినే ఈ దేశం ఓడించిందని, ఈ ప్రజాస్వామ్యంలో ఎవరూ శాశ్వతం కాదని సంయమన ఉండాలని పేర్కొన్నారు. దేశంలో అంతులేని ప్రైవేటేజేషన్ తెస్తున్నారని, రైళ్లు రైల్వే స్టేషన్లు, పోర్టులు అన్నీ పోతున్నాయని, చివరకు ఎల్ఐసిని కూడా అమ్మేయాలా? సోషలైజేషన్ ఆఫ్ లాసెస్, ప్రైవేటేజేషన్ ఆఫ్ ప్రాఫిట్ అనే నీతిని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందని, నష్టం వస్తే సమాజంపైన వెయ్, లాభం వస్తే ప్రైవేటు వాళ్లకు అప్పగించు అన్నట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వ్యాపారాత్మక ధోరణిలో వ్యాపారం చేయకూడదని, అవసరమైన చోట మాత్రమే వ్యాపారం చేయాలని పేర్కొన్నారు. రైతుల ధాన్యం కొనాల్సి వచ్చినప్పుడు నష్టం వచ్చినా కొన్నాం, ఒక చోట అధిక లాభాలు రావచ్చు. మరొక చోట పెద్దగా రాకపోవచ్చు. అన్నింటినీ సమ్మిళితం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వ్యాపారం చేయదు అంటే బాధ్యతల నుంచి తప్పుకోవడమే అని మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## వారం - వర్జ్యం

**13-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
అష్టమి తె.04-07; విశాఖ రా.10-16
వర్జ్యం రా.02-08 ల 03-41
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**వృషభం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. ఉద్యోగంలో ఒత్తిడి.

**సింహం:** భూ తగాదాలు తీవ్రమవుతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కన్య:** సహనం అలవరచుకుంటే మంచిది. దేశాంతర ప్రయాణ సూచన.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. నూతన వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** సొంతింటి స్వప్నం సాకారం. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వృథా ఖర్చులను నివారించలేరు.

**కుంభం:** ప్రముఖులతో పరిచయం. క్రీడాకారులకు, కళాకారులకు సన్మానం.

**మీనం:** ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది. కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

13-02Pg3exHMNWJQE:Layout 1 2/13/23 12:19 AM Page 1



# 'కాటేజీ డోనర్ స్కీమ్'తో
# 13 విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం!



## కొండపై వేగంగా సాగుతున్న పనులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రం సందర్శనకు రోజు వారీగా లక్షమందివరకు వస్తున్న భక్తులు....వసతి కోసం దాదాపు 7 వేలపైగా గదులు.. 30వేల మందిభక్తులు పైచిలుకుదాటితేనే వసతి కష్టాలు ఇదీ తిరుమలకొండపై ఇప్పుడు ఎదురవుతున్న ప్రధాన సమస్య. కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థమ్ రోజువారీగా వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమల కొండపై నూతన భవనాలు నిర్మించేందుకు ఎట్టి పరిస్థితులు అనుకూలంగా లేవు. పర్యావరణహితం కోరి కొండను కాంక్రీట్‌జంగిల్‌గా మార్చకూడదనే విషయంపై హైకోర్టు ఇచ్చిన నిబంధనలు అమలులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొండపై సిఆర్‌ఓ, ఎంబిసి, కౌస్తుభం, పద్మావతి విచారణ కార్యాలయాల పరిధిలో ఉన్న కాటేజీ గదులు,విశ్రాంతి గృహాల గదులు, అతిథిగృహాలు మరమ్మతులు 116కోట్ల రూపాయలతో అధునీకరించారు. ఇంకా కొన్ని దాతల సహకారంతో నిర్మించిన, ప్రస్తుతం పాతబడిన కాటేజీలను, విశ్రాంతి గృహాలను ఆధునీకరించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం ఇప్పటికే "కాటేజీ డోనర్ స్కీమ్" క్రింద ఆసక్తి వున్న దాతలను ఆహ్వానించారు. ప్రస్తుతం తిరుమలలో మరో 13 వరకు పాత విశ్రాంతి గృహాల పునర్నిర్మాణం పనులు చేపట్టేందుకు దాతలు టెండర్లు దాఖలు చేశారు. హెచ్‌విడిసిలోని ఓకాటేజీ నిర్మాణానికి రికార్డుస్థాయిలో దాదాపు 21కోట్లరూపాయలకు టెండర్ వేశారు.

ఇంకా కొన్ని విశ్రాంతి గృహాలకు, కాటేజీల ఆధునీకరణకు 5.50కోట్ల రూపాయల నుంచి 12కోట్ల రూపాయల వరకు పలువురు టెండర్లు వేసి టిటిడికి విరాళాల రూపంలో అంద జేశారు. హెచ్‌విడిసిలోని 493,496 కాటేజీలతో బాటు మరో ఏడు కాటేజీల పునర్నిర్మాణానికి టిటిడి టెండర్లు ఆహ్వానించింది. టెండర్లు వేసిన దాతలు మొత్తం విరాళాలను నెలరోజుల్లోపు టిటిడికి చెల్లించాలి. కాటేజీ డోనర్ స్కీమ్ క్రింద నిర్మాణం పూర్తిచేసిన భవనంలో ఓ గదిని దాతకు కేటాయి స్తామని టిటిడి ప్రకటనచేసింది. గతనెలలో తిరుమలలో ఆప్కాన్స్ సంస్థ ఓ అతిథిగృహాన్ని ఆధునీకరించి 12గదులను టిటిడికి అప్పగించింది. ఈ విశ్రాంతి గృహం భక్తులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే తిరుమలలోని నారాయణగిరి విశ్రాంతి గృహాలు, ఎస్వీ విశ్రాంతి గృహం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపిఎస్ కేడర్ అధికారులు వారివారి కుటుంబసభ్యులతో వచ్చినపుడు బసచేసే స్పెషల్‌టైప్ విశ్రాంతి గృహాల గదులను అన్ని సదుపాయాలతో టిటిడి ఆధునీకరించింది.

ఈ విశ్రాంతి గృహాల గదుల అద్దెను కూడా టిటిడి పెంపుదలచేసిన విషయం విదితమే. ఇంకా తిరుమలలో సామాన్యభక్తులేగాక విఐపిలుబసచేసే సూరాపురంతోట(ఎస్‌పిటి)విశ్రాంతి గృహాల గదులు కూడా ఆధునీకరించాలని భక్తులు కోరుతున్నారు. ఈ గదుల్లో కొన్నిట్లో మంచాలు,పడకలు బాగలేకపోవడం, కొన్ని గదుల్లో నీరు లీకేజీ అవుతున్నట్లు భక్తుల ఫిర్యాదు. ఈ నేపథ్యంలో రానున్న రెండు నెలల్లో మరో కొన్ని విశ్రాంతి గృహాలు ప్రారంభానికి నోచుకోనున్నాయి.తిరుమలలో ఉన్న గదుల్లో 2వేల వరకు ఆన్‌లైన్‌లో భక్తులు బుక్‌చేసుకునే వీలుకల్పించారు. మిగిలిన గదుల్లో కొన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు కేటాయిస్తున్నారు. మిగిలిన గదులన్నీ అధికశాతం సామాన్యభక్తులకే కేటాయించేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రతిరోజూ వసతి కల్పన విభాగానికి సూచనలు ఇస్తుంటారు.

# 12 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు
## లడక్ యుటికి కూడా కొత్త గవర్నర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశంలోని 12 రాష్ట్రాలు ఒక కేంద్రపాలిత ప్రాంతానికి కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీచేసారు. అలాగే మహారాష్ట్ర, లడక్ గవర్నర్ల రాజీనామాలను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. వీరిస్థానాల్లో కొత్త గవర్నర్లను నియమిస్తూ ఆదివారం నోటిఫికేషన్ వెలువడింది. రాష్ట్రపతి సెక్రటేరియట్ విడుదలచేసిన నోటిఫికేషన్‌ప్రకారం మొత్తం 13 మంది కొత్త గవర్నర్లు నియమితులయ్యారు. లెఫ్టినెంట్ జనరల్ కైవల్య త్రివిక్రమ్ పర్నాయక్‌ను అరుణాచల్‌ప్రదేశ్‌కు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను సిక్కింగ్ గవర్నర్లుగా నియమించారు. సిపి రాధాకృష్ణన్‌ను జార్ఖండ్ గవర్నర్‌గాను శివప్రతాప్ శుక్లాను హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా నియమించారు. అదేవిధంగా గులాబ్‌చంద్ కటారియాను అస్సాం గవర్నర్‌గాను, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రామమందిరం కేసు విచారణలో నజీర్ కూడా రాజ్యాంగ ధర్మాసనంలో ఒక న్యాయమూర్తిగా వ్యవహరించారు. అలాగే ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గాను, సుశ్రీఅనసూయ ఉయ్‌కేను మణిపూర్ గవర్నర్‌గాను పంపించారు. ఇప్పటివరకూ అనసూయ ఛత్తీస్‌ఘర్ గవర్నర్‌గా పనిచేస్తున్నారు. అదేవిధంగా మణిపూర్ గవర్నర్ లాగనేశన్‌ను నాగాలాండ్ గవర్నర్‌గాను, మేఘాలయ గవర్నర్‌గా ప్రస్తుతం బీహార్‌లో ఉన్న ఫగుచౌహాన్‌ను నియమించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను బీహార్ గవర్నర్‌గా బాధ్యతలుచేపట్టాలని ఆదేశించారు. ఇక జార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రమేష్‌బైస్‌ను మహారాష్ట్ర కొత్తగవర్నర్‌గా నియమితులయ్యారు. రిటైర్డ్ బ్రిగేడియర్ బిడి మిశ్రా ఇప్పటివరకూ అరుణాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్నారు. ఇపుడు ఆయన లడక్‌కు కొత్త లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలుచేపడతారు. వీరి నియామకాలు వారు ఆయా రాష్ట్రాల్లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమలులోకి వస్తాయని రాష్ట్రపతి సెక్రటేరియట్ ప్రకటించింది.

## విజయవాడ ఆరోగ్య విశ్వవిద్యాలయం
# వైస్ ఛాన్సలర్‌గా డా.కె బాబ్జి



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:**విజయవాడ వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ వైఎస్ చాన్సలర్‌గా డాక్టర్ కె.బాబ్జి నియమితులయ్యారు. ఆయన కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపల్‌గా వ్యవహరించారు.ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసారు.కె,బాబ్జి నియామకాన్ని రాష్ట్ర గవర్నర్,విశ్వవిద్యాలయం ఛాన్సలర్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఇప్పటికే ఆమోదించారు. బాబ్జీ విశ్వవిద్యాలయం ఉప సంచాలకునిగా మూడేళ్లపాటు కొనసాగుతారు.ఈ నెల 9వతేదిన ప్రభుత్వం వీసీ ఎంపిక కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసింది.ముగ్గురు వైద్యవిద్యా ప్రముఖులు డాక్టర్ బాబ్జి.డాక్టర్ శివరామరెడ్డి,డాక్టర్ పెద్దిరెడ్డి వెంకటసుధాకర్‌లతో పాటు మరో 25 మంది విశ్వవిద్యాలయ ఉప సంచాలక పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో డాక్టర్ బాబ్జిని సెర్చ్ కమిటీ ఎంపిక చేసింది.

బాబ్జి కాకినాడలో న్యూరో సర్జరీ విభాగంలోను పనిచేసారు.డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో అకడమిక్ డీఎంఈగా. అనంతరం పదోన్నతిపై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గాను పనిచేసారు.కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా గత ఏడాది ఫిబ్రవరి28న పదవి విరమణ చేసారు.

## జగ్గయ్యపేటలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో
## 1560 కేసులు పరిష్కారం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 1560 కేసులు పరిష్కారించారు. లోక్ అదాలత్ ఇన్‌ఛార్జి చైర్మన్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యర్ర మాసు ధనుంజయ, పలువురు న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంకుల, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. 1526 క్రిమినల్ కేసులు, 7 సివిల్ కేసులు, 16 బ్యాంక్ రికవరి కేసులు, 3 ఎక్సైజ్ కేసులు, 5 చెక్‌బౌన్స్ కేసులు, 3 మనోవర్తి కేసులు పరిష్కరించి రూ.21,42,870 చెల్లింపజేసినట్లు సిబ్బంది వివరించారు.

# మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు
### రూ.6 లక్షల విలువైన
### 11 మోటార్ సైకిళ్లు స్వాధీనం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మోటార్ సైకిళ్లు చోరీచేస్తూ వాటిని అమ్ముకుని జల్సాలకు అలవాటుపడిన మోపిదేవి గ్రామానికి చెందిన నిందితుడు పులి వెంకటేశ్వరరావును ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పోలీసులు అరెస్ట్‌చేశారు. నిందితుడినుండి రూ.6లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లు స్వాధీనంచేసుకున్నారు. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నేరపరిశోధన వివరాలను వెల్లడించారు. ఇటీవలి కాలంలో మోటార్‌సైకిళ్లు చోరీకి గురవుతున్న నేపథ్యంలో విజయవాడ సిటి పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలతో డిసిపి మేరిప్రశాంతి పర్యవేక్షణలో నందిగామ ఏసిపి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సిఐ నాగమురళి, జగ్గయ్యపేట ఎస్‌ఐబి వెంకట రామారావు, సిబ్బంది కానిస్టేబుళ్లు హరి, సురేష్, లక్ష్మీనారాయణలతో ఒక బృందంఏర్పడి నేర పరిశోధన చేశారు. జగ్గయ్యపేట, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, మోపిదేవి, రొయ్యూరు తదితర ప్రాంతాల్లో నిందితుడు పులి వెంకటేశ్వరరావు మోటార్ సైకిళ్లు చోరీచేశాడు. దీంతో దర్యాప్తు విస్తృతం చెయ్యగా మొత్తం 11 మోటారు సైకిళ్లను గుర్తించి వాటిని స్వాధీనపర్చుకున్నారు. వీటి విలువ దాదాపు రూ.6 లక్షలు ఉంటుందని తెలిపారు.

# శివరాత్రికి సిద్ధమవుతున్న శతాబ్ది చరిత్ర గల శివాలయం



జెడ్డంగి భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అన్ని శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. 18 సం.తరువాత శనివారం రోజున మహాశివరాత్రి, మాసశివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజున రావడం విశేషం. జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహలో భూమి నుండి ఉద్భవించి స్వయంభూ వెలసిన భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి శతాబ్ద చరిత్ర ఉంది. ఈఆలయానికి సమీపంలో ప్రవహిస్తున్న వాగుకు మడేరు అని పిలుస్తారు. సర్‌ఆర్థర్ కాటన్ జీవిత చరిత్రపై 1975 సం.ముద్రించి పుస్తకంలో ముఖ్య దేవాలయాలు ప్రస్తావించారు. 64 దేవాలయాల్లో జెడ్డంగి ఆలయ ప్రస్తావనలో ఈప్రాంతంలో మాండవ్యముని సంచరించడం వలన వాగుకు 'మడేరు' అని పేరు వచ్చిందని స్పష్టంగాఉంది. రంపచోడవరం ఐటిడిఏద్వారా గుర్తించి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఈఆలయం గుర్తింపు పొందింది. సంతాన, కుటుంబ, ఆర్థిక అనేక సమస్యలుతో ఉన్నవారు ఈఆలయంలో పూజలు చేయడంతో సమస్యలు తీరుతున్నట్లు భక్తులు వెల్లడిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తులు ప్రగాడ విశ్వాసం. విశాఖ శారదాపీఠం స్వామిజీ, ఎమ్మెల్యేలు, యంపిలు ఈ ఆలయానికి దర్శించి పూజలను చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నాలుగురోజులుపాటు ఉత్సవాలు జరపడానికి ఆలయకమిటీ ఏర్పాటు చేస్తున్నారు. మొదటిరోజు రాత్రి జెడ్డంగి పురవీధులు గుండా భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటివరకూ పల్లకీలో స్వామి ఊరేగింపు జరిగేది.

ఈఏడాది ఆలయ ధర్మకర్త కుటుంబీకులుచే ఊరేగింపుకు రథాన్ని సిద్ధం చేస్తున్నారని కమిటీ అన్నారు. మొదటిరోజు అన్నదానంకు ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులు కూడా భక్తులు అన్నదానం చేయనున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటీ పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, వాశంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, వీరమళ్ళ సత్య నారాయణ పలువురు పాల్గొన్నారు. మండలంలో వాతంగి, రాజవొమ్మంగి, గొబ్బిలమడుగు, లబ్బర్తి, కిర్రాబు, అమ్మిరేకుల, వంచంగి కుంతీదేవి ఆలయాలు మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆద్వర్యంలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజాసేవకు అవకాశం పూర్వజన్మ సుకృతం



రైల్వేలో సీనియర్లను గౌరవప్రదంగా సత్కరిస్తున్న సీనియర్ డిపిఒ చౌహాన్

## సీనియర్ల సలహా సూచనలే తమకు శిరోధార్యం
## రైల్వేకార్మిక సంబంధాల ఉన్నతాధికారి చౌహాన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మానవసేవయే-మాధవసేవగా భావించి, ఉద్యోగరూపంలో ప్రజాసేవచేసే అవకాశం రైల్వే పర్సనల్ బ్రాంచ్ సిబ్బందికి లభించడం పూర్వజన్మ సుకృతం అని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్ పేర్కొన్నారు. స్థానిక రైల్వే ఉన్నత పాఠశాలలో ఆదివారం రైల్వే పర్సనల్ బ్రాంచి ఆడంబరంగా నిర్వహించిన పూర్వ ఉద్యోగుల సమ్మేళన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈసందర్భంగా సీనియర్ డిపిఓ చౌహాన్ మాట్లాడుతూ.. గత కొన్ని దశాబ్దాలుగా గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పనిచేస్తున్న సిబ్బందితో తనకు సోదరభావ సంబంధం ఉందని, ప్రస్తుతం తాను గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సీనియర్ డిపిఓగా నపిచేయడం అదృష్టంగా, ఆనందంగా ఉందన్నారు. ఆనందం ఎక్కడో ఉండదని ఎక్కడో ఉండదని బంధాల్లో, స్నేహ సంబంధాలలో మాత్రమే ఉంటుందని పలకరింపులు, ఆప్యాయత, అనురాగాలు లేకపోతే మనిషి జీవితం శూన్యం అని అన్నారు.

రెండు మూడు దశాబ్దాల సుదీర్ఘ కాలం అనంతరం కలుసుకున్న అలనాటి ఉద్యోగస్తులు తమ తమ యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్-19లో ప్రాణాలు కోల్పోయిన తమ సహచారులతో గల అనుబంధాలను స్మరించుకుంటూ వేదన భరిత హృదయాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంబంధాల విభాగంలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి తన సహచర అధికారులు డి.గురుప్రసాద్‌పాటు దాదాపు 65 మంది పర్సనల్ బ్రాంచి సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ఘనంగా గౌరవప్రదంగా సత్కరించారు.

కార్యక్రమంలో పర్సనల్ బ్రాంచి అధికారులు సెల్వకుమార్, కిశోర్‌కుమార్ బరోసి, జితేంద్ర, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధనరావు, అఖిల భారత రైల్వే పెన్షనర్స్ సమాఖ్య డివిజనల్ కార్యదర్శి సుంకప్ప, ప్రస్తుత సిబ్బంది మీనాకుమారి, విజయకళ, రాజేష్; అధిక సంఖ్యలో పర్సనల్ బ్రాంచిలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన అలనాటి సీనియర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో భగ్గుమన్న వర్గ విభేదాలు
### పోలీ స్స్టేషన్‌కు చేరిన పంచాయితీ, కేసు నమోదు
### కేతంరెడ్డిపై సస్పెన్షన్ వేటు, సాయంత్రానికి నిలుపుదల
### పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నెలకొన్న గందరగోళం

**నెల్లూరు,ఫిబ్రవరి12 ప్రభాతవార్త:** విద్య జిల్లా జనసేన పార్టీలో ఇన్ని రోజులు అంతర్గతంగా ఉన్న వర్గవిభేదాలు ఒక్కసారిగా ఉన్నాయి భగ్గుమన్నాయి. నగరంలోని స్థానిక 53వ డివిజన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షులు, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిర్వహించిన ప్రచార కార్యక్రమం ఈ విభేదాలకు కేంద్రమైంది. శనివారం సాయంత్రం ప్రచారం నిర్వహిస్తున్న మనుక్రాంత్ వర్గంపై జనసేన నగర నేత కేంతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన కొందరు దాడికి పాల్పడటం, మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోవటం విధితమే. కాగా దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లూరు రెండవ పట్టన పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

కేతంరెడ్డి వినోద్‌రెడ్డి వర్గానికి చెందిన హేమంత్, జాఫర్, వరప్రసాద్, పి.జీవన్‌లు మనుక్రాంత్ చెన్నారెడ్డి వర్గానికి చెందిన రేవంత్‌ను అడ్డుకుని దాడికి పాల్పడుతున్న సమయంలో అక్కడే ఉన్న మహిళా నాయకురాలు వారించినా ఫలితం లేకపోగా కేతంరెడ్డి వర్గం అమెను కూడా దుర్భాషలాడాదని బాధితుడు రేవంత్ పోలీసుకు ఫిర్యాధు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా తమ పార్టీలోఉంటూ పార్టీకి నష్టంకలిగించే పనులు చేస్తున్నారని, పార్టీ నాయకులపై దాడికి పాల్పడ్డారని, గతంలో నెల్లూరు కార్పొరేషన్ ఎన్నికల్లో కేతంరెడ్డి పార్టీకి చెందిన కొందరు వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేశారని, దాడి ఘటనలో కేసు నమెదుజరిగిందని, అందువల కేతంరెడ్డి వినోద్ రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయటం జరిగిందని జనసేన పార్టీ జిల్లా కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ద్వారా ఆదివారం ఓ నోట్‌ను విడుదల చేశారు.

అలాగే కేతంరెడ్డి చేస్తున్న నష్ట కార్యక్రమాలను పార్టీ పెద్దలకు వివరించటం జరిగిందని, వారి ఉత్తర్వులు వచ్చే వరకు కేతంరెడ్డి సస్పెన్షన్ అమలులో ఉంటుందని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. దీనిని పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం సైతం చేశారు. ఎం జరిగిందో ఏమో తెలియదు గానీ అదేజిల్లా పార్టీ కార్యాలయంనుండి జిల్లా అధ్యక్షులు ఆదివారం సాయంత్రానికి కేతంరెడ్డి సస్పెన్షన్‌ను నిలుపుదల చేస్తున్నామని మరో లేఖను విడుదల చేశారు. ౦ండురోజుల క్రితం జరిగిన గొడవ, అందుకు సంభందించిన చర్యలు తదితర విషయాలను అదినేత పవన్‌కళ్యాణ్‌కు అందిస్తామని వారు తీసుకునే నిర్ణయం వచ్చేవరకు తాము ప్రకటించిన సస్పెన్షన్ నిలిపేశామని ఆలేఖలో పేర్కొన్నారు. దీనిని చూసిన ఆపార్టీ నేతలు, కార్యకర్తలు గందరగోళానికి గురౌతున్నారు. ఉదయం సస్పెన్షన్ వేటు వేసిన జిల్లా అధ్యక్షులు, సాయంత్రానికి నిలుపుదల చేయటం ఏంటా అని విస్మపోతున్నారు.

# భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు
## నేడు కన్నప్ప ధ్వజారోహణంతో శివరాత్రికి శ్రీకారం



స్వర్ణశోభితంగా కనువిందు చేస్తున్న భక్తకన్నప్ప నూతన ధ్వజస్తంభం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి చొరవతో ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో పనులు యుద్ధ ప్రాతిపదికపై సాగాయి, అంతేకాకుండా ఈ ఏడాది గతం కన్నా భిన్నంగా నిర్వహించాలని ఎంఎల్ఏ పదే పదే ఆదేశించారు. రెండేళ్ల పాటు కోవిడ్ నిబంధనలతో భయపడుతూ భయపడుతూ ఉత్సవాలు నిర్వహించారు.

ఈ ఏడాది అలాంటి ఇబ్బంది లేనందువల్ల భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడి ఉత్సవాల్లో అగ్రతాంబూలం భోళాశంకరుడు తనకు కన్నులు అర్పించిన తిన్నడికి ఇచ్చారు.ఇది ఈ దివ్యక్షేత్రంలో ప్రసిద్ధి. ఆలయానికి తూర్పున కొండపై భక్తకన్నప్ప ఆలయ నిర్మాణం గమనిస్తే మూగజీవాలకే కాకుండా తన భక్తులకు కూడా ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మనకు అర్థమౌతుంది. ఈ ఏడాది ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈఏడాది ఉత్సవాలు సోమవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సోమవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి. ఇందుకు అధికారులు ముస్తాబులు చేశారు. నెలరోజులనుంచి ధర్మకర్తలమండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీస్తూ అధికారులు, సిబ్బందిని రేయింబవళ్లు తేడా లేకుండా కృషిచేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.శివరాత్రికి అవసరమైన ఏర్పాట్లు అన్ని చేపట్టారు.

**స్వర్ణశోభిత ఆలయంలో బ్రహ్మోత్సవ సంబరం:** దక్షిణకైలాసంగా బాలసిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంతో విరాజిల్లుతోంది.రెండేళ్ల క్రితం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు కైలాస నాధుని ఆలయం స్వర్ణశోభితంగా మారి భక్తజనాలకు కనువిందు చేస్తుంది. ఈ ఏడాది భక్త కన్నప్ప ఆలయంలోని ధ్వజస్థంభంను శ్రీసిటి ఎండి సౌజన్యంతో బంగారు తాపటం చేయించారు. ఇదో కొత్త ఆకర్షణ. సాధారణంగా పరమేశ్వరుడు స్మశానాధీశుడుగా విష్ణుమూర్తిని లక్ష్మినిలయుడుగా వర్ణిస్తుంటారు. శివుని ఆలయాలు సాధారణ అలంకారాలతో కనిపిస్తుంటే, వైష్ణవాలయాలు స్వర్ణకాంతులతో కనువిందు చేస్తూంటాయి. ఇక్కడి పాలకమండలి ప్రత్యేక శ్రద్ధచూపడంతో దాతలసహకారంతో కైలాస నాధున్ని నిలయాన్ని స్వర్ణమయంగా మార్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి తలమానికమైన గాలిగోపురం కూడా బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక కళ సంతరించుకుంది. . ఇక ఆలయం లోపల స్వామివారి ధ్వజస్తంభానికి బంగారు తాపడం భక్తులు ఆనందపరవశులయ్యేలా చేస్తోంది. స్వామి గర్భాలయంలో స్వామివారికి పవిత్రమైన పానమట్టంకు స్వర్ణతాపడం చేయడంతో భక్తజనాన్ని విశేషంగా ఆకర్షిస్తోంది. స్వామి వారి గర్భాలయమే అత్యంత విశేష మహిమాన్వితమైనది స్వామివారి ఉచ్ఛ్వాసనిశ్వాసలకు నిలయమైన వాయుదీపం చూసి భక్తులు భక్తితత్వయత్వంలో మురిసి పోతుంటారు. అలాంటి మహాభాగ్యంతో పాటు శివరాత్రికి స్వామివారి పానమట్టం స్వర్ణతాపడం భక్తజనాన్ని మనో ఆనందాన్ని రెట్టింపుచేయనున్నది. నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా బ్రహ్మోత్సవాలు భక్తకన్నప్ప ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టనున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రెట్టింపు భక్తులు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నారు.

# రాయలసీమ నీటికోసం పోరాటం!
## త్వరలో సంతకాల సేకరణ: రాయలసీమ స్టీరింగ్ కమిటీ





**తిరుపతి, ఫిబ్రవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ ప్రాంత ప్రజలకు తాగు,సాగునీటి అవసరాలకు ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడుతోందని, ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు జెండా, ఎజెండాలు పక్కనపెట్టి ముందుకు నడవాలని రాయలసీమ పోరాట సమతి కన్వీనర్, స్టీరింగ్ కమిటీ సభ్యుడు పి.నవీన్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. నీటిప్రాజెక్టులకు కలుగుతున్న అడ్డంకులు, ఇతర రాష్ట్రాల్లో ఏర్పడుతున్న ఇబ్బందులపై ప్రజలనుంచి సంతకాల సేకరణతోబాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన, సిపిఐ,సిపిఎం నాయకులతో చర్చించి ఉద్యమ కార్యాచరణను స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ప్రకటిస్తారని నవీన్ కుమార్ తెలిపారు. రాయలసీమలోని నంద్యాల జిల్లా కొత్తపల్లిమండలం సిద్ధేశ్వరంవద్ద కృష్ణా నదిపై కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఐకానిక్(తీగల) వంతెనకు బదులు 'బ్యారేజీ కమ్‌బ్రిడ్జి' నిర్మాణం చేపట్టాలన్న డిమాండ్, కర్ణాటకరాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తున్న 'అపరభద్ర'ప్రాజెక్టు కారణంగా భవిష్యత్తులో రాయలసీమలోని అన్ని జిల్లాలు తాగునీరు, సాగునీరులేక ఎడారిగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాయలసీమ జిల్లాల్లోని అందరూ ఎమ్మెల్యేలు, ఎంపిలు, అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల ప్రయోజనాల కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు తగిన చర్యలు చేపట్టేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో సీమ ప్రాంత ఎంపిలు, ఎమ్మెల్యేలు చర్చించాలని కోరారు.

రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖరరెడ్డి పిలుపుమేరకు తిరుపతి జిల్లా పరిధిలోని ఉపముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని, సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంను, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదనరెడ్డిని, రాజంపేట ఎమ్మెల్యే మేడ మల్లికార్జునరెడ్డిని రాయలసీమ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నవీన్‌కుమార్‌రెడ్డి కలసి వినతిపత్రం అందజేశారు. తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యేలకు ఫోన్‌ద్వారా సమాచారం తెలియజేసి మద్దతు కోరినట్లు తెలిపారు.

14-2Pg4 :Layout 1 2/14/23 12:18 AM Page 1



వార్త

మన అదృష్ట, దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.

-సర్.డబ్ల్యు.ర్యాలీ

# పేదరికంపై ఇదేనా పోరాటం?


ధనిక, పేదల మధ్య వ్యత్యాసంతగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతోకృషి చేస్తున్నామని, అందుకోసం లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నట్లు పాలకపెద్దలు పదేపదే చెబుతున్నారు. రాజ్యాంగం రూపకర్తలు కూడా ఆ కోణంలోనే రాజ్యాంగాన్ని మనకు అందించారు. పాలకులు చెప్తున్నట్లుగా పేద ప్రజల అభ్యున్నతికి, సంక్షేమానికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు, ఖర్చుపెడుతూనే ఉన్నారు. అయినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశపు మొత్తం సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల సంఖ్యలో కొంత మార్పుకన్పిస్తున్నా వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పథకాల స్థాయిలో పేదల సంఖ్య తగ్గడం లేదనే చెప్పొచ్చు. పేదరికం నిర్మూలన విషయంలో చైనా, ఇండోనేషియా, వియత్నాం తదితర దేశాలతో పోలిస్తే భారత్ చాలా వెనుకబడిపోయింది. భారత్ చెప్పుకోదగ్గ ప్రగతిని పేదరిక నిర్మూలనలో సాధించలేదని ఆర్థిక నిపుణులు కూడా అంగీకరిస్తున్నారు. ప్రభుత్వం గతంలో వెల్లడించిన లెక్కల ప్రకారమే పరిశీలించినా ఈ విషయం స్పష్టమవుతున్నది. 1990లో భారత్‌లో పేదలసంఖ్య 33.8 కోట్లు ఉండగా అది 2013 నాటికి 21.18 కోట్లకు తగ్గింది. అంటే 23ఏళ్లలో కొన్ని లక్షల కోట్లు వెచ్చించిన తర్వాత పేదల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన పిదప 12కోట్లు మాత్రమే తగ్గించగలిగారు. ఇదే సమయంలో పొరుగునున్న చైనాలో నిరుపేదల సంఖ్య 75.6 కోట్ల నుండి రెండున్నర కోట్లకు తగ్గిపోయింది. బ్రెజిల్, ఇండోనేషియా తదితర దేశాల్లో కూడా పేదల సంఖ్య అత్యంత గణనీయంగా తగ్గిపోతున్నది. ప్రపంచం మొత్తం పేదల్లో 30శాతంపైగా భారత్‌లోనే ఉన్నారని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. పేదరికంతోపాటు అసమానత ఆందోళన కలిగించే అంశం. అమెరికా, ఐరోపా, లాటిన్ అమెరికా, ఆసియా దేశాలన్నింటిలోనూ అసమానతలు పెరుగుతున్నట్లు నివేదికల ద్వారా బయటపడుతున్నది. పారిశ్రామిక ఉత్పత్తిరంగంలో చైనా సాధించిన ప్రగతి నుంచే అనేక పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా అతికొద్దిమంది సంపన్నుల్లో అత్యధిక పేదలతో భారత్ తీవ్ర అసమానతల దేశంగా నిలుస్తున్నదని ఇటీవల విడుదల అవుతున్న నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు ఈ పరిస్థితికి కారణమనే విమర్శలను తోసిపుచ్చలేం. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. పేదప్రజల సంపద మాత్రం నానాటికి దిగజారిపోయింది. అలాగే ఇటీవల కాలంలో చైనాలోనూ ప్రైవేట్ వ్యక్తుల సంపద అత్యధికంగా పెరిగింది. దానిని నియంత్రించేందుకు డ్రాగన్ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై పోరును ప్రకటించింది. భారత్‌లోనూ 1980లో 290 శాతం ఉన్న ప్రైవేట్‌వ్యక్తుల సంపద 2020 నాటికి 560శాతానికి పెరిగింది. కొవిడ్ కారణంగా ఈ అసమానతలు మరింతపెరిగిపోయాయి. కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సంలో కోట్లాదిమంది జీవనోపాధి కోల్పోయి ఆదాయం లేక అర్ధాకలితో అల్లాడిపోతుంటే మరోకపక్క కొందరు సంపన్నులు రోజు వెయ్యికోట్లు ఆదాయం సమకూర్చుకున్నారంటే పరిస్థితి ఎలాఉందో అర్థంచేసుకోవచ్చు. భారత్ ఇప్పటికైనా పేదరిక నిర్మూలనలో పటిష్టమైన విధానానికి శ్రీకారం చుట్టాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, అన్నింటి కంటే ముఖ్యంగా మౌలికవసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి కృషిజరగాలి. అందరికి ముఖ్యంగాగ్రామీణ ప్రాంతంలో ఉపాధి కల్పించినట్లు అయితే పేదరికం, ఆదాయ అసమానతలు కొంతమేరకైనా తగ్గించవచ్చు. భారత్‌లో నేటికి 60 శాతం మందికిపైగా వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఈ రంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లోనూ, ఉద్యోగాల్లోనూ పెద్దసంఖ్యలో అందించగలదు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు, లాభసాటిగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు పాలకులుచెబుతున్నా ఆచరణలో కన్పించడంలేదు. రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెట్టింపు చేస్తామని కేంద్రం ప్రకటించినా గడువు దాటిపోయినారెట్టింపు సంగతి దేవుడెరుగు నష్టాలు పెరిగిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు చేపట్టినా రైతులకు గిట్టుబాటుధర అనేది రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది. రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం ఆచరణసాధ్యంకాదని వ్యవసాయ రంగ నిపుణులే అంగీకరిస్తున్నారు. మరోకపక్క భారతీయ కార్మికుల్లో తొంభైశాతం పైగా అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత లేదనే చెప్పొచ్చు. పెరుగుతున్నధరలు, జీవన విధానానికి అనుగుణంగా వారి జీతభత్యాలు పెరగడంలేదనేది అందరికి తెలిసిందే. ఉద్యోగాల్లో మహిళలవాటా సైతం మాటల్లో కాకుండా చేతల్లో పెంచి చూపించాలి. అలాగే స్వచ్ఛమైన నీరు అందకపోవడం, పారిశుద్ధ్యలోపాలు కూడా పేదలఆరోగ్యం ఎదుగుదలను దెబ్బతీస్తున్నాయి. ఆర్థికంగా కోలుకోలేకపోతున్నారు. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సిన తరుణమిది.

> శత్రువు బాణాన్ని ఎదుర్కోవడం సులభమే, కానీ స్నేహితుని కత్తిపోటు నుండి తప్పించుకోవడం కష్టం.



డార్విన్ థామ్సన్

> వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాటు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### అడ్డంకులు, ఆంక్షలు ఎందుకు?

లోకేష్ పాదయాత్రకు జనం స్పందన లేదంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంమొదలెట్టారు. అదే నిజమైతే పోలీసుల ఆంక్షలు ఎందుకు? పాదయాత్ర, సభలు, సమావేశాలు ప్రజాస్వామ్యంలో భాగం. అది రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కు. ప్రసంగం అయిదు నిమిషాల్లో ముగించాలని మైకు లాక్కోవడం ఎందుకు? విధి నిర్వహణలో ఉన్న పోలీసు కానిస్టేబుల్ గుండెపోటుతో మరణిస్తే తొక్కిసలాటలో మరణించినట్లు సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తారు? నిజానికి అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. పాలక పక్షం ప్రజాసమస్యలపై దృష్టి పెట్టకుండా అసత్యప్రచారం చేస్తే మరింత నష్టం జరుగుతుందన్న వాస్తవాన్ని గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రభుత్వవైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులనుజరిపింది. అయితే గ్రామీణస్థాయిలో పేదలకు అందించే వైద్యంనానాటికీ విస్మరణకు గురవుతుండడంబాధాకరం. నేటికీ ఇక్కడిప్రజలు సాధారణ రోగాలకు కూడా 50-60మైళ్లు వెళ్లాల్సిన దుస్థితి నేడు నెలకొంది. ఇక అత్యవసర పరిస్థితులలో వైద్యం అనేది అందని ద్రాక్షగానే ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇంకా అంబులెన్స్ సౌకర్యం లేని ప్రాంతాలు, ఇంజెక్షన్లు, మందులు లేని ఆస్పత్రులు 60 శాతం దాకా ఉన్నాయన్న జాతీయ ఆరోగ్య మిషన్ వారి వార్షిక నివేదిక బట్టి తెలుస్తోంది. దీనిని బట్టి మన ప్రజారోగ్య వ్యవస్థ ఎలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నదో విదితమవుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇ-రేస్‌తో పెరిగిన హైదరాబాద్ కీర్తి

హుస్సేన్‌సాగర్ తీరాన రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ కో సంయుక్తంగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఇ-రేస్ పోటీలను విజయవంతంగా నిర్వహించడంతో హైదరాబాద్ కీర్తి అంతర్జాతీయంగా మరింత పెరిగింది. ప్రపంచస్థాయికి ఏమాత్రం తీసిపోకుండా నిర్వహించిన ఇ-రేస్ పోటీలకు దేశంలోనే తొలిసారిగా భాగ్యనగరం అతిథ్యం ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణం. ఎలక్ట్రిక్ కార్లతో ఈ పోటీలను చూసేందుకు సినీతారలు, ఇతర సెలబ్రేటీలు తరలివచ్చి పోటీలకు వన్నె తెచ్చారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి

ఎట్టకేలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు పూర్తిగా భర్తీ కావడం సంతోషదాయకం. ఇందుకు గతకొంత కాలంగా సుప్రీం కోర్టు కొలీజియం చూపిస్తున్న చొరవ ఫలితమేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇందుకు వారిని అభినందించాలి. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల హైకోర్టులు, ఆ కింది కోర్టులలో న్యాయమూర్తులు, ఇతర సిబ్బంది ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి. కేంద్రంలోని వివిధ ట్రిబ్యునళ్లు, నేరపరిశోధన విభాగాల్లోని ఖాళీలను కూడా భర్తీ చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా గట్టి కృషి జరగాలి. దశాబ్దాల తరబడి లక్షల సంఖ్యలో కేసులు పరిష్కారం కావడం లేదు. నేరగాళ్లకు శిక్షపడటం లేదు. దీంతో ఘరానాపెద్దలు, మోసగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. న్యాయవ్యవస్థకు సవాళ్లు విసురుతున్నారు. కేంద్రంలో పూర్తిమెజారిటీతో అధికారంలో ఉన్న పాలకులు ఎటువంటి సంకుచిత ఆలోచనలకు, అనుమానాలకు తావివ్వకుండాన్యాయవ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధాన్యం డబ్బులేవి?

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు నిలిచిపోయాయి. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే సగం ధాన్యం ఉండిపోయింది. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో ఇంకా నూర్చవలసిన కుప్పలు కూడా రైతులు అలాగే ఉంచేశారు. రోజులు గడచిన కొద్దీ ధాన్యమంతా ఎలుకలపాలు అవుతోంది. మరోవైపు అమ్మిన ధాన్యానికి నెలలు గడుస్తున్నా డబ్బురాని దుస్థితి నెలకొంది. తీసుకువచ్చిన రుణాలకు రోజురోజుకువడ్డీ భారం పెరిగిపోతున్నాయి. ఈ పాలకుల అసమర్థ పాలనతో రైతులపరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

-ఉప్పలపాటి రాజా, గంగన్నపాలెం, ఏలూరుజిల్లా

### భాషా పండితుల సమస్యలు తీర్చండి!

దశాబ్దాల నుండి ద్వితీయశ్రేణి భాషాపండితులుగా పనిచేస్తున్న పండితులను స్కూల్ అసిస్టెంట్ స్థాయికి పెంచాలనే సంకల్పంతో, వారి సమస్యలను అర్థంచేసుకున్న మాతృభాషాభిమాని, కవి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2018 ప్రపంచతెలుగు మహాసభల సందర్భంగా హామీ ఇవ్వడం భాషా పండితులకు సంతోషాన్నిఇచ్చింది. అందుకు అనుగుణంగా చర్యలకు పూనుకున్నది. జీవో2,3లను కూడా జారీచేసింది. ఎలాంటి పదోన్నతులు లేక పదవీవిరమణ చేస్తున్న భాషాపండితుల కలను సాకారంచేసేదిశగా తెలంగాణప్రభుత్వంచర్యలు చేపట్టాలి.

-యాదవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విద్య

*రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది.*



డా.సంగని మల్లేశ్వర్

ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వైద్యం, విద్యావ్యాప్తి, ఇతర వేటి పరిష్కారానికి ఉమ్మడి రాష్ట్రంలో ప్రయారిటీ కాలేదు. మిలిదశ ఉద్యమ సమయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన కేజి టు పిజి హామీకి కట్టుబడి నిర్మించిన 'మన ఊరు-మన బడి' తొలి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 700 పాఠశాలలను ఒకేరోజు ప్రారంభించడం సంతోషకరం. విద్యార్థులు పలకతో వచ్చి పట్టాతో ఇంటికి వెళ్లే విధంగా నాడు మహాత్మాజ్యోతిరావు పూలే బహుజనులకు విద్య లేకపోవడం ప్రధాన కారణం అనే సత్యాన్ని గుర్తించి విద్యాభివృద్ధికి కృషి చేస్తే నేడు ముఖ్యమంత్రి భావితరానికి బతుకునిచ్చే గురుకులాలు స్థాపించి తరతరాలు గుర్తించే బీజమై అక్షరజ్యోతిని వెలిగించేందుకు అధునాతన హంగులతో ఒకే చోట జ్ఞాననిధి ఏర్పాటుచేశారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు- మన బడి' బుడిబుడి అడుగులు వేస్తున్నది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో రూ.11.50 కోట్ల వ్యయంతో నిర్మించారు. గుణాత్మక మార్పుకు ఒడిగట్టి భావిభారత సరస్వతి పుత్రులకు వెలుతురునిచ్చే విధంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, బాలికల గురుకులాలు తీర్చిదిద్ది, జీవితగమ్యానికి దారిచూపిన కేజీ టు పిజి సత్ఫలితాలు ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత విద్యాప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట వేయడం వల్ల సర్కారు బడి వద్దు అనే రోజులు పోయి సర్కారు బడి ముద్దు అనే రోజులొచ్చాయి. విద్యారంగంలో కేసిఆర్ సమూల మార్పులు తెచ్చారు. ఒకతరం చదివితే ఇక ఆ సమాజానికి తిరుగులేదని నమ్మి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను పెంచేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనితో తెలంగాణ సర్కారు బడులకు ప్రాధాన్యం పెరిగింది. ప్రభుత్వ గురుకులాల్లో అడ్మిషన్ల కోసం పెరుగుతున్న పోటీ ఇందుకు నిదర్శనం. మన ఊరు- మన బడి కోసం తొలివిడతలో భాగంగా ఎంపికచేసిన పాఠశాలలు 2023 ఫిబ్రవరి 1న ప్రారంభించబడ్డాయి. అందులో భాగంగా ఇటీవల ఆరెకరాల విస్తీర్ణంలో ప్రారంభించిన గంభీరావు పేట కేజి టు పీజి క్యాంపస్ కార్పొరేట్ విద్యాసంస్థలను అధిగమించింది. మొత్తం 70 తరగతి గదుల్లో 3500 మంది తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో అభ్యసించేందుకు ఆధునిక హంగులతో



ఎడ్యుకేషన్ హబ్‌లా ఈ సముదాయం నిర్మించబడింది. 'మన ఊరు- మనబడి' అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం లాగా కాకుండా ప్రజలు కూడా భాగస్వాములై ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కెటిఆర్ 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా పిలుపునిచ్చారు. భాగస్వాములను చేసేందుకు ఆకర్షితమైన ఆఫర్ ఇచ్చింది. ఒక ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు రూ. ఒక కోటి, అంతకుమించి ఆర్థిక సహాయంచేస్తే దాతలు సూచించిన పేరును ఆ పాఠశాలకు, రూ.10 లక్షలకుపైగా సహాయం అందిస్తే దాతలు సూచించిన పేరును ఒక తరగతి గదికి పెట్టుకొని సార్థకం చేసుకోవాలని తెలంగాణప్రభుత్వం ఆహ్వానించింది. నిన్న,మొన్నటి దాకా శిథిలావస్థలో కునారిల్లిన పాఠశాలలు సైతం నేడు అధునాతన హంగులతో కొత్త సొగసును సంతరించుకుంటూ, రాష్ట్రం అంతటా అసలు, సిసలైన సరస్వతీ నిలయాలుగా మారుతున్నాయి. విద్యాప్రమాణాలు పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం తొలిగా గురుకులాలకు శ్రీకారం చుట్టింది. మన ఊరు- మన బడి అనేది తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన అద్భుతమైన పథకం. వచ్చిన ఆదరణతో కొత్త ఒరవడి 'మన ఊరు-మనబడి' కార్యక్రమంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయడమే సర్కారు ఉద్దేశం. మానవ జన్మకు ఇంకేం కావాలి. తనకు జన్మనిచ్చిన ఊరుకు ఏమైనా చేద్దామనే ఆలోచన అందరికి రాదు. ఒకవేళ జన్మసార్థకత చేసుకోవడానికి కొన్నిసార్లు ప్రయత్నం చేసినా అవకాశం దొరకదు. బతుకు తెరువు కోసం విదేశాలకు వెళ్లి నాలుగు పైసలు కూడపెట్టుకున్నాకా తనకు ఓనమాలు నేర్పిన బడి అనే దేవాలయంలో పూజలు చేద్దామంటే సమయం కుదరదు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 2021 బడ్జెట్ సమావేశాల్లో కొత్త పథకాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న 18,84,169 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరు, కొన సాగింపుతోపాటు దశలవారీగా డిజిటల్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మౌలికవసతుల ఏర్పాటుకై ఈ పథకం రూపొందించబడింది. ఇందుకోసం 7,289 కోట్ల రూపాయలతో 'మన ఊరు-మ బడి' ప్రణాళికకు రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2021-22 విద్యాసంవత్సరంలో మొదటి దశలో 65 శాతం (సుమారు 13 లక్షల మంది) విద్యార్థులను కవర్ చేసేలా మొత్తం పాఠశాలల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న 9,123 (35 శాతం) పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించనుంది. ఇందుకోసం మొదటి దశలో దాదాపు రూ.3,497.62 కోట్లుఖర్చు చేయనున్నారు. పిల్లల చదువులకు సరికొత్త భరోసాను కెసిఆర్ ప్రభుత్వం కల్పించింది. 2023-24 వార్షిక బడ్జెట్ మొత్తంలో విద్యారంగానికి 10.2 శాతం నిధులు, 29,616 కోట్లు కేటాయించి కెసిఆర్ చిత్తశుద్ధిని చాటుకున్నారు. ●

# కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ప్రజానుకూలమేనా?



శ్రీనివాస్ గుండోజు

ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులు మాత్రమే. రాజులు కారనే అక్షర సత్యాలను నేటి పాలకులు మరచిపోతున్నట్టు కనిపిస్తోంది. కేంద్రంలోని సర్కార్ తీరు చూస్తుంటే ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, వాటాల అమ్మకాలు, ఒకరిద్దరు కార్పొరేట్ బడాబాబుల అర్హతలేని కంపెనీలకు ప్రభుత్వ కాంట్రాక్టులు అప్పగింత, అంబానీ, అదానీలకు అప్పనంగా జాతి సంపదను దోచిపెట్టడాలు, కార్పొరేట్ శక్తులకు లబ్ధిచేకూరేలా వ్యవసాయ సాగుచట్టాల రూపకల్పన, పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల, ఆహార పదార్థాలపై అంత్యక్రియలపై జిఎస్టీ వడ్డింపులు లాంటి నిర్ణయాలపై ఎన్నో విమర్శలు, ఆరోపణలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్నప్పటికీ ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పాలకులు ఆయా ప్రభుత్వ నిర్ణయాలపై, చట్టాలపై ఆరోపణలకు, విమర్శలకు స్పందించకపోవడం నిజంగా శోచనీయం. ఈ తీరుతో కేంద్రప్రభుత్వానికి సామాన్య ప్రజలు, విద్యావంతులు, మేధావులు దూరం అయ్యే అవకాశాలు లేకపోలేదు. ఇక అదానీ షేర్లపై హిండెన్‌బర్గ్ సంస్థ వెల్లడించిన సంచలన నివేదిక ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నప్పటికీ, అదానీ నష్టపోతే దేశంలోని ప్రజలు ఇన్వెస్ట్ చేసిన ఎల్ఐసి, ఎసిబిఐ లాంటి సంస్థలు నష్టపోవాల్సిన విధంగా పరిస్థితులు తయారయ్యాయనే విషయాలపై సైతం కేంద్రం ఇప్పటివరకు స్పందించకపోవడం, అదానీ చేస్తున్న ఆర్థిక కుంభకోణాలకు కేంద్రం ఫుల్ సపోర్టు ఉందనే ఆరోపణలకు బలం చేకూరుస్తోంది. 2009 నాటి సత్యం కుంభకోణాన్ని ఓసారి పరిశీలిస్తే లేని లాభాలు ఉన్నట్లు చూపించి 8వేల కోట్ల మోసానికి పాల్పడ్డ సత్యం రామలింగరాజుకు కోర్టు ఏడుయేళ్లు జైలు శిక్ష వేసి 14 ఏళ్లపాటు సెక్యూరిటీస్ మార్కెట్‌లోకి అడుగు పెట్టకుండా రామలింగరాజుపై నిషేధాజ్ఞలు విధించింది. అప్పట్లో సత్యం స్కాం మాత్రమే దేశంలో అతిపెద్ద ఆర్థిక కుంభకోణం. కానీ ఇప్పుడు ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక కుంభకోణంగా హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ స్కామ్‌ను బయటపెట్టింది. సమ న్యాయం పాటించి కోర్టులు శిక్షవేస్తే అదానీకి 700 ఏళ్లు శిక్ష పడుతుందని ఆర్థిక విశ్లేషకుల అంచనా. మరి కేంద్ర ప్రభుత్వం అదానీ చేసిన అతిపెద్ద ఆర్థిక కుంభకోణంపై విచారణ చేపట్టి శిక్షించగలదా? అంటే ఖచ్చితంగా 'నో' అనే చెప్పాలి. ఎందుకంటే కేంద్రప్రభుత్వం అదానీకి ఎలా సహకరిస్తూ వస్తోందో అదానీ కోసం చట్టాలను, నిబంధనలను మారుస్తూ జాతి సంపదను అదానీకి దోచిపెడుతోందో పలువురు ఆర్థిక నిపుణులు పలు సందర్భాల్లో చేసిన విమర్శలకు కేంద్రం జవాబు ఇవ్వని పరిస్థితులను పరిశీలిస్తే అర్థమవుతుంది. అదానీ వ్యవహారానికి సంబంధించి అదానీకి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఫలితంగా అదానీ అక్రమంగా ప్రభుత్వ కాంట్రాక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలు పొందడం, కేవలం గడచిన మూడేళ్లలోనే ప్రపంచ కుబేరుల పంచన అదానీ చేరడం జరిగిందని పలువురు మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ మేరకు ఆయా మేధావులు, విశ్లేషకులు వెలువరుస్తున్న విషయాలను చూస్తే వారి ఆరోపణల్లో నిజాలు ఉన్నాయనే భావన కలుగుతుంది. 2018లో అహ్మదాబాద్, మంగుళూరు, లక్నో, జైపూర్, గౌహతి, తిరువనంతపురం లాంటి ఆరు విమానాశ్రయాలను కేంద్రం ప్రైవేట్‌పరం చేయాలని నిర్ణయించినప్పుడు ఇందులో నాలుగు విమానాశ్రయాలు మంచి లాభాల్లో ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం జరిగింది. ఆయా నిబంధనలతో ముఖ్యంగా విమానాశ్రయం బిడ్డింగ్‌లో పాల్గొనే సంస్థ గతంలో విమానాశ్రయాలను నిర్వహించిన అనుభవం కలిగి ఉండాలి. ఒకే సంస్థకు రెండు విమానాశ్రయాలను కేటాయించకూడదు. అలాగే 30 ఏళ్లకు మించి విమానాశ్రయాలను లీజుకు ఇవ్వకూడదు. కేంద్రం నీతి ఆయోగ్ నిబంధనలను పాటించినట్లయితే అదానీ కంపెనీకి ఒక్క విమానాశ్రయాన్ని సైతం కట్టబెట్టే అవకాశమే లేదని విశ్లేషకులు తెలుపుతున్నారు. కానీ 2019లో ఒకటికాదు, రెండు కాదు ఏకంగా ఆరు విమానాశ్రయాలను, 30 ఏళ్లు కాదు ఏకంగా 50 ఏళ్లపాటు నిర్వహించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అప్పచెప్పేసింది. గత విమానాశ్రయాల బిడ్డింగ్‌ల విషయాలను తరచిచూస్తే, విమానాశ్రయాలను నిర్వహించడంలో విశేష అనుభవం కలిగిన జిఎంఆర్ కంపెనీ తాము ఢిల్లీ, ముంబై రెండు ఎయిర్‌పోర్ట్‌లను నిర్వహిస్తామని అడిగినప్పటికీ ఒకే కంపెనీకి రెండు ఎయిర్‌పోర్టులు ఇవ్వరాదనే డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ నిబంధనలను అనుసరించి జిఎంఆర్ ప్రపోజల్‌ను తిరస్కరించిన సందర్భాలున్నాయి. ఒక్క విమానాశ్రాయలే కాదు అదానీ సొంతం చేసుకున్న ఏ ప్రభుత్వరంగ సంస్థ అమ్మకం, కొనుగోలు తీరును పరిశీలించినా అదానీ కోసం కేంద్రం చట్టాలను, నిబంధనలను సవరించి, తుంగలోతొక్కేసి ఏవిధంగా జాతి సంపదను అదానీకి కట్టబెడుతూ వెళుతున్నాదో అర్థమవుతుంది. సామాన్యులపై పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను భారం వేస్తూ, దేశంకోసం దేశభక్తి పేరుతో తన తప్పిదాలను ఏవిధంగా సమర్థించుకోగలదో కేంద్రం దేశ ప్రజలకు విరించాల్సిన అవసరం ఉంది. ●

# ఆర్థిక సవాళ్లతో సతమతమవుతున్న పాకిస్థాన్

డా.ఎ.కుమారస్వామి

పాకిస్థాన్‌లో రోజురోజుకు దిగజారిపోతున్న ఆర్థిక వ్యవస్థ ఒకవైపు, వరదల కారణంగా మూడోవంతు భూభాగం తీవ్రంగా దెబ్బతిని పంట ఉత్పత్తి చేసే భూ కమతాలు, ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మతతత్వ, ఉగ్రవాదంతో ప్రపంచ దేశాలను భయభ్రాంతులకు గురిచేసిన పాకిస్థాన్ నేడు అదే ఉగ్రవాద చర్యలతో ఆర్థికవ్యవస్థ క్షీణించి అస్థిరపాలన పర్యవసానంగా కనీసం ప్రజలకు తినడానికి తిండి కూడా అందించలేని దౌర్భాగ్యమైన స్థితి. మరోవైపు బెలూచిస్థాన్ ప్రాంత ప్రజలు భారత్‌లో చేరతామని పాక్‌కి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారు. ప్రస్తుతం పాకిస్థాన్ పరిస్థితి శ్రీలంకలో ఉన్న సంక్షోభాన్ని తలపిస్తుంది. వీటన్నింటికితోడుగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి రుణం పొందే అవకాశం కష్టతరంగా మారింది. అణ్వస్త్ర దేశంగా విర్రవీగే పాకిస్థాన్ నేడు అప్పులకోసం విదేశాల ముందు మోకారిల్లాల్సిన పరిస్థితి దాపురించింది అంటూ ఏకంగా పాకిస్థాన్ ప్రధాన మంత్రి షహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలు పాక్ దుస్థితికి తార్కాణం. దక్షిణాసియా దేశమైన పాకిస్థాన్ భారతదేశం కంటే ఒక రోజు ముందు స్వాతంత్ర్యం సాధించింది. పాకిస్థాన్ సారవంతమైన నేలను కలిగిన దేశం. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగాన్ని, పాలన వ్యవస్థను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిర్వీర్యం చేస్తూ వచ్చింది. పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంతో బియ్యం,గోధుమలు, వంట గ్యాస్ వంటి కనీస అవసరాల కోసం ప్రజలు ఘర్షణ పడుతున్న సంఘటనలు ప్రసార మాధ్యమాల్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాకిస్థాన్‌లో 2022తో పోలిస్తే 2023 జనవరి నాటికి విపరీతంగా ధరలపెరుగుదలతో ప్రజలకు పూటగడవడమే కష్టంగా మారి,నిత్యావసరాల సరుకుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. గత సంవత్సరం గ్యాస్ సిలిండర్ ధర రూ. 2373 ఉండగా, ఈ సంవత్సరం జనవరి నాటికి రూ.2680కి చేరింది. పెసరపప్పు కిలో రూ.172 ఉండగా నేడు రూ.260, కిలో చికెన్ రూ.203 ఉండగా, నేడు రూ.366కు పెరిగింది. గత సంవత్సరం డజన్ అరటిపండ్లు రూ.83 ఉగా ఈ సంవత్సరం రూ.120కి పెరిగింది. 20కిలోల గోధుమపిండి ధర రూ.1112 ఉండగా ఈ ఏడాదికి రూ.1812కు చేరింది. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు 10.19 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరడంతో మూడు వారాలకు సరిపడా దిగుమతులను మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 50 శాతానికిపైగా క్షీణించాయి. పాకిస్థాన్ ప్రభుత్వం తన ఆదాయంలో ఎక్కువ శాతం రక్షణ రంగానికి ఖర్చు చేస్తోంది. దీంతో ప్రస్తుతం పాకిస్థాన్ ద్రవ్యోల్బణం రేటు 28.7 శాతంగా ఉంది. దీంతో పాకిస్థాన్ ఆర్థిక సహాయం కోసం యూఏఈ, సౌదీ అరేబియా లాంటి దేశాల వైపు చూస్తోంది. పాకిస్థాన్‌లో 2010నుంచి 2020 వరకు ఎకనామిక్ గ్రోత్ కేవలం 1.5శాతం మాత్రమేఉంది. పాకిస్థాన్‌కు అప్పులు కూడా పుట్టడం లేదు. తమది చెప్పుకోవడానికి అణ్వస్త్ర దేశమైనా అప్పుల కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్వయంగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వాపోయారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో మిత్రదేశాల నుంచి మరిన్ని రుణాలను అడగాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. గత 70ఏళ్ల కాలంలో ప్రభుత్వాలు ఆర్థికపరమైన సవాళ్లను ఎదుర్కోలేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. విదేశాల



నుంచి అప్పులు తీసుకోవడం పరిష్కారం కాదన్న షహబాజ్ షరీఫ్ ఆ తర్వాత రుణాలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం సౌదీ అరేబియా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,పాకిస్థాన్‌కు రుణాలను మంజూరు చేస్తూ ఆదుకుంటున్నాయి. పాకిస్థాన్ పెంచి పోషించిన తెహ్రీక్ ఇ తాలిబాన్ పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారారు. తాలిబన్లు పాకిస్థాన్‌కు అత్యంత కీలక ప్రాంతాలైన ఖైబర్ ఫక్తున్‌ఖ్వా, బెలూచిస్తాన్, పంజాబ్ లాంటి ప్రదేశాల్లో సైన్యం, పోలీసు టార్గెట్‌గా పనిచేస్తూ అనేక ఉగ్రవాద సంస్థలను తమలో కలుపుకుని పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. ఇక్కడ చెప్పుకోవలసిన మరో అంశం ఏంటంటే పాకిస్థాన్‌లో బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీలను తాలిబన్లు తమ సంస్థలో విలీనం చేసుకున్నట్లు కూడా పాకిస్థాన్ నిఘావర్గాలు పేర్కొన్నాయి. పాకిస్థాన్ స్థానిక యువకులను తాలిబన్లు సైన్యంలో చేర్చుకుంటూ, ఆయుధ శిక్షణ కూడా అందిస్తుంది. దీంతో పాకిస్థాన్ ప్రభుత్వం తాలిబన్లు తమను కఠినంగా అణచివేస్తారని భయాందోళనకు గురి అవుతుంది. ఒకవేళ తాలిబన్ల మీద పాకిస్థాన్ యుద్ధం చేయాల్సి వస్తే ఎదుర్కోలేని దుస్థితి నెలకొంది. అఫ్ఘానిస్థాన్ దగ్గర నాటో దళాలకు చెందిన సుమారుగా 22వేల వాహనాలు, వీటితోపాటుగా అమెరికా సైన్యం దాదాపు 64వేల మిషన్ గన్స్‌ను అఫ్ఘాన్‌లోనే వదిలివెళ్లారు. ఎం16,ఏ47 రకానికి చెందిన ఆయుధాలు సమారుగా మూడు లక్షలకుపైగా అఫ్ఘాన్‌లో ఉన్నట్లుగా సమాచారం. కాబట్టి ఇంత ఆధునికమైన ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ కలిగిన తాలిబన్ల మీద పాకిస్థాన్ సైన్యం ఏవిధంగా విజయం సాధించగలదు? తినడానికి తిండి లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎదిరించగలరా? అనే ప్రశ్న తలెత్తుతోంది. గణాంకాల ప్రకారం కేవలం 68శాతం మంది పిల్లలుమాత్రమే ప్రాథమిక విద్యను పూర్తి చేసినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. వీటితోపాటుగా ప్రపంచంలోనే అతి తక్కువగా అక్షరాస్యత కలిగినదేశం. అక్కడ 34.8శాతం మిలిటెంట్లవైపు ఆకర్షిస్తున్న హక్కానీ యూనివర్సిటీలు కాకుండా పూర్వవైభవం తీసుకొచ్చి యువతను దేశాభివృద్ధికి పాల్పడేవారిలా విద్యావ్యవస్థను తీసుకొచ్చి అందరికీ విద్యను అందించాలి. విద్య వైపు మళ్లించి వారిని అత్యున్నత పౌరులుగా తీర్చిదిద్ది ఆ దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడినట్లయితే ప్రపంచమంతా కూడా సంతోషిస్తుంది. భారత్‌తో సత్సంబంధాలు ఏర్పరచుకోవటమే పాక్‌కి మేలు అంటూ పాకిస్థాన్ రక్షణనిపుణులు ప్రభుత్వానికి సలహాఇస్తున్నారు. దీంతోనే పాకిస్థాన్ శ్రేయస్సు ముడిపడి ఉంది అంటున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి కాశ్మీర్ విషయంలో కాశ్మీర్ పాకిస్థాన్‌దే అంటూ నానా యాగి చేసిన పాకిస్థాన్ కాశ్మీర్ అంశంపైనా సామరస్యపూర్వకంగా ఒక నిర్ణయానికి రావాలి. తద్వారా రెండుదేశాలు అభివృద్ధి సాధిస్తాయని పాక్ ఉపదేశించే వచనం అందుకుంది. భారత్‌తో మూడుయుద్ధాల్లో తలపడ్డ వాటివల్ల కష్టాలు, పేదరికం, నిరుద్యోగం మిగిలాయి. మూడు యుద్ధాలతో ఇప్పుడు తాము పాఠాలు నేర్చుకున్నాం అన్నారు. ఇప్పుడు శాంతియుతంగా జీవించాలని అనుకుంటున్నామని కాశ్మీర్‌వంటి సమస్యలపై భారత ప్రధాని మోడీ నిజాయితీగా చర్చలు జరపాలని పాక్ ప్రధాని పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌లోని ఆర్థిక సంక్షోభానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా రాజకీయ అనిశ్చితి కారణంగా ఏ ప్రభుత్వం కూడా సంవత్సరాలు కొనసాగే పరిస్థితి లేదు. పైగా ఆర్మీ జనరల్స్ పాలనలో జోక్యం పాకిస్థాన్ పాలనా వైఫల్యానికి ఒక కారణంగా భావించవచ్చు. ఇమ్రాన్‌ఖాన్ పాలన కాలంలోనే ఆర్థిక వ్యవస్థ కట్టడి కోసం ప్రభుత్వం అనేక చర్యలను ప్రారంభించింది. ఏకంగా ప్రభుత్వం వాహనాలను, అమెరికాలోని పాకిస్థాన్‌కు చెందిన విలువైన భవనాన్ని అమ్ముకోవడం ఈపరిస్థితికి పరాకాష్ఠగా చెప్పవచ్చు. 1971 సంవత్సరంలో ఏకంగా బంగ్లాదేశ్ స్వాతంత్ర కోసమే కృషి చేసిన దేశం మనది. భారతదేశం సర్వేజనా సుఖినోభవంతు కోరుకుంటోంది. ప్రపంచ శాంతికి కృషి చేస్తోంది. కాబట్టి ఇప్పటికైనా పాకిస్థాన్ గుణపాఠం నేర్చుకుని నిజంగా నేర్చుకున్నట్లయితే కాశ్మీర్ విషయాన్ని ముందుకు వచ్చి ఖచ్చితంగా అది భారత భూభాగానికి అందించాల్సిన అవసరం ఉంది. ●


14-02Pg5:Layout 1 2/14/23 12:15 AM Page 1



# 35 వేలు దాటిన భూకంప మృతులు

## 90 వేలమందికిపైగా గాయాలు, 4.7 తీవ్రతతో మరోసారి టర్కీలో ప్రకంపనలు





**ఇస్తాంబుల్, ఫిబ్రవరి 13:** టర్కీ, సిరియాల్లో 7 రోజుల క్రితం సంభవించిన భూకంపం వల్ల మరణించినవారి సంఖ్య ఈ నెల 13 వరకల్లా 35 వేలు దాటింది. టర్కీలో 31,643మంది, సిరియాలో 3581 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు దేశాల్లో కలిపి మొత్తం 35,224మంది మరణించారు. మరో 90 వేలమందికిపైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఒక్క టర్కీలోనే గాయపడినవారి సంఖ్య 80 వేలు దాటింది. శవాలను ఖననం చేయడానికి టర్కీలోని భూకంపప్రాంతాల్లోని శ్మశానాల్లో బుల్డోజర్లు, పొక్లెయిన్లు నిరంతరం పని చేస్తున్నాయి. భూకంపం సంభవించి ఆదివారానికి 6 రోజులు గడిచినా..శిథిలాల నుంచి ఇంకా కొందరు ప్రాణాలతో బయటపడ్డారు. హతాయ్ ప్రావిన్స్‌లో ఓ గర్భిణీని గుర్తించిన సహాయక సిబ్బంది ఆమెను ఆస్పత్రికి తరలించారు. అదియామన్ నగరంలో ఇద్దరు చిన్నారులను శిథిలాల నుంచి సజీవంగా కాపాడారు. వీరిలో ఒకరు ఆరేళ్ల బాలుడు కాగా, మరొకరు బాలిక. కిరిఖాన్ నగరంలో 88 యేళ్ల వృద్ధురాలిని రక్షించినట్లు టర్కీ, జర్మనీ సహాయక బృందాలు తెలిపాయి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని గుర్తించేందుకు థర్మల్ కెమెరాలులాంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తున్నారు. భారీ భూకంపం వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం నుంచి కోలుకోవడానికి ఈ రెండు దేశాలకు ఎంత సమయం పడుతుందన్నది చెప్పలేని పరిస్థితి. భూకంపం ధాటికి కుప్పకూలిన వేలాది భవనాల శిథిలాల కింద ఇంకా ఎవరైనా సజీవంగా ఉన్నారా.? అన్నదానిపై స్పష్టత లేకుండాపోయింది. శిథిలాల తొలగింపు పూర్తయినప్పుడే ప్రాణ నష్టం గురించిన స్పష్టత వస్తుంది. ఈ భూకంపం నుంచి బతికి బయటపడినవారిలోనూ లక్షలాదిమంది నిరాశ్రయులుగా మారారు. వారందరికీ పునరావాసం కల్పించాల్సి ఉంది. తక్షణం వారికి కనీస వసతులు కల్పించే పనిలో టర్కీ ప్రభుత్వంతోపాటు ప్రపంచ దాతృత్వ సంస్థలు నిమగ్నమయ్యాయి. మరోవైపు సిరియా పరిస్థితి కాస్త భిన్నమైందన్నది గమనార్హం. టర్కీతో పోలిస్తే భూకంపం వల్ల జరిగిన ప్రాణ నష్టం తక్కువే అయినా..ఆ దేశంలో స్థిరమైన ప్రభుత్వం లేకపోవడం మరో సమస్య. కొన్ని ప్రాంతాలు ఇంకా తీవ్రవాదుల ఆధీనంలోనే ఉన్నాయి.

**టర్కీలో మళ్లీ భూకంపం, తీవ్రత 4.7:** టర్కీలో మొదటి ప్రకంపనలు వారం రోజుల క్రితం(గత సోమవారం) రాగా, తాజాగా ఆదివారం అర్ధరాత్రివేళ పలు చోట్ల భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 4.7గా ప్రకంపనలు నమోదయ్యాయని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. దక్షిణ టర్కీ నగరం కహ్రమన్మరాస్ సమీపంలో 15.7 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయితే, ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం లేదు.



# జిఎస్‌టి పరిహారం జాప్యంలో రాష్ట్ర ప్రభుత్వాలదే లోపం

## ఏజి సర్టిఫికెట్ ఇస్తే..బకాయిలు చెల్లిస్తాం

### 2017-18 నుంచి కేరళ ఆ సర్టిఫికెట్లు ఇవ్వలేదు

### ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** జిఎస్‌టి పరిహార చెల్లింపుల్లో కేంద్రం జాప్యం చేస్తోందంటూ ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న పలు రాష్ట్రాల నుంచి విమర్శలు వచ్చిన నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వివరణ ఇచ్చారు. సోమవారం ఈ అంశంపై లోక్‌సభలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. ఆయా రాష్ట్రాలు అకౌంటెంట్ జనరల్ (ఎజి) సర్టిఫికెట్ సమర్పించకపోవడం వల్లే జిఎస్‌టి పరిహార చెల్లింపు ఆలస్యమవుతోందని ఆమె వెల్లడించారు. 2017..18 నుంచి కేరళ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కసారి కూడా అలాంటి సర్టిఫికెట్ సమర్పించలేదని ఆమె గుర్తు చేశారు. గతేడాది మే 31 వరకు అన్ని రాష్ట్రాలకు రూ.86,912 కోట్లమేర జిఎస్‌టి పరిహారం విడుదల చేశామని ఆమె తెలిపారు. జిఎస్‌టి పరిహారాన్ని ఎవరికి విడుదల చేయాలనేది చట్టప్రకారం జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయిస్తుంది తప్ప..కేంద్ర 'ప్రభుత్వం కాదని ఆమె అన్నారు. జిఎస్‌టి చెల్లింపులకు ఎజి ధ్రువీకరణ పత్రం తప్పనిసరని ఆమె తెలిపారు. ఒకేళ ఆ సర్టిఫికెట్ పొందడంలో ఆలస్యం జరిగితే..అది ఎజికి, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అంశమని, అది వారే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. సర్టిఫికెట్ కేంద్రానికి చేరడంలో ఆలస్యం జరగడం వల్ల జిఎస్‌టి పరిహారం బకాయి పడుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ అంశంలో కేరళఎంపి ఎన్‌కెప్రేమచంద్రన్ అనుబంధ ప్రశ్న సంధించగా, రాష్ట్ర ప్రభుత్వంతో ఒకసారి కూర్చొని ఎజి సర్టిఫికెట్ పంపించాలని కోరాలని ఆమె సూచించారు. ఆ సర్టిఫికెట్లను స్వీకరించాక బకాయిలను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడు ప్రభుత్వం 2017-18కి ఎజి సర్టిఫికెట్ ఇచ్చాక నిధులు విడుదల చేశామని ఆమెగుర్తుచేశారు. తమిళనాడువిషయంలోనే 2020-21కి రూ.4223 కోట్ల పరిహారానికి ఎజి సర్టిఫికెట్లు రాగా, కొన్ని వివాదాలు ఉన్నప్పటికీ ప్రాసెస్ చేశామని, బకాయిలను క్లియర్ చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 82, మృతులు ముగ్గురు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,84,200

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 82 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,200కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,610మంది కోలుకోగా 1837మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,753కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగామరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 81,37,294కిచేరగా,79,88,788మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,30,136కిచేరింది.అందులో 67,57,314మంది కోలుకున్నారు.71,579మందిమరణించారు.కర్నాటకలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 40,73.197కిచేరింది.అందులో40,32,751మందికోలుకున్నారు.40,309 మంది మరణించారు.తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,94,728కి చేరింది. అందులో 35,56,632మంది కోలుకున్నారు. 38,049మంది మరణించారు.

# రాహుల్‌గాంధీకి లోక్‌సభ సెక్రటేరియట్ నోటీసు

## రేపటిలోగా పార్లమెంట్‌కు వివరణ ఇవ్వాలి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పార్లమెంట్‌కు తప్పనిసరిగా క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి నిశికాంత్‌దూబే సోమవారం అన్నారు. లేదంటే లోక్‌సభలో ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్‌గాంధీ తన సీటు కోల్పోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. ప్రధాని మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఇద్దరు బిజెపి ఎంపిలు దూబే, ప్రహ్లాద్‌జోషి అధికార ఉల్లంఘన నోటీసు దాఖలు చేశారని, దానికి సమాధానం పార్లమెంట్‌కు నివేదించాలని ఆదివారం లోక్‌సభ సెక్రటేరియట్ రాహుల్‌గాంధీని అడిగింది. దీనిపై బుధ వారం కల్లా సభలో స్పందించాలని లోక్‌సభ సెక్రటేరియట్ కోరింది. బిజెపి ఎంపి దూబే మీడియాతో మాట్లాడుతూ లోక్‌సభ స్పీకర్‌కు నోటీసు ఇవ్వ కుండా ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ అటువంటి ఆరోపణలు చేయకూ డదన్నారు. లోక్‌సభ సెక్రటేరియట్‌కు తాము ఇచ్చిన నోటీసులో ప్రధానిపై రాహుల్‌గాంధీ చేసిన ఆరోపణలకు బుధవారం నాటికల్లా స్పీకర్‌కు ఆధా రాలు సమర్పించాలని తాము కోరామని, లేదంటే పార్లమెంట్‌కు ఆయన తప్పనిసరిగా క్షమాపణ చెప్పాలని తాము ఆ నోటీసులో కోరామని ఆయన అన్నారు. అలా రుజువులు దాఖలు చేయని పక్షంలో ఆయన సభలో సభ్య త్వం కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశ ప్రధాని, పార్లమెంట్ గౌరవాన్ని భంగపరిచేలా, సభను తప్పుదోవ పట్టించేలా, అవమానకరంగా ఉన్న ఎంపి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎంపి దూబే ఈ నెల 8న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖ రాశారు. ప్రధానిపై సభలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు ఆధారాలతో కూడిన సాక్ష్యాలను సమర్పించలేదని స్పీకర్‌కు రాసిన లేఖలో దూబే పేర్కొన్నారు.ఆయన వ్యాఖ్యలు పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని దూబేఅన్నారు. సభాహక్కులను ఉల్లంఘించిన ఎంపి రాహుల్ గాంధీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దూబే ఆ లేఖలో కోరారు.



## ఉత్తరకొరియా అధినేత కిమ్ కుమార్తె పేరు పౌరులెవరూ పెట్టుకోకుండా నిషేధం!

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 13:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ తన పదేళ్ల కుమార్తె జుయేను తన వారసురాలిగా ప్రకటించనున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆ బాలిక పేరును ఇతరులెవరూ కలిగి ఉండకూడదన్న ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆ బాలికను బాహ్య ప్రపంచంలోకి పదే పదే తీసుకురావడం, ఆమెను గౌరవనీయమైన కుమార్తె అంటూ ఆ దేశ అధికారిక మీడియా అభివర్ణించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో జుయే పేరున్న వారంతా తమ పేరు మార్చుకోవాలని ఆ దేశ పౌరులకు అధికారులు అంతర్గత ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. కిమ్ కుమార్తె పేరు జుయేను ఎవరూ వాడకుండా నిషేధం విధించినట్లుగా భావిస్తున్నారు.
దాంతో, జుయే పేరున్న మహిళల కోసం అధికారులు జల్లెడ పడుతున్నారు. పేరు మార్చుకోవాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారని రేడియో ఫ్రీ ఏషియా వార్తా సంస్థ తెలిపింది. తమ నాయకులను గౌరవించేలా..వారి పేర్లను ప్రజలు ఉపయోగించకుండా ఉత్తరకొరియా చట్టాలున్నాయి. కిమ్ ఉల్ సంగ్ కాలం నుంచే ఇలాంటి చట్టాలున్నాయని చెబుతున్నారు. కిమ్‌జోంగ్ ఉన్ అధికారం చేపట్టిన తర్వాత ఆయన పేరుతోపాటు ఆయన భార్య సోల్‌జు పేరును పౌరులు కలిగి ఉండకుండా నిషేధం విధించారు. కిమ్ మొదటిసారి గతేడాది తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకెళ్లారు. తాజాగా మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని ప్యాంగ్యాంగ్‌లో ఆ దేశంలోని కీలక ఆయుధాలను ప్రదర్శించారు. ఆ కార్యక్రమానికి కిమ్ తన కుమార్తెను తీసుకెళ్లడం గమనార్హం. దాంతో,ఆ బాలికను మూడుసెలల వ్యవధిలో ఐదుసార్లు బయటకు తీసుకువచ్చినట్లయింది.

# ఎల్టీటీఇ ప్రభాకరన్ జీవించే ఉన్నాడు!

## ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు నెడుమారన్



**చెన్నై, ఫిబ్రవరి 13:** ఎల్టీటీఇ అధినేత ప్రభాకరన్ ఇంకా బతికే ఉన్నారంటూ ప్రపంచ తమిళ సమాఖ్య అధ్యక్షుడు, కాంగ్రెస్ మాజీ నేత నెడుమారన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే ఆయన బయటకు వస్తారని ఈలం తమిళుల మెరుగైన జీవనం కోసం ఒక ప్రకటన చేయబోతున్నారని తెలిపారు. తంజావూరులో ముల్లివైక్కల్ మెమోరియల్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో ప్రభుత్వంపై ఇటీవల చోటుచేస్తున్న ప్రజా తిరుగుబాటు, రాజపక్ష దేశాధ్యక్ష పదవికి రాజీనామా చేసి, విదేశాలకు పారిపోవడం వంటి పరిణామాల నేపథ్యంలో ప్రభాకరన్ మళ్లీ బయటకు రావడానికి ఇదే సరైన సమయమని ఆయన చెప్పారు. ప్రభాకర్‌కు ఈలం తమిళులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులు సంపూర్ణ మద్దతును పలకాలని కోరారు. ప్రభాకర్‌కు తోడుగా తమిళనాడు ప్రభుత్వం, తమిళ రాజకీయ పార్టీలు, తమిళనాడు ప్రజలు నిలవాలని అన్నారు. కుటుంబసభ్యులతో ప్రభాకరన్ టచ్‌లో ఉన్నారని చెప్పారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని తెలిపారు. అయితే ప్రభాకరన్ ఎక్కడ ఉన్నారనే ప్రశ్నకు బదులుగా ఆ వివ రాలను తాను ఇప్పుడు వెల్ల డించలేనని చెప్పారు. మరోవైపు ప్రభాకరన్ చనిపోయారంటూ 2009 మే 18న శ్రీలంక ఆర్మీ ప్రకటించింది. ప్రభాకరన్ మృతదేహం ఫోటోలను కూడా విడుదల చేసింది. ప్రభాకరన్ కుమారుడు కూడా చనిపో యాడని తెలిపింది. ముల్లైతీవు ప్రాంతంలో శ్రీలంక సైన్యంతో జరిగిన పోరులో ప్రభాకరన్ చనిపోయారని వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇన్నేళ్ల తర్వాత ప్రభాకరన్ బతికే ఉన్నారంటూ నెడుమారన్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో కలకలం రేపుతున్నాయి.

# జమ్ముకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్ కొట్టివేత



**శ్రీనగర్, ఫిబ్రవరి 13:** జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో చేపట్టిన నియోజకవర్గాల పునర్విభజన కసరత్తు చెల్లుబాటును సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం పరిధిలో శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్, సంబంధిత ప్రక్రియ చెల్లుబాటులను ప్రశ్నిస్తూ శ్రీనగర్ వాసులు దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ ఎఎస్ ఓకాతో కూడిన ధర్మాసనం విచారించింది. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్విభజన చేయడంపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్ల విచారణపై తాజా తీర్పు ప్రభావం ఉండదని పేర్కొంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ బిజెపికి అనుకూలంగా చేశారన్నది ప్రతిపక్షాల ఆరోపణగా ఉంది. 2026కి ముందు దేశంలో ఎక్కడా కూడా నియోజకవర్గాల పునర్విభజన చేయడం కుదరదని, కనుక ప్రభుత్వ నిర్ణయం రాజ్యాంగం కింద చెల్లుబాటు కాదని పిటిషనర్లు హాజి అబ్దుల్ ఘని, మహమ్మద్ అయూబ్ మట్టో పేర్కొన్నారు. దేశంలో నియోజకవర్గాలను 1971 జనాభా లెక్కల ప్రకారం చేశారని, 2026 వరకు దీన్ని మార్చడానికి లేదని వాదించారు. 2019లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన జమ్మూకశ్మీర్ పునర్విభజన చట్టం కింద డీలిమిటేషన్ కమీషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ గతేడాది మేలోనే పూర్తికావడం విశేషం. నూతన జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో 114 సీట్లు ఉంటాయి. ఇందులో పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు 24 స్థానాలు కేటాయించారు. ఇవి పోను 90 స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుఓల జమ్మూ ప్రాంతానికి 43 ఇవ్వగా, కశ్మీర్ ప్రాంతానికి 47 కేటాయించారు.

# మార్చి 13కు రాజ్యసభ వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై చర్చ జరపాలంటూ విపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వేయడంతో పాటు కాంగ్రెస్ ఎంపీ రజనీ పాటిల్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలంటూ విపక్షపార్టీలు ఆందోళన చేపట్టాయి. ఈ నిరసనల సరవనం సోమవారం కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో సభను మార్చి 13 వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు. సోమవారం రాజ్యసభ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్ష ఎంపీల నిరసనలు కొనసాగాయి. రాజ్యసభలో విపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడేందుకు చైర్మన్ అనుమతి ఇవ్వాలంటూ ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టడంతో చైర్మన్ అందుకు అంగీకరించారు. దీన్ని వ్యతిరేకిస్తూ అధికార పార్టీ సభ్యులు కూడా నినాదాలు చేయడం మొదలుపెట్టారు. దీంతో ఖర్గే చేసిన వ్యాఖ్యలను తొలగిస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఇలా అధికార, విపక్ష ఎంపీల నినాదాలు చేయడంతో పాటు పలువులు ఎంపీలు పోడియం ముందు నిరసన చేపట్టారు. ఇలాసభ్యుల ఆందోళనల నడుమ సభను వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ, సభా కార్యకలాపాలను అడ్డుకున్నందుకు విపక్షనేతలు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రకారం బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగను న్నాయి తొలి విడతలో భాగంగా జనవరి 31న మొదలైన ఈ సమావేశాలు నేటి వరకు కొనసాగాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ 2023- 24ను ప్రవేశపెట్టాయి. అయితే కొంత విరామం తర్వాత రెండో విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 13న తిరిగి ప్రారంభమవుతాయి.

# అమెరికా గగనతలంలోకి వస్తున్నవి గ్రహాంతర జీవులేనా?

**వాషింగ్టన్, ఫిబ్రవరి 13:** గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు అమెరికాను కలవరపెడుతున్నాయి. వరుసగా మూడో రోజు నింగిలో ఎగురుతున్న గుర్తుతెలియని వస్తువులను అగ్రరాజ్యం కూల్చేసింది. మిచిగాన్ రాష్ట్రంలోని హ్యూరన్ సరస్సుపై ఆదివారం 20వేల అడుగుల ఎత్తులో కల్పించిన ఆ వస్తువును ఎఫ్-16 యుద్ధ విమానంతో కూల్చేసినట్లు పెంటగాన్ మీడియా కార్యదర్శి వెల్లడించారు. చైనాకుచెందిన ఓ అనుమానిత బెలూన్‌ను ఇటీవల అమెరికా ధ్వంసం చేసిన విషయం విదితమే. ఆ తర్వాత కొద్ది రోజులు నుంచి ఇలాంటి అనుమానాస్పద వస్తువుల కదలికలు తరచుగా వెలుగులోకి వస్తున్నాయి. గత శుక్రవారం అలస్కాలో, శనివారం కెనడాలోని యూకాన్ ప్రాంతంలో ఈ గుర్తుతెలియని వస్తువులు కల్పించగా, అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాలతో యుఎస్ మిలిటరీ వాటిని కూల్చేసింది. తాజాగా మిచిగాన్ రాష్ట్రంలో కూల్చివేత జరిగింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించి ఆ వస్తువును కూల్చేసినట్లు పెంటగాన్ తెలిపింది. అయితే ఆ శకలాల నుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది. అయితే ఆ శకలాలనుంచి ప్రజలకు ఎలాంటి ప్రమాదం రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపింది.

అయితే ఈ మూడు వస్తువులు ఏంటీ? అవిఎక్కడి నుంచి వచ్చాయి అనే దానిపై ఇంత వరకూ ఎలాంటి సమాచారంలేదు. ప్రస్తుతం అమెరికా మిలిటరీ ఆవస్తువుల శకలాలను స్వాధీనం చేసుకునే పనిలో ఉంది. అయితే వరుసగా ఇలాంటి వస్తువులు కనిపిస్తుండడంతో అవన్నీ గ్రహాంతరవాసుల సంబంధించినవి అయి ఉండొచ్చని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదేవిషయం గురించి ఉత్తర అమెరికా గగనతలాన్ని పర్యవేక్షించే యుఎస్ ఎయిర్‌ఫోర్స్ జనరల్ గ్లెన్ వాన్‌హెర్క్‌ను ప్రశ్నించగా, ఆ అనుమానాలను కొట్టి పారేయలేమని ఆయన సమాధానమివ్వడం విశేషం. ఆ వస్తువులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? వాటి లక్ష్యమేంటనేది మేం ఇప్పుడే కచ్చితంగా చెప్పలేం. ప్రస్తుత పరిస్థితుల్లో మేం అన్ని కోణాల్లో ముప్పును అంచనా వేస్తున్నాం. అయితే అవి బెలూన్లు అని కాకుండా వస్తువులనే చెప్పగలం. దానికి కొన్ని కారణాలున్నాయి. ఆ వస్తు వులు ఏంటీ అనేది గుర్తించేందుకు ప్రయత్ని స్తున్నాం. ఇంటెలిజెన్స్ నిపుణులు వాటిని గుర్తిస్తారు. అయితే వీటి వెనుక ఎలాంటి అనుమానాలనూ ప్రస్తుతానికి కొట్టి పారేయలేం అని వాన్‌హెర్క్ తెలిపారు.



## గూగుల్‌కు బాంబు బెదిరింపు కలకలం

**ముంబై, ఫిబ్రవరి 13:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. మహారాష్ట్ర పుణెలోని గూగుల్ కార్యాలయంలో బాంబు పెట్టినట్లు ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న గూగుల్ ఆఫీస్‌కు కాల్ రావడంతో తీవ్ర ఆందోళన నెలకొంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పోలీసులు ఫిర్యాదు చేశారు. అయితే సంఘటనా స్థలంలో ఎలాంటి బాంబు లేకపోవడంతో గందరగోళం సద్దుమణిగింది. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో ఉన్న గూగుల్ కార్యాలయానికి ఆదివారం రాత్రి కాల్ వచ్చిందని, దీనిపై సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారని తెలిపారు. ఇక ఈ ఫోన్ కాల్ హైదరాబాద్ నుంచి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కాల్ చేసిన వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పుణె జోన్ 5 డిప్యూటీ పోలీస్ కమిషన్ విక్రాంత్ దేశ్ ముఖ్ మాట్లాడుతూ, పుణెలోని మంధ్వా ప్రాంతంలోని ఒక బహుళ అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ 11వ ఫ్లోర్‌లో గూగుల్ కార్యాలయం ఉందని, ఆఫీస్ ప్రాంగణంలో బాంబ్ పెట్టినట్లు ఆదివారం రాత్రి ఫోన్ వచ్చిందని చెప్పారు. వెంటనే పోలీస్ శాఖ అలర్ట్ అయిందని, బాంబ్ స్క్వాడ్‌తో గూగుల్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిందని, కానీ ఎలాంటి బాబు దొరకలేదని తెలిపారు. హైదరాబాద్ నుంచి ఫేక్ బెదిరింపు కాల్ వచ్చినట్లు గుర్తించామని చెప్పారు.తాగిన మైకంలోఅతడు ఈ కాల్ చేశాడని తెలిపారు. అతన్ని హైదరాబాద్‌లో అరెస్ట్ చేయడం జరిగిందని, ఘటనకు సంబంధించి విచారణ జరు గుతోందని చెప్పారు.



## మా గగనతలంలోనూ అమెరికా బెలూన్లు

### ఆరోపించిన డ్రాగన్ దేశం



**బీజింగ్, ఫిబ్రవరి 13:** అమెరికా గగన తలంలోకి ప్రవేశించిన చైనా నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేయడం ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెం చింది. ఈ పరిణామాలపై తాజాగా డ్రా గన్ స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యా ఖ్యలు చేసింది. అగ్రరాజ్యం కూడా తమ దేశ గగనతలంలోకి బెలూన్లను పంపిం దని ఆరోపించింది. ఇతరదేశాల గగన తలాల్లోకి అమెరికా కూడా అక్రమంగా ప్రవేశిం చడం అసాధారణమేమీ కాదు. 2022 జనవరి నుంచి పదిసార్లకు పైగా అమెరికా బెలూన్లు మా అనుమతులు తీసుకోకుండా మా గగనతలంలో ప్రయాణించాయి అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించారు. అయితే ఆ చొర బాట్లపై చైనా ఎలా స్పందించిందని అడగ్గా ఆ ఘటనల్లో మేం చాలా బాధ్యతగా, ప్రొఫెషనల్‌గా ప్రవర్తించాం అని చెప్పడం గమనార్హం. అయితే ఆ బెలూన్లు ఏంటి? ఎందుకు పంపించారన్న వివరాలను మాత్రం వాంగ్ వెల్లడించలేదు. అమెరికాలో కనిపించిన భారీ నిఘా బెలూన్‌ను అగ్రరాజ్యం కూల్చేసిన విషయం తెలిసిందే. క్షిపణి స్థావరాలపై గూఢచర్యం కోసమే ఆ ఎయిర్‌షిప్‌ను తమ దేశంపైకి చైనా ప్రయోగించిందని ఆరోపించిన అగ్రరాజ్యం దాన్ని కూల్చేసింది. అయితే ఈ చర్యను డ్రాగన్ తీవ్రంగా ఖండించింది. అది వాతావరణ పరిశోధనలకు ఉద్దేశించిన బెలూన్ అని, గాలుల ప్రభావం వల్ల దారి తప్పి, అమెరికాకు వెళ్లిందని వాదించింది. ఈ విషయంలో అమెరికా అతిగా స్పందించిందని విమర్శించింది. అయితే ఈ బెలూన్‌ను కూల్చి వేసిన తర్వాత ఆ శకలాలను డ్రాగన్‌కు ఇచ్చేందుకు అగ్రరాజ్యం నిరాకరించింది. ఆ బెలూన్‌లో కమ్యూనికేషన్ సంకేతా లను సేకరించగలిగే పరికరాలు ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం వాటిపై అమెరికా దర్యాప్తు సాగిస్తోంది.


## పసిఫిక్ మహాసముద్రంలో పెను తుఫాన్

### విమానాలు రద్దు, స్కూళ్లకు సెలవులు



**అక్లాండ్, ఫిబ్రవరి 13:** దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన పెను తుఫాన్ ధాటికి న్యూజిలాండ్ అల్లకల్లోలానికి గురవుతోంది. అతలాకుతలమవుతోంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ద్వీప దేశాన్ని ముంచెత్తు తున్నాయి. బలమైన ఈదురుగాలులల ప్రభావానికి చివురుటాకులా వణికిపోతోంది. అక్లాండ్ సహా పలు నగరాలు తుఫాన్ బారి నపడ్డాయి. ఈ పరిస్థితుతలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించింది. ముందు జాగ్రత్త చర్యగా పలు చర్యలు తీసుకుంది. ఈ తుఫాన్ పేరు గాబ్రియెల్లె. పసిఫిక్ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో ఏర్పడింది. నార్త్ ఐలండ్‌లోని అతి పెద్ద నగరం అక్లాండ్ వద్ద తీరాన్ని తాకింది. ఈ తుపాన్ తీరానికి తాకిన సమయంలో 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచినట్లు రేడియో న్యూజిలాండ్ తెలిపింది. సౌత్ ఐలండ్‌పైనా దీని ప్రభావం కనిపించింది. వెల్లింగ్టన్, క్రైస్ట్ చర్చ్ సహా పలు నగరాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు పలుకీలక నిర్ణయాలను తీసుకున్నారు. అక్లాండ్‌కు విమాన సర్వీసులను రద్దుచేశారు. అక్లాండ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. షెడ్యూల్ ప్రకారం, ఈ విమానాశ్రయంనుంచి టేకాఫ్ తీసుకోవాల్సిన విమానాలు రద్ద య్యాయి. న్యూజిలాండ్ నార్త్ ఐలండ్‌లోని తీరప్రాంత నగరాలు కోరమాండల్, గిస్ బోర్న్, విటియంగా, కువాటును, వైటై బే, ఒపిటో బే అల్లకల్లోలానికి గురయ్యాయి. ఆయా నగరాల్లో బీచ్‌లను అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఖాళీ చేయించారు. విటియంగా, కోరమాండల్, గిస్ బోర్న్ నగరాలు అంధకారంలో చిక్కుకున్నాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ స్తంభిం చిపోయింది. అత్యవసర సేవలను మాత్రమే అందుబాటులో ఉంచిన అక్లాండ్ కౌన్సిల్‌మిగిలిన వాటన్నింటినీ మూసివేసింది. అక్లాండ్‌లో గల అన్ని పాఠశాలలు, యూనివర్శిటీలకు కౌన్సిల్ అధికారులు సెలవు ప్రకటించారు. నార్త్ అక్లాండ్‌లో 15వేల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు వెక్టార్ కంపెనీ తెలిపింది.

# రెండు హృదయాలే మరో ప్రపంచం



## -నేడు ప్రేమికుల దినోత్సవం

ఐ.ఆర్.పురం, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త

నిజమైన ప్రేమికులకు కలిసిన రెండు హృదయాలే మరో ప్రపంచం. వారికి సుఖము, దుఃఖం రెండు సమానమని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. కలిసిన రెండు హృదయాల కోసం ప్రేమికులు తీసుకునే అనేక నిర్ణయాలు ఇందుకు నిర్వచనంగా నిలుస్తుంటాయి. తమ ప్రేమ జయిస్తే, ఇద్దరు ఒక్కటై ఈ ప్రపంచంలో సంతోషంగా జీవిస్తుంటారు. అదేవారి ప్రేమ విఫలమైతే ఆత్మహత్యలకు పాల్పడి తమ నూరేళ్ళ జీవితాలను అర్ధాంత రంగా ముగించి, వారితోపాటు పేగు బంధాలను దుఃఖసాగరంలో ముంచి వెళ్తుంటారు.

**వాలెంటైన్ డే ఎలా పుట్టిందంటే...!**

కీ.శ 270 సంవత్సరంలో రోమన్ దేశంలో చక్రవర్తి రెండో క్లాడియస్ తమ పౌరులను యుద్ధ వీరులుగా తీర్చిదిద్దేందుకు అక్కడ పెళ్ళిళ్ళను నిషేదించాడు. వాలెంటైన్ అనే ఆదేశ పౌరుడు చక్రవర్తి శాసనాన్ని దిక్కరించి, ప్రేమికులను ఒక్కటిచేసి పెళ్ళిళ్ళు జరిపించాడు. దీంతో ఆగ్రహించిన చక్రవర్తి వాలెంటైన్‌ను ఉరిశిక్ష ఖరారు చేసి జైల్లో బందించాడు. చెరశాలలు, ఉరితాళ్ళేవి ప్రేమను ఆపలేవన్న చందంగా, వాలెంటైన్ చెరసాల్లో తన కిటికి వైపు వాలిన పూల మొక్కను వంచి తన రక్తంతో, వాలెం టైన్‌ను గుర్తుంచుకోమంటూ రాసి జైలర్ కూతురికే పంపాడు. వాలెంటైన్ స్మృత్యార్థం ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 14న ప్రపంచంలోని అనే దేశాల్లో ప్రేమికులు ప్రేమికుల దినోత్సం జరుపుకుంటున్నారు.

**ప్రేమ అనే రెండక్షరాలకు ప్రాణం పోసి, ప్రపంచానికి సందేశం ఇచ్చాడు**

వాలెంటైన్ ప్రేమికులకు ప్రాణభయం అక్కరలేదని ఆనాడే చెప్పకనే చెప్పి, ప్రేమ అనే రెండక్షరాలకు ప్రాణంపోసి, ప్రపంచానికి సందేశం ఇచ్చాడు. ప్రేమ కోసం కులాలను, మతాలను ఎదిరించి, అయిన వాళ్ళను ఆప్తులను, బంధాలను, అనుబంధాలను కాదనుకొని, కలిసిన రెండు హృదయాలతో, కష్ట సుఖాలను పంచుకుంటు, ప్రేమికులకు ఆదర్శంగా నిలుస్తు, తమ శేషజీవితాన్ని గడుపుతున్న నిజమైన ప్రేమికులందరికి ప్రభాతవార్త వాలెంటైన్ డే శుభాకాంక్షలు తెలుపుతుంది.

# అనారోగ్య కళాకారుడికి ఆర్థిక సహాయం



యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

యలమంచిలి శ్రీ ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆడారి పూరి జగన్నాథం ఆధ్వర్యంలో నలుగురు సభ్యులతో కలిసి అనా రోగ్యంతో బాధపడుతున్న కసింకోట మండలం పల్లపు సోమవారం గ్రామంలో నివాసముంటున్న ప్రముఖ హార్మోనిస్ట్ పుల్లా వీరినాయుడుకు హౌస్ హోల్డ్ కిట్, మందులు కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. గతంలో పల్లా వీరు నాయుడు ప్రముఖ రంగస్థలం నటులకు డ్రామాలకు హార్మోనియం, తబలా వాయించి మంచి పేరు ప్రఖ్యాతలు గడించారు. వీరు తెలుగు రాష్ట్రాల్లోనే కాక చెన్నై, కర్ణాటక, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో కూడా నాటకాలకు వాయిద్య సహకారం అందించి ఆ కార్యక్రమాలు ఎంతో ప్రజాదరణ పొందారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ సభ్యులు విశ్రాంతి ఉద్యోగులైన యలమంచిలి అప్పారావు, బిఎస్ఎన్ ఎల్ సూరిబాబు, కోన శంకర్రావు, ఆవాల నూకరాజు పాల్గొన్నారు.

# వైఎస్సార్ యంత్రసేవా పథకం కార్యక్రమాలపై రివ్యూ

యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



యలమంచిలి వ్యవసాయ సహాయ సంచాలకులుగా రవీ ప్రకాష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డివిజన్లలో పనిచేస్తున్న సిబ్బంది అందరితో డిపార్ట్‌మెంట్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రివ్యూ చేశారు. పొలంబడి, ఈపంట నమోదు, వైఎస్సార్ యంత్రసేవా పథకం వంటి కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యవసాయ అధికారి సుమంత, సౌజన్య, ఉమాదేవి, శంకర్ గోవిందు నాలుగు మండలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్లను, వాటి కొమ్మలను నరికేస్తే ఆక్సిజన్ ఎక్కడ నుంచి వస్తుంది



యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కొన్ని వేల రూపాయిలు ఖర్చు పెట్టి ఆప్తులను బ్రతికించుకుందామని అనుకున్నా కూడా, ఆక్సిజన్ దొరకక పోవడంతో కోవిడ్ సమయంలో చాలామంది తమ వారి ప్రాణాలు నిలబెట్టుకోలేకపోయారు. చెట్లను పెంచడం, వాటి నరికివేతను ఆపడం, అడవుల కొట్టివేతను అరికట్టడం వల్ల గాలిలో సహజంగా ఆక్సిజన్ లభిస్తుందని చెబుతూ కోవిడ్ సమయంలో కనిపించిన ఆక్సిజన్ కొరతను పర్యావరణవేత్తలు ఉదాహరణగా చూపిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలు ఇప్పటికైనా గ్రహించకపోతే, ఆక్సిజన్ కొరత, వాయు కాలుష్యం భవిష్యత్తులో ఒక సాధారణ సమస్యగా మారిపోయే ప్రమాదంగా ఉందని హెచ్చరిస్తున్నారు. యలమంచిలి పట్టణంలో గత నెల రోజులుగా పలు కారణాలతో ఎక్కడపడితే అక్కడ చెట్ల కొమ్మలను, ఒక్కోచోట చెట్లను అవసరం లేకపోయినా ఇష్టానుసారం తొలగిస్తున్న తీరును చూస్తుంటే పరిసర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసమై పట్టణానికి వస్తున్న ప్రజలకు నిలువ నీడ కరువవ్వడమే కాకుండా భవిష్యత్తులో యలమంచిలిలో కొన్ని ప్రదేశాలలో ఊపిరి తీసుకోవడానికి కూడా ఆక్సిజన్ కొనుక్కోవల్సిన పరిసితి ఏర్పడవచ్చని పర్యావరణవేత్తలు అంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పట్టణంలో పబ్లిక్ ప్రదేశాలలో ఎన్ని చెట్లు ఉన్నాయి. వాటి నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని అనవసరంగా చెట్లను కానీ, వాటి కొమ్మలను కానీ నరికేవేయకుండా చూడాలని పలువురు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# అక్రమంగా మద్యం సీసాలు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

యలమంచిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో అయ్యప్ప స్వామి గుడి సమీపంలో ఎర్రవరం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా 06 మద్యం సీసాలు తరలిస్తుండగా సోమవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి మద్యం సీసాలను సీజ్ చేసి, వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఎస్సై పాపి నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సై పాపి నాయుడు మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేకంగా మద్యం తరలించిన లేదా విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# మాడుగుల పోలీస్ వారి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

జి.మాడుగుల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మాడుగుల పోలీస్ వారి ఆధ్వర్యంలో సీఆర్‌పిఎఫ్ 198 బెటాలియాన్ కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాల మేరకు సీఆర్‌పిఎఫ్ క్యాంపు ఇన్‌చార్జి డిఎస్పీ రాజా కె.సి. దుప్పట్లు పంచిపెట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి జీ.మాడుగుల సిఐ.సత్య నారాయణ, ఎస్ఐ శ్రీనివాస్, సిఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ నానక్ సింగ్, ఎం.వి.రవి, డాక్టర్ శశికాంత్, జి.మాడుగుల సర్పంచ్ కె.రాంబాబు, జి.మాడుగుల ఎంపీటీసీ సీఆర్‌పిఎఫ్ సిబ్బంది కలిసి జి.మాడుగుల మండలంలోని వంతల, గిమ్మిలి, కోడాపల్లి, కొక్కరపల్లి, సులభం, చుట్టుపక్కల మారుమూల గ్రామాలలో నివసిస్తున్న పేదవారికి జి.మాడుగుల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంచిపెట్టారు.

# విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం



చోడవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గం పరిధిలో గల రావికమతం మండలం కొత్తకోటలో సోమవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామంలో గల పోస్ట్ ఆఫీస్ వద్ద, రాజా బిల్డింగ్‌లో కొత్తకోట వాసవీ క్లబ్ న్యూ, వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో డా.వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఏసు ప్రభులో 100 మంది యాత్ర రోగులకు పరీక్షలు నిర్వహించగా వారిలో 46 మందినీ శాస్త్ర చికిత్సల నిమిత్తం విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కంటి వైద్య శిబిరాన్ని వాసవీ క్లబ్, వనిత క్లబ్ సభ్యులు ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ హరిచందన, శంకర్ ఫౌండేషన్ క్యాంపు కో ఆర్డినేటర్ అరుణ్ కుమార్, సహాయ సిబ్బంది, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ కె.రమేష్, సెక్రటరీ కె.నరేంద్ర, ట్రెజరీ పి.అశోక్, వైస్ ప్రెసిడెంట్ కె.రామారావు, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డలను వేరు చేసే సిజేరియన్ విజయవంతం

చింతపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



చింతపల్లి ఏజెన్సీలోనే మొట్టమొదటిసారిగా గర్భం నుంచి తల్లి బిడ్డలను వేరు చేసే (సిజేరి యన్ ఆపరేషన్) జరిగిందని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ నర్సింగరావు అన్నారు. సోమ వారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో అంతర్ల గ్రామానికి చెందిన పోలోజి జ్యోతికి ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదిత్య కీర్తి, గర్భిణుల వైద్య నిపుణులు సుధాశారదలు మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్ళవలసి వచ్చేద న్నారు. గర్భిణీ స్త్రీలకు ఆర్థిక భారం, వ్యయ ప్రయాసలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొనేవారన్నారు. కానీ నేడు గర్భిణీ స్త్రీలకు అన్ని విధాలా వైద్యాన్ని ఈ ప్రాంతంలో అందించడం సంతోషించదగ్గ విషయ మన్నారు. గర్భిణులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వైద్యాధికారుల కృషి చేస్తున్నారన్నారు. వైద్యా ధికారులు థెరిస్సా, రమేష్, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిపి అనుషాదేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిటిసి దాసరి ధారాలక్ష్మి, వైకాపా మండలాధ్యక్షుడు మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల మండలం సవరణ, అంచనా బడ్జెట్ల ఆమోదం



మాడుగుల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మాడుగుల మండల పరిషత్ సవరణ, అంచనా బడ్జెట్లను సోమవారం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎంపిపివీ రామధర్మజ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో 2022-23 సవరణ బడ్జెట్ 2023-24 అంచనా బడ్జెట్‌ను ఎంపీడీవో పీఎస్ఎల్వి మీనా కుమారి సమావేశంలో ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2022-23 సవరించిన బడ్జెట్లో ఆదాయం 31 కోట్ల 57 లక్షల 92,000 500 రూపాయలు కాగా, వ్యయం 31.53 లక్షల 55000గా చూపించారు. అంత్య నిలవ నాలుగు లక్షల 37వేల 500గా తేల్చారు. ఇక 2023 24 అంచనా బడ్జెట్లో ఆదాయం 34 కోట్ల 83 లక్షల 15000 కాగా వ్యయం 34 కోట్ల 61 లక్షల 12000, అంత్య నిలవ నాలుగు లక్షల మూడు వేల రూపాయలుగా నిర్ధారించారు. అలాగే 2022 23, 2023 24 సాధారణ పద్దు కింద సవరణ అంచనా బడ్జెట్లను కూడా సమావేశం ఆమోదించింది. తలసరి గ్రాంటు సవరించినది 8 లక్షల 90000 కాగా, తొమ్మిది లక్షలు అంచనా బడ్జెట్ గా రూపొందించారు. అలాగే సీనరేజ్ గ్రాంటు కోటి 45 లక్షల 94,500 కాగా అంచనా బడ్జెట్ కోటి 50 లక్షల 50 వేలుగా రూపొందించారు. ఇక ఆస్తి మార్పిడి పై సర్‌చార్జి సవరణ అంచనా బడ్జెట్‌లు 6 లక్షలుగా పేర్కొన్నారు. మొత్తం సాధారణ పథకం కోటి 60 లక్షల 84500 సవరణ బడ్జెట్ గాను కోటి 65 లక్షల 50 వేల రూపాయలు పేర్కొన్నారు. అయితే మాడుగుల మండలానికి సీనరేజు పద్దు కింద ఎంత వస్తుంది వాటి వివరాలు తెలియజేయాలని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టీవీ రాజారం ఎండిఓను కోరారు. పలువురు సభ్యులు తమ గౌరవ వేతనం బకాయిల గురించి ప్రస్తావించారు. వివిధ పద్దుల సవరణ అంచనా బడ్జెట్ల వివరాలు పరిశీలిస్తే.. 15% షెడ్యూల్ కులాల అభివృద్ధి పథకం కింద 2022-23 సవరణ బడ్జెట్లో 24 లక్షల 12000 అంచనా బడ్జెట్లో 242000 చూపించగా, ఆరు శాతం షెడ్యూ ల్ జాతుల అభివృద్ధి పథకంలో 9,65,000 సవరణ బడ్జెట్ గాను, 9,90,000 అంచనా బడ్జెట్ గాను పేర్కొన్నారు. ఇక 15% మహిళా శిశు సంక్షేమ కింద 24 లక్షలు 12,000 సవరణ బడ్జెట్ గాను, 24 లక్షల 82000 అంచనా బడ్జెట్ గాను వివరించారు. 12 శాతం త్రాగునీరు పథకంలో 1930000 సవరణ బడ్జెట్ గాను 19 లక్షల 80000 అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. 23% ఇంజనీరింగ్ పనులు కింద 37 లక్షలు సవరణ బడ్జెట్ గాను, 30 లక్షలు అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. 15% మండల పరిషత్ కార్యాలయ నిర్వ హణ కింద 24 లక్షల 12000 సవరణ బడ్జెట్ గాను, 24 లక్షల 82000 అంచనా బడ్జెట్ గాను పేర్కొ న్నారు. నాలుగు శాతం అగంతగా నిధులు కింద ఆరు లక్షల 43000 సవరణ బడ్జెట్ గాను, ఆరు లక్షల 62000 అంచనా బడ్జెట్ గాను పేర్కొన్నారు. ఇక 10 శాతం సంక్షేమ కార్యక్రమాలు పద్ధతి కింద 16 లక్షలు సవరణ బడ్జెట్ గాను, 16 లక్షల 55000 అంచనా బడ్జెట్ గాను పేర్కొన్నారు. అలాగే సభ్యుల గౌరవ వేతనం ప్రయాణభత్యాలు కింద తొమ్మిది లక్షలు సవరణ బడ్జెట్ గాను, 9 లక్షల 50 వేలు అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. ఇక సిబ్బంది జీతభత్యాలకు సవరణ బడ్జెట్లో రెండు కోట్ల 30 లక్షలు, అంచనా బడ్జెట్లో రెండు కోట్ల 49 లక్షల 55 వేల రూపాయలు గాను చూపించారు. చివ రగా జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా పథకంలో 27 కోట్లు సవరణ బడ్జెట్ గాను, 30 కోట్ల అంచనా బడ్జెట్ గాను రూపొందించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి కే రమణమ్మ మండల ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్, రాజారామ్ పలువురు ఎంపీటీసీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

చోడవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సరోజినీ నాయుడు జయంతి పురస్కరించుకొని సోమవారం జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చోడవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి రవికల ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సరోజినీ నాయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిని నియమించాలని వినతి



చింతపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రథమ శ్రేణి న్యాయస్థానంలో పూర్తిస్థాయి న్యాయమూర్తిని నియమించాలని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం వారు స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తూ స్థానిక ప్రథమ శ్రేణి న్యాయ స్థానంలో వారానికి శుక్రవారం ఒక్క రోజు మాత్రమే పూర్తిస్థాయి కేసులు పరిశీలన జరుగుతుందన్నారు. మిగిలిన రోజులు అంతా నర్సీపట్నంలోనే కేసులు పరిష్కారం, వాయిదాలు జరుగుతున్నాయన్నారు. ఇన్‌ఛార్జ్ న్యాయమూర్తి వలన అనేక ఇబ్బందులు ఉన్నాయని వారు తెలిపారు. చింతపల్లి, జికె వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన వారు చింతపల్లి న్యాయ స్థానానికి వస్తుంటార న్నారు. నర్సీపట్నం న్యాయ స్థానానికి వెళ్లి తిరిగి రావడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్న చిన్న కేసుల్లో ఉన్న సామాన్య వ్యక్తులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. చింతపల్లి ప్రథమ శ్రేణి న్యాయ స్థానానికి పూర్తిస్థాయి న్యాయమూర్తిని నియమించాలని వారు కోరారు.

# వైకాపా పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

## నాలుగేళ్లు కావస్తున్న నెరవేరని హామీలు -సామాన్యులకు సమ్మెట పోటుగా తయారైన వైకాపా ప్రభుత్వం -ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమంలో తెదేపా నాయకుల ఆరోపణ

చింతపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ప్రతిపక్ష నాయకునిగా పాదయాత్ర సమయంలో అవ్వ తాతలను ముద్దాడి, మూడువేల రూపాయలు పెన్షన్ ఇస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నాలుగేళ్లు పూర్తి చేసుకోబో తున్నప్పటికీ నేటికీ ఆ హామీ నెరవేర్చకపోవడం వైకాపా ప్రభుత్వ నయవంచనకు నిదర్శనమని తెదేపా నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అన్నారు. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉల్లి లక్ష్మయ్య, మండల మాజీ అధ్యక్షుడు బేరా సత్యనారాయణ ఆధ్వర్యంలో అంజలి శనివారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, జిల్లా మాజీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణిలతో కలసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా, అభివృద్ధిని విస్మరించారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి పోషిస్తున్న వైకాపా అస్తవ్యస్త పరిపాలనతో ప్రజలు విసుగెత్తి ఉన్నారన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని సాగనంపవలసిన సమయం సమీపించిందని, ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మాజీ ఎంపిటిసి పొత్తూరు రామారావు, వైస్ సర్పంచ్ కుమారి, శ్యాంసుందర్, నారాయణరావు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జోవెలిన్ త్రోకు ఎంపికైన కందుకూరి లావణ్యకు ప్రోత్సాహం అందజేత



భీమునిపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమాల్లో భాగంగా క్రీడా విభాగంలో హర్యానాలో కురుక్షేత్రలో జరుగుతున్న నేషనల్ వెటరన్ అథ్లెటిక్ మీట్‌లో 800 మీటర్స్ రన్నింగ్, 80 హార్డిల్స్, 400 హార్డిల్స్, 80 మీటర్స్ హార్డిల్స్, జోవెలిన్ త్రో, తదితర విభాగంలో ఎంపికైన భీమిలికి చెందిన కందుకూరి లావణ్య, నాగేశ్వరరావు దంపతులకు ప్రోత్సాహం నిమిత్తం రూ.5వేల నగదు ఫౌండషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ అందజేశారు.

# పాత పరదేశిపాలెంలో కూల్చిన పాఠశాల భవనం

భీమునిపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త




భీమిలి మండలం, పాత పరదేశిపాలెంలో ఆదివారం అర్ధరాత్రి ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి విద్యుత్ ఆప్ చేసి జెసిబితో పాఠశాల భవనం కూల్చివేసిన సంఘటన సంచలనం సృష్టించింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి పట్నాల మరడయ్య రెడ్డి పాఠశాల భవనం తనదని హైకోర్ట్ ఆర్డర్ ఉందని చెబుతూ పాఠశాలను కూల్చివేశాడు. విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారి వేణు గోపాలరావు, ఎమ్.ఇ.ఓ.బాలమణి సంఘటన స్థలాన్ని సోమవారం పరిశీలించి పాఠశాల భవనం కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్.ఇ.ఓ.బాలమణి అందించిన వివరాలు ప్రకారం పాఠశాల భవనం శిథిలం అయిపోవడం కారణంగా చాలా కాలం క్రితం పాఠశాలను మరో భవనంలోకి మార్చడం జరిగిందన్నారు. పాఠశాలకు 8సెంట్లు భూమి తామిచ్చామని, పాఠశాల భవనంలో ఓ గదిలో ఓ వ్యక్తి తిష్ట వేశాడని ఆయనకు ఏం బుద్ధి కలిగిందో ఆదివారం అర్ధరాత్రి జెసిబితో పాఠశాలను కూల్చేశాడన్నారు. పాఠశాల భవనం కూల్చివేసిన వ్యక్తిపై, జెసిబి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

# ఉత్సాహంగా ఎడ్ల బండి పోటీలు



ఆనందపురం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనందపురం మండలం గండిగుండం గ్రామాల్లో భూలోక మాత ఉత్సవాలను పురస్కరించుకొని భారీ ఎత్తున ఎడ్లబండి పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గన్ రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో విశాఖపట్నం విజయనగరం శ్రీకాకుళం తూర్పు గోదావరి జిల్లాల నుండి సుమారు 45 ఎడ్లబండ్లతో పోటీలలో పాల్గొన్నారు. మూడు రౌండ్లలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 15000 నగదు బహుమతి అలాగే 7 స్థానాలలో గెలుపొందిన వారికి వరుసగా 12, 10, 8, 6,4, 3 వేల రూపాయలు నగదు ప్రోత్సాహాన్ని సర్పంచ్ గంర్రెడ్డీ శ్రీను ఆర్థిక సాయంతో అందజేశారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ సాంస్కృతి కార్యక్రమాలు, కోలాటం, బాణాసంచా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బంక సత్యనారాయణ, కోరాడ వెంకట్రావు బంటు చిన్న, ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్స్ వేగవంతం చేయండి

## బాధితులను పరామర్శించిన దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

పాడేరు, ఫిబ్రవరి14,ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం జార్జుల పంచాయితీ గుర్రలబాయలు గ్రామంలో బోగడయతు మహేష్ బైక్ ప్రమాదంలో గాయపడి బాధపడుతూ పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి హుటహుటీన ఆసుపత్రికి చేరుకుని బోగడయతు మహేష్‌కు, లావరాజు, పుండారిని పరామర్శించి చికిత్స పొందుతున్నా తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆపరేషన్స్ వేగవంతంగా చికిత్స చేయాలని అనంతరం డాక్టర్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని సర్పంచ్ పాండురంగ స్వామి భరోసా ఇచ్చారు సర్పంచ్ వెంట టీడీపీ నాయకులు జంపరంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పివిటిజిల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

## ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ

పాడేరు ఫిబవరి 13 ప్రభాతవార్త



దేశ వ్యాప్తంగా ఆదిమ జాతి గిరిజనులు (పివిటిజిలు) అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ స్పష్టం చేశారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో నివశిస్తున్న ఫోర్ట, గదబ, కోదు సామాజిక వర్గాల పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో తహశీల్దారులు, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ పివిటిజిల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, త్వరలో నిధులు విడుదల అవు తాయని చెప్పారు. పివిటిజి గ్రామాల్లో విద్యుత్తు, రహదారుల నిర్మాణాలు, తాగునీటి సదుపాయాల వం టి సామాజిక అభివృద్ధి, గృహ నిర్మాణాలు, స్వయం ఉపాధి పథకాలు వంటి వ్యక్తిగత లబ్ది చేకూరుతోందన్నారు. గతవారం ఢిల్లీలో ఐటిడిఏల పిఓలతో సమావేశం నిర్వహించారని చెప్పారు. ఎంపిడిఓలు, తహశీల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సచివాలయం సిబ్బంది సహాకారంతో పివిటిజిల జనాభా, ఉప కులాల వారీగా వివరాలు సమగ్రమైన డేటా సేకరించాలని చెప్పారు. పివిటిజిల డేటా సేకరణ పక్కాగా ఉండాలని సూచించారు. ఈనెల 20వ తేదీలోగా డేటా సేకరించి సమర్పించాలని సూచించారు. పివిటిజిల అభివృద్ధికి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పిఓలు ఎం.వేంకటేశ్వరరావు, విఎస్.ప్రభాకర రావు, డిఎల్‌పిఓ పిఎస్ కుమార్, ఎంపిడిఓలు, తహశీల్దారులు, అరకు వ్యాలీ గిరిజన సంక్షేమశాఖ ఇఇ కె.వేణు గోపాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, జిసిసి డిఎం.కె.పార్వతమ్మ, పాడేరు ఎంపిడి ఓ.నవీన్ సాయి పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

అనంతగిరి/నర్సీపట్నం/ గూడెం కొత్తవీధి, ప్రభాతవార్త

అనంతగిరి మండలం కోదంగూడ గ్రామ సమీపంలో మలుపువద్ద వేకువజామున 3 గంటల సమయంలో కారుబోల్తా పడిన ఘటనలో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందారు. నర్శిపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.రాంబాబు (51), మరో ఇద్దరితో కలసి అరకు అందాలను తిలకించేందుకు ఆదివారం కారులో వచ్చారు. సోమవారం ఉదయం తిరుగు ప్రయాణంలో అనంతగిరి కోదంగూడ సమీపంలోని అదుపుతప్పి కారు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదం రాంబాబు తలకు గాయాలు కావడంతో 108 వాహనంలో ఎస్ కోట తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు. ప్రమాదంలో మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# రోలుగుంట తహశీల్దార్‌పై విచారణ జరపాలి

నర్సీపట్నం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఏకపక్షంగా రికార్డులు మార్చేస్తూ, తప్పుడు నివేదికలు తయారు చేస్తూ ఆదివాసీలకు శ్రీ అన్యాయం చేస్తున్న రోలుగుంట తహశీల్దార్‌పై జాయింట్ కలెక్టర్, ఏసీబీ విచారణ చేపట్టాలని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం అఖల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి పిఎస్. అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ రోలుగుంట మండలం, ఎం.కె.పట్నం శివారు చటర్జీపురం గ్రామం గదబ ఆదివాసీల సాగులో వున్న భూమికి గాను, రికార్డు ఆఫ్ రైట్స్ చట్టానికి విరుద్ధంగా గత ఏడాది నవంబర్ 22న, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన గిరిజనేతరుని పేరున ప్రస్తుత తహశీల్దార్ కే వెంకటేశ్వరరావు రికార్డు మార్చేశారన్నారు. చటర్జీపురం ఆదివాసీలు ఈ గిరిజనేతరునిపై నర్సీపట్నం సివిల్ కోర్టులో గత ఏడాది ఆగస్టు 10న కేసు వేశారని తెలిపారు. ఆ విషయాన్ని కేసు పత్రాలను ఆర్డీవో, రోలుగుంట తహశీల్దార్ కార్యాలయానికి తెలియజేశామన్నారు. ఈ కేసులో గిరిజనేతరుడు గెలవాలనే ఉద్దేశ్యంతోనే ఆదివాసీలకు ఎలాంటి సమాచారం నోటీసు ఇవ్వకుండా ఏకపక్షంగా తహశీల్దార్ వెంకటేశ్వరరావు రికార్డు మార్చేశారని ఆరోపించారు. పాత మల్లంపేట గ్రామం, సర్వే నెంబర్ 850లో 36 ఎకరాలలో గదబపాలెం గదబ ఆదివాసి గత 50 ఏళ్లుగా సాగులో వున్నారన్న విషయం వెంకటేశ్వరరావుకి తెలుసన్నారు. రోలుగుంట మండలం, అడ్డసారం గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓసీల వర్గాలకు చెందిన 56 కుటుంబాల సాగులో వున్న 30 ఎకరాల భూమికి కూడా రికార్డు మార్చి వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిపై ఏసీబీ, రెవెన్యూ జిల్లా అధికారులు కలసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రెండు మండలాలకు చెందిన ఆదివాసీ, సాగుదార్లు నర్సీపట్టణం స్పందనలో ఫిర్యాదు సమర్పించారు. ఈ ధర్నాలో ఆదివాసి హక్కుల సంఘం అధ్యక్షులు నల్లి కళ్యాణం, గిరిజనులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపును ప్రారంభించడం అభినందనీయం



## మార్కెట్ యార్డ్ చైర్మెన్ : రాజా రమేష్

అరకులోయ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అరకులోయ మండలం సిరగాం పంచాయితీ దిబ్బవలసకు గ్రామస్తుడు గెమ్మెలి మోహన్‌రావుకు చెందిన ఐటీడీఏ వాణిజ్య సముదాయంలోని దుకాణం నెం.7ను మార్కెట్ యార్డ్ చైర్మెన్ కిల్లో రాజా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువత మెడికల్ షాపు పెట్టడం చాలా సంతోషకర విషయం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఏ సహకారం కావాలన్నా తమవంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. గిరిజన ప్రాంతంలో మందుల దుకాణం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ఆనందరావు, పాస్టర్ జాన్‌బాబు, సుంకరమెట్ట మాజీ సర్పంచ్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## కోటవురట్ల వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా

# మండల కో కన్వీనర్‌గా పెన్నాడ అప్పలరాజు

కోటవురట్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



వైస్సార్సీపీలో మరింత చురుగ్గా పనిచేసేందుకు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు పార్టీని మరింత బలోపేతం చేయటం, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ సోషల్ మీడియాలో దూసుకుపోయేందుకు వైస్సార్సీపీ సోషల్ మీడియా విభాగం తరుపున కన్వీనర్ల నియామకం చేపట్టింది. అందులో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండల వైస్సార్సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా పెన్నాడా అప్పలరాజును నియమించింది. దీనిపట్ల అప్పలరాజు ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ నాపై పెట్టిన నమ్మ కాన్ని నిలబెట్టుకుంటాని, పార్టీ బలోపేతానికి మరింతగా నావంతు కృషి చేస్తానని నాపై నమ్మకంతో ఈ పదవి వచ్చినందుకు ఎమ్మెల్యే గొల్ల బాబురావుకి, అలాగే మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణ రాజు, కోటవురట్ల మండల జడ్పీటీసీ సిద్దబత్తుల ఉమాదేవి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 13, ఫిబ్రవరి 2023


# రాష్ట్రంలో 3520 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు

## ప్రారంభానికి జువ్వలదిన్నె హార్బర్ సిద్ధం : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో 3520.56 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు కానున్నట్లు రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదకగా ఆదివారం పలు అంశాలను వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభానికి తుది మెరుగులు దిద్దుకుంటోందని అలాగే ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని అన్నారు. భారీ బోట్ల రాకపోసం బ్రేక్ వాటర్ ఛానల్ నిర్మాణం పూర్తయినట్టు తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మత్స్యకారుల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయిని ఫిషింగ్ హార్బార్ల నిర్మాణంతో 60,858 మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ప్రభుకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

### విద్యాలయాలుగా ఆర్బీకేలు

రైతు భరోసా కేంద్రాలు విద్యాలయాలు మారనున్నాయని యూనివర్సిటీల్లో పాఠ్యాంశంగా ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రభుత్వ సిలబస్‌లో చేర్చిందని విజయసాయిరెడ్డి అన్నారు. డిగ్రీ మిగతా 9లో

# రక్తదానం ప్రాణదానం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


9లో

# ఆయన రూటే సపరేటు

## - సివిల్ పంచాయితీల్లో ప్రమేయం...? - గంజాయి కేసులో స్వాధీనం చేసుకున్న కారులో షికార్లు....

## - వివాదంలో అనకాపల్లి డిఎస్పీ - చర్యలకు సిద్ధమవుతున్న ఉన్నతాధికారులు

విశాఖ క్రైం / అనకాపల్లి- ప్రభాతవార్త

పోలీస్ శాఖలో ఆయన గారి రూటే సపరేటు.. తరచూ సివిల్ పంచాయితీల్లో మునుగుతూ తేలుతూ కనిపిస్తారు. ఆయన గారి పరిధిలో ఏ పోలీస్ స్టేషన్ కైనా సివిల్ కేసు వచ్చిందంటే సూపర్ వైజింగ్ పేరిట ప్రత్యక్షమై కాసులు కురిపించేలా కేసును మార్చడంలో ఆయన గారు దిట్టలా ఆరోపణలైతే ఎక్కువగానే ఉన్నాయి. తరచూ జరిపే సివిల్ పంచాయితీలన్నీ పక్కన పెడితే పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను సైతం అయ్య గారు సొంతంగా





వాడుకోవడం చర్చనీయాంసంగా మారింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు పోలీస్ అయ్యగారు ఎవరో కాదు అనకాపల్లి డిఎస్పీ సునీల్. తాజాగా గంజాయి కేసులో పట్టుబడిన కారులో డిఎస్పీ షికార్లు చేసినట్టు ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి.

### ఆరోపణల్లో వాస్తవమెంత...

అనకాపల్లి డిఎస్పీ సునీల్‌పై వచ్చిన ఆరోపణలపై వాస్తవం ఎంత ఉందో తెలియదు కానీ గంజాయి కేసులో మిగతా 9లో

# ప్రాణాలు తీసిన అతివేగం

*ప్రమాదాలు ఎప్పుడు ఎలా... ఎటు నుంచి వస్తాయో చెప్పలేం. నిత్యం ఎక్కడో దగ్గర భయంకరమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. వేగం వద్దు ప్రాణం ముద్దు.. నిదానమే ప్రధానం అంటూ నిత్యం ట్రాఫిక్ పోలీసులు చెప్తున్నా కొందరు అతివేగంతో ఇతరుల ప్రాణాలు తీయడంతో పాటుగా వాళ్ల ప్రాణాలను కూడా పోగొట్టుకొంటున్నారు. రోడ్డులు ఖాళీగా ఉన్నా లేకపోయినా కొందరి అతివేగం కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వెంకోజీపాలెం, జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మరువక ముందే తాజాగా విశాఖలో మరో ఘటన వెలుగు చూసింది.*

## - ఎదురెదురుగా వస్తున్న బైకులు ఢీ - జ్ఞానాపురం బీఆర్టీఎస్ రోడ్డులో ఘోర ప్రమాదం

## - ఇద్దరు యువకుల మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు - ఓవర్ స్పీడే ప్రమాదానికి కారణం

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అతివేగంతో ప్రయాణం రెండు నిండు ప్రాణాలను బలిగొంది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానిని మరొకటి ఢీకొనడంతో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. జ్ఞానాపురం బీఆర్టీఎస్ రోడ్డులో శనివారం అర్ధరాత్రి ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మురళీనగర్, బర్మాకాలనీకి చెందిన దినేష్ కుమార్ (27) శనివారం అర్ధరాత్రి 12.30 గంటల ప్రాంతంలో సుజుకీ యాక్సెస్ బైకుపై సీపోర్టు నుంచి కాన్వెంట్ మీదుగా కంచరపాలెం వైపు ప్రయాణిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆరిలోవ ప్రాంతానికి చెందిన రామిరెడ్డి (27), పి.సాయిసాగర్‌లు సింహాచలం నుంచి కంచరపాలెం మీదుగా కాన్వెంట్ వైపు ఆర్కే బీచ్ వద్దకు డ్యూక్ బైక్‌పై ప్రయాణిస్తున్నారు. సరిగ్గా జ్ఞానాపురం, బీఆర్టీఎస్ రోడ్డు వద్ద కంచరపాలెం వైపు వెళ్తున్న దినేష్ కుమర్ వాహనాన్ని ఎదురుగా డ్యూక్ బైక్ మీద ప్రయాణిస్తున్న రామిరెడ్డి ఢీకొన్నాడు. ఈ ఘటనలో అక్కడికక్కడే దినేష్ కుమార్, రామిరెడ్డిలు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. రామిరెడ్డి వెనుక కూర్చున్న సాయినగర్ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న కంచరపాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

ప్రమాదంలో మృతి చెందిన దినేష్ కుమార్, రామిరెడ్డి మృతదేహాలను కెజిహెచ్ మార్చురీకి తరలించి, గాయాల పాలైన సాయిసాగర్‌ను చికిత్స నిమిత్తం కెజిహెచ్‌లో చేర్చారు. అతివేగమే ప్రధాన కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. కంచరపాలెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### హెల్మెట్స్ ధరించలేదు...

జ్ఞానాపురం బీఆర్టీఎస్ రోడ్డులో ఘోర ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకులూ హెల్మెట్స్ ధరించలేదు. కనీసం ధరించి ఉంటే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మోటారు బైక్‌లు నడిపేవారు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని వెస్ట్‌జోన్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి సూచిస్తున్నారు.

# పరవాడలో నాలుగేళ్లుగా తెరుచుకోని ఇఎస్ఐ ఆసుపత్రి

## ఆసుపత్రి కోసం భవనానికి అద్దె చెల్లింపు

పరవాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతం పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యి సుమారు నాలుగు సంవత్సరాలు అయ్యింది. ఇఎస్ఐ ఆసుపత్రి కోసం ఒక భవనంను కూడా అధికారులు ఏంపిక చేసి దానికి నెలనెల అద్దె కూడా చెల్లిస్తున్నారు. ఇక్కడ ఆసుపత్రి ఏనాడు తెరుచుకున్న దాఖలాలు లేవు. సిబ్బంది కొరత చూపి పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రికి తాళం వేశారు. కనీసం పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఉన్నట్లు ఇక్కడి ప్రజాప్రతినిధులకు, పరిశ్రమల వర్గాల వారికి కూడా తెలియదు అంటే విచిత్రమే. ఇటీవల పరవాడ మండలంలో అనేక పరిశ్రమల్లో ప్రమాదాలు జరగడం అనేకమంది క్షతగాత్రులు అయిన విషయం తెల్సిందే. ఎన్టీపిసి, ఫార్మాసిటితో పాటు పలు చిన్నపాటి పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఇక్కడ పరిశ్రమల్లో అనేక వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారి అందరు దగ్గర జీతాల్లో ఇఎస్ఐ సొమ్ము రికవరి చేసి కార్మిక శాఖ వారికి ప్రతినెల పరిశ్రమల యాజమాన్యాలు జమ చేస్తునే ఉంటాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఇఎస్ఐ శాఖ వారు పరవాడలో ఆసుపత్రి నిర్వహించాల్సి ఉండగా ఇక్కడ మాత్రం భవనం అద్దెకు తీసుకున్న ఏరోజు దానిని తెరవలేదు. ఇన్ని రోజులుగా అనేక కార్మిక సంఘాలు, కార్మికులు పలుమార్లు పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఆందోళనలు, ధర్నాలు చేస్తునే ఉన్నారు. వారికి కూడా పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి మంజూరు అయ్యిందన్న విషయం తెలియకపోవడం విశేషం. వెంటనే సంబందిత అధికారులు పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రికి సిబ్బందిని కేటాయించి వెంటనే వినియెగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. ఇటీవల అయితే పరవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం ఒక కార్మిక సంఘం అయితే ఉద్యమానికే సిద్ధపడింది. ఇకనైనా అధికారులు ఇఎస్ఐ ఆసుపత్రి భవనంను వినియోగంలోకి తీసుకువచ్చి కార్మికులకు వైద్య సేవలు అందించే విధంగా చూస్తారని ఆశిద్దాం. పరవాడ పారిశ్రామికవాడలో ఇఎస్ఐ ఆసుపత్రి నిర్వాహణకు అనువైన భవనం ఉన్నందున వెంటనే అధికారులు స్పందించకపోతే కనీసం ప్రజాప్రతినిధులు అయిన సరే ఆసుపత్రి తెరిచేవిధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# 202 కిలోల గంజాయితో ముగ్గురు అరెస్ట్

## రెండు కార్లు సీజ్ - నిందితుల్లో ఒకరు లక్నోకి చెందిన ఆర్పీఎస్ఎఫ్ కానిస్టేబుల్

## - పరారీలో మరో ఇద్దరు నిందితులు : ఎస్ఐ సంతోష్



అరకులోయ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అరకులోయ పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు కార్లులో తరలిస్తున్న 202 కిలోల గంజాయిని పట్టుకుని, ముగ్గురిని అరెస్ట్ చేసి రెండు కార్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ ఆర్.సంతోష్ తెలిపారు. ఆదివారం విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి తరలిస్తున్నట్లు ముందస్తు సమాచారంతో స్థానిక ఎన్టీఆర్ గార్డెన్ పోలీస్ చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నామన్నారు. అదే సమయంలో ఒడిశా రాష్ట్రం పాడు నుంచి అతివేగంగా వస్తున్న రెండు కార్లను ఆపి తనిఖీ చేయగా వాటిలో గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. మొదటి కారులో ఉన్న ముగ్గురు నిందితులతో పాటు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరారైనట్లు ఎస్ఐ తెలిపారు. రెండు కార్లలో ఏడు మూటల్లో ఉన్న రెండు వందల రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు నాలుగు లక్షల నాలుగువేలు ఉంటుందని ఎస్ఐ సంతోష్ చెప్పారు. పట్టుబడిన వారిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోకు చెందిన నరేంద్ర కుమార్ (ఆర్పిఎస్ఎఫ్ కానిస్టేబుల్) ప్రైవేటు సెక్యూరిటీ పనిచేస్తున్న రాజస్థాన్‌కు చెందిన రాహుల్ సింగ్, ఒడిశా రాష్ట్రం పొడువాకు చెందిన తాఈస్వా అనంతరామ్‌లను అరెస్ట్ చేశామని, కోర్టుకు హాజరు పరచి రిమాండ్‌కు తరలిస్తామని తెలిపారు. కాగా పరారీలో ఉన్న ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నామన్నారు.

# కుటుంబ తగాదాలతో ఒకరి ఆత్మహత్య

మాడుగుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కుటుంబ తగాదాలతో ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం మాడుగుల్లో జరిగింది. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్సై ఆదివారం సాయంత్రం అందించిన వివరాల ప్రకారం మాడుగుల అర్బన్ కాలనీలో నివాసముంటున్న చక్రధర మహంతి రాంప్రసాద్ (5) ఆదివారం ఉదయం తన నివాసంలో ఉంటున్న ఇంటో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు భార్య వరలక్ష్మి ఇచ్చున ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేశారు. వృత్తి రీత్యా ప్రవేటు డ్రైవర్‌గా పనిచేస్తున్న ప్రసాదుకు అతడు భార్య మధ్య మనస్పర్ధలు చోటు చేసుకున్న నేపథ్యంలో అతడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకి తరలించారు.

# నక్కపల్లిపై కప్పిన మంచు దుప్పటి



నక్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

గత నాలుగు రోజుల నుంచి పగలు ఎండ తీవ్రత... రాత్రి నుంచి తెల్లవారు జాము వరకూ మంచు ప్రభావం కనబడుతోంది. దీంతో వేకువ జామున ప్రయాణం చేసేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ మాత్రం ఆదమర్చి వాహానాలను వేగంగా నడిపినా 50మీటర్ల దూరంలో ఉన్న వాహానాలు కూడా కనిపించని విధంగా మంచు కురుస్తోంది. ఆదివారం ఉదయం ఉపమాక వెంకన్న క్షేత్రం మంచు పరదా కప్పినట్టు కనిపించింది. కొండపై నుంచి చూస్తే కింద ఆలయం. కింద నుంచి చూస్తే కొండపై ఉన్న ఆలయం కనబడనంతగా మంచు ప్రభావం కనిపించింది. స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న కొందరు భక్తులు ఈ దృశ్యాలను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించుకున్నారు.


# తుది దశకు చేరుకున్న జై మోదకొండమ్మ చిత్రీకరణ

మాడుగుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ఈ ప్రాంత ఇలవేల్పు మోదకొండమ్మ వారి మహిమాన్వితాలు, చరిత్ర పురాణ గాథలను వివరిస్తూ నిర్మిస్తున్న జై మోదకొండమ్మ చిత్రం చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈమేరకు గత నాలుగు రోజులుగా మాడుగుల అడవిలో గల శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంతంలో ప్రత్యేకంగా ఒక గిరిజన గ్రామ సెట్టు ఏర్పాటు చేసి చివరి షెడ్యూలు చిత్రీకరణ చేపడుతున్నారు. శ్రీ మోదనందన క్రియేషన్స్ బ్యానర్‌పై పోలాకి శివ దర్శకత్వంలో హిమాలయ క్వాలిటీ స్వీట్స్ యజమాని ఎర్రంశెట్టి కిషోర్ నిర్మాతగా, సిహెచ్ శివాజీ రాజా, జంధ్యాల బాలగంగాధర్ శర్మ కో నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ఇప్పటివరకు ఐదు షెడ్యూల్‌లను పూర్తి చేసుకుని ఆరో షెడ్యూలు మాడుగుల అడవిలో చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒకటి, రెండు రోజుల్లో తుది దశ చిత్రీకరణ పూర్తికానుందని నిర్మాత కిషోర్ చెప్పారు. ఈ చిత్రంలో ప్రముఖ నటి ప్రేమ మోదకొండమ్మ వారి పాత్రను పోషిస్తున్నారు. ఆదివారం జరిగిన చిత్రీకరణలో నలుగురు ఆదివాసీ గిరిజన పిల్లలు చెరువులో స్నానానికి వెళ్లి విషపు నీరు మింగి మృత్యువాతకు గురైన సంఘటనలో వైద్యులు కూడా చేతులెత్తేస్తే అమ్మవారు ప్రత్యక్షమై ఆకుపసరును నలుగురు చిన్నారుల నోట్లో వేయడం ద్వారా ఆ చిన్నారులు ఒక్కసారిగా లేచి కూర్చున్న సంఘటన అమ్మవారి మహిమగా గుర్తించి ఆదివాసి గూడెలో సంబరాలు జరుపుకున్న సంఘటనపై చిత్రీకరణ చేశారు.

## మాడుగుల అడవిలో చిత్రం షూటింగ్



ఇదంతా అమ్మవారి మహిమ అంటూ ఆదివాసీ గిరిజనులు అమ్మవారిని మొక్కుకున్నారు. అనేక మంది గ్రామస్తులు చిత్ర షూటింగ్‌ను వీక్షించేందుకు తరలివచ్చారు. పలువురు నటీనటులతో పాటు స్థానిక కొందరు పిల్లలు కూడా ఈ చిత్రంలో నటించారు. ఇప్పటివరకు ఈ చిత్రంలో బాహుబలి ప్రభాకర్, సత్యప్రకాష్, శివకృష్ణ, బజర్దస్త్ గణపతి, నటి ప్రేమతో పాటు జూనియర్ ఆర్టిస్టులు కూడా నటించారు. ప్రభుత్వ విప్ చోడవరం సభ సభ్యులు కరణం ధర్మశ్రీ కూడా ప్రత్యేక పాత్ర పోషించగా స్థానిక ఉప సర్పంచ్ ఎస్.శ్రీనివాస్ కూడా ఒక సన్నివేశంలో పాల్గొన్నారు. పలువురు స్థానికులు కూడా కొన్ని సన్నివేశాలలో పాల్గొన్నారు. ఈ చిత్రానికి మేనేజర్‌గా నవీన్, కెమేరామేన్‌గా పార్దు వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్రదర్శక నిర్మాతలు పోలాకి శివ ఎర్రంశెట్టి కిషోర్ మాట్లాడుతూ జై మోదకొండమ్మ చిత్రం షూటింగు చివరి దశకు చేరుకుందని రెండు రోజుల్లో చిత్రీకరణ పూర్తయ్యి మే జూన్ మాసాలలో చిత్రం విడుదల చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.

# మాడుగులకు చేరుకున్న ఏకశిలా ధ్వజస్తంభం

మాడుగుల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మాడుగుల గవర వీధిలో వేంచేసి ఉన్న శ్రీ రామాలయంలో ప్రతిష్టించ తలపెట్టిన ఏకశిలా ధ్వజస్తంభం ఆదివారం ఉదయం మాడుగులకు చేరకుంది. కృష్ణాజిల్లా మైలవరం నుంచి ఆరు టన్నుల బరువు గల ఈ ఏకశిలా ప్రత్యేక వాహనంలో మాడుగులకు తరలించారు. దీంతో రామాలయ కమిటీ గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రచార కార్యదర్శి తవ్వ సన్యాసి శెట్టి నాయకత్వంలో వివిధ గ్రామాలకు చెందిన భజన. బృందాలు కీర్తనలు ఆలపించగా మంగళ వాయిద్యాలు మందు గుండు సామాగ్రితో పురవీధుల్లో ఏకశిలను ఊరేగించారు. గ్రామస్తులు ఈ ధ్వజస్తంభానికి పూజలు నిర్వహించారు. క్రేన్ సాయంతో ఈ ఏకశిలను ఆలయానికి చేర్చారు. ఈ నెల 25 నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రారంభిస్తారు. మార్చి ఒకటో తేది ఉదయం ఏడున్నర గంటలకు ఈ ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు భీమర శెట్టి గంగాధర్ రావు, అధ్యక్షులు బొడ్డేటి గగాధర్ రావు, ఉపాధ్యక్షులు కె.మహాలక్ష్మినాయుడు, కార్యదర్శి పల్లెల రాము, కోశాధికారి బి.నారాయణరావుతో పాటు ఎంపీపీ వి.రామధర్మజ, ఎంపిటీసీ పోలిమేర విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, పోలిమెర చిన్నారావు, భీమశెట్టి పైడినాయుడు తదితర సభ్యులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి సిద్ధమవుతున్న శతాబ్ద చరిత్ర గల శివాలయం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో అన్ని శైవక్షేత్రాలు మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతున్నాయి. 18 సం.తరువాత శనివారం రోజున మహాశివరాత్రి, మాసశివరాత్రి, శనిత్రయోదశి ఒకే రోజున రావడం విశేషం. జెడ్డంగి గ్రామంలో ఏకరాతి గృహలో భూమి నుండి ఉద్భవించి స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయానికి శతాబ్ద చరిత్ర ఉంది. ఈ ఆలయానికి సమీపంలో ప్రవహిస్తున్న వాగుకు మదేరు అని పిలుస్తారు. సర్‌ఆర్దర్ కాటన్ జీవిత చరిత్రపై 1975 సం.ముద్రించి పుస్తకంలో ముఖ్య దేవాలయాలు ప్రస్తావించారు. 64 దేవాలయాల్లో జెడ్డంగి ఆలయ ప్రస్తావనలో ఈ ప్రాంతంలో మాండవ్యముని సంచరించడం వలన వాగుకు "మదేరు" అని పేరు వచ్చిందని స్పష్టంగా ఉంది. రంపచోడవరం ఐటిడిఏ ద్వారా గుర్తించి ప్రముఖ పర్యాటక కేంద్రాల్లో ఈ ఆలయం గుర్తింపు పొందింది. సంతాన, కుటుంబ, ఆర్థిక అనేక సమస్యలుతో ఉన్నవారు ఈ ఆలయంలో పూజలు చేయడంతో సమస్యలు తీరుతున్నట్లు భక్తులు వెల్లడిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడుగా భక్తులు ప్రగాడ విశ్వాసం. గిరిజనులు అత్యంతంగా పరమేశ్వరుని పూజలు చేస్తారు. విశాఖ శారధాపీఠం స్వామిజీ, ఎమ్మెల్యేలు, యంపిలు ఈ ఆలయానికి దర్శించి పూజలను చేయడం జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా నాలుగు రోజులు పాటు ఉత్సవాలు జరపడానికి ఆలయకమిటీ ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి వెళ్ళే రహదారి, జల్లుఘట్టం, ఆలయానికి రంగులు వేసి సిద్ధం చేస్తున్నారు.



మొదటిరోజు రాత్రి జెడ్డంగి పురవీధులు గుండా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఊరేగింపు జరుగుతుంది. ఇప్పటివరకూ పల్లకీలో స్వామి ఊరేగింపు జరిగేది. ఈ ఏడాది ఆలయ ధర్మకర్త కుటుంబీకులుచే ఊరేగింపుకు రధాన్ని సిద్ధం చేస్తున్నారని కమిటీ అన్నారు. మొదటిరోజు అన్నదానంకు ఆలయ ధర్మకర్త కొంగర బాబ్జీదొర కుటుంబీకులు ఏర్పాటు చేస్తున్నారు. రెండు రోజులు కూడా భక్తులు అన్నదానం చేయనున్నట్లు ఆలయకమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు శింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, బదిరెడ్డి శ్రీధర్, వాశంశెట్టి గంగాధర్, తోట దుర్గాప్రసాద్, శింగిరెడ్డి సురేష్, గుడివాడ రాజేష్, దొంగర శ్రీనివాస్, వీరమళ్ళ సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు. మండలంలో వాతంగి, రాజవొమ్మంగి, గొబ్బిలమడుగు, లబ్బర్తి, కిర్రాబు, అమ్మిరేకుల, వంచంగి కుంతీదేవి ఆలయాలు మహాశివరాత్రి పూజలకు సిద్ధమవుతున్నాయి. ఆలయాల కమిటీల ఆద్వర్యంలో భక్తులకు సౌకర్యాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

## గరిమండలో రామలింగేశ్వర 23వ తీర్ధమహోత్సవాలు

కొయ్యూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, గరిమండలో ఈనెల18నుండి 21వరకు రామలింగేశ్వర 23వ తీర్ధమహోత్సవాలు నిర్వహించడానికి ఉత్సవకమిటి సభ్యులు ఏర్పాట్లుచేస్తున్నారు. ఈమేరకు కరపత్రాలు ద్వారా చుట్టుప్రక్కల గ్రామాల్లో ముమ్మరప్రచారం నిర్వహిస్తున్నారు. 18న ప్రత్యేక పూజాకార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి, అన్నసంతర్పణ నిర్వహించనున్నట్టు అదేరోజురాత్రి సినిమాలు ప్రదర్శించి, 19వ రాత్రి రాజమండ్రివారిచే డాన్స్‌హంగామా, 20వ విజయనగరం వారిచే డాన్స్‌హంగామా, 21న విశాఖపట్నంవారిచే డాన్స్‌బేబిడాన్స్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తీర్ధమహోత్సవాలకు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉత్సవకమిటీ సభ్యులు కోరుతున్నారు.

## నూతన దేవాలయంలో అరకు ఎంపి దంపతుల పూజలు



కొయ్యూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

మండలంలోని ఎం.మాక వరంలో నూతనంగా నిర్మాణం జరపబడిన నాగలింగేశ్వర దేవాలయాన్ని ఆదివారం అరకుఎంపి గొడ్డేటిమాధవి, ఆమె భర్త నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.శివప్రసాద్ సందర్శించి ప్రత్యేకపూజలు చేసారు. ఈ సంధర్భంగా ఎంపి దంపతులు మాట్లాడుతూ-ప్రతిమనిషి వ్యక్తిగత జీవితంలో తప్పనిసరిగా ఆధ్యాత్మికచింతన ఆవసరమన్నారు. నిత్యకృత్యాలతో అలసిసొలసి ఉన్న మానవులకు ఆధ్యాత్మికచింతనలు, దైవప్రార్ధనలు విశ్వాసాన్ని, అలాగే విశ్రాంతిని, మనశ్శాంతిని కలుగజేస్తాయని అభిప్రాయడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయదాత పిండం సత్యనారాయణ, యువనేత గొడ్డేటిమహేష్, సర్పంచ్ రాజుబాబు, ఎంపిటిసి రత్నం, మాజీసర్పంచులు పొడుగుసూరిబాబు,కొర్రరామ్మూర్తి, ఆలయకమిటిసభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు. అటుపై రామరాజుపాలెంలో జరిగిన సెగ్గెసూరిబాబు కవలకుమార్తెలు పూజిత,ప్రేమిత రజస్వలమహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎంపిమాధవి దంపతులు ఆ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో వారితోపాటు డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, స్థానిక ప్రాజప్రతినిధులు పాల్గొన్నారు.

## సకాలంలో జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

సకాలంలో జీతాలు లేక ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆరోపించారు. ఉద్యోగస్తులుపై ఈప్రభుత్వం కక్షసాదింపు చర్యలు వ్యవహరిస్తోందని ప్రకటనలో పేర్కొన్నారు.ఒక వైపు కుటుంబాన్ని జీతంతో పోషించుకొంటూ నెలవారీ ఇయంఐ, ఇతర రుణాలతీసుకున్న వారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జీతాలను విడుదల చేయాలని రామారావు వెల్లడించారు.

## రాంకో సిమెంట్ ఆధ్వర్యంలో కంటి చికిత్స శిబిరం



కశింకోట, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని జట్టపురెడ్డితుని పంచాయతీ ఆధ్వర్యంలో రాంకో సిమ్మెంట్స్ కంపెనీ వారు సౌజన్యంతో జట్టపురెడ్డితుని పంచాయతీలో రాంకో సిమ్మెంట్స్ కంపెనీ వారు ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. 280 మందికి కంటి పరీక్షలు చేయగా సుమారు 200 మందికి కళ్ళ అద్దాలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ పీ.ప్రవీణా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోన అరుణ నాగేశ్వరరావు, రాంకో సిబ్బంది కె.రవికుమార్,కే.వి.వి సత్యనరాయణ,మజ్జి గణేష్,ఎస్వి నాగేశ్వరరావు, మునగపాక గోవింద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు వితరణ

కశింకోట జనవరి 12,ప్రభాతవార్త



మండలం కేంద్రమైన కశింకోటలో స్థానిక గత 40 సంవత్సరాలు క్రితము జెడ్.పి.హెజ్ స్కూల్ (1982-83)10వ బ్యాచ్ చదువుకున్నారు. గతనెల వాటెర్ క్లబ్‌లో కలుసుకొని పులకరించిపోయారు. తనతో పాటు చదువుకున్నా కుండల అప్పల నాయుడు పరిస్థితిని తెలుసుకొని చలించుకుపోయారు. అతను అనారోగ్యం కారణంగా ఒక కాలు పోగొట్లుకున్నా సంగతి తెలుసుకొని అండగా నిలబడాలని ఉద్దేశంతో ఆదివారం అతని ఇంటికి తమ బ్యాచ్ తరుపున వెళ్ళి 70,000 నగదును వ్యాపారం చేసుకోమని అతని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు తరపున ప్రభాకర్, సి.హెచ్.వి.ఎస్.ఎన్.రాజు, డి సత్యారావు, సత్యకుమార్, అచ్చయ్యనాయుడు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ అప్పులు పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ కె.షరీఫ్



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చికిలింత పంచాయతీ వెంకటనగరం గ్రామంలో జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ఆద్వర్యంలో ఆన్‌లైన్ అప్పు..ప్రాణాలకు ముప్పు అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆన్‌లైన్ అప్పులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అవగాహన కల్పించారు. మైనర్ యువకులు వాహనాలను ఇవ్వవద్దని అన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మహిళల చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.షరీఫ్, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, ఎపిఎస్‌పి పోలీసులు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌పై ఆర్ఎస్ఎస్ కార్యకర్త అమర ప్రసాద్ చేసిన
## అనుచిత వ్యాఖ్యలపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం




భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆర్ఎస్ఎస్ కార్యకర్త అమర ప్రసాద్ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను భీమునిపట్నం దళిత సంఘాలు తీవ్రంగా ఖండించాయి. నేటికీ స్వతంత్రం వచ్చి 75సం.లు అయినప్పటికీ ఇంకా భారతదేశంలో దళితులపై హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు తగ్గలేదని అయినా సరే అంబేద్కర్ రాసిన రాముడు కృష్ణ రహస్యలపై అంబేద్కర్ రాసిన సమయంలో నేను ఉంటే మహాత్మా గాంధీనీ కాల్చి చంపిన గాడ్సే లాగా నేను కూడా అంబేద్కర్ని కాల్చి చంపే వాడిని అని అమర ప్రసాద్ అన్నమాటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకొని ఆర్ఎస్ఎస్ కార్యకర్త అమరప్రసాద్‌పై దేశద్రోహం ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసులు పెట్టి రిమాండ్‌కు పంపి ఉరిశిక్ష పడేవిధంగా చెయ్యాలని దళిత సంఘాల నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగంగా గోపాలరావు, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి, దళిత నాయకులు బోని కుమార్, బోని నర్సింగరావు, పారుపల్లి నర్సింగరావు పట్టా ఈశ్వరరావు కింతాడ అప్పలరాజు, సాయి, మాజీ సర్పంచ్ గంధవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దట్టమైన మంచుతో స్తంభించిన ట్రాఫిక్

భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



దట్టమైన పొగ మంచుతో ఎదుటివారు కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఉదయం 6గం.ల నుండి మంచు విపరీతంగా వ్యాపించింది. దట్టమైన పొగ మంచుతో ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఉదయం 9గం.ల వరకు మంచు విడక పోవడం ఆశ్చర్యం. 9గం.ల వరకు జన జీవనం కదల్లేదు. మంచులో బయటికి వెళ్తే ఊపిరితిత్తులలోకి పొగ మంచు చేరుతుందని జనం బయటికి రావడానికి భయపడ్డారు.

## సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐటి ప్రొఫెసర్స్ సదస్సు



మాధవధార, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో అవకాశాలు అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఐఐటి ఖరగ్పూర్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన ప్రొ.అరిజిత్ దే ప్రసంగిస్తూ ఏకాగ్రతతో కూడిన నిరంతర సాధన ద్వారా మాత్రమే ఏ రంగంలోనైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చుని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో విద్యార్థులు, ఉపాధ్యాయులతో సంభాషిస్తూ పలు సంస్థలలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు తమ నైపుణ్యాలను సందర్భోచితంగా మెరుగు పరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఐఐటీలలో వలె సకా రాత్మక, పరిష్కార సహిత, ప్రయోగాత్మక విద్యా విధానం సీతంలో కూడా ఆచరణలో ఉండడం ఎంతో హర్షదాయకమని ప్రొఫెసర్ దే తన ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ సందేహాలను ప్రశ్నల ద్వారా నివృత్తి చేసుకున్నారు. ప్రొఫెసర్ అరిజిత్ దే, ఐఐటి ఖరగ్పూర్ ప్రొ.డా. దెబాశిష్ గయేన్, డా.బిశ్వజిత్ ప్రమానిక్‌లు పలు ఆసక్తికర అంశాలపై చర్చించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి సీతం అధ్యాపకులు విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవం

మాధవధార, ఫిబ్రవరి12 ప్రభాతవార్త



ఆధునిక యుగంలో భారతీయ సనాతన సం స్కృతీ సంప్రదాయాన్ని, ఆధ్యాత్మిక విజ్ఞాన చైతన్య ప్రభోదాన్ని విశ్వ వ్యాప్తం చేసిన సద్గురు శివా నందమూర్తి, ఎక్కిరాల కృష్ణమాచార్య, భాష్యం అప్పలచార్యులు వంటి మహోన్నతులు నడచిననేల, సుబ్రహ్మణ్యస్వామి పేరున వెలసిన విశాఖపట్నమని, ఇది పరమపునీత మహానగరమని సమన్వయ సరస్వతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ పేర్కొన్నారు. గత తొమ్మిది రోజులుగా ఎంవీపీ కాలనీ సెక్టార్-6లోని ఏబీసీ పార్క్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీ శక్తి పంచాయతన యాగ పూర్వక శ్రీ సౌందర్యలహరి ప్రవచనా మహోత్సవాలు ఆదివారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. నగరంలోని పలువురు భక్తులు ప్రముఖులు షణ్ముఖశర్మని ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిధిగా ఆంధ్రరాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రహ్మణ్యం, విశిష్ఠ అతిధులుగా మాస్టర్ ఇకె స్పిరిట్యువల్ సర్వీస్ మిషన్ వ్యవస్థాపక, అధ్యక్షులు ఎక్కిరాల అనంతకృష్ణ, జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ పాల్గొన్నారు. కేవీఎస్ శ్యామ్, అరుణాగాయత్రీ దంపతుల నేతృత్వంలో యజ్ఞ, యాగాది క్రతువులు, వ్రతాలు, సామూహిక కుంకుమార్చనాది ప్రత్యేక పూజలు నిర్వాహకులు వీ.వీ ఆదినారాయణ మూర్తి, దొంతకుర్తి శ్రీనివాస్, శ్రీ మాత భక్త బృందం నిర్వహించగా 250మందికి పైగా దంపతులు పాల్గొనడం విశేషం. జివి.సురేష్, పి.కామేశ్వరి బృందం తమ భక్తి సంగీత గానామృతంతో ఆద్యంతం ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమాలలో ఏయూ పూర్వపు రిజిస్ట్రార్ డా.వి.కృష్ణమోహన్, శ్రీవారి సేవా బృందం -మాస్టర్ ఇకె జనకులం కో-ఆర్డినేటర్ సిహెచ్. శ్రీనివాసరాజు వేయిమందికి పైగా భక్తులు శ్రద్ధ ఆసక్తితో పాల్గొన్నారు.

## గిరిజనులకు అండగా సత్యసాయి సేవలు




మోతుగూడెం, ఫిబ్రవరి12 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వైరామవరం మండలం మంగంపాడు గ్రామంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు రాష్ట్రంలో వున్న సుమారు 25 గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె చర్మ వ్యాధులు స్త్రీల వ్యాధులు కీళ్లవ్యాధులు కంటి వ్యాధులు దంత వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వెయ్యి మందికి వైద్య సేవలను అందించారు. 302 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 15 మందికి శాస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరందరినీ ఆపరేషన్ నిమిత్తం రాజమహేంద్రవరంనకు తరలిస్తామని తెలిపారు. 157 అందుకే కంటి అద్దాలు అవసరమని వైద్య నిపుణులు సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంనకు చెందిన ప్రముఖ జనరల్ ఫిజీషియన్ వైద్య నిపుణులు గోలి రామారావు వారి పర్యవేక్షణలో కొనసాగింది. వైద్య శిబిరానికి హాజరైన గిరిజనులు అందరికీ సత్య సేవా సమితి కమిటి సబ్యులు భోజన సౌకర్యాలను కూడా ఏర్పాటు చేశారు. అలాగే ఉచిత వైద్య శిబిరానికి హాజరైన వృద్ధులకు రగ్గులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి ఆ స్నేహం ఆనందభరితం..

మోతుగూడెం, ఫిబ్రవరి12 ప్రభాతవార్త



యదలోతులో ఏమూలనో నిదురించు జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి. 20సం.ల క్రితం నాటి మాటా, ఆనాటి ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ మధుర స్మృతులే అని పూర్వ విద్యార్థుల అంతా ఆదివారం మోతుగూడెంలో ఒక్కటైయ్యారు. ఎపిజెన్కో ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలో 2002-03 మధ్య పదవతరగతి చదువుకున్న విద్యార్థులు దేశ విదేశాలలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో స్థిరపడినారు. పాఠశాల ఆవరణలో ఒకే చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా అదే చదువులమ్మ బడి ఒడిలో గడిపారు. ఆనంద భాష్పాలతో వారి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులను మరిచి పోకుండా వారిని గౌరవించడం మన బాధ్యత అని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని ఆనందంగా గడిపారు. విద్యార్థులు గోవిందరాజులు గణేష్ మల్లికార్జున రాజా సంజీవ్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

చోడవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

చోడవరం గల శ్రీ కేశవ స్వామి వారి 750వ వార్షిక కళ్యాణోత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున నిర్వహించిన అన్నదాన కార్యక్రమం విజయవం తమైంది. పట్టణంలో గల వందలాది మంది భక్తులు, ప్రత్యేకంగా మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



## రఘురామ్‌ను పరామర్శించిన ధర్మశ్రీ



చోడవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రోగ్రామ్స్ ఇన్‌చార్జి తలసల రఘురాం సతీమణి ఇటీవల పరమపదించిన నేపథ్యంలో ఆదివారం రఘురాంని ప్రముఖ సినీనటుడు ఆలీతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. పురస్కరించుకుని ధర్మశ్రీ మాట్లాడుతూ రఘురాం సతీమణి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

## వాకర్స్ క్లబ్‌లో బెంచీలు ప్రారంభించిన సీఐ

చోడవరం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



చోడవరం వాకర్స్‌క్లబ్‌లో కొందరు దాతలు అందజేసిన సిమెంట్ బెంచీలను కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఇలియాస్ అహ్మద్ ఆదివారం ప్రారంభించారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఓరుగంటి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ నడక ద్వారా సర్వ రోగాలు నయమై సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ నిత్యం నడక చేయాలని చెబుతూ చోడవరంలో నడుస్తున్న వారంతా క్లబ్ గా ఏర్పడి ఐక్యమత్యంగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది దేవిడ్ సిఐని సత్కరించారు. అలాగే సుధ బ్యూటీ పార్లర్ అధినేత సుధీర్ అందజేసిన హ్యాండ్ మైక్ సెట్‌ను ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఇలియాస్ మహ్మద్ ప్రారంభించారు. అయిదు సీమెంట్ గార్డెన్ బల్లలు ఏర్పాటు చేసిన దాతలు దాడి నాగ అప్పారావు- మహేష్ సోదరులు, ఉప్పల బాబు, కామిరెడ్డి జగన్నాథం, బెహరా కృష్ణారావు, సూరిబాబు- జగ్గారావులను సత్కరించారు. 4 స్తంభాలకు బిగించిన వీధి దీపాలను నాగ అప్పారావు, చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీరామమూర్తి మనువరాలు పునర్విక తృతీయ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సీఐ న్యాయవాది కాంద్రేగుల దేవిడ్, వార్డు మెంబర్ టి.శ్రీనివాస్‌లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జాజుల జగ్గారావు, ప్రధాన కార్యదర్శి, తటవర్తి సూరిబాబు కోశాధికారిలతో పాటు కోకా రాంబాబు, దేవనాంద్, తుమ్మల గోపాలరావు, బ్రహ్మాజీ, పైడిరావు, గుప్త, కన్నం నాయుడు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

## యలమంచిలిలో సందడి చేసిన ఇద్దరు జెసిల వివాహ రిసెప్షన్



### పెద్ద సంఖ్యలో పాల్గొన్న బంధువులు ప్రముఖులు

యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

యలమంచిలిలో ఆదివారం ఇద్దరు జాయింట్ కలెక్టర్ల వివాహ రిసెప్షన్ వేడుకలు ఘనంగా జరిగాయి. వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి బంధువులు శ్రేయోభిలాషులు రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. యలమంచిలి పట్టణ సమీపంలోని పోలి మేరమ్మ తల్లి అమ్మవారి ఆలయ సమీపంలో జరిగిన ఈ రిసెప్షన్ వేడుకలతో పట్టణంలో సందడి నెలకొంది. యలమంచిలికి చెందిన కొట్టారు రామకృష్ణ ఎక్సైజ్ శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. ఈయన కుమారుడు సోమశేఖర్ అప్పారావు ఢిల్లీలోని నార్త్ జాయింట్ కలెక్టర్‌గా, విద్యాధరి నెల్లూరు జాయింట్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. వీరిద్దరి వివాహం ఈనెల 9న తిరుపతిలో పెద్దలు సమక్షంలో జరిగింది. వివాహం అనంతరం రిసెప్షన్ కార్యక్రమాన్ని ఆదివారం యలమంచిలిలో వైభవంగా జరుపుకున్నారు. డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార వర్మ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు టిడిపి నేత ప్రగడ నాగేశ్వరరావు, లాలం భాస్కరరావులు, ఎంపీపీ బోధపు గోవింద్, యలమంచి మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి యలమంచిలి పట్టణ అధ్యక్షుడు దొర తదితరులు పాల్గొన్నారు.

## 17 బస్తాలు రేషన్ బియ్యం పట్టివేత

యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో శనివారం అక్రమంగా తరలిస్తున్న 17 బస్తాలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సచివాలయం వీఆర్వో జిలాని తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం ఎంఎల్ఎస్ గోడౌన్ కుతరలించినట్లు తెలిపారు.

## మత్స్యకారుల నిరసన

నక్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలను విడిచి పెట్టేందుకు పైపులైను వేస్తే మాకు మరణమే శరణ్యం. అంటూ ఆదివారం మత్స్యకారులు మహాశాంతియుత ధర్నా 437వ రోజు సందర్భంగా నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో మెడకు ఉరి తాళ్ళు వేసుకుని నిరసన తెలియజేశారు. ఇప్పటికే ఉపాధి కోల్పోయి పుట్టిన స్వంత గ్రామాలు వదిలి వలసలు పోతున్నామని, మరలా రెండో పైపులైను వేస్తే పూర్తిగా గ్రామాలు ఖాళీ చేసి వెళ్లిపోవలసిన పరిస్థితులు ఏర్పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. పైపులైను వేయవద్దని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పైపులైను వేసుకోవడానికి అనుమతులు ఇవ్వవద్దని పోరాడుతున్న, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులను మోసం చేస్తూ పైపులైన్‌కు అనుమతులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతులు రద్దు చేయకపోతే చూస్తూ ఊరుకోమని, కంపెనీ యాజమాన్యంకి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎం. మహేష్ బాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వాసుపల్లి నూకరాజు, గోసల సోమేశ్వరరావు, పిక్కి రమణ, కోడా కాశీ రావు, కారే రాజారావు,కారే కోదండరావు, చొక్కా గోపి, మైలపల్లి బాపూజీ, వాసుపల్లి దేముడు, మైలపల్లినల్లోడు, వాసుపల్లి శ్రీను, అర్జిల్లి కాశీ, మైలపల్లి దాగ్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలు కోల్పోయిన గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లక్ష్మీపురం గ్రామస్తులు గిరిజన కార్మిక కుటుంబాలకు సంబంధించిన పర్రెడ పంచాయితీలో గల లక్ష్మీపురం గ్రామానికి చెందిన వెచ్చంగి సాగర్, వెచ్చంగి నర్సింగరావు వెచ్చంగి కృష్ణారావు ఉపాధి కోసం కాకినాడ పరిధిలో గల ఆయిల్ కంపెనీలో పనిచేస్తూ ఆయిల్ ట్యాంకర్ శుభ్రం చేస్తుండగా విషవాయువు లీక్ అయ్యి గిరిజన కార్మికులు ప్రాణాలు కోల్పోయారని వారి కుటుంబాలను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డంగి రామమూర్తితదితర నాయకులు వెచ్చంగి కొండయ్య మాజీ మండల అధ్యక్షులు తెలుగుదేశం కార్యవర్గ సభ్యులు వంతాల చిన్నీ వంతాల రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మరణించిన కుటుంబ సభ్యులకు ప్రకటించినటువంటి రుసుము తక్షణమే అందిస్తూ నష్టపోయినవారిని రాష్ట్రప్రభుత్వాలు ఆదుకోవాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గిడ్డంగి రామూర్తి డిమాండ్ చేశారు.

## ఓటర్ల జాబితా తయారీలో అధికారులు

నక్కపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



మండలంలోని దేవవరం ఎంపిటిసి చినదొడ్డిగల్లు, రేబాక 1,3 వార్డులకు సంబంధించి కొద్దిరోజుల్లో నోటిఫికేషన్ రానున్న నేపధ్యంలో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నారు. ఆదివారం ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఈఓపిఆర్‌డి వెంకట నారాయణల ఆధ్వర్యంలో దేవవరం సచివాలయం నందు ఈ ఓటర్ల లిస్టుకు సంబంధించి వివరాలను సిద్దం చేశారు. సిద్దం చేసిన ఓటర్ల జాబితాని జిల్లా కలెక్టర్ ఆమోదంతో డిఎల్‌పిఓ నర్సీపట్నం ద్వారా డిపిఓకు పంపిస్తామని తెలిపారు. ఈ ఓటర్ల జాబితాలను ఆయా కార్యదర్శుల సమక్షంలో సిద్దం చేశారు.

## సామాజిక తనిఖీలకు సిద్ధమవుతున్న డిఆర్‌పిలు

నక్కపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



కొద్దిరోజుల నుండి ప్రతిష్టాత్మకంగా జరిగిన ఉపాధిహామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు విషయమై ఆదివారం మండల పరిషత్ కార్యాయం ముందు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు చర్చించారు. ముందుగా సోషల్ ఆడిట్‌కోసం మండలానికి వచ్చిన ఎస్ఆర్‌పి, డిఆర్‌పిలతో ఆయన చర్చించారు. ప్రతీ గ్రామంలో జరిగిన పనులకు తనిక్ర చేయడంతో పాటు నివేదిక సక్రమంగా ఉండాలని, ఏర్పాటు చేసిన రికార్డులు టీం సభ్యులకు అందజేయాలని, ఎక్కడా ఎటువంటి విభేదాలకు పోకుండా బాధ్యతగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఏపీఓ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎర్ఆర్‌పి జి.రామారావు, కిఆర్‌పిలు, ఏపిఓలతో పాటు పలువురు ఉన్నారు.

## జేసీ విశాఖ వేలి 38వ అధ్యక్షుడిగా అమరేష్ ఐతిగాని

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



యువతలో నాయకత్వ లక్షణాలు వ్యక్తిత్వ వికాసం, పెంపొందించడంతో పాటు ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పించే దిశగా జేసీఐ విశాఖ వేలి నిరంతరం కృషి చేస్తుందని జేసీఐ ఇండియా జోన్ ఫోర్ అధ్యక్షుడు జి ఎస్ ఎన్ వర్మ అన్నారు. జేసీఐ విశాఖ వేలి 38వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నగరంలో ఓ హోటల్లో ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసీఐ ఇండియా జోన్ ఫోర్ అధ్యక్షుడు జెఎఫ్ఎస్ జి ఎస్ ఎన్ వర్మకీ, నోట్ స్పీకర్‌గా జేసీఐ ఇండియా మాజీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ జెఎఫ్ఎస్ కే వి రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. 38వ అధ్యక్షునిగా సంఘమిత్ర మీడియా అధినేత అమరేష్ ఐతి నూతన అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా జిఎస్ఎన్ వర్మ కే వి రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తనకు అప్పగించిన బాధ్యతను కమిటీ సభ్యుల సహాయసహకారంతో దిగ్విజయంగా కొనసాగిస్తామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు యువతకు ఉద్యోగుపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. జేసీఐ ఆధ్వర్యంలో బ్లడ డొనేషన్ క్యాంప్‌లు ఫ్రీ మెడికల్ క్యాంపులు దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అంతేకాక నూతన కమిటి ఆధ్వర్యంలో అభియాన్ పేరిట ఈ ఏడాది పదివేల మంది యువతకు స్కిల్ డవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించి వారికి ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జోన్ ఫోర్ వైస్ ప్రెసిడెంట్ కొల్లూరు, రామ్ సూర్యడైరెక్టర్ ప్రోగ్రామ్ సురేష్ గొంపా, ప్రాజెక్ట్ చైర్మన్ దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.

## టెన్నిస్ పోటీల్లో విశాఖ యువత ప్రతిభ

జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



టెన్నిస్ పోటీల్లో విశాఖ యువత ప్రతిభ కనబరిచారు. గుంటూరు నరస రావుపేటలో జరిగిన టెన్నిస్ పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన బాలబాలికలు తలపడ్డారు. మొదటి స్థానంలో నిషిత్ ఆరిమిల్లి, రెండో స్థానంలో కిరణ్‌కుమార్ నిలిచారు. మూడు నాలుగు స్థానాల్లో శివాజీ పిల్ల, నిశాంత్ దేవరపల్లితోపాటు 17 ఏళ్ళఓపు బాలికలు ఒకటవ స్థానం హర్షిణి విశ్వంద్, ద్వితీయస్థానంలో మోక్ష ధనంజయ, మూడోస్థానం భావన నిలిచారు. నాలుగు, ఐదు స్థానాల్లో హిమజారెడ్డి, నగరానీ చరిస్మా పోటీల్లో గెలుపొందారు. అండర్ 17 బాలికలు జట్టు కెప్టెన్ హర్షిని విశ్వనాథ్, మోక్ష ధనుంజయ టీం వైస్ కెప్టెన్‌గా వ్యవహరించగా,17 బాలురజట్టు కెప్టెన్‌గా నిషిత్ ఆరిమిల్లీ, వైస్‌కెప్టెన్ కిరణ్‌కుమార్ జట్టును ముందుకు నడిపించారు. వీరికి సర్టిఫికేట్లు అందచేసి క్రీడాకారులను అభినందించారు.

## తూర్పులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభం

ఆరిలోవ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 10,12 వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. టీడీపీ ఎమెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ఇం టింటికి ప్రచారం చేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. 'అక్రమాల పాలన అంతం తెలుగు దేశం పాలనే మన పంతం' అనే నినాదంతో పాధయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు ఇంచార్జు మద్దిల రాజశేఖర్, గాడు అప్పలనాయుడు, 12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం,ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలరావు, ఒమ్మిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ సతీమణి సంస్మరణ సభకు హాజరైన కాయల



విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

విజయవాడలో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ సతీమణి తలశిల స్వర్ణకుమారి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే ఆమె సంస్మరణ సభ సోమవారం నిర్వహించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొని ఆమెకు ఘన నివాళులు అర్పించారు.

## మహాశివరాత్రి సందర్భంగా 18న పలు సాంస్కృతిక కార్యక్రమాలు

జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నగరంలోని దండుబజారు సమీపంలో గల శ్రీశ్రీశ్రీ విజయకనకదుర్గా కాశీవిశ్వేశ్వర ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 18న పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చనున్నట్టు ప్రతిభ క్రీడా, సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శివుడు వేషధారణ ప్రతిభ అడవిరాజు -పార్వతి -సంధ్యారాణి, జిల్లా స్థాయి పోటీలు,సినిమా పాటలు, శాస్త్రీయ, జానపద నృత్యం, చిత్రలేఖనం, ఫ్యాన్సీ డ్రస్ పోటీలను ఆలయ ఆవరణలో ఈనెల 16వ తేదీ లోపల పోటీల్లో పాల్గొనదలచిన వారు 8106778611 నెంబర్‌లో నమోదు చేసుకో వాలన్నారు.విజయ కనకదుర్గా ఉత్సవ విగ్రహానికి దాతలుగా శ్రీనట్టి యల్లాజీ, దివ్యప్రవీణ దంపతులు వ్యవహరించారు.సాయంత్రం 4 గంటలకు శివపార్వతుల కలశాలతో ఊరేగింపు ఉంటుందని అధ్యక్షులు పల్లాచలపతిరావు,వ్యవస్థాపక కార్యదర్శి ప్రతిభ అడవిరాజు ఆలయ కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## భూకబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి

జగదాంబ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



ఆంధ్రా, తెలంగాణారాష్ట్రం ఏదైనా సరే గుంటలు ,చెరువులు,రోడ్లు, వంకలు, వాగులు, చెరువు కట్టలు, పార్కులు, ప్రభుత్వ భూములు, దేవుడి మాన్యాలు, వక్ఫ్ భూములు, ప్రజల ఆస్తులు ఏవైనా ఆక్రమించే వారిపై ఫోక్సో చట్టం కింద అరెస్టుచేసి, బెయిల్ కూడా ఇవ్వకుండా రౌడీ సీట్లు ఒపే చేయాలని భారత్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు చింతాడ సూర్యం పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూభూ కబ్జాదారులు వారి స్వార్థంతో ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడే రాబందుల్లా వాలుతూ, గుడిసెలు వేయడం, ఇళ్ళ పట్టాలు సంపాదించి అమ్ముకోవడం, రాత్రికి రాత్రే గుడిసెలు వేయడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసారు.రాజకీయ నాయకులు ఓట్లకోసం భూకబ్జాదారులకు సపోర్టు చేయడం వల్ల వారు పేదల ముసుగులో భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నారని ఆరోపిం చారు.భూకబ్జాలకు పాల్పడుతున్న వారు ఎవరైనా ఉపేక్షించరాదని చింతాడ సూర్యం విజ్ఞప్తి చేసారు.

## అమోజాన్.ఇన్ పై గెట్ ఫిట్ డేస్‌తో మీ ఫిట్ నెస్ ప్రయాణం ఆరంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

మీఫిట్ నెస్ పరిమాణాన్ని ఒక స్థాయి ఎక్కువ ఉంచండి కార్డియోతో కండరాలు రూపొందించడం, యోగా చేయడం లేదా ఏదైనా క్రీడ ఎంచుకోవడం వంటి ఫిట్ నెస్ కు మీదైన విధానం ద్వారా నాజూకుగా తయారై ఆరగ్యవంతమైన జీవనశైలి దిశగా అడుగువేయండి ట్రెడ్ మిల్స్ సైకిల్స్, యోగా మ్యాట్స్ స్మార్ట్ వాచ్ స్పోర్ట్స్ షూస్ స్పోర్ట్స్ అప్పారెల్ , జిమ్ యాక్ససరీస్ వంటి ఉత ్పత్తులను ఒకే చోట ఉంచి కస్టమర్స్‌కు సమగ్రమైన షాపింగ్ అనుభవం ఇస్తోంది. ఈ గొప్ప డీల్స్ ను 10 నుంచి 12 ఫిబ్రవరి వరకు పొందండి. ఉత్తేజభరితమైన డిస్కౌంట్‌ను కస్టమర్స్ పొందవచ్చు ఇంకా ఫిట్ నెస్ క్రీడల ఎంపిక పై రూ.1500, కనీస ఆర్డర్ కొనుగోలు పై రూ.300వరకు అదనపు 10శాతం తగ్గింపు పొందవచ్చు పాల్గొంటున్న విక్రేతలు నుంచి ఆఫర్స్ డీల్స్‌తో ఫిట్‌నెస్ కోసం అమోజన్.ఇన్ ప్రత్యకంగా రూపొందించింది

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త



జిల్లాలో మార్చి 15 నుండి ఏప్రిల్4 వరకు ఇంటర్మీ డియేట్ మొదటి, రెండో సంవత్సరపు పబ్లిక్ థియరీ పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు ముందుగా నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు పగడ్బందీగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్‌రవిపట్టాన్‌శెట్టి పేర్కొన్నారు. సోమవారం జిల్లాకలెక్టర్ చాంబర్‌లో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఆర్ఐఒ ఉమా రాణి,ఇతరసంబంధిత శాఖల అధికారులతో జిల్లాకలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి మార్చి 7 వరకు ఒకేషనల్ కోర్సుల మొదటి, రెండో సంవత్సరపు ప్రాక్టికల్ పరీక్షలు,ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీడియేట్ రెండో సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ జరుతుందని ఈ పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నిఏర్పాట్లు చేయాల న్నారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆర్ఐఒ మాట్లాడుతూ జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 15న నీతి, మానవ విలువల పరీక్ష, మరియు ఫిబ్రవరి 17న పర్యావరణ విద్య పరీక్ష ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నామని, పై పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ప్రధాన పరీక్షలు రాయడానికి అర్హులు అవుతారని పేర్కొన్నారు.కోర్సులకు సంబంధించి అనకాపల్లిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 10568, రెండో సంవత్సరం విద్యార్థులు 13100 మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్ నిర్వహణ 65 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్నట్టుఆర్ఐఒ వివరించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ తనిఖీ అధికారిణి ఉమారాణి, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా అధికారిణి బి.సు.ఆత, జిల్లా వైద్యాధికారి హేమంత్, ఎపిఇపిడిసిఎల్ రమణమూర్తి, అదనపు ఎస్పీ సత్యనారాయణరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కర్వ్‌డ్ స్కీన్ 108 ఎంపి కెమెరాతో ఒప్పోరెనో 8 టి 5జి

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ప్రముఖ గ్లోబల్ స్మార్ట్ డివైజ్ బ్రాండ్ ఒప్పో, నేడు భారతదేశంలో రెనో 8 టి 5జ5న5 రూ. 29, 999 ధరలో విడుదల చేసింది. ఆర్ అండ్ డి , వినియోగదారు అనుభవాన్ని అందించే స్మార్ట్‌ఫోన్ ను ఉత ్పత్తి చేసేందుకు సాంకేతిక అవిష్కరణలకు బ్రాండ్లను నిబద్ధతను ప్రసిద్ధి చెందింది. రెనో 8 టితో ఒప్పో దీని విభాగంలో అత్యంత సన్నని తేలికైన హ్యాండెసెట్ కేవలం 7.7మి.మీ , 17గ్రాములతో మన్నిక కోసం 320కన్నా ఎక్కువ నాణ్యత 110పైచిలుకు తీవ్రతతో కూడిన విశ్వసనీయత పరీక్షలకు లోబడి తయారు చేశారు.ఇది గుండ్రని వంపుతో డెకరేటివ్ స్ట్రిప్‌లో కొద్దిగా పెరిగినట్లు ఉండే డ్యూయల్ కెమోరా మాడ్యూల్‌ను వర్టికల్ ఆలైన్ చేస్తుంది.

## కేంద్ర బడ్జెట్‌పై గీతం వర్సిటీలో వర్క్‌షాప్




రుషికొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఈఏడాది కేంద్రబడ్జెట్ పై విద్యార్థులలో అవగాహన కలిగించేందుకు గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురేందేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ రానున్న 25సంవత్సరాలను భారతదేశ అమృత ఘడియాలు గా పరిగణిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతి చెందేలా బడ్జెట్‌లో కొత్త ప్రకటనలు కేటాయింపులు చేశారని తెలిపారు కోవిడ్ -19 వంటి మహమ్మారితో పా4టు రష్యా ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం ప్రపంచాన్ని కుదిపేస్తూ ఉండగా భారత ఆర్థిక రంగం సుస్థిరంగా ముందుకు సాగడానికి ప్రభుత్వ సంస్కరణలే కారణమన్నారు. ఐ ఎమ్ ఎఫ్ వంటి సంస్థల అంచనాల ప్రకారం భారత స్థూల జాతీయోత ్పత్తి 6.8శాతానికి చేరనున్నదన్నారు. కేంద్ర బడ్జెట్ లో మహిళ సాధికారికత, యువతలో నైపుణ్యాల పెంపు విద్యారంగం ప్రగతికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో మహిళా స్వయసహాయక సంఘాలు, చిన్న పొదుపు మొత్తాలు కీలక పాత్ర వహించేలా బడ్జెట్ లో పలు నూతన కేటాయింపులు జరిగాయన్నారు. దేశ జనాభాలో 16నుంచి 33 సంవత్సరాల వయుస్సు మధ్య 140కోట్ల యువజనాభా ఉందని వీరిని దేశ ప్రపంచ ఆర్థిక రంగంలో భాగస్వామ్యం చేసేలా నైపుణ్యాల పె ంపుపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయన్నారు.కేంద్ర బడ్జెట్ దారిద్రంలో ఉన్నవారి జీవితాలను సహితం మెరుగుపరిచే విధంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ శాషన మండలి సభ్యుడు పి ఎస్ వి మాధవ మాట్లాడుతూ రుణభారాన్ని తగ్గించుకుంటూ భౌగోళిక రాజకీయాలను సమర్థంగా ఎదుర్కొంటూ కేంద్ర బడ్జెట్ ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ లంక దినకర్ మాట్లాడుతూ దేశ బడ్జెట్‌లో ప్రథమంగా 15లక్షల కోట్ల రూపాయలు క్యాపిటల్ ఎక్సపెండీచర్‌గా కేటాయించారని దీనివల్ల జాతీయ రహదారులు వంతెనలు వంటి మౌలిక సధుపాయలు మెరుగుపడగలవన్నారు. పరోక్షంగా లక్షలాది మందికి ఉపాది లభిస్తుందన్నారు. అంత్యోదయ, ఆత్మనిర్భర్ భారత్‌కు కేంద్ర బడ్జెట్ నిదర్శనంగా నిలిచిందన్నారు. కార్యక్రమానికి గీతం కేంపస్ లైఫ్ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్‌లో మెల్టింగ్ షాప్‌లో ప్రమాదంలో గాయపడిన రోగులను పరామర్శించిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ





విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

స్టీల్‌ప్లాంట్ స్టీల్, మెల్టింగ్ షాప్ ప్రమాదంలో తీవ్రగాయాలు కాబడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న స్టీల్‌ప్లాంట్ వర్కర్స్‌ను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ) ఎంవివి సత్యనారాయణ పరామర్శించారు. వారికి ధైర్యం, భరోసా ఇస్తూ అక్కడి వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు, క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగింది.

## చెక్కపై ప్రేమికుల కళాకృతి



నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం పురస్కరించుకుని చెక్కపై ప్రేమికుల కళాకృతిని తయారు చేసినట్టు నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లుకు చెందిన కళాకారుడు దార్లరవి సోమవారం తెలియజేశారు. ప్రేమికుల కళాకృతిని చెక్కేందుకు రెండు గంటల సమయం కేటాయించినట్లు దార్లరవి తెలియజేశారు.

## వీరజవానులకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ చెక్కపై శిల్పాకృతితో శిల్పకళాకారుడి ప్రతిభ



నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వీరజవానులకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ చెక్కపై



శిల్పాకృతితో శిల్పకళాకారుడి ప్రతిభ కనపరిచారు. 2019 ఫిబ్రవరి పుల్వామా దాడిలో మృతిచెందిన వీరజవానులకు ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ అశృనివాళి తెలుపుతూ ఈ సంఘటన జరిగి 2023 ఫిబ్రవరి 14కు నాలుగు సంవత్సరాలు అయ్యిందని దీనిని తయారు చేసేందుకు ఒక గంట సమయం కేటాయించినట్టు నక్కపల్లిమండలం చినదొడ్డిగల్లుకు చెందిన కళాకారుడు దార్లరవి సోమవారం తెలియజేశారు.

## ఎస్సీ, బీసీ హాస్టల్స్ ఆకస్మిక తనిఖీ... అసంతృప్తి

### అసహనం వ్యక్తం చేసిన విద్యార్థులు

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఉన్న ఎస్సీ, బీసీ బాలుర హాస్టల్స్‌ను సోమవారం ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. నక్కపల్లి దేవుడు మడి వీధిలో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థులు ఆదివారం రాత్రి త్రాగడానికి మంచినీరు లేదని, భోజనం బాగోవడం లేదని, వార్డెన్ అసలు రావడంలేదని చెబుతూ ఆందోళనకు దిగారు. ఎవ్వరూ పర్యవేక్షణ లేకపోవడంతో హాస్టల్ విద్యార్థులు హాస్టల్లో ఇష్టానుసారంగా ఉంటున్నారని గమనించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేడేటి శంకర్, వీరిలో ఉన్నవారు ఎండివో సీతారామరాజు దృష్టికి



తీసుకువెళ్లడంతో స్పందించిన ఎండివో ఎంఇవో హాస్టల్‌ను సోమవారం ఉదయమే విద్యార్థులను కలుసుకునేందుకు వచ్చారు. ఆ సమయంలో హాస్టల్స్‌లో ఆసక్తికరమైన సంఘటనలు చూసి ఆశ్చర్యానికి లోనైన అధికారులు గతంలో నేరుగా మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజులు తీసుకొచ్చారని, హాస్టల్‌ను ఖాళీ చేయమని కూడా వీసం నానాజీ చెప్పడం జరిగిందని, అయిన ప్పటికీ పరిస్థితుల రీత్యా సరిచేస్తారనుకుంటే పట్టించుకోకుండా గాలికి వదిలేసినట్టు వదిలేస్తే ఎలా అని పూర్తిగా పర్యవేక్షణ లోపమని ఎండివో, ఎంఇవోలు అసహనం వ్యక్తం చేశారు. అనంతరం వార్డెన్‌ను మాట్లాడిన వారు విద్యార్థులతో చర్చించగా పరిసరాలు బాగోలేవని, విద్యార్థులు గదుల సక్రమంగా లేని విషయాన్ని ముందుగా గుర్తించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, వండిన వంట కూడా రుచిగా లేదని, మంచినీటి సదుపాయం లేదని ఇలా పలు విషయాలు వారి దృష్టికి తీసుకురాగా స్పందించిన వారు వార్డెన్ తీరుపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి, బీసీ హాస్టల్స్‌కు ఒక్కరే వార్డెన్ ఉండడం, ఎక్కువగా రెండు చోట్ల విద్యార్థులు తక్కువగా ఉండడంతో ఎక్కడో దగ్గర సర్దుబాటు చేసేటట్లు వార్డెన్‌తో ఎండివో, ఎంఇవోలు చర్చించారు. విద్యార్థులకు సక్రమంగా లేకపోతే తల్లిదండ్రులను పిలిపించి ఇండ్లకు పంపిస్తామని, జాగ్రత్తగా చదువుకోవాలని సూచించారు. అనంతరం హాస్టల్ రికార్డులను పరిశీలించారు. ఎండివో సీతారామరాజు జిల్లా బీసీ అధికారులకు తెలియజేస్తానని, బాధ్యతగా లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యార్థులతో భోజనం చేసి ఎండివో, ఎంఇవో ఎండిఎం పట్ల సంతృప్తి

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సక్షేమ హాస్టల్స్ తనిఖీల్లో భాగంగా సోమవారం ఎండివో , ఎంఇవోలు మండల కేంద్రంలోని ఏపిరెసిడెన్షియల్ పాఠశాల, ఎస్సీ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ పాఠశాలను పరిశీలించారు. ఆ మేరకు ఏపీరెసిడెన్షియల్‌లో భోజనాన్ని పరిశీలించామని విద్యార్థినులతో కలిసి ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఎంఇవో డివిడి ప్రసాదులు భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం పెట్టాలని, ఎక్కడా రాజీ పడవద్దని



ప్రిన్సిపాల్‌కు సూచించారు. ముందుగా నక్కపల్లి ఎస్సీ కాలనీలో మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులతో కలిసి చేసిన మండల స్థాయి అధికారులు హెచ్ఎం ప్రగడ శివాజీని, మధ్యాహ్న భోజన నిర్వాహకులను అభినందించారు. రుచికరంగా వండి పెట్టినప్పుడు ఎటువంటి ఆరోపణలు రావని, బాధ్యతగా ఎండిఎం విషయంలో ఉండాలని సూచించారు. రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌ను ఎండివో, విషయంలో ఉండాలని సూచించారు. రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్‌ను ఎండివో, ఎంఇవో అభినందించారు. నిరంతర పర్యవేక్షణ ఉంటాదని సీతారామరాజు తెలిపారు.

## ఇళ్ళస్థలాల ఆక్రమణలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఇళ్ళస్థలాల ఆక్రమణలపై నక్కపల్లి మండలం చినతీనార్లకు చెందిన ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాల అమ్మోరియా సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు పత్రం ద్వారా సమస్య తెలియజేశారు. మండలంలో చినతీనార్ల గ్రామంలో సర్వేనెంబర్ 145లో 8.82 సెంట్లు శ్మశానభూమి ఉందని అందులో మాపూర్వీకులు కంబాల రాజన్న శ్మశానంనకు వాడుకొనేందుకు ఒకచెరువు కూడా తవ్వించినట్టు తెలిపారు. ఆచెరువు ఈ మధ్య సుమారు 4 నెలల క్రిందట గ్రామసర్పంచ్ అధికారులు అనుమతులు లేకుండా జేసీబీతో కప్పేసారు. ఆభూమి ఇళ్ళస్థలాలకు వద్దని అది శ్మశానం భూమని వేరే ఎక్కడైనా ఇళ్ళస్థలాలు ఇవ్వడంని రాష్ట్రహైకోర్టుకు గ్రామస్థులు వెళ్ళగా అప్పుడు ఉమ్మడి జిల్లాకలెక్టర్ 8.92 సెంట్లు భూమిలో నుండి య3.50సెంట్లు మాత్రమే జగనన్న ఇళ్ళస్థలాలకు ఇవ్వమని నోట్‌పై చేసి కలెక్టర్ రాష్ట్రహైకోర్టుకు ఇవ్వగా కోర్టువారు 3.50 సెంట్లు భూమిమాత్రమే ఇవ్వగా అదిదాటి చాలామంది వారు వారు ఇష్టంవచ్చిన అనర్హులకు ఇళ్ళస్థలాలు ఇచ్చారు. ఆఇళ్ళస్థలాలు లబ్ధిదారులు స్థలం వద్ద పెట్టి విచారణ చెయ్యమని అలాగే చెరువు ఎవరి అనుమతులతో కప్పారని ఎంతభూమి ఇళ్ళస్థలాలకు ఇచ్చారో ఇంకా ఎంతభూమి శ్మశానంనకు ఉంచారో అన్న వాటిపై ఎంక్వయిరీ చేయమన్నామని ఈ విషయం జిల్లాఅధికారులు అలాగే మండల అధికారులకు ఫిర్యాదులు చేసినా నేటికి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ స్థలంలో రాజకీయం చేయడంతో అనర్హులకు ఇళ్ళస్థలాలు వచ్చినట్లు చెప్పారు. వాళ్ళు ఇళ్ళుకడితే అప్పుడు వాస్తవాలు బయటపడతాయన్నారు. శ్మశానం అన్న భయంతో వారు కట్టకుండా గ్రామంలో ఉన్న పేదలను ఇప్పుడు వెంటనే ఇళ్ళు కట్టకపోతే మీపేర్లు తొలగిస్తామని బెదిరిస్తున్నట్టు తెలిపారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే వారికి రాజకీయంగా వత్తాసు పలుకుతున్నారని అధికారులను అడిగితే వాళ్ళనుంచి కూడా స్పందన లేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి కలలు గన్న గ్రామస్వరాజ్యం తీసుకువచ్చి కులాలకు మతాలకు పార్టీలకు సంభందం లేకుండా అన్నిపథకాలు అందాలని అన్నారు. తక్షణం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాల్సిందిగా వీరు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదు ద్వారా కోరారు.

## విద్యార్థులకు కంటిపరీక్షా శిబిరాలు



నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముమ్మురంగా విద్యార్థులకు కంటిపరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నక్కపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సంధర్భంగా సుమారు 691 మంది విద్యార్థులకు పరీక్షలు జరిపి వారిలో దృష్టిలోపం గల 44మందిని గుర్తించివారికి ఉచితంగా కళ్ళజోళ్ళు మంజూరుకొరకు జిల్లా అంధత్వసంఘానికి సిఫార్సు చేసారు. గొడ్డిచెర్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్‌అధికారి మజ్జిగణపతిరావు విద్యార్థులు అందరికీ కంటిపరీక్షలు జరిపారు. హెచ్ఎం రాణిలలిత, అధ్యాపకులు తోడపువెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
అక్కయ్యపాలెం బ్రాంచ్, విశాఖపట్నం
అక్కయ్యపాలెం బ్రాంచ్ కొరకు ఆవరణ కావలెను
మా బ్రాంచ్ కార్యాలయము కొరకు విశాఖపట్నం, అక్కయ్యపాలెం ఏరియాలో (ఇప్పటికే నిర్మించబడిన భవనం లేదా నిర్మాణంలో ఉన్నది) సుమారు 1500-2000 చ॥అ॥ల (కార్పెట్ ఏరియా) విస్తీర్ణంతో క్రింద అంతస్తులో సరిపడ (తగినంత) పార్కింగ్ స్థలముతో అద్దెకు కావలెను
ఆసక్తి గల పార్టీలు బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు:
సెల్: 84649 29984, 83091 82578
తేది: 14-02-2023 సం/- అధీకృత అధికారి

## ముత్యాల శ్రీనివాస్ సేవలు మరవలేనివి : జడ్‌పిటిసి రంగారెడ్డి



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త

వి.ఆర్.పురం మండల తెలుగుదేశం పార్టీ మాజీ కార్యాదర్శి ముత్యాల శ్రీనివాస్ సేవలు ఎన్నటికి మరవలేనివని, జడ్‌పిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు వాళ్ళ రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వి.ఆర్.పురంలో శ్రీనివాస్ ప్రధమ వర్ధంతి వేడుకలు జరిగాయి. శ్రీనివాస్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి సభ్యులు రంగారెడ్డి, మాజీ జడ్‌పిటిసి సభ్యులు ముత్యాల రామారావులు మాట్లాడారు. శ్రీనివాస్ మండలంలో టిడిపి పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను నాయకులు కొనియాడారు. శ్రీనివాస్ సేవలను పార్టీ ఎన్నటికి మరవ జాలదని పునర్ఘటించారు. ఈ కార్యక్రమంలో జీడిగుప్ప ఎంపిటిసి వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, టిడిపి మండల అధ్యక్ష, కార్యాదర్శులు ఆచంట శ్రీనివాసరావు, బురకా కన్నారావు, ఆ పార్టీ సీనియర్ నాయకులు బీరకా సూర్యప్రకాష్ రావు, మండల నాయకులు బురకా సారయ్య, బొర్రా నరేష్, ముత్యాల చంద్రశేఖర్ రావు, ముత్యాల సిద్దార్ద (సిద్దు), ముత్యాల బుజ్జి, బొర్రా నరసింహారావు, గొంది చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు వరకు పశువుల కట్టడి చేయాలి : సిపిఎం

వి.ఆర్.పురం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



ఏప్రిల్ నెలాఖరు వరకు పశువుల కట్టడి పకడ్బందిగా చేపట్టాలని సిపిఎం నాయకులు పాడి పశువు రైతులకు, పశువుల కాపర్లకు పిలుపు నిచ్చారు. ఆదివారం సిపిఎం నాయకుల బృందం శబరినది పరివాహంలోని మిర్చి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పంటలు పూర్తిగా చేతికి అందిరావటానికి మరో నెలరోజులు సమయం పడుతుందని, కాని ఇప్పుడే కొందరు పశువులను వదిలేస్తుండటంతో, చేతికి అందవచ్చిన తమ పంటలు పాడవుతున్నాయని వారు వాపోయారు. దీనిపై స్పందించిన సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ మాట్లాడారు. గతేడాది సంభవించిన గోదావరినది వరదల కారణంగా వి.ఆర్.పురం మండలంలోని రైతులు నెల రోజులపాటు ఆలశ్యంగా పంటసాగుచేశారని, అవి చేతికి అందటానికి మరో నెలరోజులు పడుతుందన్నారు. అంత వరకు ఎవరు తమ పశువులను నిర్లక్షంగా వదిలేయకుండా రైతులకు సహాకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, రైతు సంఘం నాయకులు వడ్లది రమేష్, పంకు సత్తిబాబు, చల్లా హజ్రత్, నాళ్ళారపు ప్రకాష్‌రావు, మిర్చి రైతులు తలగాని వెంకన్నబాబు, కడుపు రాము, బొర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావనతో చేసే ఉచిత వైద్యసేవలు పరమపవిత్రం



తాటిచెట్లపాలెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అంకిత భావనతో సకాలంలో అందించే ఉచిత వైద్య సేవలు ఎంతో పరమ పవిత్రమైనవని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధానకార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం అన్నారు. తాటిచెట్లపాలెంలోని మాస్టర్ ఇ.కె.సంస్కృతి సదన్ భవనంలో ఆదివారం సెవెన్ హిల్స్ హాస్పటల్స్ సౌజన్యంతో ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురుపీఠం) నిర్వహించిన 3వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. జగద్గురుపీఠం వంటి ఆధ్యాత్మిక సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్లహించబడే ఉచిత వైద్య శిబిరాల కారణంగా రోగులకు వైద్యులపట్ల మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు. సామాన్యుల చెంతకువెళ్ళి సేవల నందిండం వలన వారికి వ్యయ ప్రయాసలు తగ్గుతాయన్నారు. భగవాన్ సత్యసాయిబాబా, మాస్టర్ ఇ.కె. సద్గురు శివానందమూర్తి, మాస్టర్ పార్వతీకుమార్ వంటి మహనీయులందించిన జీవన విధానం, జ్ఞానం వలన వేలాది మంది సంస్కరింపబడడం జరిగిందని ఎల్.వి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. సెవెన్ హిల్స్ హాస్పటల్ హృద్రోగ నిపుణులు డా.ఎం.ఎన్.రాజు మాట్లాడుతూ జగద్గురుపీఠం వంటి సంస్థల ప్రభావం, సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో సేవలనందించిన డా.ఎం.ఎన్.రాజు, జనరల్ ఫిజిషియన్ డా.అఖిల్ భరద్వాజ్‌లను ఎల్.వి.సుబ్రహ్మణ్యం శాలువాలతో సన్మానించారు. జగద్గురుపీఠం డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ సంస్కృతి సదన్‌లో గత 27సం.గా మాస్టర్ పార్వతీకుమార్ మార్గదర్శకత్వంలో సామాజిక సేవలను అందిస్తున్నామన్నారు. సెవెన్ హిల్స్ మార్కెటింగ్ మేనేజర్ మింది లోకేశ్ మాట్లాడుతూ పరీక్షించిన రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన సేవల నందిస్తామన్నారు. వంద మందికి పైగా గుండెకు సంబంధిత ఇ.సి.జి, బీపీ, షుగర్ వంటి పలు రక్తపరీక్షలను చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిర నిర్వహణలో సంస్థ నిర్వాహక సభ్యురాలు బి.ఉషాసుజన్, దాట్లరాధ, గొల్లపూడి రవికుమార్, బి.వి.రమణరావు, కె.వి.రామకృష్ణ, బాలకృష్ణ తదితరులు పాల్గొని సహరించారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడ్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అనిత

పాయకరావుపేట ఫిబ్రవరి 12వ ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నామవరం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్ల లక్ష్మీనారాయణను టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆదివారం ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఇటీవల నామవరం జాతీయ రహదారి పక్కన నుంచుని మాట్లాడుతుండగా లారీ టాంకర్ జాతీయ రహదారిపై ఐదు వ్యక్తులు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయిన విషయం తెలిసిందే. ఈ గాయపడ్డ ముగ్గరిలో నామవరం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గొర్ర లక్ష్మీనారాయణ ఉన్నారు. గాయంతో చికిత్స పొందిన అనంతరం తిరిగి ఇంటికి వచ్చిన లక్ష్మీనారాయణ మాజీ ఎమ్మెల్యే వంగలపూడి ఎంత పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దేవుడి దయవల్ల ఎలాంటి ప్రాణాపాయం లేకుండా లక్ష్మీనారాయణ బయటపడ్డారని, ఆయనకు ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు సర్పంచ్ కురుందాసు శివ, టిడిపి నాయకులు చింతకాయల రాంబాబు వేములపూడి అప్పారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు సూరిబాబు తదితరులు ఉన్నారు.

## కంపు కొడుతున్న డ్రైనేజీ చెత్త.. ఇబ్బంది పడుతున్న ప్రజలు

పాయకరావు పేట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



పాయకరావుపేటలోని పలు వీధుల్లో డ్రైనేజీ చెత్త కంపు కొడుతుంది. పంచాయితీ పారిశుధ్య సిబ్బంది రోజు డ్రైనేజీలో చెత్త తీయవలసి ఉండగా, కొన్ని డ్రైనేజీలకు మాత్రమే ప్రతి రోజు చెత్త తీస్తున్నారు. మిగిలి డ్రైనేజీల్లో నాలుగు రోజులకు, వారం పది రోజులకు ఒక్కసారి మాత్రమే వచ్చి చెత్త బయటకు తీస్తున్నారు. అప్పటికే డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తతో డ్రైనేజీ కాలువ కంపు కొడుతుంది. డ్రైనేజీ కాలువ వెనుక వైపు నివాసం ఉంటున్న వాళ్లు ఈ కంపును భరించలేకపోతున్నామని కాగా అప్పుడప్పుడు పారిశుధ్య కార్మికులు చెత్త తీసినా ఏ రోజు తీసిన చెత్తను ఆరోజు తీసిన చెత్తబండిలో తీసుకు వెళ్ళవలసి ఉన్నప్పటికీ రెండు మూడు రోజులు చెత్త అలాగే వదిలేసి తరువాత తీసుకు వెళ్తున్నారు. ఈలోపు పందులు వచ్చి డ్రైనేజీ చెత్తను మరింత చెత్తగా తయారు చేస్తున్నాయి. దీంతో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుంది. ఈ చెత్త ద్వారా వచ్చే దోమల వల్ల ఆరోగ్యం పాడైపోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తక్షణం పారిశుద్ధ కార్మికులు డ్రైనేజీలో చెత్తను తీసిన మరుక్షణమే బళ్ళలో చెత్త తీసుకుపోయే విధంగా పంచాయితీ అధికారులు చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయితీ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లే పారిశుద్ధ కార్మికులు ఇలా చేస్తున్నారని పలువురి విమర్శిస్తున్నారు. లక్ష్మీ థియేటర్ వెనుక శనివారం తీసిన డ్రైనేజీ చెత్త ఇప్పటివరకు చెత్త బల్ల వాళ్ళు తీసుకు వెళ్ళలేదని దీంతో ఆ ప్రాంతంలో ఉన్న వాళ్ళు డ్రైనేజీ చెత్త కంపుతో ఇబ్బంది పడుతున్నారని డ్రైనేజీ చెత్త తీసిన ప్రతిసారి ఇదే సమస్య ఈ ప్రాంతంలో తలెత్తుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏ రోజు చెత్తను ఆరోజే తీయించి వేయాలని కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కార్యక్రమం



ఎస్.రాయవరం. ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొనవానిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు, మహిళ సంఘాల సభ్యులకు అవగా హనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.టి.రామ గోవిందు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో నవధాన్యాలు పిఎమ్ డిఎస్ గురించి రైతులకి వివరిస్తూ తొలకరి వర్షాలకు ముందుగా దుక్కు దున్ని (పిఎమ్‌డిఎస్) 18 నుంచి 30 రకాల విత్తనాలు వేసుకుని వాటిని కలియదున్నడం వలన ప్రధాన పంటకి అధిక లాభాలు వస్తాయని తెలిపారు. ప్రాజెక్టు మేనేజర్ లచ్చన్న ఆదేశాల మేరకు గ్రామంలో మహిళా సంఘాల సభ్యులు, రైతులతో నవధాన్యాలు సాగు-నేలతల్లి బాగు అనే నినాదాలతో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొన అప్పలరాజు, మామిడి నాగరాజు, ధార బోయిన లోవరాజు, కొర్ని బాబ్జి, కోన గురవాచార్యులు, రైతులు, గ్రామ యువత ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ 1 రాము, పి.ఆర్.పి నాగ గోవిందు, ఎల్ 3లు కాసులు, దుర్గా, నందిని, లావణ్య, అనురాధ, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల కార్యకర్తకు చెక్కు పంపిణీ

### జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్





నక్కపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఎస్.రాయవరం మండలం భీమవరం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు మడగల ప్రసాద్‌కు ప్రమాద బీమా పథకం కింద మంజూరైన రూ.30వేల చెక్కును జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, జనసేన యువనాయకులు గడ్డం చైతన్య చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శివదత్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు గురించి గ్రామస్తులతో చర్చించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ జనసేన పార్టీకి అండగా ఉండాలని పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఆయనతోపాటు లింగంపల్లి జ్యోతికుమార్, లింగంపల్లి ప్రసాద్, బాలకృష్ణ, పప్పల శివశంకర్, బీసెటి సతీష్, తాకాసి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం


అనారోగ్యంతో బాధపడుతున్న నక్కపల్లి మండలం జానకయ్యపేట గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త చాలాపాక చందర్రావుకి నక్కపల్లి మండలం జానకయ్యపేట గ్రామానికి చెందిన జనసేన నాయకులు కురందాసు అప్పలరాజు ఆధ్వర్యంలో జనసైనికులు అంతా సొంత నిధులు సేకరించి జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, డి.శ్రీనివాస్, పి.శివ, సిహెచ్ సతీష్, హేమ, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## భావన ఋషి సంబరానికి ఘనంగా ఏర్పాట్లు

### ముస్తాబైన చుక్కల వాణి లక్ష్మీపురం







నక్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని సీహెచ్.ఎల్.పురం గ్రామంలో సోమవారం ఉదయం భద్రావతి సమేత భావనారుషి స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ఆదివారం నాటికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతీ ఏటా ఈ గ్రామంలో నిర్వహించే భావనారుషి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేక మంది భక్తులు వస్తారు. ఈ గ్రామానికి చెందిన పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరానికి చెందిన ఆమంచి ఆంజనేయగురుస్వామి కళ్యాణోత్సవాన్ని జరిపిస్తారని నిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వామివారి ఊరేగింపు, కోలాట ప్రదర్శనలు వుంటాయని తెలిపారు. రాత్రి 7గం.ల నుంచి శూలాల సంబరం జరుగుతుంది. ఈ సంవత్సరం 60శూలాలతో ఊరేగింపు జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు.

## మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం

యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఆదివారం యలమంచిలి మండల టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ సమావేశం పి.వి.కంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉత్తరాంధ్ర టైలర్స్ ఐక్య వేదిక వ్యవస్థాపకులు అతికినిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ టైలర్స్‌కు ఇంతవరకు గతంలో ఏ ప్రభుత్వం కూడా మేలు చేయలేదని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాతనే మా వృత్తికి గుర్తింపు వచ్చిందని, సంత్సరానికి రూ.10వేలు అందించి టైలర్స్‌ను ఆర్థికంగా ఆదుకుంటున్నారని అన్నారు. మండల అధ్యక్షులు వియ్యపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఫిబ్రవరి 28, టైలర్స్ డే సందర్భంగా యలమంచిలిలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మళ్ల శ్రీనివాస్, పిల్లా శివ, డి.సూరిబాబు, శేశెట్టి శ్రీను, రైవాడ శంకరరావు, వద్దిపర్తి సత్తిబాబు, వేగి విజయ, గిడుతూరి అప్పారావు, గొట్టేడ గణపతి, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక సర్వసభ్య పెన్షనర్ల సమావేశం



యలమంచిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో రైల్వే స్టేషన్ ఎలక్ట్రికల్ ఆఫీసర్ దగ్గర రైల్వే విశ్రాంతి కార్మికుల సంక్షేమ సంఘం వార్షిక సర్వసభ్య పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్ల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సంఘం అధ్యక్షుడు రమణారావు మాట్లాడుతూ మండల కార్యాలయంలో విజయవాడ నందు పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సమస్యలు చాలా జాప్యం జరుగుతున్నాయని కాబట్టి సమస్యలను త్వరగా పరిష్కరించి ఆదుకోవాలని సంక్షేమం జరగడంలేదని కాబట్టి సభ్యులు, డివిజనల్ వారికి సమస్యలను తొందరగా పరిష్కరించాలని కోరుతున్నామని తెలిపారు. ప్రధానంగా పెన్షనర్స్ డిమాండ్ ఫిక్స్ మెడికల్ అలౌన్స్ పెంపు మూడు వేల రూపాయలు, మరణించిన వారి కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చులు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇవ్వాలని పెన్షనర్స్‌కి తాత్కాలిక కాంప్లిమెంటరీ పాస్‌కి రిజర్వేషన్ సదుపాయం కల్పించవలెనని ఓల్డ్ ఏజ్ పెన్షన్ పెంపు 80సం.కు బదులు 65సం.లో ఇవ్వగలరని న్యూ పెన్షన్ ఎత్తివేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. అనంతరం రైల్వే పెన్షనర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా కె.కాశీ విశ్వేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జీవీఎం సాగర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఆర్.రాజారావు వైస్ ప్రెసిడెంట్‌గా కెఆర్‌వి కృష్ణారావు సెక్రెటరీగా ఆర్.రామ్మోహన్‌రావు ట్రెజరర్‌గా ఏ.నూకరాజు, సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశానికి రైల్వే పెన్షనర్లు పాల్గొన్నారు.

## అధ్వానంగా గ్రామీణ రహదారులు

ఎటపాక ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కన్నాపురం గ్రామంలో పర్యటించిన సి.పి.ఎం. బృందానికి ప్రజలు తమ రహదారులు అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు గురించి వివరించారు. గ్రామంలో ప్రజలు వ్యవసాయ పనులకు వివిధ అవసరాలకు వెళ్ళడానికి ఇది ఒక్కటే మార్గం అని, వర్షాకాలం వచ్చింది అంటే అసలు తిరగలేమని గ్రామస్తులు తమ గోడును వారి ముందు చెప్పుకున్నారు. అలాగే గత మే నెలలో ఇరపా వెంకన్న ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని అధికారులు వచ్చి వ్రాసుకొని వెళ్ళారు తప్ప ఇంత వరకు అగ్ని ప్రమాద బాధితులకు న్యాయం జరగలేదని అన్నారు. కన్నాపురం గిరిజన ప్రజల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని లేదంటే ఆ ప్రజలను తీసుకు వచ్చి లక్ష్మీపురం సచివాలయం ముందు ధర్నా చేస్తామని సి.పి.ఎం. పార్టీ మండల కార్యదర్శి ఐ.వి. హెచ్చరించారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు

చింతపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని స్థానిక సెంటెన్స్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఆదివారం మోషిన్ స్కూల్ హెల్త్ ఐ కేర్ ప్రాజెక్ట్ విశాఖ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ సాయి కృష్ణ మాట్లాడుతూ 5 నుంచి 15 ఏళ్ల విద్యార్థులకు అంధత్వ నివారణ ధ్యేయంగా తమ సంస్థ పని చేస్తుందన్నారు. విద్యార్థులకు కంటి సమస్యలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యజమాన్యం, వైద్య సిబ్బంది తీసుకోవాలన్నారు. కంటి సమస్యలున్న విద్యార్థులకు అవసరమైన మందులు డ్రాప్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్‌వైజర్ ఆప్టోమెట్రిస్టు మౌనిక, ఇమ్రాన్, భవాని, ప్రిన్సిపల్ రేణు సిస్టర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పేద యువకుడి వైద్యానికి ఫాబ్ వితరణ

భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



భీమిలి కొంకివీధికి చెందిన చిలకా శ్యామలరావు అనే యువకుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి వారు పదివేల రూపాయలు అందజేశారు. మానసిక అనారోగ్యంతో పాటు వినికిడి సమస్యతో బాధ పడుతున్న చిలకా శ్యామలరావుకు హియరింగ్ మెషీన్ పెట్టు కోడానికి అవసరమైన డబ్బులను ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) ప్రతినిధులు సన్నీ కాళ్ళ, గోపి మారోజు, దేవానంద్, అశోక్ కట్టమూరి, శ్రీరామమూర్తి మొకర పాల్గొన్నారు.

## బిఆర్ తాళ్లవలసలో సీసీ రోడ్డుపైన అక్రమంగా బోరు తవ్వకం




పద్మనాభం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, బి.ఆర్.తాళ్లవలస పంచాయితీలో కొండపల్లి వారి వీధిలో ఒక వ్యక్తి ప్రభుత్వం నిర్మించిన సి.సి.రోడ్డుపైనే అక్రమంగా బోరు తవ్వకమును చేపట్టడం జరిగినది. దీనిపై గ్రామస్తులు గ్రామ సచివాలయ సెక్రెటరీకి, వీఆర్వోకు ఫిర్యాదు చేయుట జరిగిందని ఈ విధంగా సిసి రోడ్డుపై అక్రమంగా బోరు తవ్వడం వల్ల ఆ సిసి రోడ్డు గుండా వెళ్లే పాదాచార్లు, ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బంది పడతారని నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా బోరు చేపట్టడం వలన రవాణా సదుపాయాలకు చాలా ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. వెంటనే అధికారులు ఈ బోరును తొలగించి సర్వీసు రోడ్డును కాపాడాలని కోరుచున్నారు.

## గాయపడిన జనసైనికుడిని ఆదుకున్న జనసేన పార్టీ

భీమునిపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ప్రారంభించిన క్రియాశీల సభ్యత్వం ద్వారా భీమిలి నియోజకవర్గ పరిధిలో ప్రమాదవశాత్తు గాయపడిన జనసైనికుడు వెంపాడ అచ్చిరెడ్డికి హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం రూ.42వేలు చెక్కు ద్వారా స్వయంగా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సంతకం చేసి పంపడం జరిగింది. ఆదివారం సాయంత్రం 4గం.కు, భీమిలి మండలం, మూలకుద్దు గ్రామం సచివాలయం వద్ద భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.సందీప్ పంచకర్ల చేతుల మీదుగా భీమిలి జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళల, క్రియాశీల వాలంటీర్స్ సమక్షంలో గాయపడిన వారికి ఈ డబ్బుని అందజేశారు. జనసేన పార్టీ మూడో విడత సభ్యత్వం కార్యక్రమం ఈ నెల 10వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరగనున్నాయి. జనసేన పార్టీ ఇస్తున్న భరోసాతో, పార్టీ సిద్ధాంతాలు నచ్చి భీమిలి నియోజకవర్గ పరిధిలో అనేకమంది ప్రజలు జనసేన పార్టీ సభ్యత్వాలు నమోదు చేసుకోడానికి ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, శాఖర శ్రీనుబాబు, నాగోతి నాయుడు, పోతిన అనురాధ, శంకర్ రెడ్డి, రోహిత్ రెడ్డి, కొయ్య శ్రీనివాస్, గుడివాడ కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పోటీ పరీక్షల్లో సత్తా చాటిన గిరిజన అభ్యర్థులు



పాడేరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షల్లో 9 మంది గిరిజన అభ్యర్థులు ప్రతిభను చాటారు. ఎస్ఎస్‌సి కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ టైర్ వన్ ఫలితాలను శనివారం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటించింది. ఐటిడిఏ ఆధ్వర్యంలో వేపగుంట వైటిసిలో 21వ సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అందిస్తున్న శిక్షణను గిరిజన అభ్యర్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. సివిల్స్ పరీక్షలకు శిక్షణ పొందుతూ వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. ఇటీవల గ్రూప్ వన్ పోటీ పరీక్షల్లో 12 మంది మెయిన్స్‌కు అర్హత సాధించగా ఎస్ఎస్సి పరీక్షల్లో 9 మంది అభ్యర్థులు గ్రాడ్యుయేట్ లెవెల్ టైర్ వన్ పరీక్షల్లో విజయం సాధించి టైర్-2 పరీక్షకు అర్హత సాధించారు. కే.పృథ్వీరాజ్, బి.శ్రీహరి నాయుడు, ఏ.ఉమాసాయి, సిహెచ్.వెంకట చైతన్య, పి.జయరాం, ఎస్.కమల్ చంద్ర, కే.ప్రదీప్ కుమార్, ఎస్.శ్రీనివాస్, డి.నవ్య టైర్-2 పరీక్షకు అర్హత సాధించారు. ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు. పోటీ పరీక్షలు హాజరవుతున్న గిరిజన అభ్యర్థులను ప్రోత్సహిస్తామని పీవో చెప్పారు. 21 సెంచరీ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అధినేత ధరణి మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు.

## కాకినాడ ఆయిల్ ఫ్యాక్టరీ బాధిత కుటుంబానికి పరామర్శ

### కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వండి : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, ఫిబ్రవరి12,ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం పెదబయలు మండలానికి చెందిన ఐదుగురు గిరిజనులు ఇటీవల కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం రాగంపేట సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీలో పర్రెడ పంచాయితీ లక్ష్మీపురం గ్రామంలో మరణించిన వారి కుటుంబసభ్యులకు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ఏదైతే నష్ట పరిహారం ప్రభుత్వం ప్రకటించారో వెంటనే బాధిత కుటుంబాల ఖాతాలో జమ చేయాలని భవిష్యతులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వైసిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వం మరణించిన వారి కుటుంబానికి ఆదుకోవాలని తక్షణమే బాధిత కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెచ్చంగి కొండయ్య, టీడిపి సీనియర్ నాయకులు త్రైసభ త్రినాథ్, మండల జనరల్ సెక్రటరీ పాంగి నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు సీతగుంట ఎంపీటీసీ బొంజుబాబు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణంరావు, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సల్లంగి రవికుమార్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్జా అచ్చిబాబు, మండల మహిళా అధ్యక్షురాలు కిముడు మహేశ్వరీ, టీడిపి సీనియర్ నాయకులు కొర్రు కృష్ణరావు, టీడిపి యువ నాయకులు నాగేంద్ర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వార్షిక దివ్యకళ్యాణ మహోత్సవాలు



పాడేరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు ఈనెల ఫిబ్రవరి 16,17,18 ప్రచార పోస్టర్ని పాడేరు శాసన సభ్యులు శ్రీమోదకొండమ్మ, శ్రీ ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయకమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డా.తమర్బనరసింగరావు దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు రామం పంతులు కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి సుబ్బారావు, ఉప్పలవెంకటరత్నం, వర్తనాపిన్నయ్య డోరా, శివరాత్రి శ్రీనివాస్, వైస్ ఎం.పీ.పీ. గంగాపూజారి శివకుమార్, కొట్టగుల్లి రామారావు రమేష్ నాయుడు పాలసీ బాలన్న కొట్టగుల్లి పోతురాజు, కొండాజీ, చిట్టినాయుడు, తమర్బకొండబాబు, బోనంగి వెంకట రమణ, పాలసీ బాబురావు కొట్టగుల్లి సింహాచలం నాయుడు (పెద్ద), మహేష్, రవి, సాయి, వర్తన పద్మ, కిముడు వెంకటరత్నం రామానాయుడు, మహిళలు ఆధ్యాత్మిక సేవబృంద సభ్యులు పాల్గొన్నారు.

## గో రక్ష ట్రస్టుకు గో రక్ష సమావేశం

మాడుగుల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



హిందువులంతా సర్వ దేవత మూర్తిగా కొలిచే గోమాత రోజురోజుకు వధింపబడుతున్న నేపథ్యంలో గోరక్షణకు యువత సిద్ధం కావాలని మాడుగుల గోరక్ష సమితి పిలుపునిచ్చింది. ఆదివారం మాడుగుల గోరక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో తొలి సమావేశాన్ని నిర్వహించారు. సమితి కన్వీనర్ ఎం.సతీష్ ఆధ్వర్యంలో పలువురు గోరక్షకులు సమావేశం మాడుగుల్లో గోశాల ఏర్పాటు తద్వారా గోవధ నిషేధం అమలు చేయడం, గోరక్ష ట్రస్ట్ ఏర్పాటు చేయడం అంటే వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్చించారు. ఈ మేరకు గ్రామంలో గల యువత ఆధ్యాత్మిక వ్యక్తులు గో ప్రేమికులు ముందుకు వచ్చి గోరక్ష సమితిలో సభ్యులుగా చేరి గోవులను కాపాడుకోవాలని ఇందుకు తమ సహకారం అందించాలని సమావేశం కోరింది. మరోసారి సభ్యులు సమావేశమై తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించి గోరక్ష కమిటీ గోరక్ష ట్రస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# శిఖరంపై శివయ్యా

## - ఇక నిత్యం నీకు పూజలేనయ్యా

మోతుగూడెం ఫిబ్రవరి, 13 ప్రభాతవార్త

ఎవరో ఒకరు ఎపుడో అపుడు నడవరా ముందుగా అటో ఇటో ఎటో వైపు అనే భావానికి స్ఫూర్తిగా వారిద్దరు మొదటి అడుగులు వేశారు. దశాబ్దాల కాలంగా ఏవరు పట్టించుకోకుండా వదిలివేయడంతో పొల్లూరు వాల్హౌస్ కొండపై ఆ శివాలయం మందిరం పాడుబడ్డాది. అందులో వున్న శివలింగానికి దూపదీప నైవేద్యాలు లేక వెలవెల బోయింది. బండరాయిగా మిగిలివున్న ఆ శివలింగానికి చిరాయువుగా పూజించబడెలా వారిరువురు సంకల్పానికి శివాలయం నిర్మాణం పూర్తి కావడంతో వారి కల నెరవేరింది. పోల్లూరు శివాలయం అర్చకుడు కుమారాస్వామి శర్మతో వేదమంత్రోచ్ఛారణలతో హెూమాది ద్రవ్యాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించి అటకేశ్వరునికి ప్రాణఃప్రతిష్ఠ చేయించారు. వివరాల్లో కెళితే 1966లో పోల్లురు జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో వాల్హౌస్ వద్ద పైపులైన్ నిర్మాణం కొరకు పర్వత శిఖరంపై నాలుగు కిలోమీటర్ల పొడవున పొరుబాయి రిజర్వాయర్కు అండర్ గ్రౌండ్ టన్నల్ చేసే పనులను ప్రారంభించవలసి వచ్చింది. ఏ పనులైనా దిగ్విజయంగా పూర్తికావాలంటే భగవంతుని ఆశీస్సులు కరుణా కటాక్షాలు ఉండాలి కధ! ఆ నమ్మకంతోనే ఆనాడు ఆ కంపెనీ ఆధ్వర్యంలో ఆ మహఅరణ్యంలో శివాలయం మందిరానికి శ్రీకారం చుట్టారు సుమారు 55 సంవత్సరాల క్రితం దూపదీప నైవేద్యాలతో పూజించబడిన ఆ చిన్న మందిరంలోని శివలింగానికి పూజకార్యక్రమాలు చేస్తే తప్ప భారీ యంత్ర పరికరాలతో పవర్ హౌస్ వాల్హౌస్ పనులు ప్రారంభించేవారు కాదటా! ఆనాటి కాంట్రాక్టు పనులు చేపట్టిన హిందుస్థాన్ లివర్ లిమిటెడ్ కంపెనీ వారు. 1976 తరువాత ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తికావడంతో వారంతా తిరిగి వెళ్లిపోయారు. నాటి నుంచి నేటి వరకు ఏదో పండగకో పబ్బానికో ఏదో మొక్కుబడిగా కొందరు పూజలు చేసే వారంతే కొండ గుట్టలపై భారీ వృక్షాల అరణ్యం మధ్య అటకేశ్వరుడుగా కొలువైవున్నడు. ఆ ముక్కంటికి ఏ.పి.జెన్కోలలో పనిచేయుచున్న ఉద్యోగులు మూడు లక్షల రూపాయల వరకు విరాళాలు సేకరించారు. ఆ నగదుతో పాడుబడిన మందిరనకు మరమ్మత్తులు చేయించి ఆలయంగా రూపురేఖలు మార్చేశారు. నేడు భక్తుల రాక పెరిగింది. కొద్దిరోజుల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని అక్కడ ఘనంగా నిర్వహించ తలపెట్టారు. మోతుగూడెం పొల్లురు తదితర గ్రామాల భక్తులు శివరాత్రి పర్వదినాలలో ఎవరికివారే స్వయంగా వచ్చి అరణ్య సంచరకుడై కొలువైవున్న అటకేశ్వరస్వామికి భక్తిపారవస్యంతో స్వయంగా వారే పూజా అభిషేకాలు కూడా చేసుకునేలా అవకాశాన్ని కల్పించారు. ఈ ఆలయ పునఃప్రతిష్ఠకు నాంది పలికిన వారే జాజుల రత్నకర్, రమాదేవి దంపతులు (మోతుగూడెం), ఉప్పల సన్యాసమ్మా తనయుడు ఉప్పల గోవిందరాజులు (పొల్లూరు) సివిల్ విభాగంలో విదినిర్వహణ కొనసాగుతున్న వీరు ప్రభాతవార్తకు తెలిపారు. ఈ సందర్భంగా సి.ఇ బి.శ్రీధర్ బాలకృష్ణ డిఇ సివిల్ ఈఇ బాబురావు పలువురు ఇంజనీర్లు కార్మికులు గ్రామస్తులు వీరిని అభినందించారు.

# పనులు పురోగతిలో జరుగుతున్నాయని ఎంతకాలం చెబుతారు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పనులు పురోగతిలో ఉన్నాయి.. పనులు జరుగుతున్నాయని ఎంతకాలం చెబుతారు.. తాగునీటి పథకాల నిర్మాణాలు జాప్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. పాడేరు డివిజన్ పరిధిలో జరుగుతున్న తాగునీటి పథకాల నిర్మాణాలపై గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం ఆయన కార్యాలయంలో మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రావిటీ పథకాలు, బోరుబావులు నిర్మాణం, పైపులైన్లు పురోగతి, బిల్లు చెల్లింపులో నమోదు, వేసవి కార్యచరణ ప్రణాళికలపై ఆరా తీశారు. టెండరు సొంతం చేసుకున్న కొంట్రక్టరకు పనులు అప్పగించిన తరువాత నిర్మాణాలు పనులు చేపట్టక పోతే రాత పూర్వకంగా నోటీస్ జారీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు సకాలంలో పూర్తి చేయలేదని అనంతగిరి మండలం ఏ.ఇ. దుంబ్రిగుడ ఏఇఇపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ప్రణాళికబద్ధంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్చి 10వతేదీలో పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు లక్ష్యాలను నిర్దేశించారు. నిర్మాణాలు పూర్తి చేసిన పనులకు బిల్లులు ఆన్లైన్లో నమోదు చేసి చెల్లింపులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో 11 మండలాల డిఇఇలు, ఏఇలు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు కల్లు తాగి మృతిచెందిన కేసును ఛేదించిన పోలీసులు

## కుటుంబ కలహాలతో జీలుగు కల్లులో విషం కలిపిన వ్యక్తి అరెస్టు -మారుమూల గ్రామంలో సంఘటన జరిగినప్పటికీ కేసును ఛాలెంజ్గా తీసుకొని ముద్దాయిని పట్టుకున్న సిఐ అశోక్ కుమార్, ఎస్ఐ రామకృష్ణను అభినందించిన ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్


గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలం, సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకులూరు గ్రామానికి చెందిన పాంగి రామదాసు అను అతని ఇంటికి ఒరిస్సా నుండి బంధువులు వచ్చారని వారికి మర్యాద చెయ్యాలనే ఉద్దేశంతో ఈనెల 6న అదే గ్రామానికి చెందిన మఠం సహదేవ్ అను అతని వద్ద 10 లీటర్ల కల్లుకొని ఇంటికి తెచ్చి ఆ కల్లును పాంగి రామదాసు, అతని కుమారుడైన లోవరాజు, వచ్చిన బంధువులు కొర్ర డాలిమ, కొర్ర బొందులతో కలిసి రామదాసు ఇంట్లో సేవించారు. కల్లు తాగిన కొద్దిసేపటికి నలుగురికి వాంతులు, విరోచనాలు అవడంతో అక్కడ నుండి రామదాసు భార్య, గ్రామస్తులు సప్పర్ల గవర్నమెంట్ హాస్పిటల్కి అంబులెన్స్ తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం చింతపల్లి హాస్పిటల్కి పంపించారు. చింతపల్లి హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతూ ఈనెల 7న పాంగి లోవరాజు మృతి చెందారు. సదరు మృతిపై పాంగి లావరాజు భార్య సుమిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీలేరు పోలీస్ స్టేషన్లో పైన పేర్కొనబడిన కేసు నమోదు చేయబడింది. ఈ కేసును సీరియస్గా పరిగణించి ఎస్పీ ఎస్.సతీషకుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె.ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సిఐ జి.కే.వీధి జి.అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ జె. రామకృష్ణ కేసును సవాలుగా తీసుకుని ముమ్మరంగా దర్యాప్తు చేస్తుండగా గతంలో మఠం త్రినాధ్రావు సన్/ఆఫ్ దొన్ను, 49 సం.ఎస్టీ పోర్జ, ఆకులూరు గ్రామం, గాలికొండ పంచాయితీ, జి.కె.వీధి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, అదే గ్రామానికి చెందిన చిన్నాన్న కొడుకు అయిన మఠం సహదేవ్ సన్/ఆఫ్ ఇంద్రతో కలిసి వ్యవసాయం చేస్తూ, జీలుగు చెట్లు కల్లు గీసుకొని వచ్చిన డబ్బులను ఇద్దరం సమానంగా పంచుకొనేవాళ్లు. అయితే మఠం త్రినాధ్రావుకు వయసు అయిపోవడం వల్ల, త్రాగుడుకు అలవాటు పడి సరిగ్గా పని చేయకపోవడంతో, మఠం సహదేవ్ రెండు సంవత్సరాలు క్రితం మఠం త్రినాధ్రావుతో విభేదించి వారి ఇద్దరి మధ్య భూమి, కల్లు చెట్లు పంపకాలు జరిగాయి. అప్పటినుండి ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సహదేవ్ వేరు అవ్వడం వల్ల మఠం త్రినాధ్ రావు జీవనం కష్టంగా మారింది. అదే సమయంలో మఠం సహదేవ్ కుటుంబంతో ఆనందంగా జీవిస్తున్నాడు. అది చూడలేక సుమారు రెండు వారాల క్రితం వాలీబాల్ కోర్ట్ దగ్గర మఠం త్రినాధ్రావు వ్యవసాయం చేయలేక పోతున్నాను నేను ఎలా బ్రతకాలి ఆ కల్లు చెట్టు అతనికి ఇచ్చేయమని గొడవ పడ్డాడు. ఉన్న చెట్లనే సరిగా పట్టించుకోవట్లేదు ఆ చెట్టుని కూడా నీకే ఇచ్చేస్తే నేను ఎలా బతకాలని సహదేవ్ అడిగాడు. అప్పుడు మఠం త్రినాధ్రావు ఆ చెట్లుకి కల్లు తీసి ఎలా అమ్ముతావో నేను చూస్తానని హెచ్చరించి మఠం త్రినాధ్రావు వెళ్లిపోయాడు. అతడు కల్లు అమ్ముతూ ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నాడని అసూయతో మఠం సహదేవ్ ని చంపేస్తే భూమి కల్లు చెట్లు నాకే చెందుతాయనే ఉద్దేశ్యంతో బాగా ఆలోచించి సహదేవ్ గీస్తున్న కల్లు చెట్లకు ఉండే బిందెలో ఏజెన్సీ ప్రాంతంలో దొరికే బుగ్గి చెట్టు పిక్కలను పొడి చేసి అందులో కలిపితే కలు తీసినప్పుడు సహదేవ్ వాటిని తాగి వాంతులు, విరేచనాలు అయ్యి చనిపోతాడనే ఉద్దేశ్యంతో ఈనెల 5న ఊరిలో గ్రామ దేవత పండగ జరిగే సమయంలో అందరూ ఇంటి వద్దనే ఉండడం మఠం త్రినాధ్రావు గమనించి సుమారు సమయం మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో కొండపై ఉన్న సహదేవ్ కల్లు చెట్టు వద్దకు వెళ్లి అక్కడ దగ్గరలో ఉన్న 20 బుగ్గి చెట్టు పిక్కలను తీసుకొని వాటిని చెట్టు క్రింద ఉన్న రాయిపై పొడిలా చేసి చెట్టు ఎక్కి కల్లు బిందెలో ఆ పొడిని వేసి దాన్ని అటూ, ఇటూ కలిపి అక్కడ యధాతథంగా పెట్టి వెళ్లిపోయాడు. ఆ తర్వాత రోజు ఉదయం సహదేవ్ ఆ కల్లును త్రాగకుండా గ్రామంలో ఎగువ వీధికి చెందిన పాంగి రామదాసుకి అమ్మగా ఆ కల్లుని తాగి పాంగి రామదాసు అతని లోవరాజు, ఒరిస్సా నుండి వారి ఇంటికి వచ్చిన ఇద్దరు బంధువులు వాంతులు, విరేచనాలు చేసుకున్నట్లు అక్కడి నుండి అంబులన్స్లో సప్పర్ల ఆసుపత్రికి వెళ్ళగా, అక్కడ నుండి చింతపల్లి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళినారు. ఈ నెల7న ఉదయం చింతపల్లి ఆసుపత్రిలో పాంగి లోవరాజు చనిపోయినట్లు అతని తండ్రి రామదాసును నర్సీపట్నం ఆసుపత్రికి తీసుకొని వెళ్తున్నట్లు తెలిసిందని అప్పటి నుండి ఏ సమయంలోనైనా పోలీసు వారు మఠం త్రినాధ్ రావు పట్టుకోవచ్చనే భయంతో గ్రామంలో లేకుండా తప్పించుకు తిరుగుతున్నాడని సోమవారం ఇంటి దగ్గర ఉన్న డబ్బులు తీసుకొని సప్పర్లలో బస్ ఎక్కి ఒడిసా రాష్ట్రంలో ఉన్న మఠం త్రినాధ్రావు కూతురు దగ్గరికి పారిపోదామని నడుచుకొని వస్తుండుగా ఇంతలో పోలీసులు పట్టుబడ్డాడని తెలిపారు. ఈ కేసుని ఛాలెంజ్గా తీసుకొని మారుమూల గ్రామమైన ఆకులూరు గ్రామానికి చెందిన ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికీ, అత్యంత చాకచక్యంగా సాంకేతిక ఆధారాలతో సహాయం లేకపోయినప్పటికీ అత్యంత చాకచక్యంగా నిందుతుడిని గుర్తించి అతడిని అరెస్ట్ చేసిన జి.కె.వీధి జి.అశోక్ కుమార్, సీలేరు ఎస్ఐ జె.రామకృష్ణ, సిబ్బందిని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్కుమార్, చింతపల్లి సబ్ డివిజనల్ ఆఫీసర్ కె.ప్రతాప్ శివ కిషోర్ అభినందించారు.

# కర్రి అప్పారావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చెంగల

నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఇటీవల రోడ్డు ప్రమాదం గురై విశాఖలో చికిత్స పొందుతున్న రమణయ్యపేట మాజీ సర్పంచ్ కర్రి అప్పారావును మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకటరావు సోమవారం పరా మర్శించారు. త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు.

# అరకులోయలో పోలీస్ పెట్రోలింగ్ మొబైల్ వాహనం సేవలు ప్రారంభం

## వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



అరకులోయ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

అరకులోయలో సోమవారం అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పోలీస్ పెట్రో లింగ్ మొబైల్ వాహనాన్ని ప్రారంభించి, సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. స్థానికులతో పాటు అరకులోయ అందాలను తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులకు, పోలీస్ సేవలను మరింతగా అందించేందుకు గాను పెట్రోలింగ్ మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పెట్రోలింగ్ మొబైల్ వాహనాన్ని వాహనాన్ని ప్రారంభించి సేవలను అందుబాటులో తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత అందించేందుకుగాను అలాగే అరకులోయ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీస్ పెట్రోలింగ్ మొబైల్ వాహనాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కాగా అరకులోయ మీదుగా జరుగుతున్న అక్రమ గంజాయి రవాణా, దొంగతనాలు తదితర వాటిని పెట్రోలింగ్ మొబైల్ వాహనం ద్వారా అడ్డుకోవచ్చునని చెప్పారు. అంతేకాకుండా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సకాలంలో స్పందించే విధంగా వాహన సేవలు ఉంటాయన్నారు. అరకులోయ అనేది మైదాన ప్రాంతంతో సమానంగా అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో ఇక్కడ పెట్రోలింగ్ మొబైల్ వాహన సేవలు ఎంతో అవసరం అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వాహన సేవలను ప్రారంభించామని ఎస్పీ తెలిపారు. అరకలోయలో పెట్రోలింగ్ మొబైల్ వాహన సేవలు 24/7 అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ జిడి బాబు, సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్, పోలీస్ సిబ్బంది, వైసిపి నాయకులు, మోటార్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్తో పూరిల్లు దగ్ధం





ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని మేజర్ పంచాయితీ తిమ్మాపురం శివారు కోనవాని పాలెం గ్రామంలో కోర్ని గురువులమ్మకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. ఈ ఘటనలో పూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. విషయం తెలుసుకున్న వీఆర్వో నూక రాజు, గ్రామ సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అనంతరం బాధితురాలు గురువులమ్మకు 25 కేజీల బియ్యం, కూరగాయలు, కిరాణా సామాగ్రి, చీరలు అందజేసిన సర్పం చ్ కర్రి సత్యనారాయణ అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సింహా ద్రి యాదవ్, కోన దుర్గబాబు, గోవిందు, సత్తిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం -కమనీయం

## సీహెచ్ఎల్ పురంలో భావనా రుషి జాతర.. -తరలి వచ్చిన భక్తులు -ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు





నక్కపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని సీహెచ్ఎల్ పురం గ్రామంలో సోమ వారం పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భద్రా వతీ సమేత భావనారుషి స్వామి కళ్యాణోత్స వం అంగరంగ వైభవంగా సాగింది. ప్రత్యేకంగా నిర్మించిన కల్యాణవేదికపై స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను అలంకరించి రాజమహేంద్ర వరానికి చెందిన ఆమంచి ఆంజనేయ గురుస్వామి శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని నిర్వహించారు. ఇందుకు సంబంధించి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. అనేక మంది దంపతులచే ఈ కళ్యాణ క్రతువు చేయించారు. అనంతరం గ్రామంలో కోలాట ప్రదర్శన, సన్నాయి వాయిద్యాలతో స్వామివారి ఊరేగింపు జరిగింది. మధ్యాహ్నం సుమారు 3 వేలమంది భక్తులకు అన్న ప్రసాదాలు. పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ఆమంచి ఆంజనేయ గురుస్వామిని ఘనంగా సత్కరించారు. ఇందులో సీహెచ్ఎల్ పురం, జానకయ్యపేట గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లెప్రసి వ్యాధిపై అవగాహన ర్యాలీ

ఎస్.రాయవరం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండలంలోని ఎస్.రాయవరం గ్రామంలో కుష్టు వ్యాధి నివారణపై అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు వైద్యాధికారి ఎస్ఎస్ శక్తిప్రియ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో జిల్లా క్షయ నివారణ అధికారి శారదా భాయ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కే.హేమంత్ ఆదేశాల మేరకు సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.ఎస్ఎస్ శక్తిప్రియ పర్యవేక్షణలో ఆరోగ్య విస్తరణాధికారి బివి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డా.కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ సూపర్వైజర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ సమక్షంలో జెడ్పిహెచ్ స్కూల్ విద్యార్థులతో స్పర్శ కార్యక్రమం ముగింపు పురస్కరించుకొని లెప్రసీ వ్యాధిపై అవగాహనా ర్యాలీని నిర్వహించారు. లెప్రసీ వ్యాధి అనగా చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చ కావచ్చు లెప్రసి మచ్చ చేతి వేళ్ళు, పాదాల్లో నరాల్లో తిమ్మిరు కావచ్చు లెప్రసి కి సంకేతం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి తదుపరి మెయిన్బజార్ సర్కిల్లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. వ్యాధి లక్షణాలు, ఉచితంగా అరు నెలలపాటు ప్రభుత్వం అందించే చికిత్సపై ఎఫ్.పి.సి క్లస్టర్ పర్యవేక్షకులు పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వన్, టు హెల్త్ సెక్రటరీలు పి.శ్రీరాములు, పి.నూకరత్నం వీరితో పాటు ఈ ర్యాలీలో గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు, ఎం.పి.టి.సి, బైపా శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రటరీ ఏ.లక్ష్మణ రావు, ఇతర గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది, జెడ్.పి.హైస్కూల్ టీచర్లు అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీచు పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం




ఎస్.రాయవరం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు గ్రామంలో పీచుపరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. సోమవారం ఉదయం పదకొండుగంటల సమయంలో శ్రీ వేంకట పద్మావతి శ్రీ వేంకటేశ్వర క్వాయర్ ప్రొడక్ట్ ఇండస్ట్రీలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ తీగల నుండి పడిన అగ్గిరవ్వలే ప్రమాదానికి కారణమయ్యాయని కూలీలు తెలిపారు. నక్కపల్లి, యలమంచిలి అగ్నిమాపక శకటాలు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిం చాయి. అయినప్పటికీ గాలి వేగంగా వీయడంతో మంటలను అదుపు చేయడం కష్టతరంగా మారింది. గ్రామస్తులు కూలీలు తమవంతు మంటలార్పేందుకు కృషి చేశారు. సుమారు పదిహేను నుండి ఇరవై లక్షల రూపాయల ఆరబెట్టిన పీచు అగ్ని ప్రమాదంలో దగ్ధమైనట్లు యజమాని బిక్కిన శ్రీను తెలిపారు. సుమారు 4గం.ల సమయం పాటు శ్రమించి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

# సీతమ్లో ఐఐటి ప్రొఫెసర్ల ఉపన్యాస పరంపర

మాధవధార, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త




గత నాలుగు రోజులుగా సీతమ్ కళాశాలలో జరుగుతున్న ఐఐటి ప్రొఫె సర్ల ఉపన్యాస పరంపరలో భాగంగా సోమవారం డా.రంజన్ కుమార్ బెహరా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్, ఐఐటి పాట్నా, ప్రసంగిస్తూ నైతికత, మానవీయత, సంతృప్తి, ఆనందం వంటి విషయాలు ఒక దానితో ఒకటి ముడి పడి ఉన్న విషయాలనీ జీవితంపై సమగ్ర అవగాహన కలిగిన విద్యార్థులు జీవితంలోని ఒడిదుకులను ఎదుర్కొని ఆనందమయ జీవితం గడప గలుగుతారని అన్నారు. జీవితంలోఎదురయ్యే పలు సమస్యలకు పరిష్కారాలు సూక్ష్మమైన మౌళిక సూత్రాల ద్వారా గమనింప దగ్గవై ఉంటాయని ఆయన సులువైన భాషలో వ్యక్త పరిచారు. ఆనందం మన అణువణువులో నిండి ఉంటుందని దానిని మనం సులువైన సాధన ద్వారా పుణికి పుచ్చుకోవచ్చనీ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావుపేర్కొన్నారు. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డివి రామమూర్తి, వైస్ ప్రిన్సిపల్ డా.టి.డి.వి.ఎ. నాయుడు, డీన్ రిసెర్చి డా.నరేంద్ర, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.వేణుమాధవ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 42 ఫిర్యాదులు

## -స్వయంగా ఫిర్యాదులను పరిశీలించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ స్పందన కార్య క్రమాన్ని నిర్వహించారు. లా అండ్ ఆర్డర్ డిసిపి-1 సుమిత్ సునీల్, డి.సి.పి (క్రైమ్స్) జి.నాగన్న, ఎసిబి ఎడిసిపి గంగాధరం, ఎస్.సి.ఎస్.టి సెల్ ఏసిపి బాపూజీలతో కలిసి అధికారులు, సిఐలు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్పందనలో కార్యక్రమానికి 42 మంది ఫిర్యాదుదారులు అందజేశారు. సి.పి శ్రీకాంత్ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# గీత దాటిన ఖాకీలపై వేటు

## -పద్మనాభం పీఎస్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెండ్..!

## -అవినీతి ఖాకీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

క్రమశిక్షణను అతిక్రమించే ఖాకీలపై విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న దువ్వాడ ఎస్సై ఎం.రాధకృష్ణను విఆర్కు, పద్మనాభం లా అండ్ ఆర్డర్ హెడ్ కానిస్టేబుల్ టి.కాంతారావు, దువ్వాడ లా అండ్ ఆర్డర్ హెడ్ కానిస్టేబుల్ ఎం.సూరిబాబులతో పాటుగా పెందుర్తి లా అండ్ ఆర్డర్ కానిస్టేబుల్ ఆర్.సంతోష్ కుమారులను ఏఆర్కు బదిలీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అవినీతి ఆరోపణల నేపథ్యంలో పద్మనాభం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ టి.కాంతారావుతో పాటుగా అదే స్టేషన్ కానిస్టేబుల్ బంగారు నాయుడును పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ సస్పెండ్ చేసినట్టు తెలిసింది. దీంతో విశాఖ నగర పోలీస్ శాఖలో ఉన్న అవినీతి ఖాకీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

# పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి : జిల్లా కలెక్టరు

విశాఖపట్నం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా టూరిజం కౌన్సిల్ సమావేశాన్ని కలక్టరు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంస్థలు జిల్లాలో పర్యాటక పరంగా దోహదపడే కార్యక్రమాలను జిల్లా కలక్టరుకు వివరించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రికల్ బైక్స్ యోయో రైడ్స్, విహాంగ్ ఎడ్వెంచెర్స్ వారి పారా మోటార్ ఫ్లైయింగ్, పారా సైలింగ్ నీటిపైన, రోడ్డు, ఇసుక, పర్వతాలపై రైడ్ చేయగల ఆల్టేరియన్ వెహికల్స్ వివరాలను సంబంధిత సంస్థల అధినేతలు కలక్టరుకు వివరించారు. వీటిని పరిశీలించిన కలక్టరు వాటిని ఎక్కడ ఏర్పాటు గావించాలి, ప్రజలకు, పర్యాటకులకు ఏవిధంగా ఎంటర్టైన్మెంట్ అందిస్తాయి. బీచ్లో పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలను చర్చించారు. ఆయా సంస్థల ప్రాజెక్టులను పరిశీలించాలని టూరిజం రీజనల్ డైరెక్టర్ను ఆదేశించారు. జిల్లాలో రానున్న రోజులలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్, జి-20 సమావేశాల సందర్భంగా దేశ విదేశాలతో పాటు పలు రాష్ట్రాల నుండి పారిశ్రామికవేత్తలు, టూరిస్టులు విశాఖకు వస్తారన్నారు. విశాఖ జిల్లాను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతోపాటు, పర్యాటకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా టూరిజంను అబివృద్ధి చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలక్టరు కె.ఎస్. విశ్వనాధన్, డిసిపి సుమిత్ సునీల్ గర్గ్ పలు సూచనలు గావించారు. ఈ సమావేశంలో ఆర్కియాలజీ, అటవీ శాఖ, జివిఎంసి, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎంవివికి, రాజేంద్రప్రసాద్కు దిల్వాలా చిత్రా సన్నివేశాలను వివరించిన చిత్ర దర్శకుడు

విశాఖపట్నం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

దిల్వాలా చిత్రమునకు సంబందించిన సన్నివేశ వివరములను నటకిరీటి రాజేంద్రప్రసాద్కి, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణకు చిత్రదర్శకుడు వీరభద్రం చౌదరి వివరించారు. నభిషేక మరియు నరసింహ నిర్మాతలుగా, పలు విజయవంతమైన చిత్రములు తీసిన ప్రముఖ చిత్ర దర్శకులు వీరభద్రం చౌదరి వారి డైరెక్షన్లో నరేష్ అగస్త్య హీరోగా, శ్వేతా ఆవస్తి ప్రజ్ఞనయిన హీరోయిన్లగా డెక్కన్ డ్రీమ్ వర్ క్స్ ప్రొడక్షన్ నందు నిర్మిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం దిల్వాలా ఈ చిత్రంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ నిర్మాత ఎంవీవీ సత్యనారాయణ అతిధి పాత్రలో సీనియర్ నటులు నటకిరీటి రాజేంద్రప్రసాద్తో కలిసి నటిస్తున్నారు ఈ చిత్రం సంగీత సారధ్య బాధ్యతలు అనూప్ రూబెన్స్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయం

7వపేజీ తరువాయి

గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర 34 నియోజకవర్గాల్లో జాతీయ రహదారుల అనుసంధానం జరిగింది అని పేర్కొన్నారు. స్టీల్ప్లాంట్లో హెచ్ ఆర్ ఏ, పెన్షన్ పాలసీ అమలు చేశామని అన్నారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏపీ బీజేపీ ఆంద్వర్యంలో కేంద్రానికి తమ వాదన వినిపించారు. అని గుర్తు చేశారు. ప్రధాని వాజపేయి హయాంలో రూ. 1400 కోట్ల ఈక్విటి ఇచ్చారు అన్నారు. ప్లాంట్ సామర్థ్యం 20 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెరగనున్న నేపథ్యంలో ఉపాధి కూడా పెరుగుతుంది అన్నారు. విశాఖ ఈఎస్ఐ ఆసుప త్రి మంజూరు అయిందని గుర్తు చేశారు. ఐఐఎం, గిరిజన యూనివర్సిటీలకు భూ కేటాయింపుల కోసం కృషి చేశాం అన్నారు. విశాఖకు సీజీహెచ్ఎస్ ఆరోగ్య కేంద్రం రావడంతో ఇక్కడే వైద్య సేవలకు అందుతున్నాయి అని తెలిపారు. కేంద్రం విశాఖను స్మార్ట సిటీగా అభివృద్ధి చేస్తుంది అన్నారు. అల్లూరి 125 జయంతి పురష్కరించుకొని మూడు స్ఫూర్తి కేంద్రాలు అబివృద్ధికి కేంద్రం ప్రణాళికలు ఆమోదించింది అని తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్రాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర గురించి మాట్లాడే హక్కు మాధవ్ కి మాత్రమే వుంది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్ ను గెలిపించాలని కోరారు. మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం రవీంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, అనకాపల్లి ఇంచార్జి ప్రకాష్రెడ్డి యువ మోర్చ రాష్ట్ర అద్యక్షులు సురేంద్రమోహన్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయానందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

7వపేజీ తరువాయి

అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయాల్లో నారికేల అభిషేకాలు, రుద్రాభిషేకాలు క్షీరాభిషేకాలు జరుగుతాయని చెప్పారు. 18వ తేదీ రాత్రంతా శివాలయాలు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. ముందు జాగ్రత్తగా ఆలయాల వద్ద గట్టి పోలీస్ బందో బస్తును ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాలోని ఎగ్జిక్యూటివ ఆఫీసర్లతో ఒక సమావేశానికి నిర్వహిస్తామని ఎండలు నేపథ్యంలో ఆలయాల ఆవరణల్లో చలువ పందిళ్లు వేయ్యాలని ఆదేశించామని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఇప్పటికే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు మేనేజర్లుకు తగు ఆదేశాలు జారీ చేశామని వివరించారు.

# విచారణపై మీనవేషాలెందుకో..!

7వ పేజీ తరువాయి

అవుతున్నాయి. పలు సివిల్ వివాదాల్లో తల దూరు స్తున్నారంటూ పలుమార్లు చీవాల్లు లెక్కిస్తున్నారో అర్థం కావట్లేదని వమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనకాపల్లి డీఎస్పీ సునీల్కి ఉన్నతాధికారలతో ఉన్న సాన్నిహిత్యం రాజకీయ పలుకబడి కారణాలు చేతనే చర్యలకు వెనకాడుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏదేమైనప్పటికీ ఈ కేసులో ఉన్నతాధికారులు ఒత్తిళ్లకు లొంగి ఈ వ్యవహారాన్ని తోసిపుచ్చుతారు, నిబద్దతతో విచారణ జరిపిస్తారా అనేది చూడాల్సి ఉంది.

# అద్భుతంగా వంజంగి మేఘాల కొండలు అందాలు

## తన్మయం చెందుతున్న పర్యాటకులు:-వంజంగి హిల్స్..కొత్తపల్లి జలపాతం పర్యాటక ప్రదేశాలకు -పోటెత్తిన వేలాది మంది పర్యాటకులు: పర్యాటకులతో కిటకిటలాడుతున్న వంజంగి మేఘాల కొండలు:

పాడేరు,నవంబర్ 13,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రకృతి అందాలకు పుట్టినిల్లు..ఎక్కడ చూసినా ప్రకృతి ప్రసాధించిన సహజ అందాలు పచ్చటి కొండలు..లోయలు,,జలపాతాలు.వలిశపూల అందాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రకృతి సోయగాలు ఇలా అనేక అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తూ మన్యం అందాలు పర్యాటకులనుకట్టిపడేస్తున్నాయి.భారత దేశంలో రెండవ కాశ్మీర్గా రెండవ ఊటీగా ఖ్యాతి సంపాదించిన మన్యంలో ఉన్న అందాలు ఎంత వర్ణించినా తక్కువే.ఈ చలికాలంలో సీజన్లో అయితే మంచు కురుస్తూ..అలాగే వలిశపూల అందాలు పర్యాటకులను మరింత మంత్రముగ్ధుల్ని చేస్తూ ప్రకృతి అందాలు సోయగాలు కనువిందు చేస్తూ మన్యం అందాలు దర్శనం ఇస్తాయి.చలికాలంలో చింతపల్లి మండలం లమ్మసింగి అందాలతో పాటు ఈ ప్రాంతం జీరో డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అవుతూ పర్యాటకులను వింత అనుభూతిని కలిగిస్తూ ఉండటంతో లమ్మసింగి అందాలను తిలకించడానికి రాష్ట్రనలుమూలల నుంచి పర్యాటకులు వస్తూ వింత అనుభూతిని పొందుతారు.లంబసింగి సమీపంలో పాలసముద్రంలా కొండల మధ్య నుంచిమేఘాలు వెళుతూ కనువిందు చేస్తూ ఉంటాయి.దీంతో లమ్మసింగి ప్రాంతానికిపర్యాటక ప్రదేశంలో ఒకటిగా గుర్తింపు వచ్చింది.అక్కడ పర్యాటకులకుఉండటానికి కాటేజీలు సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఉదయం పూట మాత్రమేచలికాలంలో దర్శనం ఇచ్చే పాలసముద్రంలా ఎంతగానో పర్యాటకులనుఅలరిస్తూ ఉంది.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 13 ఫిబ్రవరి 2023

## మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమం విజయవంతం



**కొత్తవలస, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మండలంలో వియ్యంపేట పరిధిలో గల ఎనిమిది సచివాలయాలలో ఈ నెల 11,12,13 తేదీల్లో 24 గ్రామాల్లో 18,267 జనాభాకి గాను 17,485 మంది జనాభాకి డీఈసీ అల్బండాజోలు మాత్రలు మిగించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఎ.ఎన్.ఎంలు, ఆశవర్కర్లు, వలంటీర్లు కలిపి బోధవ్యాధి నివారణకు డిఇసి మాత్రలు, కడుపులో నివారణకు అల్బండాజోల్ మాత్రలు, కడుపులో నివారణకు అల్బండాజోలు మాత్రలు ఇంటింటికి పంచి మిగించినట్లు తెలిపారు. ఈ మాత్రలు గర్భిణీలు, రెండు సంవత్సరాలోపు పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వేసుకోరాదని, ఖాళీ కడుపుతో వేసుకోరాదని, భోజనం తరువాత వేసుకోవాలని తెలిపారు. 95 శాతం బోధ వ్యాధి నివారణ కార్యక్రమం విజయవంతం అయినట్లు మిగతా ఐదు శాతం జనాభా కవర్ చేస్తామని తెలిపారు. వియ్యంపేట, బి.ఆర్.అంబేడ్కర్ గురుకులం విద్యార్థినిలకు, ప్రిన్సిపాల్ జయశ్రీ ఆధ్వర్యంలోను, బి.సి బాయ్స్ హాస్టల్‌లో వార్డెన్ సమక్షంలో వైద్యాధికారులు మాత్రం మింగించారు. రామలింగపురం, నిమ్మలపాలెంలో ఎ.ఎన్.ఎంలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఇఒలు గోవిందరాజులు, తిరుపతిరావు, పి.హెచ్.ఎస్.జగదాంబ, హెచ్.వి.పద్మావతి, హెచ్.ఎస్.రాము, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎ.ఎన్.ఎం భవానీలు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ అపూర్వ కలయిక



**కురుపాం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** చిరకాల స్వప్నం వెదజిల్లుతూ... ఆత్మీయ కలయిక ఆదివారం కురుపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. 1975లో 10 తరగతి చదివిన విద్యార్థులు మళ్ళీ 45 సంవత్సరాలు తరువాత కలవటం చిరకాల స్వప్నం నెరవేరిందని విద్యార్థుల అభిప్రాయపడ్డారు. బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, శ్రీకాకుళం వట్టి దూరప్రాంతాల నుంచి అప్పటి 60 మంది విద్యార్థులు కుటుంబాలతో విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులలో, డాక్టర్ కిరణ్ కుమార్, పిపిగా వరసగా రెండు పర్యాయాలు పదవి పొందిన వాన కృష్ణ చందుకు పార్వతీపురం, మన్యం జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడుగా ఎన్నికైన జి.వెంకటరావుకు ఘనంగా సన్మానించారు. అప్పటి తీపి గుర్తులు నెమరువేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. శంకరరావు 71-75 మధ్యలో చదువుకున్న విద్యార్థులు కలవటం చాల అరుదు అని అటువంటిది మీ బ్యాచ్‌కు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కొత్తకోట విశ్వనాథం, గోటారి వెంకటరావు, గోవిందా కృష్ణ రావు, కె.కోటేశ్వరరావు, వెంకట సన్యాసిరాజు నిర్వహించారు.

## ఆచార్య క్లబ్ ద్వారా విస్తృత సేవలు



**గరివిడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** వాసవి ఆచార్య క్లబ్ ద్వారా సేవలను మరింత విస్తృత పరుస్తామని వాసవి ఆచార్యక్లబ్ కోశాధికారి వి.వి.ఎస్.ఎన్.ఎన్.గుప్తా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వాసవి క్లబ్‌లకు అనుబంధంగా నూత నంగా వాసవి ఆచార్యక్లబ్‌ని ఏర్పాటు చేశారు. ఆచార్యక్లబ్‌లో ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు బాగస్వామ్యంగా రూపకల్పన జరిగింది. వాసవి ఆచార్యక్లబ్ జిల్లా నూతన అధ్యక్షులుగా సత్యవరపు ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా పొట్టా శ్రీనివాసరావు, కోశాధికారిగా వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఇమ్మిడిశెట్టి ఎన్.వి సంతోష్ చక్రవర్తి, ఆత్మకూరు సతీష్, బి.పి.వి.ఎస్.రామయ్య, ఆదిమూలపు రత్నావతి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు గుప్తా, వాసవి ఆచార్యక్లబ్ కోశాధికారిగా నియామకం పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం, గరివిడి ఆర్యవైశ్య సంఘ ప్రతినిదులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఆచార్య క్లబ్ సహకారంతో నిరంతరం ప్రజాసేవలో తరిస్తానని గుప్తా స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి షటిల్ విజేతగా శ్రీనివాసరావు

### – ఘనంగా సత్కరించిన సహక్రీడాకారులు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కడపలో ఇటీవల జరిగిన ఎపి షటిల్ బాడ్మింటన్ మాస్టర్స్ ఓపెన్ చాంపియన్ షిప్ పోటీల్లో 40ప్లస్ కేటగిరీ సింగిల్స్ విభాగంలో నెల్లిమర్లకు చెందిన మీసాల శ్రీనివాసరావు ద్వితీయ బహుమతి సాధించారు. అలాగే మార్చిలో గోవాలో జరుగునున్న జాతీయ స్తాయి పోటీలకు శ్రీనివాసరావు ఎంపికయ్యారు. నెల్లిమర్లలో షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పైడిరాజు, సహ క్రీడాకారులు శ్రీనివాస రావును ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ నెల్లిమర్ల నుంచి షటిల్ బాడ్మింటన్‌లో శ్రీనివాసరావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికకావడం అభినందనీయమన్నారు. శ్రీనివాసరావు పట్టుదలతో ప్రయత్నించి ఈ స్థాయికి వచ్చాడని, ప్రతి ఒక్కరు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సత్కార గ్రహీత శ్రీనివాసరావు మాట్లాడుతూ నెల్లిమర్లలో తోటి క్రీడాకారుల ప్రోత్సాహం వల్లనే తాను జాతీయ స్థాయికి వెళ్లగలిగానని అన్నారు. నెల్లిమర్లలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తే మరింత మంది రాష్ట్ర ,జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచేందుకు కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లెంక శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వివిఎం.కె.లక్ష్మణరావు, కోశాధికారి ఎ.శేఖర్, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాసరావు, రవికిరణ్, నల్లి శివ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలన కోసం ప్రజలు ఎదురుచూపు



**చీపురుపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** వైసీపీ అసమర్థ పాలనలో ఇబ్బందులు ఎక్కువ అవడం వల్ల ప్రజలు టీడీపీ పాలన కోసం ఎదురుచూస్తున్నారని చీపురుపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లి టీడీపీ కార్యాలయంలో మెరక ముడిదాం మండలంలోని శాతంవలస గ్రామానికి చెందిన కిమిడి నాగార్జున సమక్షంలో ఆదివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో జగన్మోహన్‌రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. టీడీపీలో చేరిన వారిలో అల్లూరి సత్య నారాయణ, సర్లి పున్నయ్య, రేగాన గురువులు, సామంతుల రామ అసిరయ్య, సిర్లి పైడయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు తాడ్డె సన్యాసినాయుడు, రామరాజు, పిన్నింటి సన్యాసినాయుడు, బొత్స సాంబయ్య, జమ్ము శంకరరావు, చల్ల శ్రీరామ్, దాలినాయుడు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై అధికారులు ఒత్తిడి మానుకోవాలి



**విజయనగరం, (ప్రభాత వార్త) :** ఉపాధ్యాయులపై ఉన్నతాధికారుల ఒత్తిడి మానుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి.రఘువర్మ అన్నారు. ఆదివారం నగరంలోని లక్క పందిరి వీధిలో గల ఎపిటిఎఫ్ భవనంలో షేక్ బుఖారి బాబు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పుల భానుమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలోను, జిల్లాలోను ఉపాధ్యాయులపై ఏదో ఒక కారణం చూపి ఉన్నతాధికారులు ఒత్తిడి చేయడాన్ని ఖండించారు. అధికారుల తీరు ఉపాధ్యాయుల బోధనకు ఆటంకం కలిగించే విధంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంపూర్ణ లత, పిల్లా తిరుపతి, నల్లా రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ రవి, గౌరవ అధ్యక్షులు జోగినాయుడు, మగ్రాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో నవలా రచయితలు తయారయ్యారు

### – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



**విజయనగరం (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీలో నవలా రచయితలు తయారయ్యారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు.. ఆదివారం ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈమధ్య జగనాసుర రక్త చరిత్ర అంటూ ఒక పుస్తకం విడుదలైందని, ఆ పుస్తకానికి ఎడిటర్ హోదాలో అచ్చెన్నాయుడే వ్యవహరించినట్లుగా ఉందన్నారు. పుస్తకంలో రచన, డైరెక్షన్, ప్రొడక్షన్ అన్నీ తెలుగుదేశం వారే కావడం విచిత్రమన్నారు. గతంలో చంద్రబాబు తన సొంత మామ అయిన ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి, చివరకు ఆయన మరణానికి పరోక్ష కారణమైనప్పటికీ ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుకునే పరిస్థితి అందరికి తెలిసిందేనన్నారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియా అత్యంత ప్రజాదరణ పొందుతున్న తరుణంలో కపట పుస్తకాలు చదివే ఖాళీ సమయం ప్రజలకు లేదన్నారు. కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నో కుయుక్తులను పన్నుతున్నారని ధ్వజమెత్తారు. 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజలకు ఏ మేలు చేశారో చెప్పాలన్నారు. రానున్న ఎన్నికలలో ఓటు అడిగే ధైర్యం ఆయనకు లేదన్నారు. హత్య రాజకీయాలు జరుగుతున్నట్లు మభ్యపెట్టి 2014లో ఏదో రకంగా గట్టెక్కి పబ్బం గడుపుకున్నట్లు చెప్పారు. సరైన పాలన అందించకే 2019లో ఓటమిపాలయ్యారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి రహిత రాష్ట్రంగా పాలన సాగుతుందన్నారు. ఆ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఏవో పుస్తకాలు సినిమాలు చూపించినంత మాత్రాన ప్రజలు నమ్మరన్న విషయాన్ని గుర్తించాలన్నారు. సైకిల్ పోవాలి... సైకిల్ పాలన వద్దు అంటూ స్వయంగా తండ్రీ కొడుకులైన చంద్రబాబు లోకేష్ ప్రసంగాలు చేయడం విడ్డూరమన్నారు. చివరికి జడ్జీల ఫోన్‌లు కూడా ట్యాప్ అవుతున్నట్లుగా ప్రచారాన్ని చేస్తూ న్యాయ వ్యవస్థని కూడా గుప్పెట్లో పెట్టుకునేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. త్వరలో రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సమ్మిట్ జరుగుతున్న నేపథ్యంలో అనేక పరిశ్రమలు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. మారుమూల ప్రాంతంలో అమరావతిని ఏర్పాటు చేసి పరోక్షంగా పరిశ్రమలు రాకుండా చేసిన ఘనత బాబుదేనన్నారు. ప్రజా అవసరాలను తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే అంటున్న అశోక్ గజపతిరాజు జిల్లాలో అనేక సంవత్సరాలుగా మంత్రిగా ఉన్న ఆయన ప్రజలకు ఏ అవసరాలు తీర్చారో చెప్పాలన్నారు. ప్రజలకు కష్టసుఖాలను పట్టించుకోని ఆయన ప్రజావసరాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తాము ప్రజల మధ్యలోనే ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. ఒక సాధారణ పౌరుడిగా భీశెట్టి బాబ్జి క్యాన్సర్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ధర్నా చేస్తే అక్కడకు అశోక్ వెళ్లి సంఘీభావం తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రిగా, శాసనసభ్యుడిగా, కేంద్రమంత్రిగా ఉన్న ఆయన సమయంలో అటువంటి ఆస్పత్రి ఏర్పాటుకు ప్రయత్నాలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మాన్సాస్ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు కూడా అడ్డంకిగా నిలిచారన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో ఆంధ్రా యూనివర్సిటీ విస్తరణ, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేంద్రీయ విద్యాలయ వంటివి ఏర్పాటుకు కృషి చేసినట్లు చెప్పారు. తమ హయాంలో తాను జేఎన్టీయూని విశ్వవిద్యాలయం, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేసామన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉంటూ కేవలం పదవులు అలంకరించడానికే తాపత్రయపడ్డారని తెలుగుదేశం నాయకులనుదేశించి అన్నారు. ప్రస్తుతం ప్రజల దగ్గరకు వెళ్లి ఓటు అడిగే అర్హత తెలుగుదేశం పార్టీకి ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు పదవీ దాహం ఎక్కువ అని అటువంటి సమయంలో లోకేష్‌కు చంద్రబాబు హాని తలపెట్టే ప్రయత్నాలు కూడా చేయవచ్చునన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృతంలో ప్రజా రంజక పాలన సాగడం వలన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల చెంతకు ధైర్యంగా వెళుతూ ప్రభుత్వ పథకాలపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌ను ప్రజలు రాజకీయంగా ఆహ్వానించ లేకపోవడం వల్లే నాయకుడిగా చిత్రీకరించేందుకు చంద్రబాబు నానా పాట్లు పడుతున్నారన్నారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజా అవసరాలలో మెరుగైన పాలన అందిస్తూ అందరి ఆమోదాన్ని కోరుతున్నామన్నారు. 617 కోట్ల రూపాయలతో తెలంగాణలో సచివాలయ భవనాన్ని నిర్మిస్తే, 900 కోట్లు ఖర్చుపెట్టి అమరావతి అంటూ అతిగతి లేకుండా చేసిన ఘనత చంద్రబాబు దేనని తూర్పారబెట్టారు. గతంలో జన్మభూమి కమిటీల పేరిట దోచుకోవడమే జరిగిందన్నారు. ప్రస్తుతం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తూ సుపరిపాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే గెలుపని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరలా ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు.

## ప్రజ్ఞ వికాసంలో విద్యార్థులు హాజరు కావాలి

### ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్



**పార్వతీపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** పదోతరగతి విద్యార్థులలో తమ సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో 26న జిల్లా ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలో పదోతరగతి విద్యార్థులందరూ పాల్గొవచ్చునని ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు పి.రాజశేఖర్, ఎస్.మురళీమోహన్ అన్నారు. ఆదివారం పార్వతీ పురం స్థానిక సుందరయ్య భవనంలో పరీక్షకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. పదోతరగతి విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహించేందుకు కె.ఎస్.లక్ష్మణరావు, ఎమ్మెల్సీ పర్యవేక్షణలో ఫిబ్రవరి 26వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల వారీగా ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహిస్తున్నామని, 25వేల రూపాయల ప్రవేశ రుసుమును చెల్లించి, హాస్టల్ టికెట్లు పొందాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 7671994813, 9441969693 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయకులు సి.హెచ్.సింహాచలం, రాజేంద్ర, నవీన్, టి.రమేష్, జ్యోతి, బాస్కరరావు, కె.మురళీ పాల్గొన్నారు.

## యధావిధిగా స్పందన కార్యక్రమం

**పార్వతీపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** సోమవారం స్పందన కార్యక్రమం యధావిధిగా కొనసాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన జారీ చేస్తూ ఎమ్మెల్సీ కోడ్ స్పందన కార్యక్రమం నిర్వహణకు అడ్డుకాదని ఈ కార్యక్రమానికి అనుగుణంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగా జిల్లా అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది దీన్ని అమలుపరచాలని ఆయన ఆదేశించారు. కాబట్టి సోమవారం స్పందన కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని దీనిని ప్రజలు గమనించాలని కోరారు.

## బొగ్గులదిబ్బ దళితులకి ఇళ్లు తొలగించిన చోటే ఇళ్లు కట్టాలి

### – సిపిఎం నేత రెడ్డి శంకరరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయనగరం నగరంలో నిరుపేద దళితులు గత 50 ఏళ్లుగా బొగ్గులదిబ్బ వద్ద నివాసముంటున్న 117 ఇళ్లను అధికారులు అక్రమంగా తొలగించారు. వైసీపీ కార్పొరేటర్ ధనలక్ష్మిని అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కంటోన్మెంట్ ఇల్లు తొలగించిన ప్రాంతంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇళ్లు తొలగించిన చోటే 225 జీఓ ప్రకారం ఇళ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు జెసిబితో ఇండ్లను తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇళ్లు తొలగిస్తామని ఎలాంటి నోటీస్‌లు ఇవ్వలేదనీ, వీరిలో 20 మందికి ఎక్కడా ఇళ్లను ఇవ్వలేదని తెలిపారు. ద్వారపూడిలో ఇళ్లు ఇచ్చినవారికి ఇండ్లను కట్టుకునే స్తోమత లేదని చెప్పారు. రోడ్డునపడిన దళితులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం అండగా ఉండి పోరాడుతుందన్నారు. పేదలకు నివాసం ఉన్న చోట ఇల్లు కట్టించి ఇవ్వాలని, పేదలకు న్యాయం చేయాలని కోరుతూ... సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పి.రమణమ్మ, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రమణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆర్.ఆనంద్, పేదలు పాల్గొన్నారు.


## మెప్మాలో 'ఉప్మా'లా మేసేస్తున్నారు!!

### – సీఓలు, ఆర్పీల హవా – చక్రం తిప్పుతున్న ఓ సీఓ




**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** విజయనగరంలో మెప్మాలో డ్వాక్రా సంఘాల సభ్యుల నుంచి అక్రమ వసూళ్ల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోందనే విమర్శలు బాహాటంగా వినిపిస్తున్నాయి. కొత్త రుణాల మంజూరు, రుణమాఫీ, అసరా విడుదల తదితర వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీఓలు), కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్లు (సీఆర్పీలు) అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా డిప్యుటేషన్లపై కొనసాగుతున్న కొంతమంది సీఓలపై అవినీతి ఆరోపణలు వచ్చినా వారిని కొనసాగిస్తున్నారు. అడ్డగోలుగా డిప్యుటేషన్‌పై వచ్చిన ఈ సీఓలు స్థానికంగా నివాసం ఉండక పోవడమే కాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతు న్నారనే విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. అక్రమ వసూళ్లలో గతంలో సస్పెండైన ఒక సీఓ కీలక పాత్ర వహిస్తున్నారని తెలుస్తోంది. అదేవిధంగా ఆర్పీలు కూడా అందిన కాడికి దోచుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. వీరిని నియంత్రించాల్సిన మెప్మా అధికారులు నిద్రమత్తులో ఉండటం వల్ల సీఓలు, ఆర్పీల అక్రమ వసూళ్ళకు హద్దు లేకుండా పోతుందని డ్వాక్రా సంఘాల సభ్యులు వాపోతున్నారు. సీఓలు, ఆతర్పీల అక్రమ వసూళ్ళపై గతంలో అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోకపోవడంతో అక్రమ వసూళ్ళను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆసరా డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియకపోయినా వేలిముద్రలు వేసేటప్పుడు కొంతమంది నగదు డిమాండ్ చేస్తే, బ్యాంకు రుణాల మంజూరులో మరికొంతమంది సీఓలు, ఆర్పీలు మామూళ్ళకు డిమాండ్ చేస్తున్నారు. పది లక్షల నుంచి 20 లక్షల రూపాయల వరకు కొత్తగా బ్యాంకు రుణాలు మంజూరైన సభ్యుల నుంచి పది నుంచి 20 వేల రూపాయల వరకు పెద్దఎత్తున అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అదేవిధంగా టిడ్కో ఇళ్ల లబ్దిదారులను కూడా వదలడం లేదనే ప్రచారం జరుగుతోంది. నగరంలోని 5,323 సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు ఉండగా, 54,748 సభ్యులు ఉన్నారు. ఇందులో 45,196 సభ్యులకు బ్యాంకు అకౌంట్లు ఉన్నాయి. మిగతా 9,552 మంది సభ్యులకు బ్యాంకు అకౌంట్లను ఓపెన్ చేయలేదు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4,028 మంది సంఘాలకు 175 కోట్ల 33 లక్షల 12 వేల రూపాయల రుణాలను ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించగా, ఇంతవరకు 3027 సంఘాలకు 206కోట్ల 63 లక్షల రూపాయల మేరకు బ్యాంకు లింకేజి మంజూరు చేశారు. మిగతా 1001 సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే రుణాలు మంజూరులో ప్రభుత్వ ఆశయాన్ని పక్కన పెట్టి సీఓలు, ఆర్పీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి సహకరించాల్సిన వీరు ఆయా సంఘాల సభ్యులపై అజమాయిషీ చెలాయిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి కొంతమంది ఆర్పీలు బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నప్పటికీ, వారి గురించి ఎవరూ పట్టించుకోడంలేదు. దీని ప్రధాన కారణం ఆర్పీలకు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండటమేనని తెలుస్తోంది. కొంతమంది సీఓలు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో తెలియని అయోమయ పరిస్థితి కూడా ఉంది. డ్వాక్రా సంఘాల సభ్యులు, మెప్మా ఉద్యోగుల మధ్య సమన్వయంగా ఉండేందుకు, ఆయా పథకాల అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించేందుకు ఏర్పాటైన మెప్మా కమిటీ కూడా నిద్రమత్తులో ఉంది. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నేతృత్వంలో మెప్మా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఏర్పాటైన మొదట్లో అడపా దడపా సమావేశాలు నిర్వహించారు. క్రమేపీ ఈ కమిటీ కూడా పెద్దగా దృష్టి సారించడం లేదు. ఈ కారణంగా సీఓలు, ఆర్పీలు పెచ్చుమీరుతున్నారనే విమర్శలు ఉన్నాయి. గతంలో సీఓలు, ఆర్పీల పనితీరును డిప్యూటీ మేయర్ శ్రావణి దృష్టికి తీసుకెళ్ళగా కనీసం ఆమె స్పందించకపోవడంతో టిఎల్ఎఫ్ లీడర్లు ఆ విషయంపై పల్లెత్తు మాట్లాడకుండా మధ్యే మార్గంగా ఉండటంతో ఆర్పీలు, సీఓలు దోచుకుంటు న్నారని బాహాటంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ దోచుకున్న మొత్తంలో కొత్త మేరకు 'కప్పం' కూడా చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది.

## చిలకాంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని చిలకాం గ్రామంలో టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కురుపాం నియోజకవర్గ టీడీపీ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దత్తి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా, మాజీ ఎంపిపి ప్రస్తుత ఎంపీటీసీ ద్వారపురెడ్డి సత్యంనారాయణ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ- మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేటికీ మూడున్నర సంవత్సరాల అయినప్పటికీ పూర్తిగా అభివృద్ధి కుంటుపడి గిరిజనులు అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యం చేశారని మండి పడ్డారు. అలాగే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బడుగు బలహీనవర్గాల అభివృద్ధి పూర్తిగా శూన్యమైందని గిరిజన గ్రామాలకు కావాల్సిన అన్ని మౌళిక వసతులు కూడా కల్పించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం గిరిజనులకు కేటాయించిన ఉప ప్రణాళిక నిధులను ఈ ప్రభుత్వం నవరత్నాలకు దారి మళ్ళింపు గిరిజన అభివృద్ధికి గాలికి వదిలేసింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ ఆశావహులు బిడ్డక తమ్మయ్య, బిడ్డక పద్మావతి, పువ్వల లావణ్య, శ్రీరామ భూపతిదొర, విజయ్‌కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, మరడాన వెంకటనాయుడు, మీసాల శశిభూషణరావు, చందక రామకృష్ణ, ఎస్.రామారావు, నాగేశ్వరరావు, రాజాను రాము, గవరనన దొర, పంచాయతీ తెలుగు యువకులు పాల్గొన్నారు.

### శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో

## ఉచితంగా యోగా, మెడిటేషన్ క్లాసులు



**విజయనగరం (ప్రభాత వార్త) :** శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా యోగా, మెడిటేషన్ క్లాసులను సంత పేట గవర వీధి శ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయంలో ప్రారంభించామని సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరూ... తమ గోల్స్‌ను చేరుకోవడానికి మానసికంగా ఎంతో ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మా జాతీయులకు యోగా, మెడిటేషన్‌లలో శిక్షణ ఇప్పించడం ద్వారా వారు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా తమ గోల్స్‌ను రీచ్ అయ్యే విధంగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సూర్య నమస్కారాలు, యోగ, మెడిటేషన్‌లపై గవర జాతీయుల్లో అవగాహన కల్పించడానికి విచ్చేసిన యోగా ఇంటర్ నేషనల్ ట్రైనర్ జ్వాల, గంగాధర్ మాస్టారు, కాళ్ల నాగభూషనరావు మాస్టారు, మళ్ళ కాశీ, ఆడారి రుక్మినీలకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని శేఖర్ అన్నారు. ప్రతి రోజు ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు సూర్య నమస్కారాలతో పాటు యోగా, మెడిటేషన్ క్లాసులను శ్రీ గౌరీ సేవా సంఘం ద్వారా ఉచితంగా ఏర్పాటు చేసినందున, ఆరోగ్యంగా జీవించాలని అనుకునే వారందరూ ఉచిత క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని శేఖర్ కోరారు. మొదటి క్లాసులకు హాజరైన వారందరకీ రాగి మాల్ట్‌ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కనిశెట్టి సుధాకర్, కోశాధికారి మొల్లేటి చిన్నారావునాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడారి వెంకట రమణ, మళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రతిపక్షమంటే చులకనా : సంధ్యారాణి



**సాలూరు, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తే తప్పలేనిది నారా లోకేశ్ పాదయాత్ర చేస్తే ఏదో తప్పు చేసినట్లుగా ప్రభుత్వం అడ్డంకులు సృష్టించడం ఎంతవరకు సమంజసమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ప్రశ్నించారు. సోమవారం ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగ వ్యవస్థలు కుప్పకూలాయని, జగన్ ప్రభుత్వం అత్యంత అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఏపీలో 4 వేల కిలోమీటర్లు నారా లోకేశ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారని, పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందన్నారు. ఈ నెల 2 తేదీన లోకేశ్ ప్రచార వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని, 3న బంగారు పాళ్యంలో విద్యుత్ సరఫరాను నిలిపేశారని, 4న మైక్ కట్ చేసారని పర్సనల్ సెక్యూరిటీని బెదిరించారన్నారు. ఈ చర్యలను సుమోటోగా కోర్టులుగాని, కేంద్రం ప్రభుత్వం గాని, గవర్నర్‌గాని వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి, బందాపు సతీష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## టార్గెట్ 40 శాతం పూర్తి చేయాలి



**బొబ్బిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మీకిచ్చిన టార్గెట్ 40 శాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. టిడ్కో 1,2 లేఅవుట్లు నిర్మాణ పనులు తొందరగా చేయించకపోతే మెమోలు జారీ తప్పదన్నారు. సాయంత్రంలోగా ఇళ్ల నిర్మాణం పనులు ప్రొగ్రెస్‌తో కూడిన ఫైల్ చూపాలని హెచ్చరించారు. తదుపరి ఉన్న టార్గెట్ పూర్తి చేయించడానికి మీరు సంసిద్ధంగా ఉండాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, హౌసింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## సౌకర్యాలను వినియోగించుకోవాలి : ప్రిన్సిపాల్



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నున్న సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు తెలిపారు. సోమవారం ప్రిన్సిపాల్ కేశవరావు డిగ్రీ కళాశాలలో నున్న సౌకర్యాలు ఎన్ సీసీ,ఎన్ఎస్ఎస్, డిజిటల్ ,వర్చువల్ క్లాసెస్,డిజిటల్ లైబ్రరీ, జిమ్,జేకేసీ మొదలగు వసతులన్నీ ఉన్నాయని తెలియజేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.ప్రతీ ఒక్క విద్యార్థి డిగ్రీ కళాశాలలో చేరాలని మంచి విద్యతో పాటు సౌకర్యాలను వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కేశవరావు తెలిపారు.ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాయుడు, ఉపాధ్యాయులు వీరన్న, శ్రీనివాసరావు,ఎన్ఎస్ఎస్ అధికారి వలీ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ భవిష్యత్తు పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** విద్యార్థులు తమ భవిష్యత్తు పట్ల అప్రమత్తంగా ఉండాలని మండలపోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రాజేష్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరిం టెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఇటు తల్లిదండ్రులకు అటుగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎస్.ఎల్. పాత్రుడు, కల్లూరి రవీంద్ర, మహిళా పోలీసు సంరక్షణ అధికారి భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దరఖాస్తు ప్రక్రియ పూర్తి



**మక్కువ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ పూర్తయిందని తహ సీల్దార్ ఆవాల సూర్యనారాయణ తెలిపారు. మొత్తం 727 దరఖాస్తులు అందాయని దరఖాస్తులు వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత తుది జాబితా వెల్లడిస్తామని సోమవారం నాడు విలేకరులతో తెలిపారు.

## నాటుసారా నిర్మూలనకు అధిక కృషి : సిఐ జైబీమ్



**బొబ్బిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** నాటుసారా నిర్మూలనకు మా వంతు కృషి చేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నామని బొబ్బిలి ఎస్ఇబి సిఐ జైబీమ్ వెల్లడించారు. సోమవారం ఎస్ఇబి ఛాంబర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ బొబ్బిలి సర్కిల్ ఆఫీసులో చేరిన 340 నాటుసారా బట్టీలను ధ్వంసం చేశామన్నారు. రామభద్రపురం, తెర్లాం, బాడంగి, బొబ్బిలిలో 215 మందిని అరెస్టు చేశామని అన్నారు. 52,485 లీటర్ల సారాయి సీజ్ చేశామని అన్నారు. సారా బట్టీలను ధ్వంసం చేయగా వినియోగించే బెల్లం ఊట లక్ష 13 వేల 65 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేశామన్నారు. 62 వాహనాలను ఏడు లక్షల 13 వేల రూపాయలను వాహనాల వేలం ద్వారా వచ్చిందని అన్నారు. 295 మందిపై బైండవర్ కేసులు పెట్టామన్నారు. ఎనిమిది మందిపై క్రిమినల్ కేసులు పెట్టామన్నారు. మెట్టవలస గ్రామంలో ఒక వ్యక్తిపై పిడి యాక్ట్ పెట్టామన్నారు. ఏజెన్సీలో ఉన్న గ్రామాలను గుర్తించి పాలెంమారువలస, నిమ్మలపాడు, కొయ్యకొండవలస ఆక్కెన వలస గ్రామాలతో పాటు 13 గ్రామాలను గుర్తించి పూర్తిగా అక్కడ బట్టీలు లేకుండా నిర్మూలించామని అన్నారు. ప్రతి గ్రామంలో నాటు సారాపై ప్రజలలో అవగాహన కల్పించామన్నారు. ఎక్కడైనా నాటుసారా బట్టీలు పెడితే చట్టపరమైన చర్యలు చేపడతామని అన్నారు. అనుమతులు లేని ప్రాంతం నుంచి ఇసుక రవాణా చేస్తే ఆ వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు.

## తాబేలవలస గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి



**కురుపాం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** తాబేలవలస గ్రామానికి మంచి నీటి బోరు, రోడ్డు లాంటి మౌలిక సదుపాయా లను కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, కుండంగి లింగరాజు డిమాండ్ చేసారు. కురుపాం మండలం మొండెంఖల్లు పంచాయతీ తాబేలవలస గ్రామానికి మౌలిక సదుపాయాలను కల్పించాలని కురుపాం మండల తహశీల్దార్ ఆఫీసు ముందు ధర్నా సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు., మౌలిక సదుపాయాలను కల్పించాలని తాహశీల్దార్ రమేష్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొండెంఖల్ పంచాయతీ పరిధిలోని తాబేలవలసలో సుమారు 30 గిరిజన కుటుంబాలు మౌలిక సదుపాయాలు లేక నానాఅవస్థలు పడుతుండడం జరుగుతుంది, 20సంవత్సరాల గిరిజన గూడెం ఎలా ఉందయో,ప్రస్తుతం ఇంత నాగరికత వచ్చినా అక్కడ కనీసం మౌలిక సదుపాయాలు లేక వెనకబడి ఉన్నారన్నారు. అత్యవసరంగా త్రాగడానికి మంచినీటి బోరు వేయాలని,తాబేలవలస నుండి గోర్జిపాడు పంచాయతీ రాజ్ రోడ్డు వరకూ రోడ్డు వేయాలని, జగనన్న తరపు ప్రభుత్వం ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని, గ్రామానికి మినీ అంగన్వాడీ సెంటర్ ను కేటాయించాలని కోరుతూ వినతిపత్రం లో వివరించారు., వీటన్నిటికి తాహశీల్దార్ సానుకూలంగా స్పందించడమైనది.ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పువ్వుల ప్రసాద్, మండంగి సింగన్న,పత్తిక మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# చూచిరాతకు సర్వం సిద్ధం..!

## విద్యాశాఖామంత్రి ఇలాఖాలో దారుణం..! నీతికి ఇంటర్‌లో అవినీతి చెద..!



**విజయనగరం (ప్రభాత వార్త) :** విద్యార్థినీ, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన ఇంటర్‌మీడియేట్ కళాశాలల్లో అవినీతి కంపు కొడుతోంది. ప్రతీ ఏడాది ఇదే తంతు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతీ ఏడాది నిర్వహించే నీతిశాస్త్రం, పర్యావరణ అధ్యయనం సబ్జెక్టుల పరీక్షలను చూచి రాసుకునేందుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కూడా ఇందుకు ఒక వేదిక కావడం గమనార్హం. రాష్ట్రంలో, జిల్లాలో దాదాపు అన్ని ఇంటర్ విద్యా సంస్థల్లో ఇదే తంతు. పిల్లలకు నీతిని బోధించాల్సిన కళాశాలల్లోనే అవినీతి కార్యకలాపాలు జరగడం శోచనీయం. ఈ కారణంగానే విద్యార్థినీ, విద్యార్థుల జీవితాల్లో నీతి, ధర్మం, సత్యం తదితర పదాలకు అర్థం లేకుండా పోతోంది. దీనిపై పలువురు తల్లిదండ్రులు సైతం ప్రతీ ఏడాది ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకున్న నాథుడు లేడు.

**ఇదీ సంగతి..!**

విద్యార్థినీ, విద్యార్థుల్లో నీతి, ధర్మం, క్రమశిక్షణ వంటి అంశాలు, వాటిని పిల్లలకు అవగాహన కల్పించడంలో కుటుంబం, సమాజం పాత్ర గురించి తెలియజెప్పేందుకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థులకు ప్రత్యేకంగా నీతిశాస్త్రాన్ని ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టారు. అదేవిధంగా ప్రకృతి భాగస్వామి అయిన మనిషి ఎంతలా ఆ ప్రకృతిపై ఆధారపడి ఉన్నాడో తెలియజెప్పేందుకు పర్యావరణ అధ్యయనాన్ని మరో సబ్జెక్టుగా ఏర్పాటు చేశారు. ఈ రెండు సబ్జెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా అధ్యాపకులతో బోధన చేయాల్సి ఉంది. ఈ సబ్జెక్టులకు ఒక్కొక్కదానికి ప్రత్యేకంగా పరీక్షలు ముందుగానే నిర్వహిస్తారు. పబ్లిక్ పరీక్షలకు ముందస్తుగానే వీటిని ఆయా కళాశాలల్లో నిర్వహించాలి. కానీ ఇందుకు భిన్నంగా జరుగుతోంది. ఈ రెండు పరీక్షలను విద్యార్థినీ, విద్యార్థులకు చూచి రాసుకునే సౌకర్యాన్ని దాదాపు అన్ని కళాశాలల్లో కల్పిస్తున్నారు. ఆ పరీక్షల రోజున కళాశాలల నిర్వాహకులే పుస్తకాలు ఏర్పాటు చేసి పరీక్ష రాయిస్తున్నారు. అదేవిధంగా ఈ సబ్జెక్టులపై రికార్డులు కూడా విద్యార్థినీ, విద్యార్థులు రాయాల్సి ఉంటుంది. ఇది కూడా ఒక దమాబుస్సుగానే కొనసాగుతోంది. ఈ సబ్జెక్టులపై పరీక్షలు జరిగే తేదీలను ఇంటర్ మీడియట్ బోర్డు ప్రకటిస్తుంది. ఈ ఏడాది ఈనెల 15వ తేదీన నీతిశాస్త్రం, 17వ తేదీన పర్యావరణ అధ్యయన పరీక్ష తేదీలను ప్రకటించడం జరిగింది. ఈమేరకు దాదాపు అన్ని కళాశాలలు చూచి రాతకు ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆ తేదీలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలు జరుగనున్నాయి. తరగతి గదిలో కూర్చోబెట్టి పుస్తకాలిచ్చి పరీక్ష రాయించడం ఆనవాయితీగా వస్తోంది. మరోవైపు రికార్డులు పేరు చెప్పి దాదాపు అన్ని కళాశాలలు విద్యార్థినీ, విద్యార్థుల నుంచి 200 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. రికార్డులకు 50 రూపాయలు పోయినా 150 రూపాయలు మిగిలిపోయినట్లే. ఈ లెక్కన ఆ కళాశాలలో ఎంతమంది ప్రథమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు ఉంటే అంత సొమ్ము కళాశాలల నిర్వాహకులకు మిగిలిపోతుంది. ఇది ఒక రకంగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నట్లేనని పలువురు తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ఇదేమి చోద్యం..!**

కాగా విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్ స్థాయిలో నీతి, ధర్మం, న్యాయం గురించి, విలువలు గురించి తెలియజెప్పే ప్రధాన ఉద్దేశ్యంతో నీతిశాస్త్రాన్ని ప్రవేశపెట్టారు. ఈ సబ్జెక్టు విస్తృతమైనది. ప్రతీ విద్యార్థినీ, విద్యార్థికి చాలా అవసరం. వారి జీవితాలకు ఈ సబ్జెక్టు పునాది. వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దుతుంది. అలాగే పర్యావరణ అధ్యయనం కూడా అత్యంత ఆవశ్యకం. ప్రకృతి ప్రాధాన్యతను ఈ సబ్జెక్టు వివరిస్తుంది. తద్వారా భావితరాలకు సహజ వనరులైన గాలి, నీరు, నేల పరిరక్షణ విషయంలో అవగాహన కల్పిస్తుంది. అధ్యాపకులను నియమించి బోధించాల్సిన ఈ సబ్జెక్టులను అన్ని కళాశాలలు తుంగలోకి తొక్కాయి. ఏ ఒక్క కళాశాల కూడా అధ్యాపకులను నియమించ లేదు. ఈ సబ్జెక్టుల బోధన జరగడం లేదు. ఇంతకంటే దారుణం ఇంకేముంటుంది. పైగా ఈ సబ్జెక్టులను చూచిరాత చేయిస్తున్నారు. దీన్ని బట్టి అసలు విద్యార్థినీ, విద్యార్థులకి ఎలాంటి సంకేతాన్ని ఇవ్వదలుచుకున్నారు. అన్ని సబ్జెక్టులు కూడా ఇలాగే చూచిరాసేలా చేయొచ్చుకదా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. మిగిలిన సబ్జెక్టులను చాలా కఠినంగా పరీక్షలు నిర్వహిస్తూ, ఈ రెండు సబ్జెక్టులను ఇలా గాలికొదిలేయడం ఏమిటని వారు నిలదీస్తున్నారు. పిల్లలకు ఇంకేమి నీతి నియమాలు, విలువలు తెలుస్తాయని మధన పడుతున్నారు.

**అధికారులు ఉన్నట్టా.. లేనట్టా..!**

ఈ తంతు ప్రతీ ఏడాది యథేచ్ఛగా సాగుతూనే ఉంది. అన్ని కళాశాలల్లో బహిరంగంగా చూచిరాతలు జరుగుతూనే ఉన్నాయి. కానీ ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. అధికారులు కఠినంగా ఉన్నట్లయితే ఈ పరిస్థితి ఏర్పడదు కదా అని పలువురు తల్లిదండ్రులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇంతలా చూచిరాతలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై లోగుట్టు పెరుమాళ్లకెరుక అంటూ తల్లిదండ్రులు మర్మగర్భంగా నవ్వుకుంటున్నారు. అధికారులు ఏసీ గదులు వదిలి కళాశాలలను తనిఖీ చేస్తే అసలు కథ బయటకు వస్తుంది. ఆయా కళాశాలల రికార్డులు తనిఖీ చేస్తే గుట్టురట్టవుతుంది. విద్యార్థినీ, విద్యార్థులను ప్రశ్నిస్తే బోధన జరుగుతున్నది లేనిది తేటతెల్లమవుతుంది. కానీ ఇంతవరకు ఏ అధికారి కూడా చొరవ చూపలేదు. కళాశాలలకేసీ కన్నెత్తి చూడలేదు. రికార్డులు తనిఖీ చేయలేదు. విద్యార్థినీ, విద్యార్థులను ప్రశ్నించలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ పరీక్షలు జరిగే రోజున గుట్టుచప్పుడు కాకుండా కళాశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలవాటుగా ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనిఖీ చేస్తే వ్యవహారం తేలిపోతుందని తల్లిదండ్రులు కోరుతున్నారు. తద్వారా పిల్లల భవిష్యత్‌ను కాపాడినవారవుతారని వారు ఆశిస్తున్నారు.

## గొట్టివలస ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు సస్పెన్షన్



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండల పరిధిలో గొట్టివలస మరు పెంట గ్రామాల ఉపాధి పనులు సోమవారం జిల్లా నీటియాజమాన్య సంస్థ, పథక సంచాలకులు కె.రామచంద్రరావు పరిశీలిం చారు. పరిశీలనలో భాగంగా గొట్టివలస ఉపాధిహామీ పనులు జరుగుతున్న సమ యంలో ఉదయం 6 గంటల నుంచి పని ప్రదేశంలో పనిని ప్రారంభించాల్సిన బాధ్యత క్షేత్ర సహాయకునికి ఉండగా వేతనదారులు, క్షేత్ర సహాయకుడు 9 గంటల అయినా పని ప్రారంభించ లేదని క్షేత్ర సహాయకునిపై పి.డి.కె.రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా విధులు నిర్లక్ష్యంగా వహించనుననట్లు గుర్తించి గొట్టివలస క్షేత్ర సహాయకుడు నల్ల సూర్య నారాయణు విధుల నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని డ్వాక్రా పి.డి తెలిపారు.బాధ్యతలు నిర్లక్ష్యంగా నిర్వర్తించక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇక నుంచి ఇలా జరిగితే చర్యలు తప్పవన్నారు.

## రాష్ట్ర వాలీబాల్ పోటీలకు సిరిపురం విద్యార్థిని




**సంతకవిటి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ఈనెల తేదీ 14 నుంచి 16 వరకు పల్నాడు జిల్లా (గుంటూరు)నరసరావు పేటలో జరుగు రాష్ట్ర స్థాయి అండర్- 14 వాలీబాల్ పోటీలకు జడ్పీహెచ్ స్కూల్ సిరిపురం విద్యార్థిని క్రరి బిందుమాధవి ఎంపికయ్యారని పాఠశాల ప్రదానపాధ్యాయుడు వజ్జ వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ డోల తిరుపతిరావు, ఎం.కామి నాయుడు, విద్యా కమిటీ చైర్మన్ క్రరి.రఖేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు మహాలక్షుమయ్య, వెంకటరావు, నారాయణబాబు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, అప్పలరాజు, శ్రీనివాసం, వెంకట రమణ, స్వామి వసంతలక్ష్మి, సునీల, ఈశ్వరమ్మ, శ్రీవల్లి, రంగమ్మ, కల్యాణి, ప్రభాకర్ అభినందించారు.

## ఆనంద్‌కుమార్, రవిశేఖర్‌కు తగిన ప్రాధాన్యం




**నెల్లిమర్ల,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవిని ఆశించిన పార్టీ నెల్లిమర్ల మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, నాయకుడు సువ్వాడ రవిశేఖర్ సేవలను రాష్ట్ర అధిష్టానం గుర్తించి తగిన ప్రాధాన్యం ఇస్తుందని పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకటరావు వెల్లడించారు. ఆయన సోమవారం రవిశేఖర్ స్వగృహానికి వచ్చి రవిశేఖర్, వనజాక్షి, ఆనంద్‌కుమార్‌లతో మాట్లాడారు. పార్టీకోసం మరింత చైతన్యంతో పని చేయాలని సూచించారు. సీనియర్‌లకు,పార్టీకి సేవలు చేసిన వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిసుందన్నారు. పార్టీ స్థాపించిన నాటినుండి రవిశేఖర్ పార్టీ పటిష్టానికి ఎంతో కృషి చేసారని గుర్తు చేసారు.టిడిపికి మంచిరోజులు వస్తున్నాయని పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కర్రోతు బంగార్రాజుకు అంతా మద్ద తిచ్చి గెలుపునకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ ఇన్‌ఛార్జి కర్రోతు బంగార్రాజు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్,భోగాపురం మండల కమిటీ అధ్యక్షుడు కర్రోతు సత్యన్నా రాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి లంక అప్పలనాయుడు,నెల్లిమర్ల నగర పంచాయితీ నాయకుడు అవనాపు సత్యన్నారాయణ, పూసపాటిరేగ మాజీ జెడ్పీటిసి ఆకిరి ప్రసాదరావు,కోటపాటి తిరుపతిరావు, జిల్లా మహిళా కార్యదర్శి కింతాడ కళావతి పాల్గొన్నారు.

## కాశీసుందర విశ్వేశ్వరస్వామికి పూజలు చేసిన పాలవలస కుటుంబం



**వీరఘట్టం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** మండలంలోని చిదిమి గ్రామంలో ఇటీవల ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మించిన పార్వతీ సమేత కాశీ సుందర విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం పాలవలస కుటుంబ సభ్యులు సందర్శించుకున్నారు. రేగిడి ఆమదాలవలస జెడ్పీటీసీ పాలవలస ఇందుమతి, పాలకొండ జెడ్పీటీసీ పాలవలస గౌరిపార్వతిలు కలిసి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ ధర్మకర్తలతో పాటు పురోహితులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దమలపాటి ఉమా మహేశ్వరరావు, నీటి పారుదల శాఖ డీఈఈ రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోనేటిలో దిగి వ్యక్తి మృతి?



**విజయనగరం క్రైం ఫిబ్రవరి 13 ప్రభాత వార్త :** పట్టణ శివారు ప్రాంతమైన అయ్యన్నపేట అయ్యన్న కోనేరులో వంగర మహంకాళి (30) మద్యం మత్తులో కోనేటిలో దిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయ్యన్న పేటకు చెందిన మహంకాళి సోమవారం ఉదయం మద్యం సేవించి, పాల్నగర్‌లో గల తన బావ దుకాణం వద్దకు వెళ్లి అనంతరం అక్కడ సమీపంలో గల అయ్యన్న కోనేరు వద్దకు చేరుకొని తన ఒంటిపై ఉండే బట్టలను, మద్యం బాటిల్ గట్టుపై ఉంచి కోనేటిలోకి దిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఒకటవ పట్టణ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అదృశ్యం కేసుగా నమోదు చేశారు. అయితే చీకటి పడడంతో నీటిలో గాలింపునకు అవకాశం లేనందున మహంకాళి కోనేటిలో మృతి చెందాడా లేదా అనేది ఇంకా నిర్ధారణ కావాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

## ప్రేమకు పట్టాభిషేకం...వాలంటైన్స్‌డే..!



**విజయనగరం కలెక్టరేట్,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ప్రేమ ఒక మధురమైన భావన.. మాటల్లో వర్ణించలేనిది..ప్రేమ ఒక అంద మైన అనుభూతి. ప్రేమకు ఎల్లలు లేవు. ధనిక, పేద తారతమ్యం లేదు. ప్రేమలో ఉన్నవారి మదిలో మెదిలే భావాలు ఏ కవికీ అందవు.. 'నా ఎదనిండా నీ రూపు నింపేస్తా.. నీ మది నిండా నా ప్రేమను కురిపిస్తా..నీ తోడునై నిన్ను ముందుకు నడిపిస్తా..నీ నీడనై నీ వెంటనే నడిచొస్తా.. నా ఊహల్లో మెరిసావు.. నా ఊపిరై నిలిచావు' ఇలా ప్రేమను తెలియ జేయడానికి ప్రేమికులు తమ గుండె లోతుల్లో గూడు కట్టుకున్న అనేక భావాలను వ్యక్తపరుస్తుంటారు. అయితే ప్రేయసీ ప్రియులు తమ మనసులో మాటను బయట పెట్టడానికి వేయి కళ్లతో ఎదురు చూసే ప్రత్యేకమైన రోజు వాలంటైన్ డే. అది రానే వచ్చింది. ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేమికులు జరుపుకొనే ప్రేమికుల రోజు వాలంటైన్స్‌డే వెనుక ఒక భగ్న ప్రేమికుడి దీన గాథ ఉంది. ప్రేమలో ఉన్న యువతీ యువకులు పండగలా జరుపుకునే వాలంటైన్స్‌డే ఒక గొప్ప వ్యక్తి మరణించిన రోజు అంటే ఆశ్చర్యం కలుగకమానదు. మూడో శతాబ్దంలో రోమ్ సామ్రాజ్యాన్ని క్లాడియస్ చక్రవర్తి పరిపాలించేవాడు.అతనికి వివాహ వ్యవస్థపై అస్సలు నమ్మకం ఉండేది కాదు. పెళ్లి చేసుకుంటే మగాళ్లకు బుద్ధి,శక్తి నశిస్తాయనే అపోహ ఉండేది.దీంతో తన రాజ్యంలోని సైనికులెవరూ వివాహం చేసుకోకూడదని ఆంక్షలు విధించాడు. క్లాడియస్ నిర్ణయంతో రాజ్యంలోని మగాళ్లంతా మూగవేదనతో రోదించేవారు. అలాంటి టైంలో పుట్టాడు వాలంటైన్. క్రైస్తవ ప్రవక్తగా పేరుగాంచిన ఇతను క్లాడియస్ నిర్ణయాలను వ్యతిరేకించడమే కాకుండా మగాళ్లు పెళ్లి చేసుకోడానికి బుద్ధి నశించడానికి ఎలాంటి సంబంధం లేదని చాటి చెప్పాడు.అంతే కాకుండా ప్రేమ వల్ల ప్రపంచం ఆహ్లాదకరంగా,ఆనందకరంగా మారుతుందని ప్రేమోపదేశాలు చేసి ప్రేమ వివాహాలను ప్రోత్సహించడం ప్రారంభించాడు. దాంతో పాటు తానే సైనికులకు, అధికారులకు వివాహం జరిపిస్తా నని పిలుపునిచ్చాడు. అప్పటివరకూ ప్రేమకు ముఖం వాచిపోయి ఉన్న సైనికులంతా ప్రేమలోని ఆనందాన్ని అనుభవించడం మొదలుపెట్టారు.ఇలా ఎంతోమంది అభిమానాన్ని చూరగొన్నాడు వాలంటైన్. ఆయన అభిమానుల్లో జైలు అధికారి కుమార్తె కూడా ఉండడం విశేషం. రోజు రోజుకూ వాలంటైన్‌కు అభిమానులు పెరిగిపోవడంతో రోమ్ రాజు క్లాడియస్‌కు భయం పట్టుకుంది. కానీ తన ఆర్డర్‌ను వ్యతిరేకించిన వాలంటైన్‌కు శిక్ష వేయకుండా నిద్ర పోకూడదనుకు న్నాడు. యువతకు ప్రేమ పాఠాలు నేర్పి వారిని బలహీనులుగా తయారు చేస్తున్నావని అభియోగం మోపి వాలంటైన్‌కి ఉరిశిక్ష విధించాడు. అలా క్రీ.శ.269 ఫిబ్రవరి 14న వాలంటైన్‌కు ఆ శిక్షను అమలు చేసాడు. అయితే చనిపోయేవరకు ప్రియురాలి గురించే తలచుకుంటూ ఉండేవాడు వాలంటైన్. 'యువర్ వాలంటైన్' అని ఆమెకు ఒక లేఖ కూడా రాసాడు.అలా ఆ మాట ప్రేమికుడికి పర్యాయపదంగా మారిపోయింది.అప్పటినుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రేమికులు వాలంటైన్‌కు నివాళి అర్పిస్తూ తమ ప్రేమను సెలబ్రేట్ చేసుకోవడం ఆనవాయితీగా మారింది. ఇదీ ప్రేమికుల రోజు వాలంటైన్ డే వెనుకున్న కథ.

## బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**– డిగ్రీ పట్టాలు పట్టుకోవాల్సిన వయసులో పిల్లలను మోస్తోన్న బాలలు**

**– రక్తహీనతను నిర్మూలిద్దాం – ఎస్‌బీసీసీ జిల్లా కోఆర్డినేటర్ బి.రామకృష్ణ**



**విజయనగరం (ప్రభాత వార్త) :** బాల్య వివాహాల వల్ల డిగ్రీ పట్టాలు అందుకోవాల్సిన వయసులో బాలలు పిల్లల్ని మోస్తొన్నారని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో ఎస్బీసీసీ విభాగం ద్వారా విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సోమవారం సాయంత్రం గుర్ల మండల జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనతకు కారణాలు, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల మాతా, శిశుమరణాలు ఎక్కువగా సంభవిస్తొన్నాయన్నాన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా బాల్య వివాహాలు జరుగుతున్న దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. మన రాష్ట్రంలో వీటి వల్ల సమాజంలో అమ్మాయిలు సామాజికంగా, ఆర్థికంగా ఎక్కువగా నష్టపోతున్నారన్నారు. వీటిని అరికట్టేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా రానున్న మూడేళ్లలో బాల్య వివాహాలు జీరోకు చేరుకోవాలని సూచించారన్నారు. బాల్య వివాహాల వల్ల రాష్ట్రంలో 59 శాతం మంది గర్భిణీలు ప్రసవ సమయంలో రక్తహీనతతో మరణిస్తొన్నారని వివరిం చారు. అలాంటి మరణాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలంటే బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూ లించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలన చట్టం ప్రకారం ఎక్కడైన బాల్య వివాహాలు జరిగితే రెండేళ్ల జైలు, లక్ష రూపాయలు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 లేదా 1098 నంబరునకు సమాచారం అందించాలన్నారు. ఇదిలా ఉండగా సాధారణంగా ప్రతి ఒకరికి హీమోగ్లోబిన్ 1215 శాతం ఉండాల న్నారు. రక్తహీనత ఉన్న విద్యార్థులు వేగంగా అలసటకు గురి కావడం, నీరసం వంటి లక్షణాలు కలిగి ఉంటారన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు ప్రతిరోజు మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.ఉమామహేష్, ఉపాధ్యా యులు ఎ.శ్రీనివాసరావు, ఆర్.రామారావు, ఎం.కృష్ణ తదితర ఉపాధ్యాయులతోపాటు ఎఎన్ఎం సంతోషి, మహిళా సంరక్షణ కార్యదర్శి సునీతపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# రవితేజ...రావణాసుర. లిరికల్ వీడియో ...



వరుస బ్లాక్‌బస్టర్లతో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై రూపొందుతున్న ఎంగేజింగ్ యాక్షన్‌థ్రిల్లర్ రావణాసుర.తో ఈ సారి థ్రిల్ చేయటానికి సిద్ధంఆ ఉన్నారు. అభిషేక్ నామా, రవితేజ ఈచిత్రానికి నిర్మాతలు. రవితేజ పుట్టినరోజున రావణాసుర అనే డిఫరెంట్ షేడ్స్ చూపించే ఒక గ్లింప్స్ విడుదల చేయటం ద్వారా ప్రమోషన్లను ప్రారంభించారు. ఇటీవల హర్షవర్ధనన రామేశ్వర్ స్వరపరిచిన టీం సాంగ్‌ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేశారు. హర్షవర్ధన్‌రామేశ్వర్‌తోపాటు భీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందించారు. సోమవారం మేకర్స్ రెండో సింగిల్ ప్యార్‌లోన పాగల్ లిరికల్ వీడియోను ఫిబ్రవరి 18న విడుదల చేయనున్నట్టు అనౌన్స్‌చేశారు. షేడ్స్‌తో బ్లాక్ అవుడ్ ఫిట్ ధరించిన రవితేజ పోస్టర్‌లో అల్ట్రా స్టైలిష్‌గా కన్పిస్తే గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్‌తో ఆకట్టుకున్నారు.. సుధీర్‌వర్మ ఈ సినిమాలో రవితేజను లాయర్ పాత్రలో మునుపెన్నడూ చూడని విధంగా హైయాక్షన్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. శ్రీకాంత్ విస్సా ఈచిత్రానికి సరికొత్త కథను అందించారు. సుధీర్‌వర్మ తన మార్క్ టేకింగ్‌తో ఈచిత్రాన్ని కథనంలో ఊహించని మలుపులతో స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు. సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనుఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, ఫరియా అబ్దుల్లా, దక్షా నగర్కర్, పూజిత పొన్నాడ, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్ 7న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదలకానుంది.



న్యూఫొటోలుక్ : ఆషికా రంగనాథ్

# షారూఖ్ 'జవాన్'లో బన్నీ





బాలీవుడ్ బాద్షా షారూఖ్‌ఖాన్ ప్రస్తుతం సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్షన్ వహించిన తాజా చిత్రం 'పఠాన్' భారీ విజయంతో దూసుకుపోతున్నారు.. ఈచిత్రంలో దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటించారు.. ఈచిత్రంలో జాన్ అబ్రహం ప్రతినాయకుడిగా నటించారు.. అట్లీ దర్శకత్వంలో కింగ్ ఖాన్ తన తదుపరి భారీ చిత్రం జవాన్ షూటింగ్‌ను తాజాగా పున:ప్రారంభించారు.. తాజాగా ఈచిత్రంలో అతిథి పాత్రలో నటించటానికి దర్శకుడు అట్లీ టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్‌ను సంప్రదించినట్టు సోషల్‌మీడియాలో రూమర్స్ విన్పిస్తున్నాయి అయితే పాన్‌ఇండియన్ మూవీలో

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన ద్విభాషా చిత్రం సార్ (తెలుగు), వాతి (తమిళం)'.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో థియేట్లలో విడుదల కానుంది. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో తెలుగులో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి అద్భుతమైన స్పందన లభించింది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా హీరోయిన్ సంయుక్త మీనన్ మీడియాతో మాట్లాడారు.

# కథ వినగానే చేయాలని అనుకున్నా



**మీ సినీ ప్రయాణం గురించి చెప్పండి?**

2015లో మొదటి సినిమా చేశాను. అప్పటికి సినిమానే కెరీర్‌గా ఎంచుకోవాలి అనుకోలేదు. నేను కేరళలోని ఒక గ్రామానికి చెందిన అమ్మాయిని., చుట్టు పక్కల వాళ్లకి ఏదో ఒక సినిమా చేశానని చెప్పుకోవాలి అనుకున్నాను. మొదటి సినిమా తర్వాత చదువు కోసం ఒక ఏడాది విరామం తీసుకున్నాను. కానీ విధి మళ్లీ సినిమాల్లోకి తీసుకొచ్చింది.. నటిగా సంతృప్తినిచ్చే ఒక్క సినిమా చేస్తే చాలు అనుకుని సినిమాలు చేయటం మొదలుపెట్టాను. ఈక్రమంలో సినిమాతోప్రేమలో పడ్డాను.. ఇపుడు సినిమానే జీవితం అయిపోయింది. నటగా విభిన్న పాత్రలు పోషించి మెప్పించాలని అనుకుంటున్నారు. తెలుగులో సినిమాలు చేయటం మొదలుపెట్టాక ఇది నా కెరీర్‌లోఉత్తమ దశ అన్పించింది..

**సార్ గురించి చెప్పండి?**

నేను తెలుగులో మొదట బింబిసార ఆ తర్వాత విరూపాక్ష సినిమా అంగీకరించాను. ఈసినిమాలు విడుదలయ్యాక కొత్త సినిమాల గురించి ఆలోచించాలని అనుకున్నాను. కానీ ఇంతలో సితార బ్యానర్‌లో బీమ్లా నాయక్‌లో నటించే అవకాశం వచ్చింది.. ఒరిజినల్‌తో పోలిస్తే తెలుగులో నేను పోషించిన పాత్రలో చేసిన మార్పులు నచ్చి. వెంటనే ఆ సినిమా అంగీకరించటం జరిగింది.. బీమ్లా నాయక్ షూటింగ్ సమయంలోనే నా నటన నచ్చి సితారలో మరో సినిమా అవకాశమిచ్చారు.. అదేసార్ చిత్రం డైరెక్టర్ వెంకీ గారు కథ చెప్పగానే ఈసినిమాకచ్చితంగా చేయాలి అనుకున్నాను.. కథ చాలా బాగుంది.. అందులో నా పాత్ర కూడ నచ్చటంతో వెంటనే అంగీకరించాను.. ఈ తర్వాత లుక్ టెసన్ట చేసి ఫైనల్ చేశారు.

**ధనుష్‌తో కలిసి నటించే అవకాశం రావటం ఎలా అన్పించింది?**

చాలా సంతోషంగా అన్పించింది.. ఎప్పటి నుంచో ఆయన సినిమాలు చూస్తున్నాను. ఆయనకు అభిమానిని ఆయన మంచి నటుడు, అలాగే పెద్ద స్టార్ కూడ అలాంటి నటుడితో కలిసి నటించటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**కెరీర్‌ప్రారంభంలోనే పెద్ద హీరోలతో కలిసి పనిచేయటం ఎలా ఉంది?**

ముందుగా కథ ఎలా ఉంది? పాత్ర ఎలా ఉంది? అని చూస్తాను. కథ బాగుంటే చిన్న సినిమాలు కూడ పెద్ద విజయాలు సాధిస్తాయి.. ఇంకా దానికి స్టార్ తోడైతే ఎక్కువ మందికి రీచ్ అవుతుంది.. అలాగే ఆ హీరో అభిమానుల ప్రేమ కూడ దక్కుతుంది.. బీమ్లానాయక్ సమయంలో పవన్‌కల్యాణ్ గారి అభిమానులు ఎంతో ప్రేమ చూపించారు.

**ఈ చిత్రంలో మీపాత్ర ఎలా ఉండబోతుంది?**

డైరెక్టర్ వెంకీగారి గత సినిమాల్లో మాదిరిగానే ఇందులో కూడ హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉంటుంది. ఇందులో నేను మీనాక్షి అనే బయాలజీ టీజర్ పాత్రలో కన్పిస్తాను. ఈ సినిమాలో కథానాయకుడి పాత్రతో పాటు నా పాత్రకూడ బలంగా ఉంటుంది. సినిమా ప్రధాన కథలోకి వెళ్లినపుడు హీరో పాత్రతోపాటు నా పాత్ర ప్రయాణం సాగుతుంది.

**సినిమా ఎలా ఉండబోతుంది?**

ఇందులో విద్యావ్యవస్థ గురించి సందేశం ఇవ్వటమే కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ కూడ ఉంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలు ఉన్నాయి..

**డైరెక్టర్ వెంకీ అట్లూరి గురించి చెప్పండి?**

ఆయనలో మంచి రచయిత, దర్శకుడు ఇద్దరూ ఉన్నారు. నటీనటుల నుంచి ఎమోషన్స్‌రాబట్టుకుంటారు .ఆయన సెట్‌లోచాలా సరదాగా ఉంటారు. దర్శకుడిగా తన పనిని వందశాతం చేస్తారు

**డబ్బిర్ మీరే చెప్పారా?**

ఈసినిమాకు డబ్బింగన చెప్పలేకపోయాను. అదే సమయంలో ఇతర సినిమాల షూటింగ్‌లు ఉండటం వల్ల ఎక్కువ టైం కేటాయించలేకపోయాను.. ఈసినిమాకు డబ్బింగ్ చెప్పలేకపోయాననే బాధ ఇప్పటికీ ఉంది.

**ధనుష్ నుంచి ఏం నేర్చుకున్నారు?**

ఆయన అద్భుతమైన నటుడు. ఎక్కువ తక్కువ కాకుండా పాత్రకు ఏం కావాలో అది చేస్తారు.. ఆయన నుంచి నటనలో మెలకువలు నేర్చుకున్నాను.

**మీ తెలుగు గురువు ఎవరు?**

నా తెలుగు ట్యూటర్ ఆశ.. నాకు తెలుగు బాగా నేర్పించారు. షూటింగ్ సమయంలో నేను తెలుగు బాగా మాట్లాడటం చూసి అందరూ ఎంతో సంతోషించారు.

**ఇతర సినిమాలు?**

విరూపాక్ష షూటింగ్ చివరి దశలో ఉంది. బింబిసార2 ప్లాన్‌చేస్తున్నాం.

# 10 రోజుల్లో రూ.10కోట్లు

యంగ్ టాలెంటెడ్ నుటడు సుహాస్ నటించిన తాజా చిత్రం 'రైటర్ పద్మభూషణ్'.. ఈనెల 3న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చంది. ఈచిత్రానికి షణ్ముఖ ప్రశాంత్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం అన్ని కేంద్రాల్లో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.. ఈ మూవీలో సుహాస్‌కు జోడీగా టీనా శిల్పరాజ్ నటించింది.. విడుదలైన మొదటివారంలో మంచి వసూళ్లను రాబట్టుకుంది.. ఈసినిమా రెండో వారంలో కూడ



అదే విధంగా మంచి వసూళ్లు సాధించింది.. మంచి కంటెంట్‌తో తెరకెక్కిన ఈమూవీ ప్రపంచ వ్యాప్తంగా 10 రోజుల్లో రూ.10.01 కోట్ల వసూళ్లు సాధించినట్టు మేకర్స్ ప్రకటించారు.. చిన్న బడ్జెట్‌తో తీసిన చిత్రానికి ఇదిచాలా పెద్దమొత్తం అని చెప్పాలి.. ఇప్పటి వరకు విడుదలన ఏ సుహాస్ సినిమాకు అయినా ఇది అత్యధి కంగా చెబుతున్నారు. ఈచిత్రం నాన్ థియేట్రికల్ డేట్స్ ద్వారా నిర్మాతలు భారీ లాభాలను అర్జించి నట్టు తెలుస్తోంది. ఈచిత్రం లో రోహిణి మొల్లేటి, ఆశిష్ విద్యార్థి, శ్రీ గౌరి ప్రియారెడ్డి, గోపరాజు, ప్రవీణ్ కటారియా కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని లహరి ఫిలిమ్స్‌తో కలిసి ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ నిర్మించింది.. శేఖర్‌చంద్ర సంగీతం సమకూర్చారు.

# తిరుపతిలో ఆడియో ఆవిష్కరణ



మెగాప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్ప ణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఎ2 పిక్చర్స్ బ్యార్‌పై తెరకెక్కతున్న సినిమా వినరోభాగ్యము విష్ణు కథ.. సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీవాసు, నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. ఈసినిమానుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ అన్ని మంచి అంచనాలను క్రియేట్ చేశాయి.. అలాగే డీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈ సినిమాపై మరింత అంచనాలను పెంచింది.. నెంబర్ నైబరింగ్ కాన్సప్ట్‌తో

# నాని 'దసరా' నుంచి సాంగ్

నాచురల్ స్టార్ నాని మోస్ట్ ఎవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. ఈసినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్ అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్‌ప ధూమ్ దామ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఇటీవలే విడుదలైన దసరా టీజర్ నేషనల్ సెన్సేషనల్‌గా నిలిచింది.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరింఇచ అన్ని భాషల్లో టాప్‌ట్రెండింగ్‌లో కొనసాగుతోంది.. తాజాగా మేకర్స్ దసరా నుంచి సెకండ్ సింగిల్ ఓరి వారి.. పాటను విడుదల



చేశారు. మళ్లీ మళ్లీ వినాలనిపించేలా ఉంది.. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో నాచురల్‌స్టార్ నాని మాట్లాడారు.. దసరాలో నాకు చాలా ఇష్టమైన పాట ఓరి వారి అన్నారు. నా పర్సనల్ ఫిలాసఫీకి దగ్గర ఉన్న పాటిది అన్నారు ఒకసారి అమ్మాయి మనది కాదన్న తర్వాత కాసేపు బాధపడాలి.. ఇలాంటి పాటలు వినాలు.. ఇంటికెళ్లి అవ్వ ఒడిలో దూరి చంటి బిడ్డలా పడుకోవాలి (నవ్వుతూ) అదే ఈ పాట లిరిక్స్.. శ్రీమణి చాలా అద్భుతంగా రాశారన్నారు. సంతోష్ నారాయణ్ బ్రిలియంట్ మ్యూజిక్ ఇచ్చారన్నారు.. విజువల్‌గా ఈపాట నా కెరీర్‌లోనే బెస్ట్‌సాంగ్ అన్నారు. మార్చి 30న స్క్రీన్‌మీద చూస్తున్నపుడు స్టన్ అయిపోతారన్నారు. వినే కొద్దీ నచ్చేపాట అన్నారు. నెలల తరబడి నా చెవిలో మ్రోగుతూనే ఉందన్నారు. దసరా అందరం సెలబ్రేట్ చేసుకునే సినిమా అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, ఇది నాచురల్‌గా ఉండే కథ అన్నారు. మా ఊర్లో జరిగిన కొన్ని పాత్రల నుంచి తీసుకుని రాసుకున్న డ్రామా అన్నారు. నానిగారు చాలా హార్డ్‌వర్క్ చేశారని అన్నారు. దీక్షిత్‌శెట్టి, సముద్రఖని, సాయికుమార్, జరీనా వహాబ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తున్నారు.

# వారితో నటిస్తానని ఊహించలేదు: తమన్నా



టాప్ హీరోలతో నటిస్తున్నానని తాను ఎన్నడూ ఊహించలేదని సీనియర్ హీరోయిన్ తమన్నా సంచలన వ్యాఖ్యలు చేశారు.. తాజాగా ఆమె మాటల్లోనే.. చిరంజీవి, రజనీకాంత్ వంటి స్టార్ హీరోలతో నటిస్తానని ఎపుడూ ఊహించలేదన్నారు. చిరంజీవితో తాను 'సైరా నరసింహారెడ్డి' లో నటించానని అన్నారు. అలాగే ఇపుడు 'జైలర్' చిత్రంలో రజనీసార్‌తోచేస్తున్నానని పేర్కొన్నారు.. రజనీసార్‌తో నటించటంతో నా జీవిత కల నిజమైందన్నారు. ఇదిలా ఉండగా తమన్నా పెళ్లిపై రూమర్స్ వస్తున్న సంగతి తెలిసిందే..

శ్రీకాకుళం వార్త

25 Glorious years

# ఆశ్వీరదించండి...అండగా నిలుస్తా

## ఎంఎల్‌సి అభ్యర్థి వేపాడ చిరంజీవి



కవిటి,పిబ్రవరి13ప్రభాతవార్త:
ఆశ్వీరదించండి...అండగా నిలుస్తానంటూ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీలో ఉన్న పట్టబద్రుల అభ్యర్థి డాక్టరు వేపాడ చిరంజీవి కోరారు.ఈమేరకు సోమవారంనాడు కవిటిమండలం రామయ్యపుట్టుగ గ్రామములోగల ఎమ్మెల్యే ఆశోక్ స్వగృహంలో ఆశోక్‌ను కలిసి తమను బలపరచమని కోరారు.ఈ సందర్భముగా తన వద్ద విధ్యాబుద్దులు నేర్చుకున్న ఎందరో విధ్యార్థులు,ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ తనను ఎంఎల్‌సి అభ్యర్థిగా బలపరిచి గెలిపిస్తే నిరుద్యోగులకు అలానే ఉద్యోగులకు అండగా నిలుస్తానని అన్నారు.రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుందని క్రమపద్ధతిలో జాబ్ క్యాలెండర్ లేక ఎందరో నిరుద్యోగులు వయస్సు మీరి నిరుద్యోగులుగా మిగులు తున్నారని అన్నారు.అలానే ఉద్యోగులకు సిపిఎస్ విధానం ప్రాణసంకటంగా మారిందని దీనిని తొలగించడానికి తాను పూర్తిస్థాయిలో కృషిచేస్తానని అన్నారు.కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా ఉన్నవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అన్నారు.అలానే ఉత్తరాంధ్రలో ప్రతి జిల్లాకు ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేస్తానని అన్నారు.విశాఖలో రైల్వేవిశాఖ జోన్ ఏర్పాటుకు,ఉక్కు పరిశ్రమ భద్రతకు పూర్తిస్థాయిలో కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఇప్పటికే అనేక సేవా కార్యక్రమములో పాల్గొన్నానని తనకు ఎంఎల్‌సిగా అవకాశం కల్పిస్తే మరింత ప్రజాసేవకు ముందుకు వస్తానని అన్నారు.ఈ కార్యక్రమములో మాజీ జెడ్‌పిటిసి బెందాళం రమేష్,పుల్లట సంతోష్,బుడ్డెపు కామేష్ రెడ్డి,మాజీ ఎఎంసి సహదేవరెడ్డి,ఎంపిటిసి ప్రతినిధి సంతోష్‌కుమార్,దేశంనేతలు మణిచంద్రప్రకాష్,బాసుదేవ్ రౌళోతోపాటు పలువురు దేశంనేతులు,అభిమానులు,పట్టుబద్రులు పాల్గొన్నారు.

# సరోజనమ్మ మృతి తీరని లోటు



కవిటి,పిబ్రవరి13ప్రభాతవార్త:
సరోజనమ్మ మృతి దుగానపుట్టుగ గ్రామానికి తీరని లోటు అంటూ మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ అన్నారు.ఈమేరకు సోమవారంనాడు దుగానపుట్టుగ గ్రామములో ఇటీవల కాలంలో సర్పంచ్ దుగాన బద్రాచలం తల్లి దుగాన సరోజనమ్మ అనారోగ్యంతో మృతిచెందింది.సోమవారంనాడు పెద్దకర్మ కారణంగా మాజీ మంత్రి గౌతు శివాజీ దుగానపుట్టగ గ్రామానికి చేరి సరోజనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.భద్రాచలం కుటుంబానికి పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సరోజనమ్మ కుటుంబం ఈ గ్రామానికి అనేక విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించిందని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా శ్రీశైన సంఘం ప్రతినిధులు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పదో తరగతి మెరిట్ విద్యార్థులకు అవార్డులు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండలం లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత ఏడాది పదో తరగతి మెరిట్ విద్యార్థులకు గిన్ని హరిప్రియమ్మరెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు 97వ జయంతి పురస్కరించుకుని అవార్డులు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన రెడ్డి మోహిని, రెండవ స్థానంలో నిలిచిన ఇసురు భవానీ, మూడవ స్థానంలో నిలిచిన జామి అక్షయలకు ట్రస్టు కార్యదర్శి గిన్ని కామరాజురెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తిరుమలరావు, లక్ష్మిభాయి, హేమంతరావు, సబిత, మురళీధర్, కామరాజు, ధర్మాసాహు, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# పరమాత్ముడు ఒక్కడే

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
పరమాత్ముడు ఒక్కడేనని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం రాజయోగిని బ్రహ్మకుమారి వరలక్ష్మి అన్నారు. మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ నెల 19 వరకు ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రదర్శనను సురంగిరాజా మైదానంలో ఏర్పాటు చేశారు. భక్తులకు ఆధ్యాత్మిక బోధన అందిస్తూ మహాశివరాత్రి విశిష్టత, ఉపవాస దీక్ష ఫలితం, జాగరణ గురించి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, బాలామణి, నారాయణ, కిరణ్మయి, నీరజ, కైలాస్, రోజా, బాలాజీ, కృష్ణమణి, కృష్ణవేణి, స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్‌చాట్ల తులసీదాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు రుణపడి ఉంటాం


గార, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని 1998 క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు అన్నారు. రాష్ట్రంలోని అర్హత కలిగి ఉన్న క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకు జగన్మోహన్‌రెడ్డి చేసిన నిర్ణయంతో ఈ కుటుంబాలలో వెలుగు నింపిందని అలాగే మా కుటుంబాలు ఎప్పటికి జగన్ చేసిన నిర్ణయం మరువబోమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.పాపాచారి, కింతలి శ్రీనివాసరావు, నల్లబాటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన విజ్డన్ విద్యానికేతన్ విద్యార్థులు

నరసన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఇటీవల అమీర్ ఆర్ట్ అకాడమీ వారు నిర్వహించిన ఆలిండియా చిల్డ్రన్ ఆర్ట్ కాంపిటీషన్‌లో స్థానిక విజ్డన్ విద్యానికేతన్‌కు చెందిన జవ్వాది ఓంకార్, జవ్వాది శ్యామ్‌లు బాలచిత్ర కళాశ్రీ అవార్డు పొంది స్వర్ణపతకం సాధించారు. విద్యానికేతన్ ప్రిన్సిపాల్ వారిని అభినందిస్తూ చిత్రలేఖనంలో ప్రతిభను కనబర్చడం ద్వారా విద్యార్థులు వారి ఏకాగ్రతను, సృజనాత్మకతను మెరుగుపర్చుకోవచ్చని, వారి విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తద్వారా వారి మనోవికాసానికి దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులను అభినందిస్తూ స్వర్ణపతాకాన్ని ప్రశంసాపత్రాన్ని అందించారు. విద్యార్థి దశలోనే పిల్లలు అనేక నైపుణ్యాదారితంగానే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాధం, సత్యం, రామకృష్ణ, రవికుమార్, రవిశంకర్, శ్రావణి, లక్ష్మి, ఉషారాణి, దీపిక చిన్నారిలు ఉన్నారు.




# జీడి రైతులకు సలహా

మందస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
మండలంలో బేతాళపురం పంచాయతీలో గల రట్టి, శిగలపుట్టుగ మరియు బేతాళపురం గ్రామాల్లో ఐరిస్ అగ్రో లిమిటెడ్ టీం సభ్యులతో వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ మరియు సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ హారికృష్ణ రైతులతో కలిసి జీడి తోటల్లో పర్యటించారు. ప్రస్తుతం పూత ఏ విధంగా ఉందో ఏ మందులు వాడాలో రైతులకు సూచించారు. పూత నుంచి వచ్చిన పిందెలను కాపాడుకోవడానికి ఎటువంటి మందులను వాడాలో, ఎలా వాడాలో రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అగ్రో లిమిటెడ్ కృష్ణారావుతో పాటు రైతులు పాల్గొన్నారు.

# క్లారెట్ స్కూల్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పోటీలు

నరసన్నపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
స్థానిక నరసన్నపేట సెయింట్ క్లారెట్‌స్కూల్ వార్షికోత్సవంలో భాగంగా ఈ నెల 21న జరుగు ఐటీ ఎక్స్‌ప్లోరా కార్యక్రమంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నరసన్నపేటలోని పలు పాఠశాలలకు ఫాదర్ బాలకుమార్ ఆహ్వానించినట్లు తెలిపారు. విద్యార్థులలో నేటి సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవడానికి మరియు ప్రస్తుత రోజుల్లో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ప్రాముఖ్యత తెలుసుకోవడానికి ఇదొక వేదికగా నిలుస్తుందని ఆయన భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పేర్లు వారి స్కూల్ ప్రిన్సిపాళ్ల యొక్క అనుమతితో 15వ తేదీ నుంచి 17వ తేదీ మధ్యలో నమోదు చేసుకుని ఈ పోటీలలో పాల్గొనవల్సిందిగా తెలియజేశారు. అదే విధంగా ఈ పోటీలు 7వ తరగతి నుంచి 9వ తరగతి (సీనియర్) వారికి 1.రోబోటిక్స్ మానవ జాతికి వరమా లేక శాపమా, 2.సైబర్ సెక్యూరిటీ మరియు ముప్పు, 3.క్లౌడ్ కంప్యూటింగ్ 2020-30 మధ్యలో, 4.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తులో ఎలా ఉండబోతుంది. అలాగే 5వ తరగతి నుంచి 6వ తరగతి (జూనియర్స్) వారికి 1.గ్లోబల్ టెక్నాలజీ, 2.ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, 3.గ్లోబల్ వార్మింగ్, 4.సోషల్ మీడియా, 5.సేవ్ గర్ల్ చైల్డ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపోటీల్లో పాల్గొన్న వారికి మొదటి బహుమతిగా 5వేలు, రెండవ బహుమతిగా 2500, మూడవ బహుమతిగా 1800 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు ప్రకటనలో తెలిపారు.

# ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం

సారవకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



సారవకోట మండలం కిడిమి గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి, సర్పంచ్ రొక్కం చిరంజీవిదాసు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



ఆమదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఇటీవల లారీ ప్రమాదంలో నాలుగు కుటుంబాలను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గురువందల పాపమ్మ, అంబటి సత్తెమ్మ, కురమాన లక్ష్మి, అమలాపురం గౌరమ్మల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ బాధితులందరూ కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారని, ఆ కుటుంబాలకు ప్రభుత్వపరంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.25లక్షలు ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో లారీ ప్రమాదంలో ఒకేరోజు నలుగురు ఉపాధి కూలీలు మృతి చెందితే కనీసం ఇద్దరు మంత్రులు, ఒక శాసన సభాపతి, కనీసం బాధిత కుటుంబాలను ఓదార్చకపోవడం దారుణమన్నారు. దీనికి కారణం ఈ ఇసుక లారీ విజయనగరానికి చెందిన ఒక రాజకీయ నాయకుడేనని అనుమానం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు, అధికారులు, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఎంపీపీ గాని, జెడ్పీటిసి గాని బాధిత కుటుంబాలను ఓదార్చకపోవడం వైకాపా పాలనకు నిదర్శనమన్నారు. ఈయనతో పాటు సర్పంచ్ బొడ్డేపల్లి గౌరిపతిరావు, మాజీ సర్పంచ్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



ఆమదాలవలస, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
సరుబుజ్జిలి మండలం ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్‌ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబర్ మోసాలు కొరకు టోల్‌ఫ్రీ 1930, రిజర్వ్‌బ్యాంక్, ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ 14448లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్.భూషణరావు, లెక్చరర్లు కృష్ణమూర్తి, రాంప్రసాద్, రామారావు పాల్గొనాు. ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సిఎఫ్‌ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నూ) రామారావు నిర్వహించారు.

# అనంతరావు సంతాపసభను ఏర్పాటు చేసిన సాయిరాం భక్తులు




పాతపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
పాతపట్నం టౌన్ ప్రశాంతినగర్‌లో నివాసముం టున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు గుంపు అనంత రావు ఇటీవల ఒరిస్సా పర్లాఖిమిడిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. సోమవారం ఆయన సంతాప సభను కుటుంబ సభ్యులు సాయిరాం భక్తులు నిర్వహించారు. కార్యక్రమా నికి విద్యావేత్త, పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు చిన్నప్పటి నుంచి మంచి మిత్రులు అనంతరావు మాస్టారు అని అన్నారు. ఆయన ప్రతీ ఒక్కరిని ప్రేమతో నవ్వుతూ పలకరించే వ్యక్తి అని అలాంటి వ్యక్తి ఇంత తొందరగా మనల్ని విడిచిపెట్టి వెళ్లడం బాధాకరమని అన్నారు. అనంతరం అనంతరావు మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పారసెల్లి రామరాజు మాస్టర్, రిటైర్డ్ ఎంపీడీఓ సలాన చిరంజీవులు, ఎన్ని లింగరాజు మాస్టారు, కొండాల చక్రధర మాస్టారు, శాసనపురి మధుబాబు, నాగాలపెల్లి శ్రీనివాసరావు, దారాపు గోవిందరావు, పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో ఇదేమీ ఖర్మ కార్యక్రమం

పాతపట్నం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
పాతపట్నం ఇందిరమ్మ కాలనీలో సోమవారం నిర్వహించిన ఇదేమీ ఖర్మ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌బాబు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్థతను, ఈ ప్రభుత్వం చేసే దౌర్జన్యాలు, అక్రమ మైనింగ్, ఇసుక, మద్యంపై చేసే దోపిడీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం బీసీసెల్ ఉపాధ్యక్షులు పైల లక్ష్మయ్య, పాతపట్నం టీడీపీ మండల అధ్యక్షుడు పైల బాబ్జి, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నల్లి లక్ష్మణ, ఆర్.చలపతి, నట్టుబాబు, ఇప్పిలి మురళి, ఇప్పిలి రాజా, అక్కంద్ర సన్యాసిరావు, తడక లోకేశ్వరరావు, రౌతు షన్ముఖరావు, గోరుశెట్టి దుర్గారావు, ఇప్పిలి సింహాచలం, కొమరాపు రాము, శాసనపూరి బుల్లిబాబు, ఇప్పిలి సురేష్, టి.వెంకటరావు, మల్లీ రాజారావు, కలమట పార్వతీశం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు

# ఎంపీటీసీ కుటుంబానికి పరామర్శ



బూర్జ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
మండల టీడీపీ అధ్యక్షులు వావిలపల్లి రాంజీ మాతృమూర్తి, అల్లెన ఎంపీటీసీ శ్రీరామవరప్రసాదమ్మ ఇటీవల చనిపోయిన విషయం తెల్సిందే. ఆ కుటుం బానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సువ్వారి గాంధీ సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీరామవ రప్రసాదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం లాభం గ్రామంలో దువ్వరపు రమణ అత్త అంపోలు నారాయణమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల కార్యకర్తలు ఆదినారాయణ, రాజారావు, సింహాచలం, తదితరులు ఉన్నారు.

# స్టింగ్ నూతన ప్రచారం విడుదల

సరుబుజ్జిలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
పెప్సికో ఇండియాకు చెందిన స్టింగ్ భారతదేశ యువతను ఉత్తేజపరిచే శక్తితో గొప్ప ఉత్సాహం యొక్క స్టింగ్ నేడు తమ నూతన ప్రచారాన్ని తమ బ్రాండ్ అంబాసిడర్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్‌తో విడుదల చేసింది. ఈ ప్రచారం ఈ వేసవిలో వీక్షకులను ఆకట్టుకుంటూ అత్యంత చమత్కరమైన మరియు ఉత్సాహపూరితమైన చిత్రంతో రానుంది. ఇది బ్రాండ్ యొక్క ఎనర్జీ బోలేతో స్టింగ్ అనే నమ్మకాన్ని ప్రతిధ్వనించేలా వుంటుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఈ చిత్రం ఓ కళాశాలలోని రసాయన ల్యాబ్‌లో ప్రారంభమవుతుందని అక్షయ్‌కుమార్ స్టింగ్‌ని ఉపయోగించేలా నటించారన్నారు. అబ్ మజా అయా సర్? అంటూ ముగుస్తుందని చెప్పారు.

# ఇజ్జువరంలో పూడికతీత పనులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం గ్రామంలో సోమవారం పారిశుధ్య కార్యక్రమం ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువల్లో పారిశుధ్య కార్మికులు పూడికలు తొలగించారు. పంచాయతీ సర్పంచ్ బొడ్డేపల్లి లావణ్య, కిషోర్ ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేసి కాలువల్లో బ్లీచింగ్ చల్లారు. ప్రస్తుతం మండలంలో పలు పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇజ్జువరంలో పారిశుధ్యం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉప్పాడ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ విగ్రహావిష్కరణ



సారవకోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
మొదిలికొత్తూరు గ్రామం మహసింగి పంచాయతీకి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు కరణం మనోహరరావు గత ఏడాది ఇదే నెలలో మృతి చెందగా కుటుంబ సభ్యులు ఆయన జ్ఞాపకార్థం కోసం గ్రామంలో తన విగ్రహం నిర్మించి ఎంపిపి కూర్మినాయుడుచే ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయనకు శాంతి చేకూర్చాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. మనలో లేకపోయినా తన విగ్రహం రూపంలో మనముందు కనిపిస్తుంటారని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామస్తులు, అభిమానులు అన్నారు. తన భార్య ఇందిరమ్మ ఇద్దరు కుమార్తెలు, సోదరుడు గోవిందరావు, తల్లిద ండ్రులు బైరాగి, అన్నపూర్ణమ్మ, గ్రామస్తులు, నాయకులైన రాష్ట్ర యువజన విభాగపు ప్రధానకార్యదర్శి ఎంపిపి సోదరుడు వెంకట సత్యన్నారాయణ, సర్పంచ్‌లు ఉరిటి రంజిత్, కె.షన్ముఖరావు, బి.సుధాకర్, పి.శ్రీహరి, జె.అనిరుద్రుడు, గొంటి లక్ష్మణరావు, టి.రాందాసు, బల్ల రాంబాబు, నక్క రామరాజు, పొన్నాడ మోహనరావు, కోనారి సింహాచలం, బూర్లె మోహనరావు, పోలాకి కేశవరావు, బాద్ర లక్ష్మీనారాయణ, శోభనాపురం మురళీధర్ అనేక మంది పాల్గొని తాను ప్రజల కోసం చేసిన సేవలు, మానవత్వం గురించి మాట్లాడినారు. ఇటువంటి నాయకుడు మనలో లేకపోవడం బాధాకరమన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



మండల కేంద్రం కోటబొమ్మాళిలో వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం మంజూరు చేయాలని టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిని తన కార్యాలయంలో సోమవారం మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. వీరిలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, తిలారు ఎంపీటీసీ తర్ర అప్పలనాయుడు, మెండ తాత తదితరులు ఉన్నారు.

# ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ఆహ్వానం



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
శ్రీకాకుళంలోని బలగ శ్రీబాలత్రిపుర కాలభైరవ (పీఠం) దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో సోమవారం పలువురు యువకులు ఆహ్వానపత్రికను అందజేశారు. అలాగే సంతబొమ్మాళి మండలం నర్సాపురం పంచాయతీ యువకులు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకుని పలు సమస్యలపై చర్చించారు.

# ఆశా వర్కరు బాధ్యతాయుతంగా పని చేయాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



గ్రామంలో ఆశా వర్కరు బాధ్యతాయుతంగా పని చేయాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు కోరారు. మండలం గంగరాం పంచాయతీ పరిధిలో నూతనంగా ఆశ వర్కర్‌గా ఎంపిక కాబడిన వంకల జ్యోతికి సోమవారం నియామకపు ఉత్తర్వులు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేరాడ జ్యోత్స్న, సచివాలయ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన లోతుగెడ్డ



కొత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో సోమవారం కొత్తూరు వైస్ ఎంపీపీ మరియు పాతపట్నం నియోజకవర్గనేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మండలం లోని సిరుసువాడ కడుము గ్రామాల్లో వలురౌతు సుందరమ్మతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు అరసవిల్లి గణపతి అలాగే కడుము గ్రామానికి చెందిన గుజ్జ రామారావు తల్లి కాలం చెల్లిన సంగతిని తెలుసుకుని తన అనుచరులతో కలిసి ఆయా కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాల సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదే విధంగా ఆయా కుటుంబాలకు అండగా ఉంటానని భరోసానిచ్చినట్లు తెలిసింది.

# కాశీసుందర విశ్వేశ్వరస్వామి పూజలు నిర్వహించిన పాలవలస కుటుంబం



వీరఘట్టం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
మండలంలోని చిదిమి గ్రామంలో ఇటీవల ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మించిన పార్వతీ సమేత కాశీ సుందర విశ్వేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం పాలవలస కుటుంబ సభ్యులు సందర్శించుకున్నారు. రేగిడి ఆమదాలవలస జెడ్పీటీసీ పాలవలస ఇందుమతి, పాలకొండ జెడ్పీటీసీ పాలవలస గౌరీపార్వతిలు కలిసి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ ధర్మకర్తలతో పాటు పురోహితులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు, నీటి పారుదల శాఖ డీఈఈ రవికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

13-2Pg10:Layout 1 2/13/23 12:12 AM Page 1






## మూడోటెస్టు వేదిక ధర్మశాలనుంచి మార్పు!

**ధర్మశాల:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోభాగంగాభారత్ ఆస్ట్రేలియామధ్య జరిగే మూడో టెస్టు వేదిక మారుతోంది. ముందుగాప్రకటించిన షెడ్యూలుప్రకారం ధర్మశాల వేదికగా మార్చి ఒకటవ తేదీ ప్రారంబం కావాల్సి ఉంది. కానీ ఇటీవలే ధర్మశాల స్టేడియంలో భారీగా పనులుచేపట్టారు. అక్కడి తీవ్రవాతావరణపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతోపాటు ఔట్‌ఫీల్డ్, పిచ్‌ఏరియాను పూర్తిగా మార్చేశారు. ఇప్పటికే చాలావరకూ పనిపూర్తయింది. కానీ పిచ్ ఔట్‌ఫీల్డ్‌ను ఇంకా పరీక్షించలేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన ట్రోఫీ కావడంతో బిసిసిఐ ఎలాంటి రిస్క్ తీసుకోవాలని భావించకుండా వేదికను మార్చాలని నిర్ణయించింది. అయితే మూడో టెస్టు ఏనగరంలోనిర్వహించాలన్న అంశంపై ఒక కొలిక్కిరాలేదు. ఇండోర్, రాజ్‌కోట్, విశాఖపట్టణం, ముంబయి నగరాలు బిసిసిఐ పరిశీలనలో ఉన్నాయి. నిర్మాణపనుల కారణంగాధర్మశాల స్టేడియంలో దేశవాళీ సీజన్‌మ్యాచ్‌లు కూడా నిర్వహించలేదు. హిమాచల్‌జట్టు తన హోంగ్రౌండ్‌మ్యాచ్‌లను నదౌన్‌లో ఆడింది. మూడో టెస్టు ప్రారంభించేలోగా స్టేడియం సిద్ధంచేసేందుకు హెచ్‌పిసిఎ పరుగులుపెట్టినా వర్షం ప్రమాదం నెలకొడంతో పనులు నిలిచిపోయే అవకాశం ఉంది. మూడో టెస్టులోగా అక్కడ దేశవాళీ క్రికెట్‌మ్యాచ్‌నిర్వహించి పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను పరీక్షించే అవకాశం లేకపోవడంతో బిసిసిఐ మనసు మార్చుకుంది.

## నన్నెందుకు చూపిస్తావ్..
## ముందు రివ్యూ చూపించు
### కెమేరామెన్‌పై రోహిత్ అసహనం

**ముంబయి:** ఆస్ట్రేలియాతోజరిగిన తొలిటెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగులతేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో టీమిండియా 1:0స్కోరుతో ఆధిక్యంలోనిలిచింది. మూడోరోజు ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఆసక్తికరమైన సంఘటన జరిగింది. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 17వ ఓవర్ అశ్విన్‌వేశాడు. ఈ ఓవర్‌లో బంతిని హ్యాండ్స్‌కాంబ్ డిఫెన్స్ ఆడే ప్రయత్నం చేసాడు. అయితే బంతి బ్యాట్‌కు తగలకుండా ప్యాడ్స్‌కు తగిలింది. దీనితో బౌలర్ అశ్విన్ ఎల్బీ కోసం అప్పీలుచేసాడు. అంపైర్ అది నాటౌట్ అని



తల ఊపాడు. దీంతో కెప్టెన్ రోహిత్‌శర్మ డిఆర్‌ఎస్‌కు వెళ్లాడు. ఈ సమయంలో కెమేరామెన్ అది ఔటా కాదా అని రీప్లేలను చూపించకుండా రోహిత్‌శర్మను స్క్రీన్‌పై చూపించాడు. దీనితో రోహిత్ అసహనానికి గురయి 'నన్నెందుకుచూపిస్తున్నావ్. ముందు రివ్యూ చూపించు' అని కెమేరామెన్‌వైపు చూస్తూ సీరియస్‌గా అన్నాడు. దీనితో పక్కన ఉన్న సూర్యకుమార్ యాదవ్, షమీ, అశ్విన్ నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈరివ్యూలో హ్యాండ్‌కాంబ్ ఔట్ అయినట్లు తేలింది. మళ్లీ 17నుంచి భారత్ ఆసీస్‌జట్లమధ్య ఢిల్లీలో రెండో టెస్ట్ ప్రారంభం అవుతుంది.



## తొలిటెస్టులో స్టార్ క్రికెటర్లు అట్టర్‌ఫ్లాప్!

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో భారత్ జట్టు విజయం సాధించినా గాడిన పడిందని చెప్పలేం. బ్యాటింగ్‌లో రోహిత్ అక్షర్ , జడేజా మినహా ఎవ్వరూ పెద్దగా ఆకట్టుకోలేదు. ఆసీస్ బ్యాటర్లు కూడా తడబడటంతోనే భారత్ గెలిచింది. టీమిండియాలో కీలక ఆటగాళ్లు కూడా అట్టర్‌ఫ్లాప్ అయ్యారు. టెస్టు క్రికెట్‌లో టీమిండియా మిడిలార్డర్‌లో పంత్ కీలకంగా ఉండేవాడు. ఆతడిస్థానంలో సూర్యకుమార్‌ను తొలిటెస్టులో ఆడించినా దారుణంగా ఫెయిలయ్యాడు. కేవలం ఎనిమిదిపరుగులేచేసి లియన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఆతడికంటే గిల్ బెటర్ అన్న భావన వచ్చింది. ఇక సూపర్‌ఫామ్‌లో ఉన్న గిల్‌ను కాదని సీనియర్ బ్యాటర్‌గా రాహుల్‌ను జట్టులోకి తీసుకున్నారు. తొలిటెస్టులో అత్యంత ఘోరంగా విఫలం చెందాడు. అసలు గిల్ వంటివాడిని వదిలి రాహుల్‌ను ఎందుకు ఆడిస్తున్నారని చీఫ్‌సెలక్టర్ మాజీ క్రికెటర్ వెంకటేశ్‌ప్రసాద్‌లాంటివాళ్లు గట్టిగానే విమర్శించారు. శ్రీలంక సిరీస్‌లో రెండు సెంచరీలు బాదిన కోహ్లి మళ్లీ ఫామ్ అందుకున్నాడనే అంతా భావించారు. టెస్టుక్రికెట్‌లోమ ఆత్రం ఆతడు ఎంతమాత్రం రాణించలేదు. బంగ్లాటెస్టులో ఫెయిలయినట్లే ఆసీస్‌పైనా కోహ్లి విఫలం అయ్యాడు. రెడ్‌బాల్‌క్రికెట్‌లో స్పిన్‌ను ఎదుర్కొనేందుకు తంటాలుపడుతున్నాడు. అరంగేట్రం ఆటగాడు టాడ్‌మర్ఫీబౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. రాహుల్‌తోపాటు కోహ్లిని కూడా జట్టులోనుంచి తీసేయాలని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

## ఫుట్‌బాల్‌మిక్స్ క్రికెట్ క్యాచ్
### సోషల్‌మీడియాలో వైరల్ అయిన అద్భుత క్యాచ్



**ముంబయి:** క్యాచ్‌విన్‌మ్యాచెస్ అనేపేరు క్రికెట్‌లో తరచుగా వినిపిస్తుంది. ఫీల్డర్ అద్భుత క్యాచ్‌తో మ్యాచ్‌ను మలుపుతిప్పిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఇటీవలికాలంలో బౌండరీ లైన్‌వద్ద ఫీల్డర్లు కళ్లుచెదిరే క్యాచ్‌లు అందుకుంటున్నారు. ఒకప్పుడు బౌండరీదగ్గర ఎగిరి బంతిని అందుకుంటేనే అద్భుతం అనేవారు. ఈమధ్య ఫీల్డర్లు బ్యాలెన్స్ తప్పి బౌండరీ లైన్ దాటినప్పటికీ మళ్లీ ఒడుపుగా బంతిని అందుకుంటున్నారు. బిగ్‌బాష్ లీగ్‌లో ఓ ఫీల్డర్ బౌండరీ లైన్ బయటకు వెళ్లినా చాకచక్యంగా క్యాచ్ అందుకున్న తీరు అందరినీ ఆకర్షించింది. క్రికెట్‌రూల్స్‌ప్రకారం అది ఔటేనని గిల్‌క్రిస్ట్ లాంటి మాజీ క్రికెటర్లు కామెంట్రీ చెప్పారు. క్యాచ్‌ను తలదన్నేలా మరో ఫీల్డర్ సిక్స్‌ను క్యాచ్‌గా మలిచిన తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది. జావెద్ అనే బౌలర్ బౌలింగ్‌లో మగురే అనే బ్యాటర్ బంతిని గాల్లోకి లేపగా అంతా సిక్స్ అనుకున్నారు. అమాంతం గాల్లోకి ఎగిరిన బంతిని ఫీల్డర్ అందుకున్నాడు. కానీ బ్యాలెన్స్ కంట్రోల్‌చేసుకోలేక కబౌండరీ లైన్ దాటాడు. ఈలోపే బంతిని గాల్లోకి విసిరాడు. తిరిగి బంతిని నేలను తాకేలోపే బౌండరీలైన్ ఆవల ఉన్న ఆతడు గాల్లోకి ఎగిరి బంతిని ఫుట్‌బాల్‌లా తన్నాడు. దీనితో బంతి మరోసారి గాల్లోకి ఎగిరి సమీపంలో ఉన్న ఫీల్డర్‌కు క్యాచ్‌కు వెళ్లింది. ఈ క్యాచ్ మనదేశంలోనే ఏదో క్లబ్‌గేమ్‌లో ఈ క్యాచ్ అయిందని సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న ఈ క్యాచ్‌పై అందరూ పోస్టులుపెట్టారు. సచిన్ తెండూల్కర్‌సైతం ఫుట్‌బాల్ తెలిసిన ఆటగాడిని క్రికెట్‌లోకి దించారని వ్యాఖ్యలుచేస్తే ఫుట్‌బాల్ తెలిసిన క్రికెటరే ధోనీ మనకు ప్రపంచకప్ తెచ్చాడని మరొకరు వ్యాఖ్యానించారు.

## రెండో టెస్టులో ఆసీస్ జట్టులోకి కొత్త స్పిన్నర్

**ముంబయి:** నాగ్‌పూర్‌లో భారత్‌తోజరిగిన తొలిటెస్టులో ఓటమి పాలయిన ఆస్ట్రేలియా మిగిలిన మ్యాచ్‌ల్లో మళ్లీ ఓటమి పునరావృతంకాకుండా ఉండేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. మొదటి టెస్టులో స్పిన్నర్లు కీలకపాత్రపోసించారు. మ్యాచ్‌లో మొత్తం 30 వికెట్లుపడితే అందులో 23 వికెట్లు స్పిన్నర్లు తీసినవే. సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌ల్లోను స్పిన్‌ప్రధాన అస్త్రంగా మారుతున్నడ్ల అంచనాకు వచ్చిన ఆసీస్ కొత్త స్పిన్నర్‌ను రంగంలోకి దించుతోంది. తొలిటెస్టుకోసం తుదిజట్టులో చోటు దక్కని లెగ్‌స్పిన్నర్ మిచెల్ స్వెప్సన్‌స్థానంలో మరో ఎడమచేతివాటం మ్యాట్ కుహ్నెమాన్‌ను జట్టులోకి తీసుకుంది. ఈస్పిన్నర్ ఇప్పటివకూ అంతర్జాతీయ టెస్టుమ్యాచ్‌లు ఆడలేదు. నాలుగు వన్డేల్లో ఆరు, 36 టి20ల్లో 27 వికెట్లు తీసాడు. మొదటి టెస్టు ప్లేయింగ్ ఎలెవన్‌లో మిచెల్ స్వెప్సన్‌కు చోటు దక్కలేదు. ఇపుడు ఆతడి భార్య గర్భందాల్చింది. ఆమె బాగోగులకోసం స్వెప్సన్ బ్రిస్బేన్‌కు తిరిగి వెళ్లనున్నాడు. ఆతడిస్థానంలో ఇపుడు కుహ్నెమాన్ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. ఢిల్లీ టెస్టులో పిచ్‌స్పిన్‌కు అనుకూలంగా ఉంటే ఆమ్యాచ్‌లో నాథన్ లయన్ టాడ్‌మర్ఫీతోకలిసి కుహ్నెమాన్ స్పిన్ వేస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. తొలిటెస్టులో విఫలం అయిన డేవిడ్ వార్నర్‌స్థానంలో ఫామ్‌లో ఉన్న ట్రావిస్ హెడ్‌ని రెండోటెస్టులో తుదిజట్టులోకి తీసుకుంటారని అంచనా.

## ప్రపంచమహిళాకప్ టోర్నీలో
## పాక్-భారత్ మహిళా జట్ల హోరాహోరీ పోరు




**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో భారత్ పాకిస్తాన్ జట్లు హోరాహోరీపోరాడుతున్నాయి. దక్షిణాఫ్రికాలోజరుగుతున్న మహిళల టి20 ప్రపంచకప్‌పోటీల్లో ఈ జట్ల మ్యాచ్‌పైనే ఇపుడు క్రికెట్‌ప్రపంచం దృష్టిసారించింది. గ్రూప్‌బిపోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టీమిండియా తలపడుతోంది. టాస్‌నెగ్గిన పాకిస్థాన్ బ్యాటింగ్‌ఎంచుకుంది. భారత్ టీమ్‌లో ఎడమచేతి వాటి స్పిన్నర్ రాధా యాదవ్‌మాయాజాలానికి పాకిస్థాన్ 68 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. 12.1వ ఓవర్‌లో రాధా బౌలింగ్‌లో రిచా ఘోష్‌కు క్యాచ్ ఇచ్చి పాక్ క్రికెటర్ అమీన్ 11 పరుగులవద్ద ఔట్ అయింది. 15 ఓవర్ల తర్వాత పాకిస్థాన్ మహిళలజట్టు స్కోరు 91/4గా మిగిలింది. ఈమ్యాచ్‌లో మన బౌలర్లు మంచి ఫైర్‌మీదున్నారు. దీప్తిశర్మ, రాధా యాదవ్, పూజావస్త్రాకర్ తలోవికెట్ తీయడంతో పాక్ 43 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకుంది. వస్త్రాకర్ బౌలింగ్‌లో రిచాకు క్యాచ్ ఇచ్చి నదాధర్ డకౌట్ అయింది. మ్యాచ్‌లో 42పరుగులవద్ద పాక్‌జట్టులో మునీబా ఆలీ పెవిలియన్‌కు చేరింది. కాగా ఈ మ్యాచ్‌లో భారత వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన ఆడటంలేదు. ఆసీస్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా స్మృతిచేతివేలికి గాయం అయింది. స్మృతి స్థానంలో హార్లీన్ డియోల్ తుది జట్టులోకి వచ్చింది. ఈమ్యాచ్‌కు శిఖాపాండే కూడా దూరంగా ఉందని కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ టాస్ అనంతరం తెలిపారు.

## నిరుపయోగమవుతున్న 13 కోట్ల పాన్ కార్డులు


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన వివరాలు తెలుసుకోవాలంటే పాన్‌కార్డు తప్పనిసరి. పాన్ బ్యాంకు ఖాతా తీయడం నుంచి ఆర్థిక లావాదేవీలు జరిపేందుకు




తప్పకుండా కావాల్సిందే. ఆధార్‌కార్డులాగానే పాన్ కార్డు కూడా ముఖ్యమైన డాక్యుమెంట్‌గా మారిపోయింది. దీనిని ఇన్‌కమ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ జారీచేస్తుంది. అయితే పాన్‌కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాలని ఇప్పటికే కేంద్రంతో పాటు ఆదాయపు పన్ను శాఖ కూడా పదే పదే చెబుతూ వస్తోంది. ఇప్పుడు పాన్ కార్డు ఉన్నవారికి ఇది కీలక అప్‌డేట్. నిర్లక్ష్యం చేస్తే మీ పాన్‌కార్డు శాశ్వతంగా రద్దయ్యే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఈ అత్యవసర నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం కోట్లాది పాన్‌కార్డులు నిరుపయోగం కానున్నాయి. ఈ మేరకు సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) చైర్‌పర్సన్ నితిన్ గుప్తా మీడియా సమావేశంలో ఈ సమాచారం అందించారు. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ తెలిపిన వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా ఉన్న 61 కోట్ల పాన్‌కార్డుల్లో ఇప్పటి వరకూ 48 కోట్ల మంది మాత్రమే తమ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేశారు. ఇంకా 13కోట్ల మంది పాన్‌కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేయాల్సి ఉంది. మార్చి 31, 2023లోగా పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే విధించిన గడువు ముగిసినందున పెనాల్టీ ఛార్జీలతో అనుసంధానం చేసుకోవాలి. లేకపోతే మీరు బ్యాంకు లావాదేవీలు, ఇతర వ్యాపార కార్యకలాపాలు కొనసాగించలేరు. ఇప్పటి వరకు పాన్‌కార్డు ఉన్నవారు ఆధార్ కార్డుతో అనుసంధానించకపోతే వెంటనే పూర్తి చేసుకోవడం మంచిది. మార్చి 31 తేదీ లోగా ఈ పని పూర్తి చేయకుండా మీ పాన్‌కార్డు నిరూపయోగంగా మారేఅవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు పాన్‌ను ఆధార్‌తో అనుసంధానం చేయని వారు మార్చి 31లోగా రూ.1000 పెనాల్టీ చెల్లించి చేసుకోవాల్సి ఉంటుంది.

## ట్విట్టర్ ఉద్యోగిపై మస్క్ వేటు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ట్విట్టర్ ఇంజినీర్ ఉద్యోగి ఒకరు పొరపాటున డేటాను డిలీట్‌చేయడమే సర్వర్ డౌన్ సమస్యకు కారణమని తాజా నివేదికల ద్వారా తెలుస్తోంది. అలాగే ట్విట్టర్ కొత్త బాస్ ఎలాన్ మస్క్ ఉద్యోగాల కోత నేపథ్యంలో టెక్నికల్ సమస్యను పరిష్కరించే నాధుడే లేకపోయాడు. ట్విట్టర్ యూజర్ల ట్వీట్లు, ఫాలోవర్లు తదితర అంశాలపై ట్విట్టర్ కొత్త నిబంధనలను ప్రకటించింది. ఈ సెటింగ్స నిర్వహణలోనే యాక్సిడెంటల్‌గా డేటా డిలీజ్ అయినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, మరో కీలక పరిణామం హాల్‌చల్ చేస్తోంది. వెర్జ్ నివేదిక ప్రకారం ట్విట్టర్ మస్క్ తన అకౌంట్‌ను ఒక రోజు ప్రైవేట్ ఖాతాగా మార్చాడు. తద్వారా ఫాలోవర్ల సంఖ్య పెరుగుతుందా; లేదా తన ట్వీట్ల ఎంగేజ్‌మెంట్, ప్రభావం తదితర విషయాలపై స్టడీ చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇంజినీర్లు, సలహాదారుల బృందంతో రివ్యూ చేస్తున్నాడు. అయితే ఈ పరిశీలనలో తనకు 100 మిలియన్‌లకు మించి ఫాలోయర్లు ఉండగా కేవలం పదివేల ఇంప్రెషన్‌లు మాత్రమే వస్తున్నాయని తెలిసి



మస్క అసహానంతో రగిలిపోయాడు. దీనిపై అసంతృప్తితోమస్క్ ఇచ్చిన వివరణను అంగీకరించని ఉద్యోగిపై వేటు వేశాడు మస్క్. రెడిక్యూలస్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడని నివేదించింది. మస్క్ ట్వీట్లపై ప్రజల ఆసక్తి క్షీణిస్తోందని సదరు ఇంజినీరు వాదించాడు. దీనికి సంబంధించి గూగుల్ ట్రెండ్స్ డేటాను కూడా చూపించాడు. అంతేకాకుండా ట్విట్టర్ అల్గారిథమ్ మస్క్ పట్ల పక్షపాతంగా ఉందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని కూడా ఇంజినీర్ చెప్పాడు. అంతే మరుక్షణమే యూ ఫైర్డ్ అంటూ మస్క్ మొండిపడడం హాట్ టాఫిక్‌గా నిలిచింది. అయితే తాజా పరిణామం ట్విట్టర్ ఇంకా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కాగా ట్విట్టర్ డేటా ప్రకారం మస్క్ చేసిన ట్వీట్లు మామూలుగా మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధిస్తాయనీ, కానీ మస్క్ 128 మిలియన్ల ఫాలోయర్లతో పోలిస్తే ఇది చాలా తక్కువేనని ఫార్చ్యూన్ నివేదిక వెల్లడించింది.

## ఫారెక్స్, కరెన్సీ ట్రేడింగ్‌తో జాగ్రత్త !

**ముంబై, జనవరి 12:** గతంతో పోలిస్తే కరోనా మొదలైనప్పటి నుంచి స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఈక్విటీలు, డెరివేటివ్‌లు, విదేశీ మార్కెట్ల ట్రేడింగ్‌లలో పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న మోస



గాళ్లు, వివిధ మార్గాల్లో వినియోగదారులను ట్రాప్ చేస్తున్నారు. కష్టమర్ల పెట్టుబడి లూటీ చేయడానికి కాచుకుని కూర్చున్నారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వీటిపై ఇన్వెస్టర్లను అప్రమత్తం చేసింది. అనధికార ఫారెక్స్ ట్రేడింగ్ ప్లాట్ ఫారమ్‌లలో మోసపూరిత విధానాలను ప్రమోట్ చేస్తున్న ఎంటిటిలు, ప్లాట్ ఫారమ్‌లు, వెబ్‌సైట్‌ల పేర్లతో కూడిన 'అలర్ట్ లిస్ట్'ని రిజర్వ్ బ్యాంకు అప్ డేట్ చేసింది. 34 సంస్థలతో ఉన్న ఈ జాబితాను మొదటగా గతేడాది సెప్టెంబర్‌లో సెంట్రల్‌బ్యాంకు విడుదల చేసింది. కాగా ఇప్పుడు మరికొన్నిటిని జత చేసి మొత్తం సంస్థలను 48కి పెంచింది. అలర్ట్ లిస్ట్‌లోని అనధికారిక ఎంటిటీలు, ఇటిపిలను ప్రమోట్ చేస్తున్న యాప్‌లు, ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్‌ల పట్ల జాగ్రత్త వహించాలని ఆర్‌బిఐ ప్రజలను కోరింది. ఆయా సంస్థల ద్వారా వస్తున్న ప్రకటనలు, శిక్షణ, సలహా సేవలను నమ్మవద్దని సూచించింది. ఒకవేళ ఏదైనా సంస్థ ఈ జాబితాలో లేనంత మాత్రాన, అది అధికారిక ఎంటిటీ అని ధృవీకరించినట్లు కాదని క్లారిటీ ఇచ్చింది. అందుబాటులో ఉన్న అధీకృత వ్యక్తులు, ఇటిపి ల జాబితాను ఆర్‌బిఐ వెబ్‌సైట్‌లో చూడవచ్చు. ఈ జాబితా ద్వారా ఏదైనా వ్యక్తి, ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ (ఇటిపి) అధికారిక స్థితిని తెలుసుకోవచ్చు. అనధికార సంస్థల ద్వారా విదేశీ కరెన్సీతో చేసే లావాదేవీలకు ప్రజలే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

## యాహూలో 20% ఉద్యోగులకు ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపుల పరంపర కొనసాగుతోంది. తాజాగా యాహూ కూడా తమ సిబ్బందిని తగ్గించుకోనున్నట్లు ప్రకటించింది. దాదాపు 20శాతం మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు ప్రకటించింది. ముఖ్యంగా యాడ్-టెక్ విభాగంలోని ఉద్యోగుల్లో సగం మంది ఇంటి బాట పట్టనున్నారు. ఆర్థిక పరిస్థితులవల్ల ఉద్యోగులను తొలగించడం లేదని యాహూ సిఇఒ జిమ్ లైన్‌జోన్ చెప్పడం విశేషం. లాభదాయకతలేని కంపెనీ బిజినెస్ అడ్వర్టైజింగ్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడం కోసమే ఈనిర్ణయం తీసుకున్నామని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తమ కీలక ప్రకటనల వ్యాపారమైన డిఎస్‌పిలో పెట్టుబడులను తగ్గించుకోవాలని భావిస్తున్నట్లు యాహూ తెలిపింది. ద్రవ్యోల్బణం, మాంద్యం నేపథ్యంలో చాలా సంస్థలు వాణిజ్య ప్రకటనలపై వ్యయాన్ని భారీగా తగ్గించుకుంటున్నాయి. యాహూను 2021లో ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అపోలో గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఐదు బిలియన్ డాలర్లకు కొనుగోలు చేసిన విషయం విదితమే.

## వాణిజ్యం

## తాకట్టులో అదానీ కంపెనీల షేర్లు

**ముంబై, ఫిబ్రవరి 12:** ఇటీవల అదానీ గ్రూప్‌పై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో షేర్ల ధరలు భారీగా క్షీణిస్తున్నాయి. దీంతో రుణాలు ఇచ్చిన సంస్థల ప్రయోజనాల కోసం మూడు కంపెనీల ఆధ్వర్యంలోని అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన ఎస్‌బిఐక్యాప్ ట్రస్టీ కోకు షేర్లను తాకట్టుపెట్టింది. దీని ద్వారా లోన్ ఇచ్చిన సంస్థలకు నష్ట భయం ఉండక పోగా, పెట్టుబడిదారుల నమ్మకాన్ని తిరిగి పొందినట్లవుతుందని అదానీ గ్రూప్ భావిస్తోంది. కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్, అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కంపెనీలు తమ షేర్లను ఎస్‌బిఐక్యాప్ ట్రస్టీ కోకు తాకట్టు పెట్టాయి. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ 0.35శాతం షేర్లను తాకట్టు పెట్టింది. అంతకు ముందు ఉన్న 0.65 షేర్లతో కలిసి మొత్తం తాకట్టు పెట్టిన షేర్లు ఒక శాతానికి చేరాయి. అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ 0.11 శాతం షేర్లు తాకట్టు పెట్టగా, పాత షేర్లు 0.44 శాతంతో కలిపి మొత్తం 0.55 శాతానికి చేరాయి. అలాగే అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ మొత్తం తాకట్టు పెట్టన షేర్లు 1.06శాతానికి చేరాయి. ఇందులో పాతవి 0.68 శాతం, కొత్తవి 0.38శాతంగా ఉన్నాయి. ఇటీ వల హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ ఆరోపణల కారణంగా అదానీ షేర్ల ధరలు భారీగా క్షీణిస్తున్న విషయం విదితమే. పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలకు దిగుతుండడంతో వారి విశ్వాసాన్ని ఎలాగైనా పొందాలనే అదానీ గ్రూప్



తమ కంపెనీల షేర్లను ఇలా తాకట్టు పెట్టి వాని నమ్మకాన్ని తిరిగి పొందాలని భావిస్తోంది. అలాగే ఇటీవల అదానీ గ్రూప్‌కు చెందిన కొన్ని కంపెనీల షేర్ల ధరలు తిరిగి కోలుకుంటున్న సంకేతాలు చూపిస్తున్నాయి.

## భారీ రిటర్న్ల దిశగా స్మాల్‌క్యాప్ ఫండ్స్

**ముంబై, ఫిబ్రవరి 12:** ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టేవారు పెరుగుతున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో స్మాల్, మిడ్‌క్యాప్ కంటే బ్లూచిప్, ఇండెక్స్ ఫండ్‌లే మంచివని నిపుణులు చెబుతున్నారు. అయితే లాంగ్ టర్మ్‌లో పెట్టుబడి పెట్టేవారు, రిస్క్ తీసుకునే వారు స్మాల్‌క్యాప్ ఫండ్లలో పెట్టుబడి పెట్టొచ్చని సూచిస్తున్నారు. అయితే గత మూడు సంవత్సరాలుగా అత్యుత్తమ పనితీరు కనబరచిన స్మాల్ క్యాప్ ఫండ్లు ఏమిటో ఇప్పుడను తెలుసుకుందాం. క్రిసిల్, వాల్యూ రీసెర్చ్ రెండు రేటింగ్ ఏజెన్సీలు క్వాంట్ స్మాల్‌క్యాప్ ఫండ్‌కు 5 స్టార్ రేటింగ్ ఇచ్చారు. ఈ ఫండ్ 3 సంవత్సరాలలో 50.3శాతం వార్షిక రాబడిని, అదే కాలంలో 99.41శాతం సంపూర్ణ రాబడిని ఇచ్చింది. ఈ ఫండ్ ఐటిసి, ఆర్‌బిఎల్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు, జిందాల్ స్టెయిన్‌లెస్, ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్ కంపెనీల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. మీరు ఈ ఫండ్‌లో నెలవారీగా రూ.10వేలను సిప్‌గా ఇన్వెస్ట్ చేసి ఉంటే దాని మొత్తంగా రూ.3,60,000 కడతారు. అంటే 51.1 శాతం వార్షిక రాబడితో 3 సంవత్సరాలలో రూ.7,58.022గా మారి ఉండేది. మీరు ఫండ్‌లో సిప్ పెట్టుబడి పెట్టాలంటే కనీసం




రూ.1000తో ఈ ఫండ్‌లో ప్రారంభించాల్సి ఉంటుంది. ఇది 3 సంవత్సరాలలో 2వ అత్యధిక సిప్ రిటర్న్‌తో జాబితాలో ఉన్న మరొక స్మాల్‌క్యాప్ ఫండ్. ఫండ్ 3 సంవత్సరాల సిప్‌లో 35శాతం వార్షిక రాబడిని అందించింది. ఈ ఫండ్‌లో రూ.10వేలు నెలవారీ సిప్ చేస్తే 3 సంవత్సరాలలో రూ.6,29,394 అయి ఉండేది. ఈ ఫండ్ ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కెపిఐటి టెక్నాలజీస్, బజాజ్ ఎలక్ట్రానిక్స్‌తో సహా టాప్ హోల్డింగ్‌తో ఈక్విటీలో 96.5శాతం పెట్టుబడులను కలిగి ఉంది. కెనరా రోబెకో స్మాల్‌క్యాప్ ఫండ్ 3 సంవత్సరాల సిప్‌లో అత్యధిక రాబడితో ఈ జాబితాలో 3వ స్థానంలో ఉంది. 3 సంవత్సరాల సిప్‌లో, ఫండ్ 32.94శాతం వార్షిక రాబడిని ఇచ్చింది. అదే సమయంలో ఇది 59.92శాతం సంపూర్ణ రాబడిని ఇచ్చింది. ఈ ఫండ్‌లో నెలవారీ రూ.10,000 సిప్‌తో 3 సంవత్సరాలలో పెట్టుబడి పెడితే దాని విలువ ఇప్పుడు రూ.6,24,011గా మారి ఉండేది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.